
అనుదినం... జనస్వరం
www.navatelangana.com
నవతెలంగాణ
గురువారం 16-01-2025
సమగ్ర తెలుగు దినపత్రిక
సంపుటి : 11 | సంచిక : 16 | Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar | 14 పేజీలు | వెల : 6.50

తెలంగాణ హైకోర్టు సీజేగా జస్టిస్ సుజయ్‌పాల్




ప్రస్తుత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అలోక్ అరాధే బదిలీ

బాంబే హైకోర్టు సీజేగా నియామకం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ సుజయ్‌పాల్ బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఇప్పటి వరకు చీఫ్ జస్టిస్‌గా ఉన్న ఆలోక్ అరాధేను బాంబే హైకోర్టు సీజేగా బదిలీ కావడంతో ఆ బాధ్యతలను జస్టిస్ ...13లో



ఇదేం పింఛన్..?

2050 నాటికి భారత జనాభాలో 20 శాతం మంది 60 సంవత్సరాల వయసు దాటిన వారే ఉంటారని అంచనా. వీరిలో చాలా మందికి సామాజిక భద్రత కలగానే మిగిలిపోతుంది. అనారోగ్య సమస్యలు చుట్టుముట్టినప్పుడు వారిని ఆర్థికంగా ఆదుకునే దిక్కే ఉండదు. దేశంలోని పెన్షన్ లబ్దిదారుల్లో 10 శాతం మందికి మాత్రమే చీకూ చింతా ఉండదు. ప్రైవేటు ఉద్యోగాలు చేస్తూ కుటుంబాలను పోషించుకున్న వారికి పదవీవిరమణ తర్వాత లభిస్తున్న పెన్షన్ నామమాత్రంగానే ఉంటోంది. పెన్షనర్లలో 80 శాతం మంది ఈ కోవలోని వారే. గడచిన మూడు లోక్‌సభ ఎన్నికలలోనూ రెండింటిలో పింఛను అనేదే ప్రధాన రాజకీయ అంశంగా నిలిచింది. అయినప్పటికీ చర్చ మొత్తం ప్రభుత్వ ఉద్యోగుల చుట్టూనే తిరుగుతోంది తప్పించి అసంఘటిత రంగంలో పనిచేస్తున్న వారిని ఏ పార్టీ పట్టించుకోలేదు.


ఏ మూలకూ చాలని సాయం

సామాజిక భద్రత ఎండమావే
సామాన్యులకు దక్కని ఊరట
ఆదుకోని ప్రభుత్వ పథకాలు

న్యూఢిల్లీ : ప్రస్తుతం మన దేశంలో పని చేయగలిగిన వయసున్న వారి సంఖ్య అధికంగానే ఉంది. వారి ద్వారా దేశం ప్రయోజనం పొందుతోంది. కానీ 2050 నాటికి దేశ జనాభాలో వృద్ధుల సంఖ్య 20 శాతం దాటబోతోంది. 2046 వచ్చేసరికి 0-15 సంవత్సరాల మధ్య వయసున్న పిల్లల కంటే వృద్ధుల సంఖ్యే అధికంగా ఉంటుందని ఐరాస పాప్యులేషన్ ఫండ్‌కు చెందిన ఇండియా ఏజింగ్ నివేదిక చెబుతోంది. అంటే దీనర్థం ఏమిటంటే పని చేసే వారితో పోలిస్తే వారిపై ఆధారపడే వారి జనాభాయే అధికంగా ఉండబోతోందన్న మాట. పైగా అగ్నివీర్ పథకం కింద సైన్యం నియమించుకుంటున్న వారికి భవిష్యత్తులో పెన్షన్ కానీ గ్రాట్యుటీ కానీ రాదు. అంతేకాదు... సైనికులకు లభించే ఇతర సౌకర్యాలేవీ వీరికి అందుబాటులో ఉండవు. అంటే వీరు కూడా కుటుంబ సభ్యుల పైనే ఆధారపడాల్సి ఉంటుంది.

చెప్పుకుంటే సిగ్గుచేటు

గతంలో ఉన్న జాతీయ పెన్షన్ పథకం స్థానంలో కేంద్ర ప్రభుత్వం 2024 ఆగస్టులో ఏకీకృత పెన్షన్ పథకాన్ని తీసుకొచ్చింది. దీని ప్రకారం కనీసం పది సంవ త్సరాల సర్వీసు ఉన్న వారికి ప్రభుత్వ పెన్షన్ లభిస్తుంది. పాతిక సంవత్సరాలు, ఆ పైన సర్వీసు ఉంటే చివరి 12 నెలల సగటు మూల వేతనంలో 50 శాతం పెన్షన్‌గా అందుతుంది. ఇక వృద్ధాప్య పెన్షన్ విష యానికి వస్తే కేంద్రం విదిల్చే మొత్తం ఏ మూలకూ సరిపోదు. ఉదాహరణకు 75 సంవత్స రాల వృద్ధుడికి కేంద్రం నెలకు కేవలం 200 రూపా యలు మాత్రమే ఇస్తోంది. సీనియర్ సిటిజన్లకు ప్రభుత్వం కల్పిస్తున్న సామాజిక భద్రత స్థాయిని చూస్తుంటే ... 13లో



ఎమ్మెల్యేలే సో బెటర్


ఎమ్మెల్యే అయితే చాలు...ఆదాయంతో నిమిత్తం లేకుండా నెలకు ఠంచనుగా పింఛను వస్తుంది. తెలంగాణలో తొలిసారిగా ఎమ్మెల్యేగా ఎన్నికైన మాజీలకు రూ. 50వేలు పెన్షన్‌గా లభిస్తుంది. రెండోసారి ఎన్నికైతే మరో రూ. 10వేలు అదనంగా పెరుగుతుంది. దీంతో రూ.60 వేలకు చేరుతుంది. ఆ తర్వాత సీనియార్టీ ఎంతున్నా రూ. 70 వేలకు వరకు పెన్షన్‌గా వస్తుంది. ఇది మాజీ ఎమ్మెల్యేలకు లేదా వారి కుటుంబ సభ్యులకు అందుతుంది. పెద్దల సభలో ఉండే ఎమ్మెల్సీలకు ఇదే నియమావళి వర్తిస్తుంది. ఆంధ్రప్రదేశ్‌లోనూ ఇవే నిబంధనలు వర్తిస్తున్నాయి. మధ్యప్రదేశ్‌లో ఒక రోజు ఎమ్మెల్యేగా పనిచేసినా నెలకు రూ.20,000 పెన్షన్ వస్తుంది. శాసనసభ్యులకు లభిస్తున్న పెన్షన్ ఒక్కో రాష్ట్రంలో ఒక్కోలా ఉంటుంది. ఉదాహరణకు ఢిల్లీలో కనీసం రూ.15,000, హిమాచల్ ప్రదేశ్‌లో రూ.36,000 వస్తుంది. న్యాయమూర్తులైతే 12 సంవత్సరాల సర్వీసు, ప్రభుత్వాధికారులైతే 10 సంవత్సరాల సర్వీసు ఉంటే కానీ పెన్షన్ రాదు.

అందని ప్రయోజనాలు

మన దేశంలో అసంఘటిత రంగంలో పనిచేస్తున్న ఉద్యోగులకు ఎలాంటి సామాజిక భద్రతా ప్రయోజనాలు అందడం లేదు. ఉదాహరణకు హాకర్లకు పెన్షన్ పథకం లేదు. దేశంలో కోటి మంది హాకర్లు ఉన్నారని అంచనా. వారికి కనీసం ఈఎస్‌ఐ కూడా వర్తించదు. వృద్ధాప్యంలో ఆర్థిక భద్రత కల్పించే పథకాల ద్వారా లబ్ధి పొందాలని ఆశిస్తున్న దాదాపు 90 శాతం మంది కార్మికులు ఆయా పథకాలలో చేరేందుకు అనర్హులు అవుతున్నారు. ఫలితంగా పని చేసే సమయంలో బీపీఎల్‌గా గుర్తించబడని వారు వృద్ధాప్యంలో ఆ కేటగిరీలో చేరిపోతున్నారు. ఎందుకంటే వారు పని చేసే సమయంలో ఆయా పథకాలలో పొదుపు చేయలేకపోతున్నారు. వృద్ధాప్యంలో ఏదైనా ఆరోగ్య సమస్య వస్తే ఇక అంతే సంగతులు. అనధికారిక, అసంఘటిత రంగంలో పనిచేస్తున్న కార్మికుల కోసం ప్రభుత్వం కొన్ని పథకాలు ప్రవేశపెట్టినప్పటికీ అవి పెద్దగా ప్రయోజనం చేకూర్చడం లేదు.

ఈ పథకానిదీ అదే దారి

వ్యాపారులు, స్వయం ఉపాధి పొందుతున్న వారి కోసం కూడా మోడీ ప్రభుత్వం ఓ పెన్షన్ పథకాన్ని తీసుకొచ్చింది. ఇది కూడా 2019లో తెచ్చిందే. 18-40 సంవత్సరాల మధ్య వయసుండి, జీఎస్టీ టర్నోవర్ రూ.1.5 కోట్ల కంటే తక్కువ ఉన్న వారు దీనికి అర్హులు. 2023-24 నాటికి రెండున్నర కోట్ల మంది ఈ పథకంలో చేరతారని అనుకుంటే ఈ ఏడాది జనవరి 10 నాటికి చేరింది 58,653 మంది మాత్రమే. 2018 నుండి 2024 వరకూ రూ.10,000 కోట్లు ఖర్చు అవుతుందని ప్రభుత్వం అంచనా వేసింది. కానీ పెట్టిన ఖర్చేమో రూ.165 కోట్లే.



ఫార్ములా ఈ-రేస్ కేసులో
కేటీఆర్ యూ టర్న్

క్వాష్ పిటిషన్ వెనక్కి
పిటిషన్ డిస్మిస్ చేసిన సుప్రీంకోర్టు

హైకోర్టు ఆర్డర్‌లో జోక్యానికి నిరాకరణ

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

ఫార్ములా ఈ-రేస్ అక్రమాలపై ఏసీబీ నమోదు చేసిన కేసులో మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె.తారకరామారావుకు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ఈ వ్యవహారంలో ప్రస్తుత హైకోర్టు ఆర్డర్‌లో జోక్యం చేసుకునేందుకు సర్వోన్నత న్యాయస్థానం నిరాకరించింది. ఈ పిటిషన్‌ను విత్ డ్రా చేసుకునేందుకూ కేటీఆర్‌కు స్వేచ్ఛ లేదని సర్వోన్నత న్యాయస్థానం కీలక వ్యాఖ్యలు చేసింది. ఫార్ములా ఈ-రేస్‌లో ఏసీబీ ఎఫ్ఐఆర్ క్వాష్ చేయాలన్న కేటీఆర్ క్వాష్ పిటిషన్‌ను కొట్టివేస్తూ తెలంగాణ హైకోర్టు ఉత్తర్వులు ఇచ్చిన విషయం తెలిసిందే. ఈ ఉత్తర్వులను సవాల్ చేస్తూ.. కేటీఆర్ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్‌పై బుధవారం జస్టిస్ బేలా త్రివేది , జస్టిస్ ప్రసన్న వరాలేలతో కూడిన ద్విసభ్య ధర్మాసనం విచారణ చేపట్టింది. పిటిషనర్ తరపు సీనియర్ అడ్వొకేట్ ఆర్యమ సుందరం, సిద్ధార్థ దవే, ప్రభుత్వం తరపున సీనియర్ అడ్వొకేట్ ముకుల్ రోహిత్గి వాదనలు వినిపించారు. తొలుత ఆర్యమ సుందరం వాదనలు వినిపిస్తూ... ప్రభుత్వం మారగానే కుట్ర, రాజకీయ కక్ష సాధింపులో భాగంగా కేటీఆర్ పై కేసులు పెట్టారని ఆరోపించారు. ఈ డబ్బు ... 3లో

నేడు కేటీఆర్‌ను విచారించనున్న ఈడీ
'సుప్రీం'లో క్వాష్ పిటిషన్ కొట్టివేతతో మరింత ఆసక్తి

7లో..

బీఆర్ఎస్ కాదు... బీ ఆర్ఎస్ఎస్
కాంగ్రెస్ దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిన పార్టీ : సీఎం రేవంత్‌రెడ్డి



నీటి లెక్కలు తేల్చండి..

- రాష్ట్రానికి నీటి కేటాయింపులపై కేడబ్ల్యూడీటీ-2లో బలమైన వాదనలు చేయాలి
- సెక్షన్-3 పరిగణనలోకి తీసుకోవాలి
- గోదావరి-బనకచర్లపై అభ్యంతరాలతో కేంద్రం, ఏపీకి లేఖలు
- పోలవరం ముంపుపై అధ్యయనం: నీటి పారుదల శాఖ సమీక్షలో సీఎం రేవంత్‌రెడ్డి

నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

తెలంగాణకు అంతరాష్ట్ర నదీజలాల వివాద చట్టం (ఐఎస్ఆర్‌డబ్ల్యూడీఏ)-1956 సెక్షన్ 3 ప్రకారం నీటి కేటాయింపులు చేపట్టాలనే విషయంపై కష్ణాజలాల వివాదాల ట్రిబ్యునల్-II (కేడబ్ల్యూడీటీ-2) ఎదుట బలమైన వాదనలు వినిపించాలని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి ఆదేశించారు. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం(ఏపీఆర్ఏ)- ... 3లో

స్వాతంత్ర్యంపై భగవత్‌వి
దేశద్రోహం వ్యాఖ్యలే...

- రాజ్యాంగం చెల్లదన్నట్టుగా మాట్లాడుతున్నారు
- మరో దేశం అయితే ఆయన కటకటాల్లోనే : కాంగ్రెస్ కార్యాలయ ప్రారంభోత్సవంలో రాహుల్ గాంధీ



నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

దేశానికి స్వాతంత్ర్యం 1947లో రాలేదని, రామ్ మందిర్ నిర్మాణం జరిగినప్పుడే వచ్చిందని ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ అన్నారని ..ఆయన చేసిన వ్యాఖ్యలు దేశద్రోహం కిందకు వస్తాయని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ అన్నారు. ఆలిండియా కాంగ్రెస్ కమిటీ (ఏఐసీసీ) నూతన కార్యాలయాన్ని బుధవారం పార్టీ అగ్రనేత సోనియా గాంధీ ప్రారంభించారు. ఏఐసీసీ అధ్య క్షుడు మల్లికార్జున ఖర్గే నూతన భవనంలో కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగురవేశారు. ఈ భవనానికి ఇందిరా భవన్‌గా నామకరణం చేశారు. నూతన కార్యాలయం ప్రారంభోత్సవ కార్యక్రమంలో రాహుల్ గాంధీ మాట్లాడుతూ.. మరో దేశం అయితే భగవత్‌ను అరెస్టు చేసేవారని ఆ కేసులో భగ వత్‌ను విచారించే వారన్నారు. రాజ్యాం గం చెల్లదు అన్నట్టుగా ఆయన మాట్లాడుతు న్నారని విమర్శిం చారు. పబ్లిక్‌గా.. ధైర్యంగా ఆయన మాట్లాడుతు న్నారని, మరో దేశంలో అయితే ఆయన్ను అరెస్టు చేసేవారని రాహుల్ పేర్కొన్నారు. 1947లో ... 7లో



రాష్ట్ర సమగ్రాభివృద్ధికి
ప్రజా పోరాటాలు

సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి

నల్లగొండలో ఆ పార్టీ రాష్ట్ర 4వ మహాసభ పోస్టర్ల ఆవిష్కరణ

నవతెలంగాణ-క్లాక్‌టవర్

రాష్ట్ర సమగ్ర అభివృద్ధి కోసం ప్రజా పోరాటాలు నిర్వహిస్తామని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి అన్నారు. జనవరి 25వ తేదీ నుంచి 28 వరకు సంగారెడ్డి పట్టణంలో జరగనున్న సీపీఐ(ఎం) రాష్ట్ర 4వ మహాసభ పోస్టర్లను బుధవారం నల్లగొండ పట్టణంలోని దొడ్డి కొమరయ్య భవన్‌లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉద్యమాల దిక్సూచి, ... 13లో

మెటాకు సమన్లు

జూకర్‌బర్గ్ వ్యాఖ్యలపై పార్లమెంటరీ కమిటీ
సారీ చెప్పిన అమెరికా సంస్థ



వివరాలు 7లో..

నిన్న సుప్రీంకోర్టు.. నేడు హైకోర్టు

లైంగికదాడి కేసులో ఆశారాంకు బెయిల్
రాజస్థాన్ ఉన్నత న్యాయస్థానం ఉత్తర్వులు

3లో



కేజ్రీవాల్ నామినేషన్ వేళ
ఈడీ విచారణకు గ్రీన్ సిగ్నల్

ఆయనపై బీజేపీ ఆపరేషన్

13లో





నిజామాబాద్‌లో పసుపు బోర్డు

వర్చువల్‌గా ప్రారంభించిన కేంద్రమంత్రి పియూష్ గోయల్

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ


నిజామాబాద్‌లో పసుపు బోర్డు ఏర్పాటు చేస్తున్నట్టు కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి పియూష్ గోయల్ తెలిపారు. నిజామాబాద్ ఎంపీ అరవింద్‌తో కలిసి మంగళవారం వర్చువల్‌గా జాతీయ పసుపు బోర్డును ప్రారంభించారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ఓ హోటల్‌లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఆర్మూర్, అర్బన్ ఎమ్మెల్యేలు, అధికారులు, నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పియూష్ గోయల్ మాట్లాడుతూ.. ప్రధాని మోడీ ఆశీస్సుల కారణంగానే పసుపు బోర్డు నిజామాబాద్‌లో ఏర్పాటు చేస్తున్నామని, తొలి పసుపు బోర్డు చైర్మెన్ పల్లె గంగా రెడ్డికి అభినందనలు తెలిపారు. ప్రపంచ వ్యాప్తంగా రైతుల ఉత్పత్తులు గతంలో ఎక్కువగా ... 7లో

దల్లేవాల్ నిరాహార దీక్షకు 50 రోజులు

మోడీ సర్కారు నుంచి స్పందన కరువు

రైతు సంఘం నాయకుడు జగ్జిత్ దల్లేవాల్ నిరాహారదీక్ష చేపట్టి 50 రోజులు పూర్తయింది. ఆయన ఆరోగ్య పరిస్థితి క్షీణిస్తున్నదని వైద్యులు అంటున్నారు. 70 ఏండ్ల వయసున్న ఆయన.. ఓ క్యాన్సర్ బాధితుడు. రైతు డిమాండ్ల సాధనే లక్ష్యంగా నిరాహార దీక్షలో కూర్చున్న దల్లేవాల్ .. వైద్య సహాయాన్ని సైతం నిరాకరించారు. ఇప్పుడు ఆయన పరిస్థితిపై ఆందోళన వ్యక్తమవుతున్నది. అయినప్పటికీ, కేంద్రంలోని మోడీ సర్కారు ఈ విషయం పట్టించుకోవటం లేదు. కనీస స్పందనా కరువైందని రైతులు, రైతు సంఘాల నాయకులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

కేంద్రంపై రైతు సంఘాల ఆగ్రహం



న్యూఢిల్లీ : రైతు సమస్యల పరిష్కారానికి కేంద్రం దిగివచ్చేవరకు పోరాటం చేస్తానంటూ సంయుక్త కిసాన్ మోర్చా (నాన్-పొలిటికల్) కన్వీనర్‌గా ఉన్న దల్లేవాల్ ఆమరణ దీక్ష చేస్తున్నారు. ప్రాణం పోయినా పర్వాలేదు. దీక్షను ఆపనంటూ భీష్మించుకుని పోరుబాట పట్టారు. దల్లేవాల్‌ది పంజాబ్‌లోని ఫరీద్‌కోట్. పంటలకు కనీస మద్దతు ధర(ఎంఎస్పీ)కు చట్టబద్ధతను డిమాండ్ చేస్తూ గతేడాది నవంబర్ 26 నుంచి ఆయన నిరాహార దీక్ష చేస్తున్నారు. వాస్తవానికి, ఎంఎస్పీ విషయంలో 2020-21లో రైతుల నిరసనలకు దిగొచ్చి మోడీ సర్కారు హామీనిచ్చింది. ఆ హామీ అమలు, చట్టబద్ధత కోసమే దల్లేవాల్ తన పోరాటాన్ని సాగిస్తున్నారు. ఈ హామీ విషయంలో కేంద్రం ... 13లో

111 మంది రైతుల ఆమరణ దీక్ష



నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

పంటలకు కనీస మద్దతు ధర ప్రకటించాలని కోరుతూ రైతు నేత జగ్జీత్ సింగ్ దల్లేవాల్ 50 రోజులుగా చేస్తున్న ఆమరణ నిరాహార దీక్షకు మద్దతుగా 111 మంది రైతులు ఆమరణ దీక్ష మొదలుపెట్టారు. హర్యానాలోని ఖనౌరి సరిహ ద్దుల్లో నల్ల దుస్తులు ధరించి బుధ వారం నిరస నకు దిగారు. రైతులు చేపడు తున్న ఈ ఆమరణ దీక్షను అడ్డుకునేందుకు హర్యానా బోర్డర్ సమీ పంలో భారీగా పోలీసులు మోహరిం చారు. దల్లే వాల్ ఆమ రణ దీక్ష నేటితో 50వ రోజుకు ...13లో

బిజినెస్

మెటాలో 3600 మందిపై వేటు



● ఆందోళనలో ఉద్యోగులు

శాన్‌ఫ్రాన్సిస్కో : ఐటీ ఉద్యోగులకు మెడపై కత్తి వేలాడుతోంది. గత రెండేండ్లుగా టెక్ కంపెనీలు తమ ఉద్యోగులను ఎప్పుడు తొలగిస్తాయే తెలియని దుస్థితి నెలకొంది. గూగుల్, మైక్రోసాఫ్ట్, మెటా తదితర పలు కంపెనీలు తమ ఉద్యోగుల్ని వరుసగా తొలగిస్తున్నాయి. ఆర్థిక మాంద్యం భయాలు, పొదుపు చర్యల్లో భాగంగా సిబ్బందికి ఎసరు పెడుతున్నాయి. తాజాగా టెక్ దిగ్గజం, ఫేస్‌బుక్, వాట్సాప్, ఫేస్‌బుక్ మాతృసంస్థ మెటా తన వేలాది ఉద్యోగులను ఇంటికి పంపించాలని నిర్ణయించింది. దాదాపు 3600 మంది ఉద్యోగులను తొలగించాలని నిర్ణయించింది. కంపెనీ తన అంతర్గత మెమోలో ఈ విషయాన్ని వెల్లడించింది. పేలవమైన పనితీరును కనబర్చిన వారికి ఉద్వాసన పలికినట్టు తెలిపింది. ఈ సంఖ్య దాదాపుగా మెటా మొత్తం ఉద్యోగుల్లో 5 శాతానికి సమానం. మార్క్ జుకర్‌బర్గ్ తీసుకున్న ఈ నిర్ణయంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మెటాలో దాదాపు 72,400 మంది ఉద్యోగులు ఉన్నారు.

ఉద్వాసనకు గురైన ఉద్యోగులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. సంస్థ తమను ఉద్యోగాల్లోకి తీసుకున్న సమయంలో నైపుణ్యాల గురించి తెలియలేదా..? అని వారు ప్రశ్నిస్తున్నారు. ఆకస్మాత్తుగా తొలగింపు చేస్తే ఎలా అని అడుతున్నారు. కొత్త వారిని తీసుకున్న తమకంటే బాగా పని చేస్తారనే గ్యారంటీ ఏంటని వారు ప్రశ్నిస్తున్నారు. ఉద్యోగుల జీతాలు పెరిగే సమయంలో ఇలా ఏదో ఒక కారణం చెప్పి తొలగింపులకు పాల్పడుతున్నారని అంటున్నారు. ఇతర అమెరికన్ టెక్ కంపెనీల్లోనూ ఇదే తొలగింపుల పర్వం కొనసాగుతోంది. గత వారం మైక్రోసాఫ్ట్ కూడా తన ఉద్యోగులలో 1 శాతం మందిని తొలగించింది. ఈ వ్యక్తులందరినీ పేలవమైన పనితీరు జాబితాలో చేర్చింది. కంపెనీలో నిర్వహణ స్థాయిని పెంచాలని, పేలవమైన పనితీరు కనబరిచే ఉద్యోగులను తొలగించాలని నిర్ణయించుకున్నట్టు వెల్లడించింది. కృత్రిమ మేధా (ఏఐ) కారణంగా సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు రాబోయే కాలంలో మరిన్ని ఉద్యోగాలు కోల్పోయే పరిస్థితి ఏర్పడింది.

రూపాయి పతనం ఆర్బీఐకి సవాల్

● దిగుమతులపై త్వరలో సుంకాల పెంపు

● ఇవై అంచనా



న్యూఢిల్లీ : అంతర్జాతీయ మార్కెట్‌లో డాలర్‌తో రూపాయి మారకం రికార్డ్ స్థాయిలో పడిపోతున్న నేపథ్యంలో రూపీ విలువ కట్టడిపై కేంద్రం దృష్టి పెట్టనుందని టాక్స్ కన్సల్టెంట్ సంస్థ యర్నెస్ట్ అండ్ యంగ్ (ఇవై) అంచనా వేసింది. రూపాయి పతనాన్ని నిరోధించేందుకు ప్రభుత్వం రానున్న బడ్జెట్‌లో దిగుమతులపై అధిక సుంకాలను విధించే అవకాశాన్ని పరిశీలించవచ్చని ఇవై చీఫ్ పాలసీ అడ్వైజర్ డికె శ్రీవాస్తవ పేర్కొన్నారు. దిగుమతులపై అధిక పన్నులతో డాలర్ల డిమాండ్‌ను అరికట్టగలదని పేర్కొన్నారు. శ్రీవాస్తవ ప్రస్తుతం 15వ ఆర్థిక సంఘం సలహామండలి సభ్యుడిగా కూడా ఉన్నారు.

"అమెరికా డాలర్‌తో పోలిస్తే రూపాయి విలువ అకస్మాత్తుగా క్షీణించడంతో బడ్జెట్ రూపకర్తలకు, ద్రవ్య విధానపరంగా రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా(ఆర్బీఐ)కి సవాలుగా మారుతుంది. అమెరికా ఆర్థిక వ్యవస్థ పుంజుకుంటోందనే అంచనాలతో ప్రపంచంలోని ఆర్థిక వనరులు అక్కడికి తరలిపోతున్నాయి. రూపాయి సహా ఇతర యూరోపియన్ కరెన్సీలు కూడా ఒత్తిడిని ఎదుర్కొంటున్నాయి. ఈ క్రమంలో రూపాయి పతన కట్టడికి రానున్న బడ్జెట్‌లో సుంకం రేట్లను పరిశీలించే అవకాశం ఉంది. దిగుమతులపై సుంకాలు విధించడం ద్వారా భారత ఆర్థిక వ్యవస్థకు మద్దతును లభించనుంది. ఫలితంగా దిగుమతి సుంకం ద్వారా వచ్చే ఆదాయం పెరుగుతుంది. దీంతో డాలర్‌కు డిమాండ్ తగ్గనుంది." అని శ్రీవాస్తవ పేర్కొన్నారు. జనవరి 13న అమెరికా డాలర్‌తో రూపాయి మారకం విలువ ఒక్క రోజులోనే 66 పాయింట్లు పతనమై చరిత్రలోనే తొలిసారిగా 86.70 కనిష్ట స్థాయికి దిగజారింది. గత రెండు వారాల్లో దీని విలువ ఒక్క రూపాయి కంటే ఎక్కువగా పడిపోయింది. ఈ క్రమంలో భారత కరెన్సీ పతనాన్ని అదుపు చేయడానికి సుంకాల పెంపు మద్దతును ఇవ్వనుందని శ్రీవాస్తవ పేర్కొన్నారు.

హల్దీరామ్‌లో వాటాలపై పెప్సీకో దృష్టి



న్యూఢిల్లీ : ప్రముఖ తినుబండారాల సంస్థ హల్దీరామ్‌లో వాటాల కొనుగోలుపై కార్పొరేట్ గ్లోబల్ దిగ్గజం పెప్సీకో దృష్టి పెట్టిందని సమాచారం. ఆ సంస్థలో వాటాల స్వాధీనం కోసం చర్చలు ప్రారంభించిందని రిపోర్టులు వస్తోన్నాయి. అగర్వాల్ కుటుంబం నిర్వహిస్తున్న హల్దీరామ్‌లో మైనారిటీ వాటా 10 శాతం కోసం ఇప్పటికే టెమాసెక్, ఆల్ఫావేస్ గ్లోబల్ సంప్రదింపులు చేస్తుండగా.. తాజాగా ఈ రేసులో పెప్సీకో చేరింది. హల్దీరామ్ విలువను రూ.85,000-90,000 కోట్లు లెక్కగట్టినట్లు తెలుస్తోంది. ఈ సంస్థ దాదాపుగా 500 వరకు ఉత్పత్తులను విక్రయిస్తోంది.

వారెన్ బఫెట్ వారసుడిగా హువర్డ్



వాషింగ్టన్ : ప్రపంచంలోనే అతిపెద్ద కుబేరుల్లో ఒక్కరైనా వారెన్ బఫెట్ తన వారసుడిగా హువర్డ్ బఫెట్‌ను ప్రకటించారు. దీంతో హువర్డ్ బెర్క్‌షైర్ హాత్‌వే కంపెనీకి ఛైర్మెన్‌గా బాధ్యతలను చేపట్టనున్నారు. ప్రస్తుతం బెర్క్‌షైర్ వ్యాపార విలువ లక్ష కోట్ల డాలర్లుగా ఉంది. భారత కరెన్సీలో ఈ విలువ దాదాపు రూ.86 లక్షల కోట్లు. ప్రస్తుతం వారెన్ బఫెట్‌కు 94 ఏండ్లు.తన సంపదలో అత్యధిక మొత్తం కొత్తగా ఏర్పాటు చేసిన ఛారిటబుల్ ట్రస్ట్‌కు రాసి ఇచ్చినట్లు బఫెట్ ఇటీవల ఓ ఇంటర్వ్యూలో తెలిపారు. తన ముగ్గురు పిల్లలకు అతి తక్కువ సంపద మాత్రమే ఇస్తున్నట్టు వెల్లడించారు.

వేగంగా క్లెయింల పరిష్కారం : మీషో

హైదరాబాద్ : తమ సంస్థ క్రయ, విక్రేతల క్లెయింలను అత్యంత వేగంగా పరిష్కరిస్తున్నట్టు ఈ-కామర్స్ వేదిక మీషో తెలిపింది. విక్రేతలను శక్తివంతం చేయడం, పారదర్శక అనుభవాన్ని అందించడంలో నిబద్ధతను కలిగి ఉన్నట్టు పేర్కొంది. వేగవంతమైన పరిష్కారాలు, అధునాతన తనిఖీలు, చురుకైన చర్యలతో విక్రేతల సమాజంలో మరింత నమ్మకాన్ని పెంపొందించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్టు పేర్కొంది. మే 2024 నుంచి మీషో దాని క్లెయిమ్‌ల ఆమోద ప్రక్రియను గణనీయంగా మెరుగుపరిచి పేర్కొంది. క్లెయిమ్‌ల పరిష్కార సమయాన్ని దాదాపు 70 శాతం వరకు తగ్గించినట్టు తెలిపింది.

ఐఎంజీసీతో జీఐసీ హౌసింగ్ హెచ్‌ఎఫ్ఎల్ ఒప్పందం

న్యూఢిల్లీ : తనఖా గ్యారెంటీ సంస్థ అయిన ఇండియా మార్ట్‌గేజ్ గ్యారెంటీ కార్పొరేషన్ (ఐఎంజీసీ) గృహ రుణ ఉత్పత్తులను అందించడానికి ప్రముఖ హౌసింగ్ ఫైనాన్స్ కంపెనీలలో ఒకటైన జీఐసీ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (జీఐసీహెచ్‌ఎఫ్ఎల్)తో తన వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని ప్రకటించింది. ఈ ఒప్పందంలో భాగంగా గృహ ఫైనాన్స్ రంగంలో అవకాశాలు, స్థోమతను పెంచడానికి ప్రత్యేకంగా రూపొందించబడిందని ఐఎంజీసీ చీఫ్ అలయన్స్ ఆఫీసర్ అకృతి సింగ్ తెలిపారు. వినూత్న తనఖా హామీ పరిష్కారాలను తీసుకురావడానికి జీఐసీహెచ్‌ఎఫ్ఎల్‌తో భాగస్వామ్యం చేసుకోవటానికి తాము సంతోషిస్తున్నామన్నారు.

ఎనిమిది కిలోమీటర్ల డోలీమోత

● రహదారి సదుపాయం లేక నిండుగర్భిణి అవస్థ

● పాపకు జన్మనిచ్చిన మహిళ



సీలేరు : రహదారి సౌకర్యం లేకపోవడంతో గిరిజనులకు డోలీ మోతలు తప్పడం లేదు. పురిటి నొప్పులు వచ్చిన గర్భిణులను, అస్వస్థతకు గురైన బాలింతలను ఆస్పత్రికి తరలించాలంటే డోలీ కట్టాల్సిందే. ఎన్ని ప్రభుత్వాలు గిరిజనుల తలరాతలు మాత్రం మారడం లేదు. గిరి గ్రామాలన్నింటికీ రహదారుల కల్పన పాలకుల నోటిమాటగానే మిగిలింది. వెరసి ఆదివాసీలకు అవస్థలు తప్పడం లేదు. అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు ఏజెన్సీలో డోలీ మోతలు నిత్యకృత్యమయ్యాయి. తాజాగా ఓ గర్భిణిని ఎనిమిది కిలోమీటర్ల మేర డోలీపై తీసుకువెళ్లారు. సరైన రోడ్డు సదుపాయం లేక, అంబులెన్స్ వచ్చే వీలు లేకపోవడంతో కుటుంబీకులు డోలీపై తీసుకువచ్చిన ఘటన మంగళవారం జిల్లాలో చోటుచేసుకుంది. స్థానికుల వివరాల మేరకు.. జికె.వీధి మండలం దేవరపల్లి పంచాయతీ గూనలంక గ్రామానికి చెందిన నిండు గర్భిణి గెమ్మెల దేవికి ప్రసవ సమయం కావడంతో పురిటినొప్పులు వచ్చాయి. ఆ గ్రామానికి రహదారి సౌకర్యం లేకపోవడంతో అంబులెన్స్ వచ్చే వీల్లేకుండా పోయింది. దీంతో గూనలంక నుంచి ఆర్‌వి.నగర్ వరకూ సుమారు ఎనిమిది కిలోమీటర్ల మేర ఆమెను డోలీ మోతతో తీసుకొచ్చారు. అక్కడి నుంచి అంబులెన్స్‌లో చింతపల్లి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. సుఖప్రసవం అనంతరం పాపకు జన్మనిచ్చారు.

పెనుకొండలో అమానుషం..!

● మహిళను వివస్త్రను చేసి... జుట్టు కత్తిరించిన వైనం

● ప్రేమ జంటకు సహకరించిందనే నెపంతో దాడి

పెనుకొండ : శ్రీ సత్యసాయి జిల్లా పెనుకొండ మండలంలో అమానుష ఘటన చోటు చేసుకుంది. ప్రేమ జంటకు సహకరించిందన్న కారణంతో ఓ వివాహితను వివస్త్రను చేసి జుట్టు కత్తిరించారు. ఈ సంఘటన పెనుకొండ మండలంలో బుధవారం చోటుచేసుకుంది. పోలీసుల వివరాల మేరకు.. గ్రామంలో ఇటీవల ఓ ప్రేమ జంట ఇల్లు వదలి పారిపోయారు. వీరికి అదే గ్రామంలో నివాసముంటున్న మహిళ సహకరించిందనే నెపంతో ప్రేమికురాలి తల్లిదండ్రులు, బంధువులతో పాటు దాదాపు 22 మంది ఆమె ఇంటిపై దాడి చేశారు. చీర లాగి, జుట్టు కత్తిరించారని బాధితురాలు వాపోయారు. ఆమెకు పెనుగొండ ప్రభుత్వ ఆస్పత్రిలో ప్రథమ చికిత్స అందించారు.

బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు కియా ఇండస్ట్రియల్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ రాజేష్ తెలిపారు.

తెలంగాణ ఇన్‌సర్వీస్ వైద్యులకు సుప్రీంకోర్టులో ఊరట

● మంత్రి దామోదర రాజనర్సింహకు ధన్యవాదాలు : తెలంగాణ పీజీ ఇన్‌సర్వీస్ వైద్యులు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

తెలంగాణ స్థానికత కలిగి గతంలో తెలంగాణ రాష్ట్రం బయట ఎంబీబీఎస్ పూర్తి చేసిన ఇన్‌సర్వీస్ వైద్యులకు పీజీ వైద్య విద్య అడ్మిషన్లలో అవకాశం దక్కేలా సానుకూలంగా స్పందించిన రాష్ట్ర ప్రభుత్వానికి, వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహకు తెలంగాణ పీజీ ఇన్‌సర్వీస్ వైద్యులు ధన్యవాదాలు తెలిపారు. ఈ మేరకు బుధవారం నాయకులు డాక్టర్ కత్తి జనార్ధన్ తదితరులు ఒక ప్రకటన విడుదల చేశారు. మంత్రి దామోదర రాజనర్సింహ అభ్యర్థుల తరపున ప్రత్యేక చొరవ తీసుకున్నారని గుర్తుచేశారు. అడ్మిషన్లలో అవకాశం కల్పించాలని సుప్రీంకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేయడం ఊరట కలిగించిందని తెలిపారు. సుప్రీంకోర్టులో ఇన్ సర్వీస్ వైద్యుల తరపున అడ్వొకేట్ శ్రీరాం వాదనలు వినిపించినట్టు తెలిపారు. తెలంగాణ స్థానికత కలిగి గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎంబీబీఎస్ మాత్రమే తెలంగాణ బయట పూర్తి చేసి తిరిగి సొంత రాష్ట్రంలో సుదీర్ఘకాలంగా కాంట్రాక్ట్ వైద్యులుగా సేవలందిస్తున్నారని తెలిపారన్నారు. దాదాపు ఆరు నుంచి 10 ఏండ్లపాటు తెలంగాణ ప్రజలకు సేవలందిస్తున్న వారికి ఇన్‌సర్వీస్‌లో పీజీ చేసే అర్హత ఉందంటూ వాదించారని చెప్పారు. వాదనల అనంతరం రాష్ట్ర ప్రభుత్వ న్యాయవాదులు శంకర్ నారాయణ, శ్రవణ్ కుమార్‌లకు సుప్రీంకోర్టు ఇన్ సర్వీస్ డాక్టర్లకు పీజీ అడ్మిషన్లలో అవకాశం కల్పించాలని సూచనలు చేసిందని తెలిపారు. ఇందుకు ఆ లాయర్లు కూడా సుముఖత వ్యక్తం చేసి ఒప్పుకున్నారని పేర్కొన్నారు.

కేజ్రీవాల్‌కు ఇల్లు..కారు లేవట

● ఆప్ అధినేత ఆస్తుల విలువ రూ.1.73 కోట్లు

● అఫిడవిట్‌లో వెల్లడి

న్యూఢిల్లీ : ఢిల్లీ మాజీ సీఎం, ఆప్ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ న్యూఢిల్లీ అసెంబ్లీ స్థానం నుంచి నామినేషన్ దాఖలు చేశారు. తనకు రూ.1.73 కోట్ల ఆస్తులు ఉన్నాయని తాజా అఫిడవిట్ ద్వారా వెల్లడించారు. ఎన్నికల కమిషన్‌కు సమర్పించిన పత్రాల ప్రకారం బ్యాంకులో ఆయనకు 2.96 లక్షల సేవింగ్స్, రూ.50వేల నగదు ఉంది. మొత్తం స్థిరాస్తుల విలువ రూ.1.7 కోట్లుగా ప్రకటించారు. తనకు సొంత ఇల్లు, కారు లేవనే విషయాన్ని నామినేషన్ పత్రాల్లో పొందుపరిచారు. ఎన్నికల సంఘానికి సమర్పించిన అఫిడవిట్ ప్రకారం 2023-2024లో ఆయనకు రూ.7.21 లక్షల ఆదాయం సమకూరింది. ఆయన సతీమణి సునీతా కేజ్రీవాల్ మొత్తం ఆస్తుల విలువ రూ.2.5 కోట్లు. అందులో రూ.కోటికి పైగా చరాస్తులు. వాటిలో రూ.25 లక్షల విలువైన 320 గ్రాముల బంగారం, రూ.92వేల విలువైన కేజీ వెండి ఉన్నట్టు పేర్కొన్నారు. సునీతకు గురుగ్రామ్‌లో ఇల్లు, సొంతంగా కారు ఉన్నట్టు తెలిపారు. దంపతులిద్దరి ఆస్తుల విలువ రూ.4.23 కోట్లుగా ప్రకటించారు.న్యూ ఢిల్లీ స్థానం నుంచి పోటీ చేస్తున్న కేజ్రీవాల్ 2020లో తన ఆస్తుల విలువ రూ.3.4 కోట్లు అని ప్రకటించారు. 2015లో రూ.2.1 కోట్లు అని తెలిపారు. ఆప్ సీనియర్ నేత, మంత్రి సత్యేంద్ర జైన్ కూడా నామినేషన్ దాఖలు చేశారు. షకూర్ బస్తీ నుంచి పోటీ చేస్తున్న ఆయన తన ఆస్తుల విలువ రూ.4.4 కోట్లు అని వెల్లడించారు.

భారత్, అమెరికా భద్రతా ప్రయోజనాలపై ఆరా

న్యూఢిల్లీ : భారత్, అమెరికా భద్రతా ప్రయోజనాలను దెబ్బతీస్తున్న కొన్ని సంఘటిత క్రిమినల్ గ్రూపులు, తీవ్రవాద సంస్థల కార్యకలాపాలపై ఉన్నత స్థాయి విచారణా కమిటీ తన నివేదికను అందచేసింది. ఖలిస్తానీ వేర్పాటువాది గురుపత్వంత్ సింగ్ పన్నూన్‌ను భారతీయ ఏజెంట్లు హతమార్చేందుకు ప్రయత్నించారని అమెరికా ఆరోపించిన నేపథ్యంలో భారత ప్రభుత్వం ఈ దర్యాప్తుకు ఆదేశాలు జారీ చేసింది.

ADROIT INFOTECH LIMITED
(CIN:L72300TG1990PLC011129)
REGISTERED OFFICE: Plot No.7A, Road No.12, MLA Colony, Banjara Hills, Hyderabad -500034, Tel:+91-40-2355 2284/85/86 ,Fax:+91-40-2355 2283, E-Mail: cs@adroitinfotech.com, website: www.adroitinfotech.com

ప్రకటన

ఇందుమూలంగా ప్రకటన ఇవ్వడమేమనగా సవరించినట్లు సెబీ (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ & డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 47తో చదువగల రెగ్యులేషన్ 29ను అనుసరించి 31 డిసెంబర్, 2024తో ముగిసిన త్రైమాసికం/తొమ్మిది నెలల కాలవ్యవధి కొరకు కంపెనీ యొక్క ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాలను పరిగణించుటకు, రికార్డుపైకి తీసుకొనుటకు మరియు ఆమోదించుటకు సంబంధించి కంపెనీ యొక్క రిజిష్టర్డు ఆఫీసు వద్ద బుధవారం 22 జనవరి, 2025న సా. 5.00గం.లకు కంపెనీ యొక్క బోర్డు ఆఫ్ డైరెక్టర్ల సమావేశం నిర్వహించబడును.

ఈ సమాచారం కంపెనీ వెబ్‌సైట్: www.adroitinfotech.com వద్ద మరియు స్టాక్ ఎక్ఛేంజిల యొక్క వెబ్‌సైట్ నందు కూడా అందుబాటులో ఉంటుంది.

బోర్డు ఉత్తర్వుల మేరకు
సం/-
పియూష్ ప్రజాపతి
కంపెనీ సెక్రటరీ & కంప్లియన్స్ ఆఫీసర్

ప్రదేశం: హైదరాబాద్
తేది: 15-01-2025

ICICI Bank బ్రాంచ్ ఆఫీసు : ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్, ఐసిఐసిఐ బ్యాంక్ టవర్స్, ప్లాట్ నెం. 12, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్, నానక్‌రామ్‌గూడ, గచ్చిబౌలి, హైదరాబాద్-500032, తెలంగాణ, ఇండియా.

SARFAESI యాక్ట్, 2002 క్రింద హామీగల ఆస్తి యొక్క అమ్మకం కొరకు టెండరు-కం-ఇ వేలం

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ యొక్క రూల్ 8 (6)నకు నిబంధన చూడండి

స్థిరాస్తి / సెక్యూర్డ్ అసెట్ యొక్క అమ్మకం కొరకు బహిరంగ ప్రకటన

ఇందుమూలంగా సాధారణ ప్రజానీకానికి మరియు ప్రత్యేకంగా రుణగ్రహీతలు, తాకట్టుదారు మరియు హామీదారులకు తెలియజేయునది ఏమనగా, ఇక్కడ క్రింద ("సెక్యూర్డ్ అసెట్") మరింత పూర్తిగా వివరించిన స్థిరాస్తులను ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ ("సెక్యూర్డ్ క్రెడిటర్")కు తాకట్టు పెట్టబడినవి, ఏవైతే ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి చేత భౌతిక స్వాధీనంలోకి తీసుకోబడినవో, వాటిని "ఎక్కడ ఉన్నది అక్కడ అలాగే ఉన్నది" ఉన్నట్లుగానే అక్కడ ఏది ఉంటే" అలాగే రుణము మరియు "ఏవిధమైన రీకోర్స్ లేకుండా" ప్రాతిపదిత బకాయి మొత్తాన్ని రాబట్టుకోవడం కొరకు అమ్మబడును, ఇక్కడ క్రింద వివరించిన ప్రకారం

రుణగ్రహీత / తాకట్టుదారు / హామీదారుల పేరు	బకాయి మొత్తం	సెక్యూర్డ్ అసెట్ యొక్క వివరాలు	రిజర్వ్ ధర / ధరావతు (ఇఎండి) / ఇంక్రిమెంట్ బిడ్	ఇ-వేలం తేది & సమయం
రుణగ్రహీత : ఎం/ఎస్ రాజ్‌వీర్ ఇండస్ట్రీస్ లిమిటెడ్, 1వ అంతస్తు, సూర్య టవర్స్, 105, ఎస్.పి రోడ్, సికింద్రాబాద్ -500003., తాకట్టుదారు : ఎం/ఎస్ బాలాజీ ఎంటర్‌ప్రైజెస్, సూర్య టవర్స్, 105, ఎస్.పి రోడ్, సికింద్రాబాద్-500003., హామీదారులు : శ్రీ. ఉపేందర్‌కుమార్ అగర్వాల్, కుమారి ఉషాబాయి అగర్వాల్, శ్రీ. రితేశ్‌కుమార్ అగర్వాల్, కుమారి అర్తి అగర్వాల్.	రూ. 1,58,01,520-23/- డిసెంబర్ 30, 2024 నాటికి, ఆ తర్వాత వడ్డీ మరియు చార్జీలు ఉంటాయి.	భూమి విస్తీర్ణం : 8142-84 చ.గజాలు, ప్లాట్ నెంబర్లు : డి9, 10 మరియు డి11 నుంచి డి13 వద్ద బిల్డింగ్‌లతోపాటు, ఇండస్ట్రియల్ ఎస్టేట్, మహబూబ్‌నగర్, తెలంగాణ, (షెడ్యూల్-1 క్రింద మరింత పూర్తిగా వివరించబడినది)	రిజర్వ్ ధర : రూ.7,20,00,000/ ఇఎండి : రూ. 72,00,000/- ఇంక్రిమెంట్ బిడ్ : రూ. 1,00,000/- మల్టిపుల్స్‌లో	ఫిబ్రవరి 12, 2025, సా. 03:00 గం. నుంచి సా.4:00 గం. వరకు, ఐదు నిమిషాల చొప్పున అపరిమిత పొడిగింపుతో

1. ఐసిఐసిఐ బ్యాంక్ పర్యవేక్షణ క్రింద ఐసిఐసిఐ బ్యాంక్ చేత ఆమోదం పొందిన సర్వీస్ ప్రొవైడర్ ఎం/ఎస్. నెక్సెన్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ (డిస్పోజల్ హబ్) (https://DisposalHub.com) ద్వారా టెండర్ కమ్ ఇ-వేలం ద్వారా సెక్యూర్డ్ అసెట్ అమ్మబడును.
2. ఆసక్తిగల బిడ్డర్ ధరావతు ("ఇఎండి")ని ఫిబ్రవరి 11, 2025, సా.03:00 గం.కు ముందుగా చెల్లించాలి, క్రాస్డ్ డిమాండ్ డ్రాఫ్ట్/పే ఆర్డర్ ద్వారా ఏ షెడ్యూల్డ్ బ్యాంక్/నేషనలైజ్డ్ బ్యాంక్ ద్వారా "ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్, ఎ/సి రాజ్‌వీర్ ఇండస్ట్రీస్ లిమిటెడ్" పేరు మీద తీయాలి, అన్ని బ్రాంచ్‌లలో చెల్లింపయ్యేలా లేదా ఎన్ఇఎఫ్‌టి/ఆర్‌టిజిఎస్ ద్వారా చెల్లించాలి, డిజైనేటెడ్ అకౌంట్, ఎ/సి నెం. 0104SL0COLLN, ఐఎఫ్ఎస్‌సి కోడ్ : ICIC0000104, అకౌంట్ పేరు : ఇన్‌ల్యాండ్ కలెక్షన్ లయేబిలిటీస్, లోన్ ఎ/సి : రాజ్‌వీర్ ఇండస్ట్రీస్ లిమిటెడ్.
3. బిడ్లను టెండర్ డాక్యుమెంట్‌లో ఇచ్చినట్లు నిర్దేశించిన ఫార్మాట్లలో "ది ఆథరైజ్డ్ ఆఫీసర్, ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్, ఐసిఐసిఐ బ్యాంక్ టవర్స్, ప్లాట్ నెం. 12, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్, నానక్‌రామ్‌గూడ, గచ్చిబౌలి, హైదరాబాద్-500032 కు ఎలక్ట్రానిక్ విధానంలో లేదా భౌతిక విధానంలో సమర్పించాలి, డాక్యుమెంటరీ సాక్ష్యంతోపాటు, కెవైసి డాక్యుమెంట్లు (అటెస్ట్ చేయించిన పాన్ కార్డు, గుర్తింపు మరియు చిరునామాకు సాక్ష్యాధారం), బిడ్ ఫారంకు అటాచ్ చేయాలి,ఆర్‌టిజిఎస్/ఎన్ఇఎఫ్‌టి/ డిమాండ్ డ్రాఫ్ట్/పే ఆర్డర్ ద్వారా ఇఎండి చెల్లించిన ప్రూఫ్‌తోపాటు, ఫిబ్రవరి 11, 2025, సా. 03:00 గం.కు ముందుగా. కవర్ మీద "బిడ్ ఫారం అండ్ ఇఎండి ఫర్ రాజ్‌వీర్ ఇండస్ట్రీస్ లిమిటెడ్" అని పేర్కొనాలి.
4) విక్రయ ధర నుంచి 25శాతాన్ని గరిష్ట బిడ్డర్ ఇఎండితో కలుపుకొని వేలం జరిగిన తేదీన వెంటనే చెల్లించాలి లేదా మరుసటి పనిదినం కాకుండా మరియు ఆస్తి యొక్క విక్రయం ధ్రువీకరణ జరిగిన తేదీ నుంచి 15 రోజుల్లోపు చెల్లించాల్సి ఉంటుంది.
5) అధీకృత అధికారికి ఉన్న పరిజ్ఞానం మరియు సమాచారం మేరకు, సెక్యూర్డ్ ఆస్తిపై ఎలాంటి తాకట్టు లేదు. ఔత్సాహిక బిడ్డర్ వేలంలో పాల్గొనే ముందుగా స్వతంత్రంగా తాకట్టులకు సంబంధించి, సెక్యూర్డ్ ఆస్తి యొక్క టైటిల్ వేలం నిర్వహించే సెక్యూర్డ్ ఆస్తి యొక్క హక్కులు/క్లెయిమ్‌లు/ బకాయిల గురించి బిడ్ సమర్పణ కంటే ముందుగా విచారించుకోవాల్సి ఉంటుంది. ఇ-వేలంకు సంబంధించి జారీ చేయబడిన ప్రకటనకు అనుగుణంగా బ్యాంక్ యొక్క రిప్రెజెంటేషన్‌పై ఎలాంటి కమిట్‌మెంట్ ఇవ్వజాలదు. సదరు ఆస్తిని ప్రస్తుతమున్న మరియు భవిష్యత్ తాకట్టులను దృష్టిలో ఉంచుకొని బ్యాంక్ వారి పరిజ్ఞానం మేరకు విక్రయించడం జరుగుతుంది. అధీకృత అధికారి/సెక్యూర్డ్ క్రెడిటార్ థర్డ్ పార్టీ క్లెయిమ్స్/హక్కులు/బకాయిలకు బాధ్యత వహించబోరని తెలియజేయనైనది.
6) ఔత్సాహిక కొనుగోలుదారు/బిడ్డర్ ఏరియాకు, హద్దులు లేదా టైటిల్ లేదా ఇతర వివరాలకు సంబంధించి ఎలాంటి అభ్యంతరాలను లేవనెత్తేందుకు అర్హులు అవ్వరు.
ఎలాంటి తప్పులు లేదా దోషాలు మిస్‌స్టేట్‌మెంట్ లేదా దోషాలు సెక్యూర్డ్ ఆస్తికి సంబంధించి విక్రయానికి సంబంధించి బ్యాంక్ వారి నుంచి ఎలాంటి పరిహారం ఇవ్వబడదు లేదా ఎలాంటి పరిహారానికి సంబంధించిన ఫిర్యాదులపై ప్రతిష్ఠంభన ఉండదు.
7) ఈ యొక్క బహిరంగ ప్రకటనలో పొందుపర్చిన నిబంధనలకు అనుగుణంగా విక్రయం నిర్వహించబడును బిడ్/టెండర్ డాక్యుమెంట్‌లోని వివరాల ప్రకారం ఉండును. ఏ టెండర్‌ను/బిడ్‌ను అంగీకరించే లేదా తిరస్కరించే అధికారం అధీకృత అధికారి వారికి ఉంటుంది లేదా విక్రయంలో ఉండే షరతులు మరియు నిబంధనలు సవరించే అధికారం ఉంటుంది మరియు విక్రయాన్ని వాయిదావేయడం/తర్వాత తేదీలో నిర్వహించడం వంటి కార్యకలాపాలను నిర్వహించేందుకు ఎలాంటి కారణాలను చూపాల్సిన అవసరం లేదు.
8) విక్రయ వేలానికి సంబంధించి తదుపరి సందేహాల నివృత్తి , పరిశీలన, షరతులు మరియు నిబంధనలు లేదా టెండర్ల యొక్క సమర్పణకు సంబంధించిన దయచేసి +91 7358394915 నెంబర్‌పై ఉ.గం.11-00 నుంచి సా.గం.5-00లోపు బ్యాంక్ యొక్క అన్ని పని దినాల్లో సంప్రదించగలరు. మా యొక్క వెబ్‌సైట్ https://www.icicibank.com/notice-board/properties వద్ద కూడా వేలం ప్రకటన ప్రచురించబడింది.

షెడ్యూల్-1 సెక్యూర్డ్ ఆస్తి/ స్థిరాస్తి యొక్క వివరాలు:

ఆస్తికి సంబంధించి సర్వే నెం.219/1లోని స్థలం, ప్లాట్ నెంబర్లు డి-9 మరియు డి-10, విస్తీర్ణం 3,212.01చ.గ ఇండస్ట్రియల్ ఎస్టేట్, మహబూబ్‌నగర్, తెలంగాణ మరియు హద్దులు: ఉత్తరం: ప్లాట్ నెం.డి-11, దక్షిణం:షెడ్ నెం.డి-8, తూర్పు:40' వెడల్పు రోడ్డు, పడమర: షెడ్ నెం.డి-15 మరియు డి-16.
ఇండస్ట్రియల్ స్థలం యొక్క సర్వే నెం.219/1, ప్లాట్ నెంబర్లు డి-11 నుంచి 13, విస్తీర్ణం 4,930.83 చ.గ ఇండస్ట్రియల్ ఎస్టేట్, మహబూబ్‌నగర్, తెలంగాణ మరియు హద్దులు: ఉత్తరం: సూర్య లక్ష్మి కాటన్ మిల్స్, దక్షిణం: షెడ్ నెం.డి-10, తూర్పు:40' వెడల్పు రోడ్డు, పడమర:ప్లాట్ నెం.డి-17 మరియు సూర్య లక్ష్మి కాటన్ మిల్స్.
పైన పేర్కొన్న రెండు భవనాలు మరియు నిర్మాణాలను కలుపుకొని, ఎలక్ట్రికల్ ఇన్‌స్టాలేషన్లు, ఫిక్చర్స్, ఫిట్టింగులు, ప్లాంట్ మరియు మెషినరీతో పాటుగా భూమికి అటాచ్ చేయబడినవి మరియు శాశ్వతంగా పేర్కొనబడినవి కలుపుకొని పేర్కొనబడినవి.

తేది :16 జనవరి, 2025
ప్రదేశం : హైదరాబాద్ & మహబూబ్‌నగర్

అధీకృత అధికారి
ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్

SOUTH INDIAN Bank బ్రాంచ్ చిరునామా: ది సౌత్ ఇండియన్ బ్యాంక్ లిమిటెడ్ సికింద్రాబాద్ బ్రాంచ్ రామాలయ బిల్డింగ్, ఎస్‌డి రోడ్, సికింద్రాబాద్-500003, బ్రాంచ్ మెయిల్ ఐడి: br0246@sib.co.in

బ్రాంచ్‌లో తనఖాపెట్టిన బంగారం వేలం

ఏదైతే, ది సౌత్ ఇండియన్ బ్యాంక్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి, రుణగ్రహీత అతను పొందిన బంగారు రుణానికి సంబంధించి బకాయిలను క్లీయర్‌చేయుటకు కోరుతూ అమ్మకపు నోటీసు(లు) జారీచేశారు. బకాయి మొత్తాలను తిరిగిచెల్లించడంలో రుణగ్రహీత విఫలం చెందినారు, ఇందుమూలముగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకానికి నోటీసు ఇవ్వడమేమనగా దిగువ సంతకందారులు "ఎక్కడ ఎలా వాన్నది" &"అక్కడ అలాగే", &"రికోర్స్ లేకుండా ప్రాతిపదికన" కచ్చితంగా బంగారు ఆభరణాలఆన్‌లైన్ వేలంను నిర్వహిస్తారు. రుణగ్రహీత శ్రీమతి లత కుమారి పి, ఖాతా నెంబరు 0246653000021313 కొరకు 20-01-2025న మ.12.00గం.ల నుండి మ.03.00 గం.ల వరకు https://egold.auction tiger.net ద్వారా ఆన్‌లైన్‌లో వేలం నిర్వహించబడును.
మరింత సమాచారం కోసం దయచేసి ఆక్షన్ టైగర్ వారిని 6352632523 పై సంప్రదించండి.

సం/- మేనేజర్,
ది సౌత్ ఇండియన్ బ్యాంక్ లిమిటెడ్

ఫారం నెం.ఐఎన్‌సి-26
(కంపెనీస్ (ఇన్‌కార్పొరేషన్) రూల్స్, 2014 లోని రూల్ 30 ని అనుసరించి)
కంపెనీ యొక్క రిజిస్టర్డ్ ఆఫీసును తెలంగాణ రాష్ట్రం నుండి మహారాష్ట్ర రాష్ట్రానికి మార్చుట కొరకు ప్రకటన
రీజనల్ డైరెక్టర్, సౌత్ ఈస్ట్ రీజియన్ వారి సమక్షంలో
కంపెనీల చట్టం, 2013 లోని సెక్షన్ 13(4) మరియు కంపెనీస్ (ఇన్‌కార్పొరేషన్) రూల్స్, 2014 లోని రూల్ 30 (6) (ఎ) విషయంలో
మరియు
క్లాడియో ఇండియా ప్రైవేట్ లిమిటెడ్
దీని రిజిష్టర్డు ఆఫీసు ఆఫీసు 11, 5వ అంతస్తు, బిల్డింగ్ 9, మైండ్‌స్పేస్, హైటెక్ సిటీ, మాదాపూర్, రంగారెడ్డి, హైదరాబాద్, తెలంగాణ, ఇండియా , 500081 వద్ద కలిగియున్న విషయంలో...
....పిటిషనర్ కంపెనీ

ఇందుమూలంగా సాధారణ ప్రజానీకానికి ప్రకటన ఇవ్వడమేమనగా, "తెలంగాణ రాష్ట్రం" నుండి "మహారాష్ట్ర రాష్ట్రం" కి, రిజిస్ట్రార్ ఆఫ్ కంపెనీస్, మహారాష్ట్ర ముంబయి వద్ద జూరిస్‌డిక్షన్ పరిధిలోకి కంపెనీ రిజిష్టర్డు ఆఫీసును మార్పు ఉద్దేశ్యంతో బుధవారం జనవరి 08,2025 న నిర్వహించబడిన అసాధారణ సర్వసభ్య సమావేశంలో ఆమోదించిన ప్రత్యేక తీర్మానపు నియమాలలో కంపెనీ యొక్క మెమోరాండం ఆఫ్ అసోసియేషన్‌లో మార్పు నిర్ధారణ కొరుతూ కంపెనీల చట్టం, 2013 లోని సెక్షన్ 13 క్రింద కేంద్ర ప్రభుత్వానికి కంపెనీ దరఖాస్తు చేయుటకు ప్రతిపాదిస్తున్నది.

కంపెనీ యొక్క రిజిష్టర్డు ఆఫీసు ప్రతిపాదిత మార్పుకు సంబంధించి ప్రభావితం అయ్యే అవకాశం ఉన్న ఎవరైనా వ్యక్తి, అతని/ఆమె ఆసక్తి స్వభావం మరియు అక్షేపణలకు గల కారణాలు చూపుతూ అఫిడవిట్ మద్దతు ద్వారా అతని/ఆమె అభ్యంతరాలను ఈ ప్రకటన ప్రచురణ తేదీ నుండి 14 (పద్నాలుగు) రోజుల్లోగా రీజినల్ డైరెక్టర్, సౌత్ ఈస్ట్ రీజియన్, చిరునామా: 3వ అంతస్తు, కార్పొరేట్ భవన్, బండ్లగూడ, నాగోల్, తట్టిఅన్నారం గ్రామం, హయత్‌నగర్ మండలం, రంగారెడ్డి జిల్లా, హైదరాబాద్-500068, తెలంగాణ వారికి రిజిష్టర్డు పోస్టు ద్వారా పంపవచ్చును లేదా ఇన్వెస్టర్ ఫిర్యాదు ఫారం దాఖలు చేయుట ద్వారా ఎంసిఏ-21 పోర్టల్ (www.mca.gov.in) పై బట్వాడా చేయవచ్చును. దాంతోపాటు ఒక కాపీని పైన పేర్కొన్న చిరునామా వద్ద పిటిషనర్ కంపెనీకి దాని రిజిష్టర్డు ఆఫీసు వద్దకు పంపవలెను.

ప్రదేశం : హైదరాబాద్
తేదీ: 16-01-2025

దరఖాస్తుదారు తరఫున,
క్లాడియో ఇండియా ప్రైవేట్ లిమిటెడ్

సం/- అభిజిత్ అశోక్ దియోకులే, డైరెక్టర్, డిఐఎన్ : 10478786
సం/- శ్రీనారెడ్డి కుందురు, డైరెక్టర్, డిఐఎన్ : 03077769

లాంఛనప్రాయంగా స్వాధీనతా ప్రకటన

ICICI Bank బ్రాంచ్ కార్యాలయం: ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్., 4/10, మైత్రీ టవర్, బొమ్మనహల్లి హెూసూర్ మెయిన్ రోడ్, బెంగళూరు- 560068.

ఏదైతే, దిగువ సంతకందారుడు ICICI బ్యాంక్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారిగా, సెక్యూరిటైజేషన్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 3తో చదువగల సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలతో నోటీసులో పేర్కొన్న మొత్తంను తిరిగి చెల్లించవలసిందిగా కోరుతూ దిగువ పేర్కొన్న రుణగ్రహీతలకు (దీవాన్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ ద్వారా ఐసిఐసిఐ బ్యాంక్‌కు దిగువ పేర్కొన్న పూల్ ద్వారా అసైన్ చేయబడింది) దీనితో పాటు ఎన్‌ఫోర్స్ చేయబడిన సెక్యూరిటీలకు సంబంధించి గృహ సంబంధిత రుణాల మంజూరు విషయంలో డిహెచ్‌ఎఫ్ఎల్ మరియు రుణగ్రహీతకు మధ్య కుదిరిన ఒప్పందంలో భాగంగా దిగువ పేర్కొన్న మొత్తాన్ని సదరు నోటీసు ముట్టిన తేదీ నుంచి 60 రోజుల్లో తిరిగి చెల్లించాలని కోరుతూ డిమాండ్ నోటీసులు జారీచేయబడినవి. రుణగ్రహీత పొందిన బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలం చెందిన కారణంగా, ఇందుమూలంగా రుణగ్రహీతకు మరియు సాధారణ ప్రజలకు నోటీసు ఇవ్వడమేమనగా, దిగువ-పేర్కొన్న తేదీలలో సదరు రూల్స్ యొక్క రూల్ 8తో పాటు చదువగల సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారాలతో క్రింది సంతకందారు దిగువ వివరించిన ఆస్తిని లాంఛనప్రాయంగా స్వాధీనం చేసుకొన్నారు. ప్రధానంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలను ఇందుమూలంగా హెచ్చరించడమేమనగా, సదరు ఆస్తితో లావాదేవీలు జరుపరాదని మరియు ఏదేని లావాదేవీలు జరుపదలచిన వారు ICICI బ్యాంక్ లిమిటెడ్ వారికి చెల్లించుటకులోబడి జరుపుకోవచ్చును.

క్ర. సం.	రుణగ్రహీత (లు)/సహ-రుణగ్రహీత(లు) పేరు (డిహెచ్‌ఎఫ్ఎల్ పాత లోన్ & ఐసిఐసిఐ కొత్త లోన్)	ఆస్తి యొక్క వివరణ/లాంఛనప్రాయంగా స్వాధీనతా తేది	డిమాండ్ నోటీసు తేది/ డిమాండ్ నోటీసులో పేర్కొన్న మొత్తం (రూ.)	బ్రాంచ్ పేరు
1.	కృష్ణ యాదవ్ మెట్టు / అనిత మెట్టు / QZTEU00005038976	(రుణపత్రంలో వివరించిన విధంగా/ ఆస్తిపత్రంలో కవరైనది :- నెం. 1-85 కలిగిన ఇల్లు, విస్తీర్ణం: 198.4 చ.గజాలు, లేదా 166 చ.మీటర్లు, 1167.32 చ.అ.ల ప్లింత్ ఏరియా, (ఆర్.సి.సి పైకప్పుతో కవరైనది), ఇక్కడ చూపిన అనుబంధ ప్రణాళిక ప్రకారం, బ్లాక్ నెం.2 వద్ద ఉన్నది, గుమ్మడిదల గ్రామం & మండలం, సంగారెడ్డి జిల్లా, జి.పి. గుమ్మడిదల క్రింద, రిజిస్ట్రేషన్ ఉప-జిల్లా సంగారెడ్డి, రిజిస్ట్రేషన్ జిల్లా సంగారెడ్డి మరియు సరిహద్దులు ఈ విధంగా :- (విస్తీర్ణం గల ఏరియా) సరిహద్దులు:- ఉత్తరం: 12' వెడల్పు రోడ్, దక్షిణం : 3'-00" వెడల్పు రోడ్, తూర్పు : 12' వెడల్పు రోడ్, పడమర: 4' వెడల్పు సేరి / లాంఛనప్రాయ స్వాధీనత : 10-01-2025.	20-09-2024 Rs. 19,22,204.94/-	హైదరాబాద్

ఇందుమూలంగా పైన పేర్కొన్న రుణగ్రహీత(లు)/ హామీదారు(లు), మొత్తాన్ని తిరిగి చెల్లించేందుకు 30 రోజుల ప్రకటన ఇవ్వబడింది, ఒకవేళ బకాయిల చెల్లింపులో విఫలమైనట్లయితే సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8 మరియు 9 క్రింద నియమాల ప్రకారం, ఈ నోటీసు ప్రచురణ తేదీ నుండి 30 రోజులు ముగిసిన తర్వాత తాకట్టుపెట్టిన ఆస్తులు విక్రయించబడును.

తేది : జనవరి 16, 2025
ప్రదేశం : హైదరాబాద్ & మెదక్

అధీకృత అధికారి,
ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్.

కోటక్ మహీంద్రా బ్యాంక్ లిమిటెడ్

రిజిస్టర్డు ఆఫీసు: 27బికెసి, సి27, జి బ్లాక్, బంద్రా కుర్ల కాంప్లెక్స్, బంద్రా (ఈస్ట్), ముంబయి-400051
కార్పొరేట్ ఆఫీసు: కోటక్ ఇన్ఫినిటి, బిల్డింగ్ నెం.21, ఇన్ఫినిటి పార్క్, జెనరల్ ఎకె వైద్య మార్గ్, మలాడ్(ఈస్ట్), ముంబయి-400097. www.kotak.com

వేలం-ప్రకటన

దిగువ పేర్కొనబడిన రుణగ్రహీత/లు దిగువ సూచించినట్లు బంగారు ఆభరణాలు/ వస్తువుల హామీపై బంగారు రుణ సదుపాయం పొందియున్నారు. రుణగ్రహీత/లు వాయిదాలు మరియు బాకీయున్న బకాయి మొత్తాలను తిరిగిచెల్లించుటలో డిఫాల్టిచెందారు మరియు ఫలితంగా బకాయి మొత్తాలను తిరిగిచెల్లించవలసిందిగా రుణగ్రహీత/లను కోరుతూ బ్యాంకు నోటీసులను జారీచేసింది. అయితే, రుణగ్రహీత/లు వారిబాకీయున్న బకాయిలను తిరిగిచెల్లించుట/ క్లియర్ చేయుటలో విఫలం చెందియున్నందున, బ్యాంకుపేరున తాకట్టుపెట్టిన బంగారు ఆభరణాలను బ్యాంకు వేలం వేస్తుంది. దిగువ పేర్కొన్న బంగారు ఆభరణాలవేలం దిగువ ఇవ్వబడిన ప్రదేశాల వద్ద నిర్వహించబడును.

దిగువ పేర్కొన్న బంగారు ఆభరణాల వేలం తేదీ/తర్వాత ఇక్కడ నిర్వహించబడుతుంది:
తేది: 28 జనవరి, 2025, సమయం: ఉ.11.00గం.లకు, ప్రదేశం: సంబంధిత బ్రాంచ్ ఆవరణలలో

ApplApac	వినియోగదారుని పేరు	రాష్ట్రం	సబ్ లొకేషన్	బ్రాంచి పేరు	స్థూల బరువు	వేలం తేది
GLN2946574	తాళ్ల లక్ష్మణ్	తెలంగాణ	హైదరాబాద్	రామంతాపూర్	69.60	28-01-2025 : తేదీన/తర్వాత
GLN3273000	మహ్మద్ జునైద్	తెలంగాణ	హైదరాబాద్	అక్స్‌ఫర్డ్ ప్లాజా	53.00	28-01-2025 : తేదీన/తర్వాత
GLN3280555	గాడిచర్ల సత్య నారాయణ	తెలంగాణ	హైదరాబాద్	సిద్దిపేట	22.80	28-01-2025 : తేదీన/తర్వాత
GLN3287248	గిడిమల్ల అంజమ్మ	తెలంగాణ	హైదరాబాద్	చందానగర్	131.40	28-01-2025 : తేదీన/తర్వాత
GLN3298820	మొగిలి మహేష్	తెలంగాణ	హైదరాబాద్	సికింద్రాబాద్	13.70	28-01-2025 : తేదీన/తర్వాత
GLN3303290	వద్ద రాఘవేంద్ర చారి	తెలంగాణ	హైదరాబాద్	కూకట్‌పల్లి	20.40	28-01-2025 : తేదీన/తర్వాత
GLN3302603	దొంగ సందీప్ రెడ్డి	తెలంగాణ	హైదరాబాద్	రామంతాపూర్	74.70	28-01-2025 : తేదీన/తర్వాత
GLN3310440	చక్రాధర్ రెడ్డి ఒంటెడ్డు	తెలంగాణ	హైదరాబాద్	హబ్సిగూడ	26.30	28-01-2025 : తేదీన/తర్వాత
GLN3316261	నాయుడు నవీన్ కుమార్	తెలంగాణ	హైదరాబాద్	బిహెచ్ఇఎల్ టౌన్స్	38.30	28-01-2025 : తేదీన/తర్వాత
GLN3317316	నాయుడు నవీన్ కుమార్	తెలంగాణ	హైదరాబాద్	బిహెచ్ఇఎల్ టౌన్స్	20.10	28-01-2025 : తేదీన/తర్వాత
GLN3358207	తీసరి రాజు	తెలంగాణ	హైదరాబాద్	సుచిత్రా	12.20	28-01-2025 : తేదీన/తర్వాత
GLN3371799	ఎన్ సాయినాథ్ యాదవ్	తెలంగాణ	హైదరాబాద్	ఏఎస్ రావు నగర్	77.50	28-01-2025 : తేదీన/తర్వాత
GLN3370519	ఎర్ర సందీప్	తెలంగాణ	హైదరాబాద్	కరీంనగర్	20.30	28-01-2025 : తేదీన/తర్వాత
GLN3380284	ఇటికల శారద	తెలంగాణ	హైదరాబాద్	దిల్‌సుఖ్‌నగర్	592.70	28-01-2025 : తేదీన/తర్వాత
GLN3389857	కడపాల దుర్గ	తెలంగాణ	హైదరాబాద్	సనత్‌నగర్	173.60	28-01-2025 : తేదీన/తర్వాత
GLN3399228	బారికో రాజేష్	తెలంగాణ	హైదరాబాద్	కూకట్‌పల్లి	18.00	28-01-2025 : తేదీన/తర్వాత
GLN3417509	ముమ్మనేని సతీష్	తెలంగాణ	హైదరాబాద్	సుచిత్రా	18.10	28-01-2025 : తేదీన/తర్వాత
GLN3439578	మోడి రాజశేఖర్ బాబు	తెలంగాణ	హైదరాబాద్	రామంతాపూర్	70.50	28-01-2025 : తేదీన/తర్వాత
GLN3450001	దోనాదుల అశోక్	తెలంగాణ	హైదరాబాద్	వనస్థలిపురం	30.20	28-01-2025 : తేదీన/తర్వాత
GLN3450146	పిలక జనార్ధన్	తెలంగాణ	హైదరాబాద్	కూకట్‌పల్లి	27.60	28-01-2025 : తేదీన/తర్వాత
GLN3478486	మోగావత్ మంజుల	తెలంగాణ	హైదరాబాద్	వనస్థలిపురం	9.90	28-01-2025 : తేదీన/తర్వాత
GLN3484708	పర్సాకి మహేష్ భూపతి	తెలంగాణ	హైదరాబాద్	మంచిర్యాల	12.10	28-01-2025 : తేదీన/తర్వాత
GLN3487097	సిహెచ్ జాన్ సాల్మన్	తెలంగాణ	హైదరాబాద్	వనస్థలిపురం	42.80	28-01-2025 : తేదీన/తర్వాత
GLN3487136	సిహెచ్ జాన్ సాల్మన్	తెలంగాణ	హైదరాబాద్	వనస్థలిపురం	103.70	28-01-2025 : తేదీన/తర్వాత
GLN3487174	సిహెచ్ జాన్ సాల్మన్	తెలంగాణ	హైదరాబాద్	వనస్థలిపురం	66.20	28-01-2025 : తేదీన/తర్వాత
GLN3511097	సారా బేగం	తెలంగాణ	హైదరాబాద్	బంజారాహిల్స్	13.90	28-01-2025 : తేదీన/తర్వాత
GLN3513311	కరుటూరి యుగేందర్ హరి క్రిష్ కుమార్	తెలంగాణ	హైదరాబాద్	శంషాబాద్	9.50	28-01-2025 : తేదీన/తర్వాత
GLN3513659	మహ్మద్ యాసర్	తెలంగాణ	హైదరాబాద్	ఎస్‌విఎస్ రోడ్డు	9.40	28-01-2025 : తేదీన/తర్వాత
GLN3513663	మహ్మద్ యాసర్	తెలంగాణ	హైదరాబాద్	ఎస్‌విఎస్ రోడ్డు	27.60	28-01-2025 : తేదీన/తర్వాత
GLN3514009	బి మహేష్	తెలంగాణ	హైదరాబాద్	ముషీరాబాద్	78.50	28-01-2025 : తేదీన/తర్వాత
GLN3516762	బొల్ల హరిష	తెలంగాణ	హైదరాబాద్	కూకట్‌పల్లి	15.20	28-01-2025 : తేదీన/తర్వాత
GLN3534785	బి మహేష్	తెలంగాణ	హైదరాబాద్	ముషీరాబాద్	42.40	28-01-2025 : తేదీన/తర్వాత
GLN3002614	సోమల్ వినోద్	తెలంగాణ	హైదరాబాద్	సికింద్రాబాద్	95.10	28-01-2025 : తేదీన/తర్వాత
GLN3016084	పెద్దపల్లి అర్జున్	తెలంగాణ	హైదరాబాద్	సర్దార్‌పటేల్ రోడ్డు	29.10	28-01-2025 : తేదీన/తర్వాత
GLN3032309	రుద్రి సుందర రామ మూర్తి	తెలంగాణ	హైదరాబాద్	కూకట్‌పల్లి	100.60	28-01-2025 : తేదీన/తర్వాత
GLN3050765	మాలోతు సుమన్	తెలంగాణ	హైదరాబాద్	సుచిత్రా	51.30	28-01-2025 : తేదీన/తర్వాత
GLN3054118	మూల సింధూ	తెలంగాణ	హైదరాబాద్	కూకట్‌పల్లి	76.70	28-01-2025 : తేదీన/తర్వాత
GLN3077960	బాతుల అతాలత	తెలంగాణ	హైదరాబాద్	సర్దార్‌పటేల్ రోడ్డు	33.20	28-01-2025 : తేదీన/తర్వాత
GLN3084081	ఆషా తబస్సుం	తెలంగాణ	హైదరాబాద్	చంపాపేట్	39.80	28-01-2025 : తేదీన/తర్వాత
GLN3106612	మేడోతి కనకాచారి	తెలంగాణ	హైదరాబాద్	సిద్దిపేట	71.00	28-01-2025 : తేదీన/తర్వాత
GLN3129456	ఎం అంజి బాబు	తెలంగాణ	హైదరాబాద్	దిల్‌సుఖ్‌నగర్	44.60	28-01-2025 : తేదీన/తర్వాత
GLN3132115	కచం నరేష్	తెలంగాణ	హైదరాబాద్	సిద్దిపేట	166.70	28-01-2025 : తేదీన/తర్వాత
GLN3132134	కచం నరేష్	తెలంగాణ	హైదరాబాద్	సిద్దిపేట	124.50	28-01-2025 : తేదీన/తర్వాత
GLN3137419	సోమల్ వినోద్	తెలంగాణ	హైదరాబాద్	సర్దార్‌పటేల్ రోడ్డు	21.60	28-01-2025 : తేదీన/తర్వాత
GLN3136625	తాళ్లపల్లి శివకుమార్	తెలంగాణ	హైదరాబాద్	సిద్దిపేట	66.60	28-01-2025 : తేదీన/తర్వాత
GLN3144201	ఆయేషా బేగం	తెలంగాణ	హైదరాబాద్	బంజరాహిల్స్	16.60	28-01-2025 : తేదీన/తర్వాత
GLN3171120	తుమ్మల రాజు	తెలంగాణ	హైదరాబాద్	ముషీరాబాద్	30.90	28-01-2025 : తేదీన/తర్వాత
GLN3182418	మల్లి రాంగోపాల్	తెలంగాణ	హైదరాబాద్	ఐకాన్ బిల్డింగ్	14.80	28-01-2025 : తేదీన/తర్వాత
GLN3194210	ప్రసన్న లక్ష్మీ అడుసుమల్లి	తెలంగాణ	హైదరాబాద్	చందానగర్	116.70	28-01-2025 : తేదీన/తర్వాత
GLN3207227	ఇ శ్రీను	తెలంగాణ	హైదరాబాద్	ఏఎస్‌రావు నగర్	86.10	28-01-2025 : తేదీన/తర్వాత
GLN3217533	యం అంజి బాబు	తెలంగాణ	హైదరాబాద్	దిల్‌సుఖ్‌నగర్	22.70	28-01-2025 : తేదీన/తర్వాత
GLN3229538	తీడిమల్ల అంజమ్మ	తెలంగాణ	హైదరాబాద్	చందానగర్	112.00	28-01-2025 : తేదీన/తర్వాత
GLN3248344	సరోజదేవి పువ్వుల	తెలంగాణ	హైదరాబాద్	బిహెచ్ఇఎల్ టౌన్స్	39.70	28-01-2025 : తేదీన/తర్వాత
GLN3267836	నల్లాల సైదులు	తెలంగాణ	హైదరాబాద్	కావూరి హిల్స్	19.70	28-01-2025 : తేదీన/తర్వాత
GLN3272800	సత్యం నాగభూషణం సజ్జనం	తెలంగాణ	హైదరాబాద్	సికింద్రాబాద్	106.30	28-01-2025 : తేదీన/తర్వాత
GLN2976814	షేక్ అజహర్	తెలంగాణ	హైదరాబాద్	మలక్‌పేట్	46.30	28-01-2025 : తేదీన/తర్వాత

వేలం రోజున రెండు ఇటీవలి ఫోటోగ్రాఫులతో పాటు వెరిఫికేషన్ కొరకు వారి ఒరిజినల్‌తోపాటు వారి ఫోటో-గుర్తింపు, పంతకం మరియు నివాస రుజువు యొక్క కాపీని దాఖలు చేయవలసిందిగా బిడ్డరుదారులను కోరబడుచున్నది. బిడ్డరుదారులకు ఏ విధమైన నోటీసు ఇవ్వకుండానే వేలం నిర్వహించు యొక్క వేదిక/ తేదీ/ సమయం మార్పుచేయు లేదా రద్దుచేయు అధికారాలను బ్యాంకు కలిగియుంటుంది.
వేలం ప్రక్రియ యొక్క ఖర్చును వినియోగదారుని ఖాతాకు డెబిట్ చేయబడుతుంది. ఖాతా మొత్తానికి బిడ్ మొత్తం సరిపోని విషయంలో మిగతా మొత్తాన్ని వినియోగదారుని నుండి రికవరీచేయు అధికారాలు బ్యాంకు కలిగియుంటుంది.
వేలం నియమ & నిబంధనలకు సంబంధించి ఏవేని తదుపరి వివరాల కొరకు, మీరు దిగువ పేర్కొన్న వ్యక్తి/లను సంప్రదించవలసిందిగా కోరబడుచున్నది.

కోటక్ మహీంద్రా బ్యాంక్ లిమిటెడ్,
ఫోన్: 7337387284

ఈ-కుబేర్ పెండింగ్ బిల్లులు చెల్లించండి

సీఎంకు ఎమ్మెల్సీ ఏ నర్సిరెడ్డి లేఖ



నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక నిర్వహణలోని ఈ-కుబేర్ పెండింగ్ బిల్లుల్ని తక్షణం చెల్లించాలని ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి ముఖ్యమంత్రి ఏ రేవంత్‌రెడ్డికి బుధవారం లేఖ రాసారు. ఈ-కుబేర్‌లో ఉద్యోగులు, ఉపాధ్యాయులు, రిటైర్ ఉద్యోగులు, ఉపాధ్యాయుల బెనిఫిట్స్ వంటివి అనేకం పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. జీపీఎఫ్, టీఎస్‌జీఎల్‌ఐ, మెడికల్ రీయింబర్స్‌మెంట్, సరెండర్ లీవు, సెలవు జీతం, సప్లిమెంటరీ జీతం బిల్లులు, డిఏ బకాయిలు వంటివి పెండింగ్‌లో ఉన్నాయని వివరించారు. ఈ-కుబేర్ బకాయిలు వారసత్వంగా వచ్చాయనే విషయం తెలుసనీ, అయినా జేఏసీతో చర్చల సందర్భంగా 2024 డిసెంబర్ 31లోపు చెల్లిస్తామని తమరు హామీ ఇచ్చారని గుర్తుచేశారు. అలాగే ఉద్యోగులు, ఉపాధ్యాయుల రిటైర్‌మెంట్ వయోపరిమితిని పెంచవద్దని విజ్ఞప్తి చేశారు. జీవన ప్రమాణాలు, నిరుద్యోగులను దృష్టిలో ఉంచుకోవాలన్నారు.

సెమీ కండక్టర్ల ఉత్పత్తిలో

రాష్ట్రానికి సహకరించండి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్



సెమీ కండక్టర్ల ఉత్పత్తిలో దేశంలోనే తెలంగాణను అగ్రస్థానంలో నిలిపేందుకు సహకరించాలని కేంద్ర ఐటీ శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్‌ను రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు కోరారు. ఢిల్లీ పర్యటనలో భాగంగా బుధవారం కేంద్ర మంత్రిని ప్రత్యేకంగా కలిశారు. తెలంగాణలో సెమీ కండక్టర్ల తయారీకి ముందుకొచ్చే పరిశ్రమలకు కల్పిస్తున్న ప్రోత్సాహకాలు, ఇతర అంశాలను కేంద్ర మంత్రికి వివరించారు. రాబోయే రోజుల్లో ఈ రంగంలో రాష్ట్రం అగ్రస్థానంలో నిలుస్తుందని తెలిపారు. ఏఐ, సైబర్ సెక్యూరిటీకి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న చర్యలను వివరించారు. పలు ప్రముఖ సంస్థలు తెలంగాణలో డేటా సెంటర్లను ఏర్పాటు చేసేందుకు ముందుకొస్తున్నాయనీ, ఇలాంటి తరుణంలో వాటి భద్రత కీలకంగా మారిందని గుర్తు చేశారు. 'నేషనల్ డిజాస్టర్ రికవరీ జోన్' ఏర్పాటుకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. కేంద్రం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన సెమీ కండక్టర్ మిషన్ పురోగతిపై ఆయన అభినందనలు తెలిపారు. వచ్చే నెల 24న హైదరాబాద్‌లో నిర్వహించనున్న బయో ఏషియా సదస్సుకు హాజరు కావాలని ఈ సందర్భంగా కేంద్ర మంత్రిని శ్రీధర్‌బాబు ఆహ్వానించారు.

ప్రభుత్వ పథకాల లబ్ధిదారుల ఎంపికలో

పారదర్శకత పాటించాలి

ప్రధానకార్యదర్శి శాంతికుమారి | **గ్రామసభల్లో ఆమోదం పొందాలని సూచన**

నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్



రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రారంభించనున్న నాలుగు పథకాలకు సంబంధించిన లబ్దిదారుల జాబితాను ఈనెల 21వ తేదీ నుంచి నిర్వహించే గ్రామసభల్లో ఆమోదం పొందాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల పథకాలను ఈనెల 26వ తేదీన ప్రారంభించాలన్న రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు తగిన కార్యాచరణ చేపట్టేందుకు జిల్లా కలెక్టర్లతో సీఎస్ బుధవారం టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు ఈ సందర్భంగా సీఎస్ శాంతికుమారి మాట్లాడుతూ ఈ నాలుగు ప్రతిష్టాత్మక పథకాలకు లబ్దిదారుల ఎంపికలో ఏవిధమైన అపోహలకు తావివ్వకూడదని స్పష్టం చేశారు. ఈ పథకాలన్నీ నిజమైన అర్హులకే దక్కేలా పకడ్బందీ చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

రైతు భరోసాకు సంబంధించి భూముల వివరాలను రెవెన్యూ శాఖ ద్వారా వ్యవసాయ శాఖకు పంపినట్టు తెలిపారు. సాగుయోగ్యం కాని భూములను క్షేత్రస్థాయిలో తనిఖీ చేయాలన్నారు. గ్రామసభల్లో వ్యవసాయ యోగ్యం కాని భూముల వివరాలు స్పష్టంగా చెప్పాలని ఆదేశించారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసాకుగాను ఉపాధిహామీ చట్టంలో కనీసం 20 రోజులు పనిచేసిన భూమిలేని వ్యవసాయ కూలీల కుటుంబాల జాబితాను గ్రామసభల్లో ప్రకటించి ఆమోదం పొందాలని సీఎస్ తెలిపారు. రేషన్‌కార్డుల మంజూరుకు రూపొందించిన లబ్దిదారుల ముసాయిదా జాబితా గ్రామసభల్లో ఆమోదం పొందాలన్నారు. అలాగే ఇందిరమ్మ ఇండ్ల మంజూరు విషయంలో ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శక సూత్రాల ఆదేశాలకు అనుగుణంగా లబ్దిదారుల ముసాయిదా జాబితాను గ్రామాలలో ప్రదర్శించాలని చెప్పారు.

గ్రామీణ ప్రాంతాలలో, గ్రామపంచాయతీల వారిగా, పట్టణ ప్రాంతాల్లో వార్డుల వారిగా సభలు నిర్వహించాలని వివరించారు. జీహెచ్‌ఎంసీ పరిధిలో లబ్దిదారుల సంఖ్య ఎక్కువగా ఉన్న నేపథ్యంలో లబ్దిదారుల జాబితా ఎంపిక, డాటా ఎంట్రీ, క్షేత్ర స్థాయి పరిశీలన తదితర అంశాలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జీహెచ్‌ఎంసీ కమిషనర్‌ను ఆదేశించారు. ఇప్పటివరకు, ఈ నాలుగు పథకాలకు సంబంధించి క్షేత్రస్థాయి పరిశీలన, ప్రత్యేక బందాల ఏర్పాటు, ముసాయిదా జాబితా తయారీ, డేటా ఎంట్రీ ఏర్పాట్లు తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లు చేసిన ప్రత్యేక కృషిని సీఎస్ అభినందించారు. ఈ నాలుగు పథకాల అమలుకు రూపొందించిన కార్యాచరణ ప్రణాళికను సంబంధిత కార్యదర్శులు పర్యవేక్షించాలని సూచించారు. ఈ టెలికాన్ఫరెన్స్‌లో రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్, పౌర సరఫరాల శాఖ ముఖ్య కార్యదర్శి డీఎస్ చౌహాన్, వ్యవసాయ శాఖ కార్యదర్శి రఘునందన్‌రావు, గృహ నిర్మాణ శాఖ కార్యదర్శి బుద్ధప్రకాష్, పంచాయతీరాజ్ శాఖ కార్యదర్శి లోకేష్ కుమార్‌తోపాటు రాష్ట్రంలో అన్ని జిల్లాల కలెక్టర్లు, జీహెచ్‌ఎంసీ కమిషనర్, తదితరులు పాల్గొన్నారు.

నీటి లెక్కలు తేల్చండి..



(మొదటిపేజీ తరువాయి)

2014లోని సెక్షన్ 89 ప్రకారం ప్రాజెక్టులవారీగా నీటి కేటాయింపులు చేపట్టాల్సి ఉంటుందన్నారు. ఏపీఆర్ఏ ప్రకారం ఏర్పాటైన అపెక్స్ కౌన్సిల్ సైతం సెక్షన్ 3 ఆధారంగా రెండు రాష్ట్రాల మధ్య నీటి పంపకాలు చేపట్టాలని సూచించిందని సీఎం గుర్తుచేశారు. కేడబ్ల్యూడీటీ-2 ప్రకారం తదుపరి విధివిధానాలపై (ఫర్‌దర్ టర్మ్స్ ఆఫ్ రిఫరెన్స్) ఏపీ ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించినా, అత్యున్నత న్యాయస్థానం ఎలాంటి స్టే ఇవ్వని విషయాన్ని సీఎం గుర్తు చేశారు. రాష్ట్ర నీటి పారుదల శాఖపై ముఖ్యమంత్రి ఢిల్లీలోని తన అధికారిక నివాసంలో బుధవారం సాయంత్రం సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి, మంత్రులు డి శ్రీధర్‌బాబు, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, ముఖ్యమంత్రి ప్రధాన కార్యదర్శి వి.శేషాద్రి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు (నీటి పారుదల శాఖ) ఆదిత్యనాథ్ దాస్, నీటి పారుదల శాఖ కార్యదర్శి రాహుల్ బొజ్జా తదితరులు పాల్గొన్నారు. ఎలాంటి అనుమతులు లేకుండా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గోదావరి-బనకచర్ల అనుసంధాన ప్రాజెక్టు చేపట్టడంపై కేంద్ర జల్‌శక్తి మంత్రి సీఆర్ పాటిల్, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతోపాటు గోదావరి, కృష్ణానది యాజమాన్య బోర్డులకు తెలంగాణ తరపున అభ్యంతరాలు తెలుపుతూ లేఖలు రాయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం ప్రకారం రెండు రాష్ట్రాల్లో ఏ రాష్ట్రమైనా ఏ నదిపైనైనా ప్రాజెక్టు నిర్మించాలంటే జీఆర్ఎంబీ, కేఆర్ఎంబీలతో పాటు పొరుగు రాష్ట్రానికి సమాచారం ఇవ్వాలనే విషయాన్ని లేఖల్లో ప్రస్తావించాలని సీఎం సూచించారు.

పోలవరం ప్రాజెక్టుతోపాటు భద్రాచలం ముంపు విషయమై హైదరాబాద్ ఐఐటీతో అధ్యయనం చేయించే అంశాన్ని నిర్దేశిత సమయంలో పూర్తి చేయించాలని సీఎం అధికారులను ఆదేశించారు. సమ్మక్క సారక్క బ్యారేజీ, పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతలకు అనుమతులు సాధించే ప్రక్రియను వేగవంతం చేయాలని సీఎం సూచించారు.

'అవినీతి' అధికారిపై నోట్లు విసిరి

గుజరాత్‌లో ఓ ఆఫీసర్‌పై జనాగ్రహం

సోషల్ మీడియాలో వీడియో వైరల్



గాంధీనగర్ : దేశాన్ని పట్టి పీడిస్తున్న సమస్యల్లో లంచం ఒకటి. అవినీతికి దారి తీసే ఈ దుశ్చర్యపై ఎన్ని చట్టాలు చేసినా, వ్యవస్థను పటిష్టం చేసినా.. కొందరు అధికారుల్లో మాత్రం ఏ మాత్రమూ మార్పు రావటం లేదు. పైసలకు ఆశపడి లంచావతారులుగా మారుతున్నారు. ఇలాంటి ఒక అధికారిపై కొందరు ప్రజలు తిరగబడ్డారు. ప్లకార్డులను తమ మెడలకు తగిలించుకొని ఆయనకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. సదరు అధికారి అవినీతి పరుడనీ, లంచాలు తీసుకున్నాడని ఆరోపించారు. ముల్లును ముల్లుతోనే తీయాలన్న చందంగా... కొందరు సదరు అధికారిపై నోట్లను విసిరి తమ ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఇది గుజరాత్‌లో చోటు చేసుకున్నట్టుగా తెలుస్తున్నది. ప్రజలు ఇంతగా ఆగ్రహం వ్యక్తం చేస్తుంటే.. సదరు అధికారి ఏమీ తెలియనట్టు చేతులు ముడుచుకొని ఒక కుర్చీలో కూర్చొని ఉన్నాడు. ఒక ఎక్స్ యూజర్ పోస్ట్ చేసిన ఈ వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారింది. చాలా మంది దృష్టిని ఆకర్షించింది. ఈ వీడియోకు ఐదు లక్షలకు పైగా వ్యూస్ వచ్చాయి. అవినీతి అధికారిపై ప్రజలు తిరగబడటాన్ని చాలా మంది నెటిజన్లు తమ కామెంట్లతో సమర్థించారు.

యూజీసీ ముసాయిదాను తక్షణమే ఉపసంహరించుకోవాలి

ఎఐఎఫ్‌యూసీటీఓ డిమాండ్



న్యూఢిల్లీ : యూజీసీ ముసాయిదా నియంత్రణలను తక్షణమే ఉపసంహరించుకోవాలని ఎఐఎఫ్‌యూసీటీఓ డిమాండ్ చేసింది. ఈ మేరకు అఖిల భారత యూనివర్సిటీ, కాలేజీ టీచర్ల సంఘాల సమాఖ్య (ఎఐఎఫ్‌యూసీటీఓ) అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ప్రొఫెసర్ డాక్టర్ ఎం.నాగరాజన్, ప్రొఫెసర్ డాక్టర్ అరుణ్ కుమార్‌లు బుధవారం ఒక ప్రకటన జారీ చేశారు.

యూనివర్సిటీలు, కాలేజీల్లో టీచర్లకు, ఇతర బోధనా సిబ్బందికి కనీస అర్హతలను విధిస్తూ యుజిసి ముసాయిదా నిబంధనలను జారీ చేసింది. రాష్ట్రాల హక్కులను, అలాగే విశ్వవిద్యాలయాల విద్యా స్వయంప్రతిపత్తిని మూల్యంగా పెట్టి తన కేంద్రీకరణ ఎజెండాను కొనసాగించాలని యూజీసీ భావిస్తున్నట్లు స్పష్టమవుతోందని వారు పేర్కొన్నారు. ఈ నిబంధనలు, ప్రామాణికాలకు సంబంధించి యూజీసీలోనే ఒక రకమైన గందరగోళం వున్నట్లు కనబడుతోందని, అందుకు ఇప్పటికే చాలాసార్లు తాను పెట్టుకున్న నిబంధనలను తానే సవరిస్తూ వచ్చిందని అన్నారు. ఈ పరిస్థితుల వల్ల అకడమిక్ కమ్యూనిటీలో చాలా గందరగోళం నెలకొంటోందని వారు పేర్కొన్నారు.

ఈ పరిస్థితుల్లో యూజీసీ రెగ్యులేషన్స్, 2025ను తక్షణమే ఉపసంహరించాలని వారు ఆ ప్రకటనలో డిమాండ్ చేశారు. దేశంలో ఉన్నత విద్యకు సంబంధించి తీవ్ర పర్యవసానాలను కలిగించే ఇటువంటి అంశాలపై దేశంలోని విద్యావేత్తలతో, ఉపాధ్యాయ సంఘాలతో చర్చలు జరపాలని వారు యూజీసీని కోరారు.

ఐదు గంటల హై డ్రామా

దక్షిణ కొరియా అధ్యక్షుడు యూన్ అరెస్టు



సియోల్ : దేశంలో సైనిక పాలన విధించినందుకు అభిశంసనను ఎదుర్కొన్న దక్షిణ కొరియా అధ్యక్షుడు యూన్ సుక్ యోల్‌ను ఎట్టకేలకు లా ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు అరెస్టు చేశారు. యూన్‌ను అరెస్టు చేయడానికి పెద్ద ప్రయత్నమే జరిగింది. వందలాది మంది దర్యాప్తు అధికారులు, పోలీసు అధికారులు బుధవారం అధ్యక్షుడి ప్రాంగణానికి చేరుకున్న దాదాపు ఐదు గంటల తర్వాత ఆయనను అదుపులోకి తీసుకున్నట్లు దక్షిణ కొరియా అవినీతి నిరోధక సంస్థ తెలిపింది. భవనంలోకి వెళ్ళడానికే మూడు గంటలు పట్టిందని పేర్కొంది. సైరన్లు మోగించుకుంటూ నల్లటి ఎస్.యు.వి వాహనాలు పోలీసు ఎస్కార్టులతో అధ్యక్ష ప్రాంగణం నుంచి వెళ్ళడం కనిపించాయని మీడియా వర్గాలు పేర్కొన్నాయి. డిసెంబరు 3న జారీ చేసిన మార్షల్ లా డిక్రీపై ప్రశ్నించేందుకు హాజరు కావాల్సిందిగా అధికారులు పంపిన సమన్లను ఆయన ప్రతిసారీ ధిక్కరిస్తూ వచ్చారు. తన చర్యలపై దర్యాప్తు చేసేందుకు అవినీతి నిరోధక సంస్థకు అధికారం లేదంటూ తోసిపుచ్చుతూ వచ్చారు. హింసను నిరోధించేందుకే తాను ఈ చర్య తీసుకోవాల్సి వచ్చిందని చెప్పారు. అయితే పెద్ద ఎత్తున అధ్యక్ష భవనానికి చేరుకున్న దర్యాప్తు అధికారులు తొలుత అధ్యక్షుడి న్యాయవాదులతో చర్చలు జరిపారు. ఆ తరువాత ఆయనను అరెస్టు చేయడానికి గంటల కొద్ది సమయం పట్టింది. అవినీతి నిరోధక సంస్థ కార్యాలయానికి వెళ్ళడానికి ముందుగా యూన్ ఒక వీడియో సందేశం విడుదల చేశారు. ఈ దేశంలో చట్టబద్ధ పాలన పూర్తిగా కుప్పకూలిందని వ్యాఖ్యానించారు. తిరుగుబాటుకు ప్రయత్నించారన్న ఆరోపణలపై లాంఛనంగా అరెస్టు చేసేందుకు కోర్టు నుండి ఉత్తర్వులు తెచ్చుకునేందుకు అవినీతి నిరోధ శాఖకు 48గంటల సమయం వుంది. ఒకవేళ ఈలోగా ఆ ఉత్తర్వులు తెచ్చుకోలేని పక్షంలో యూన్‌ను విడుదల చేస్తారు. ఒకవేళ యూన్‌ను లాంఛనంగా అరెస్టు చేస్తే ఈ కేసును పబ్లిక్ ప్రాసిక్యూటర్లకు బదిలీ చేయడానికి ముందుగా 20 రోజుల పాటు దర్యాప్తు అధికారులు ఆయన అరెస్టును పొడిగించవచ్చు.

కాల్పుల విరమణ ఒప్పందం ఖరారు

వెల్లడించిన అధికారి



గాజా : ఇజ్రాయిల్ - హమాస్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం ఖరారైనట్లు ఓ అధికారి తెలిపారు. అయితే కొన్ని సాంకేతికపరమైన చిక్కుల వల్ల ఒప్పందం వెల్లడి జాప్యం జరుగుతోందని ఆ అధికారి రాయిటర్స్ వార్తా సంస్థకు తెలిపారు. దీంతో గత పదిహేను మాసాలుగా గాజాలో ఇజ్రాయిల్ సాగిస్తున్న మారణకాండకు దీంతో తెరపడే అవకాశముందని పరిశీలకులు భావిస్తున్నారు. డొనాల్డ్ ట్రంప్ ప్రమాణస్వీకారానికి ముందే అంటే ఈ నెల 21కి ముదే కొందు బందీలను హమాస్ విడుదల చేయొచ్చని ఇజ్రాయిల్ భావిస్తోంది. ముసాయిదా ఒప్పందం ప్రకారం, గాజాలో ఆరు వారాల పాటు కాల్పుల విరమణ జరగాలి. హమాస్ చెరలో వున్న ఇజ్రాయిల్ బందీలు, అలాగే ఇజ్రాయిల్ జైళ్లలో వున్న వందలాదిమంది పాలస్తీనా ఖైదీలను విడుదల చేయాల్సి వుంటుంది. మొదటి దశలో ఇజ్రాయిల్ బలగాలు గాజా నుండి వైదొలగాలి. ఉధృత దాడుల కారణంగా ఇళ్లు వీడి వెళ్లిన పాలస్తీనియన్లు తిరిగి వెనక్కి రావాల్సి వుంటుంది. మొదటి దశ తర్వాత కూడా కాల్పుల విరమణ అమల్లో వుంటుందా లేదా అన్నది ప్రశ్నగా మిగిలివుంది. రాబోయే వారాల్లో మరిన్ని చర్చలు జరగాల్సి వుంది. ఆ చర్చల ఫలితంపై ఇదంతా ఆధారపడి వుంటుంది. గాజా పాలనకు సంబంధించి నెలకొల్పాల్సిన యంత్రాంగంపై కూడా తేల్చుకోవాల్సి వుంటుంది. రెండో దశ ప్రారంభం కావడానికి ముందు ఈ 42 రోజుల్లో ఎలాంటి ఒప్పందం లేకపోతే గాజాపై మళ్లీ ఇజ్రాయిల్ దాడులు పునరుద్ధరించవచ్చు. ఈ ముసాయిదాకు హమాస్ అంగీకరించిందని ఇద్దరు అధికారులు ధ్రువీకరించారు. దీనిపై ఇంకా కసరత్తు జరుగుతోందని ఇజ్రాయిల్ చెబుతోంది.

గత 24గంటల్లో 62 మంది పాలస్తీనీయుల బలి

ఇజ్రాయిల్ సైన్యం గాజాపై గత 15మాసాలకు పైగా దాడులు కొనసాగిస్తునే వుంది. ఈ దాడుల్లో ఇప్పటివరకు వేలాది మంది పాలస్తీనియన్లు మరణించారు. తాజాగా గాజాలోని ఇళ్లు, పాఠశాలలపై ఇజ్రాయిల్ సైన్యం దాడులకు దిగింది. ఈ దాడుల్లో గత 24 గంటల్లో 62 మంది పాలస్తీనియన్లు మృతి చెందారని గాజా ఆరోగ్య మంత్రిత్వశాఖ వర్గాలు తెలిపాయి. ఇప్పటివరకు ఇజ్రాయిల్ దాడుల్లో 46,707 మంది పాలస్తీనియన్లు మృతి చెందగా, 110,265 మంది గాయపడ్డారని గాజా ఆరోగ్య మంత్రిత్వశాఖ పేర్కొంది. బుధవారం తెల్లవారుజామున బురీజ్ శరణార్థి శిబిరంపై ఇజ్రాయిల్ దళాలు దాడి చేశాయని మీడియా వర్గాలు పేర్కొన్నాయి.

సీపీఐ(ఎం) అసోం రాష్ట్ర కార్యదర్శిగా సుప్రకాష్ తాలూక్దార్



నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

సీపీఐ(ఎం) అసోం రాష్ట్ర కార్యదర్శిగా సుప్రకాష్ తాలూక్దార్ ఎన్నికయ్యారు. 50 మందితో రాష్ట్ర నూతన కమిటీ ఎన్నికయింది. అందులో 13 మందితో రాష్ట్ర కార్యదర్శి వర్గం ఎన్నికయింది. గౌహతిలోమూడు రోజుల పాటు సీపీఐ(ఎం) అసోం రాష్ట్ర 24వ మహాసభ జరిగింది. ఈ మహాసభకు త్రిపుర మాజీ ముఖ్యమంత్రి మాణిక్ సర్కార్, సీపీఐ(ఎం) పొలిట్‌బ్యూరో సభ్యులు నీలోత్పల్ బసు, ప్రముఖ మార్క్సిస్ట్ నాయకుడు, మాజీ ఎమ్మెల్యే హేమెన్ దాస్, మాజీ ఎంపీ ఉద్ధబ్ బర్మాన్ పాల్గొన్నారు. ఈ మహాసభలో రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో 325 మంది ప్రతినిధులు, పరిశీలకులు హాజరయ్యారు. నిర్మాణ రాజకీయ నివేదికను సుప్రకాష్ తాలూక్దార్ మహాసభ ముందు ఉంచారు. నివేదికను ప్రతినిధులు చర్చించి ఏకగ్రీవంగా ఆమోదించారు. మొత్తం 21 తీర్మానాలను ప్రతినిధులు ఆమోదించారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు. 50 మందితో రాష్ట్ర నూతన కమిటీ ఎన్నిక అయింది. నూతన రాష్ట్ర కార్యదర్శిగా సుప్రకాష్ తాలూక్దార్ ఎన్నికయ్యారు. కార్యదర్శి వర్గ సభ్యులుగా ఇస్ఫాఖుర్ రెహమాన్, మనోరంజన్ తాలూక్దార్ (ఎమ్మెల్యే), టికెన్ దాస్, అజిత్ దాస్, నయన్ భూయాన్, తపన్ శర్మ గజెన్ బర్మాన్, అజీజుర్ రెహమాన్, నిరంగ్‌కుష్ నాథ్, సంగీత దాస్, శతంజీవ్ దాస్, బసుదేవ్ కలిత తదితరులు ఎన్నికయ్యారు.

నిన్న సుప్రీంకోర్టు.. నేడు హైకోర్టు

- లైంగికదాడి కేసులో ఆశారాంకు బెయిల్

జైపూర్ : వివాదాస్పద ఆధ్యాత్మిక గురువు ఆశారాంకు మరొకసారి ఊరట లభించింది. 2013 లైంగికదాడి కేసులో రాజస్థాన్ హైకోర్టు మధ్యంతర బెయిల్‌ను మంజూరు చేసింది. మార్చి 31 వరకు ఆయన బెయిల్‌పై బయటే ఉండనున్నారు. ఈ మేరకు న్యాయస్థానం కొన్ని ఆంక్షలు విధించింది. ఆరోగ్యకారణాల రీత్యా, ఇప్పటికే సుప్రీంకోర్టు సైతం ఆయనకు మార్చి 31 వరకు బెయిల్ మంజూరు చేసింది. ఇది జరిగిన కొన్ని రోజులకే రాజస్థాన్ హైకోర్టు నుంచి కూడా ఆశారాంకు బెయిల్ రావటం గమనార్హం. 2013లో జోధ్‌పూర్‌లోని తన ఆశ్రమంలో బాలికపై లైంగికదాడి చేశాడన్న ఆరోపణలపై ఆయన జైలులో శిక్షను అనుభవిస్తున్నారు. దిగువ కోర్టు 2018 ఏప్రిల్‌లో ఆశారాంకు జీవిత ఖైదు విధించిన విషయం విదితమే. సుప్రీంకోర్టు మధ్యంతర బెయిల్ జారీ చేయటంతో బాధితురాలి తండ్రి ఇప్పటికే తన కుటుంబ రక్షణపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేసిన విషయం తెలిసిందే. ఇలాంటి తరుణంలో ఇప్పుడు ఆశారాంకు రాజస్థాన్ హైకోర్టు నుంచి కూడా బెయిల్ రావటం గమనార్హం. కాగా, బాధితురాలు, వారి కుటుంబంతో మాట్లాడామనీ, భద్రతను ఏర్పాటు చేశామని యూపీ పోలీసులు చెప్తున్నా.. బాధిత కుటుంబంలో మాత్రం భయం అలాగే ఉన్నది.

చైనా-శ్రీలంక మధ్య

మైత్రీ బంధం కొనసాగిద్దాం

జిన్‌పింగ్‌తో దిసనాయకె చర్చలు



బీజింగ్: చైనా పర్యటనలో ఉన్న శ్రీలంక అధ్యక్షుడు అనుర కుమార దిసనాయకెతో చైనా అధ్యక్షుడు సీ జిన్‌పింగ్ బుధవారం సమావేశమయ్యారు. చైనా-శ్రీలంక మధ్య ద్వైపాక్షిక సంబంధాల అభివృద్ధి, బెల్ట్ అండ్ రోడ్డు సహకారం, డిజిటల్ ఆర్థిక వ్యవస్థ, సముద్ర ఆర్థిక వ్యవస్థ వంటి వాటిలో పరస్పర సహకారాన్ని మరింత పెంపొందించుకోవాలని ఇరువురు నేతలు నిర్ణయించారు. చైనా-శ్రీలంక మధ్య మైత్రీ బంధం చిరకాలంగా కొనసాగుతూ వస్తున్నదని, 68 సంవత్సరాలుగా ఆరోగ్యకరమైన, స్థిరమైన అభివృద్ధిని కొనసాగించాయని జిన్‌పింగ్ శ్రీలంక అధ్యక్షునితో అన్నారు.

ఫార్ములా ఈ-రేస్ కేసులో కేటీఆర్ యూ టర్న్

(మొదటిపేజీ తరువాయి)



ట్రాన్స్‌ఫర్‌లో కేటీఆర్ ఏ విధంగా లబ్ది పొందలేదని, ఆయన ఒక్క రూపాయి తీసుకున్నట్టు ఎవరు చెప్పడం లేదని అన్నారు. 'హెచ్ఎండీఏ పొరపాట్లు, అక్రమాలను గుర్తించింది. ఆర్థిక శాఖ అనుమతి లేకుండా రూ. 54 కోట్ల చెల్లింపులు చేసి నిబంధనలను ఉల్లంఘించారని కంప్లైంట్ చేసింది. ఆ నిబంధలకు కేటీఆర్ ఎలా బాధ్యుడు. డబ్బులు చెల్లించిన హెచ్ఎండీఏ, అందుకున్న కారు రేసింగ్ సంస్థలను నిందితులుగా చేర్చలేదు.' అని కోర్టు దృష్టికి తెచ్చారు. ప్రతిపక్ష నాయకుడైన కేటీఆర్‌ను కేసుతో సంబంధం లేని సెక్షన్లలో ఇరికిస్తున్నారని ఆరోపించారు. లీడర్ ఆఫ్ అపోజిషన్‌ను అరెస్ట్ చేయాలని, ఇబ్బంది పెట్టాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఉందని ఆరోపించారు. అందువల్లే తాము కోర్టుకు వచ్చామన్నారు. పీసీ యాక్ట్ ప్రకారం చరణ్ సింగ్‌పై దాఖలైన కేసులో ఆచీతూచి వ్యవహరించి, ఎఫ్ఐఆర్ ఫైల్ చేయాలని గతంలో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పులను ఉటంకించారు. ఇందుకు రోహిత్గి బదులిస్తూ... ఈ కేసు వ్యవహారంలో గవర్నర్ అనుమతి తీసుకున్నామని తెలిపారు. గవర్నర్ అన్ని అంశాలను పరిశీలించిన తర్వాతే అనుమతి ఇచ్చారని కోర్టుకు నివేదించారు. మధ్యలో జస్టిస్ బేలా ఎం త్రివేది స్పందిస్తూ... ఈ ఎఫ్ఐఆర్‌ను క్వాష్ చేసేందుకు చరణ్ సింగ్ కేసును ఉదాహరణగా తీసుకోలేమని స్పష్టం చేశారు. ఫారిన్ కరెన్సీ చెల్లింపుల నిబంధనలు పాటించలేదని, ఆర్బీఐ అనుమతి పొందలేదన్న ఆరోపణలు కాసేపు నిజమే అని ఒప్పుకున్నా... ఇవన్నీ పీసీ యాక్ట్ 13(1)(ఏ) కిందకు రావన్నారు. అలాంటప్పుడు అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) ఎలా దర్యాప్తు చేస్తుందని పిటిషనర్ తరపు న్యాయవాది వాదించారు. మధ్యలో రోహిత్గి జోక్యం చేసుకొని... 'రేసులు పెట్టారు. చట్టాలను ఉల్లంఘిం చారు. ఇష్టం ఉన్నవారికి చెల్లింపులు చేశారు.' అని కోర్టు దృష్టికి తెచ్చారు. చట్టాలు, నిబంధనలను ఏమాత్రం పట్టించుకోలేదన్నారు. ఇందులో అవినీతి ఉందా? లేదా? అన్నది తేలాలంటే దర్యాప్తు జరగాలన్నారు. ఈ స్టేజ్‌లో దర్యాప్తును అడ్డుకోవద్దని రోహిత్గి ధర్మాసనాన్ని కోరారు. తమకున్న స్వేచ్ఛ ప్రకారం ఈ స్టేజ్‌లో తమ పిటిషన్‌ను ఉపసంహరిం చుకునేందుకు అవకాశం ఇవ్వాలని పిటిషనర్ తరపున న్యాయవాది సుందరం కోర్టును అభ్యర్థించారు. ఈ కేసులో హైకోర్టు తమకు కొన్ని మార్గదర్శకాలు ఇచ్చిందన్నారు. అయితే ఈ విజ్ఞప్తిపై ప్రభుత్వ తరపు అడ్వొకేట్ ముకుల్ రోహిత్గి తీవ్ర అభ్యంతరం తెలిపారు. చట్ట ప్రకారం తగిన ఉత్తర్వులు ఇవ్వాలని కోరారు. కాగా ఇరువైపు వాదనలను పరిగణనలోకి తీసుకున్న ధర్మాసనం... పిటిషన్‌ను వెనక్కి తీసుకునేందుకు అనుమతిస్తూనే, ఈ వ్యాజ్యాన్ని కొట్టివేస్తున్నట్టు వెల్లడించింది.

ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డికి పోలీసుల నోటీసులు

నవతెలంగాణ-బంజారాహిల్స్

హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డికి హైదరాబాద్ మసాబ్ ట్యాంక్ పోలీసులు మరోసారి నోటీసులు జారీ చేశారు. గురువారం(నేడు) విచారణకు రావాలని ఆ నోటీసుల్లో పేర్కొన్నారు. అయితే, ఈ నోటీసులపై ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి స్పందించారు. తాను గురువారం కరీంనగర్ కోర్టుకు హాజరు కావాల్సి ఉన్నందున జనవరి 17న విచారణకు హాజరవుతానని పోలీసులకు చెప్పారు.గతనెల 4న తన ఫోన్ ట్యాప్ చేస్తున్నారంటూ కౌశిక్‌రెడ్డి బంజారాహిల్స్ పీఎస్‌కి వచ్చారు. అదే సమయంలో బయటకు వెళ్తున్న ఇన్‌స్పెక్టర్ రాఘవేందర్ వాహనాన్ని అడ్డుకుని తన అనుచరులతో కలిసి పీఎస్‌లో హల్‌చల్ చేశారు. తమ విధులను అడ్డుకున్నందుకు ఇన్‌స్పెక్టర్ ఫిర్యాదు మేరకు బంజారాహిల్స్ పీఎస్‌లో కేసు నమోదైన విషయం విదితమే. కేసు దర్యాప్తు అధికారిగా మాసబ్ ట్యాంక్ ఇన్‌స్పెక్టర్ పరశురాంను ఉన్నతాధికారులు నియమించారు. అందులో భాగంగా పోలీసులు కౌశిక్‌రెడ్డికి నోటీసులు జారీ చేశారు.

రాజకీయాల్లో శాశ్వత మిత్రత్వం కాని
శాశ్వత శత్రుత్వం కాని ఉండవు - వి.బి.రాజు

సంపాదకీయం

హుకుంనామా!


మరెవరిదో కాదు.. పైన తాళ్లలాగే వారిదే! మనకి కనపడే వారంతా "కేతిగాళ్లు.. బంగారక్కలే..!" మరీ ముఖ్యంగా 1990ల తర్వాత ప్రపంచ బ్యాంకు విధానాలు మెల్లిగా పాతుకోవడం మొదలైంది. ఆ తర్వాత దేశమంతా ఈ తోలు బొమ్మలాట క్యారెక్టర్లే తైతక్కలాడుతున్నాయి. వెనక తాళ్ల లాగే ప్రపంచబ్యాంకు సూత్రధారులు అస్సలు కనపడరు. పాలకులను, వారి హావభావాలను, డైలాగులను బట్టి, పార్టీల రంగులను బట్టి చూస్తే తప్ప విధానాల లోతుపాతులు అర్థంకావు.

> తాజాగా రేవంత్‌రెడ్డి ప్రభుత్వం "గ్రీన్ ఎనర్జీ" అనే పాట పాడింది. ఆశ్చర్యమేమంటే ఇదే పాట అమరావతిలోనూ ప్రతిధ్వనించింది. అక్కడితో ఆగితే ఫరవాలేదు. మోడీ మహాశయుని పుణ్యాన దేశమంతా మారుమోగుతోంది. బహుశా నిన్న పత్రికల్లేవు గాని, ఉండుంటే పతాక శీర్షికలెక్కాల్సిన వార్త "తెలంగాణ ప్రజలకి కరెంటు చార్జీలు పెంచట్లేదనే 'శుభవార్త'ట! వార్త కరెక్టే గాని దీంట్లో శుభం ఎంతో, అశుభం ఎంతో రాష్ట్ర ప్రజలకి తెలియాలి.

1990ల్లో అటు బహుళజాతి గుత్త సంస్థలు, ఇటు ఐఎంఎఫ్ ప్రపంచబ్యాంకు వంటి అంతర్జాతీయ మదుపు సంస్థలు అన్ని మూడవ ప్రపంచ దేశాల్లోని విద్యుత్ సంక్షోభాలకు ప్రధాన కారణం, అవసరమైనంత భారీ థర్మల్ కేంద్రాలు లేకపోవడమేననీ, దానికి చాలినంత బొగ్గు, గ్యాసు దిగుమతి చేసుకునైనా సరే అర్జంటుగా థర్మల్ కేంద్రాలు స్థాపించాలన్నాయి. ఇకనేం?! ఎన్రాన్ అలా వచ్చి, మహారాష్ట్ర స్టేట్ ఎలక్ట్రిసిటి బోర్డు (ఎంఎస్ఈబీ)ని ఇలా ముంచిపోయింది.

పాత కథంతా ఇప్పుడెందుకనుకుంటున్నారేమో?! దేన్నైనా గతించిన చరిత్ర తెల్సుకోకపోతే వర్తమానం అర్థంకాదు. భవిష్యత్ డోలాయామానంలో ఉంటుంది. ముఖ్యంగా విద్యుత్‌కు సంబంధించి ప్రస్తుత పాలకుల కార్యాచరణ అర్థం కావాలంటే పాత నేపథ్యం కొంత అర్థమై ఉండాలి. తాజాగా రేవంత్‌రెడ్డి ప్రభుత్వం "గ్రీన్ ఎనర్జీ"అనే పాట పాడింది. ఆశ్చర్యమేమంటే ఇదే పాట అమరావతిలోనూ ప్రతిధ్వనించింది. అక్కడితో ఆగితే ఫరవాలేదు. మోడీ మహాశయుని పుణ్యాన దేశమంతా మారుమోగుతోంది. బహుశా నిన్న పత్రికల్లేవు గాని, ఉండుంటే పతాక శీర్షికలెక్కాల్సిన వార్త "తెలంగాణ ప్రజలకి కరెంటు చార్జీలు పెంచట్లేదనే 'శుభవార్త'ట! వార్త కరెక్టే గాని దీంట్లో శుభం ఎంతో, అశుభం ఎంతో రాష్ట్ర ప్రజలకి తెలియాలి.

ఎప్పటికప్పుడు పారదర్శకంగా ప్రజలకి చార్జీల మోత అర్థం కావాల్సిందిపోయి... రెగ్యులేటరీ కమిషన్లు



ప్రభుత్వాల చేతిలో కీలుబొమ్మలైనాయి. అందుకనే బీఆర్ఎస్ సుమారు రూ. 16వేల కోట్లకు పైబడే మొత్తాన్ని ఎప్పటికప్పుడు వాయిదాలు వేసుకుంటూ చివరికి పైసా చెల్లించకుండానే దాటిపోయింది. దాన్ని రేవంత్ ప్రభుత్వం తమ భుజాల మీదేసుకుంది. ఆ మేరకు మంచిదే. చివరికి 2025-26 ఏడాదికి సంబంధించింది కూడా ప్రభుత్వం మీదేసుకుంది. అదేనట శుభవార్త. ఇక్కడ అసలు విషయమేమిటంటే 2000 సం॥లో జరిగిన విద్యుత్ చార్జీల వ్యతిరేక ఉద్యమంతో ఈ పాతికేండ్లలో వచ్చిన ఏ పార్టీ, ఏ ప్రభుత్వమూ విద్యుత్ చార్జీలు పెంచే ధైర్యం చేయలేకపోతోంది. చివరికి విద్యుత్ సంస్థలు వేల కోట్ల రూ.లు 'ట్రూ-అప్' చార్జీలు పేర పేరబెట్టి ఈఆర్సీ ముందుకుపోయినా ప్రభుత్వాలు సాహసించలేకపోతున్నాయి.

ఇప్పుడు తాజాగా రాష్ట్రం ప్రకటించిన గ్రీన్ ఎనర్జీ పాలసీ (7.6)లో వ్యవసాయ భూముల్లో సోలార్ ప్లాంట్‌లు పెడితే దాన్ని నాలుగెకరాల వరకు వ్యవసాయేతర భూమిగా 'డీమ్డ్ కన్వర్షన్' స్టేటస్ ఇస్తారు. ఒక రకంగా నయా భూస్వాముల తయారీకి ఇది పెద్దమార్గం కానుంది. ప్రభుత్వ పెద్దల వ్యవహారం చూస్తే అరచేతిలో పెట్టి మోచేతి దాకానో, వీలైతే ఇంకా ఆ పైకో నాకించేలా ఉన్నారు. తెలంగాణ రాష్ట్రంలో 2024-25లో గరిష్ట డిమాండు 15,623 మె.వా. ఉందట. అది మరో పదేండ్లకు 31,809 మె.వా. పెరుగుతుందట. ఎలానో తెలుసా? మెట్రో రైలు విస్తరణ, ఫ్యూచర్ సిటీ, ఎ.ఐ. సిటీ, ఫార్మాసిటీ, రీజినల్ రింగ్ రోడ్, పారిశ్రామిక కారిడార్ తదితర అభివృద్ధి పనుల వల్లనట! సామెతలు చెబితే పెద్దలు నొచ్చుకోవచ్చు. ఆలీ లేదు.. చూలూ లేదు... పుట్టబోయే కొడుకు పేరు సోమలింగమట?! మొన్న ఫార్మాసిటీ అంటేనే నానా యాగీ జరిగింది. అబ్బే! అది ఫార్మాసిటీ కాదు, దాని పేరు ఇండస్ట్రియల్ కారిడార్ అన్నారు.

అయితే, గియితే సోమలింగమే పుడితే పందేరం రెడీ చేశారు. ఫ్లోటింగ్ సోలార్ ప్లాంట్‌లట, విండ్ పవర్ ప్లాంట్లట, గ్రీన్ హైడ్రోజనట, హైబ్రిడ్ ప్రాజెక్టులట! పంచరంగుల చిత్రాలు 70 ఎమ్.ఎమ్.లో చూపుతున్నారు. ముందస్తు ప్రణాళికలు మంచివే! కానీ అవి ఎవరి ప్రయోజనాలను కాస్తున్నాయో జనానికి అర్థం కావాలిగా?!!

గ్రామీణ ఆర్థిక సంక్షోభం - వ్యవసాయ కూలీలపై ప్రభావం



దొంతి నర్సింహారెడ్డి
9010205742

భారతదేశంలో ఒక విచిత్ర పరిస్థితి నెలకొన్నది. రైతులకు కూలీలు దొరకడం లేదు. కూలిరేట్లు అధికంగా ఉన్నాయని రైతులు బాధపడుతున్నారు. ఇంకొక వైపు, వ్యవసాయ కూలీలకు పని దొరకడం లేదు. వారి ఆర్థిక పరిస్థితి కూడా మెరుగ్గా లేదు. వలసెళ్లి తక్కువ కూలికి పని చేయడానికి సిద్ధపడుతున్నారు. నిత్యం వలస వెళ్లడమే ఒక సాహస, విధి లేని చర్య కాగా, అక్కడ కూడా అనేక రకాల ఒత్తిడులకు లోను కావడం ఇంకొక సమస్యగా మారింది. ప్రతి రాష్ట్రంలో ఏదో ఒక పరిస్థితి. ఒకప్పుడు పాలమూరు కూలీలు దేశమంతట ప్రసిద్ధి. ఇప్పుడు ఉత్తరాది, పశ్చిమ రాష్ట్రాలు దక్షిణాది రాష్ట్రాలకు వలస రావడం సాధారణం. కేరళ రాష్ట్రమంతటా వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన, వస్తున్న కూలీ కుటుంబాలే. పట్టణాల్లో పనిచేసే ఈశాన్య రాష్ట్రాల యువత ఒక పరిణామం కాగా, గ్రామీణ ప్రాంతాల్లో ఇతర రాష్ట్రాల కూలీ కుటుంబాలు విస్తరిస్తుండడం కూడా చెప్పుకోదగ్గ పరిణామంగా మారింది.

భారత పేదరికంలో అత్యధిక శాతం వ్యవసాయ కూలీ కుటుంబాలున్నాయి. గ్రామీణ ప్రాంతంలో నెలకొన్న ఆర్థిక సంక్షోభం వలన తీవ్ర ప్రభావం వీరి మీదనే ఉన్నది, దరిమిలా వీరు ఎదుర్కొంటున్న సమస్యలు అనేకం - తక్కువ వేతనాలు, నిరంతరం పని దొరక్కపోవడం, స్థిరాస్తులు లేకపోవడం, నిరక్షరాస్యత, సామాజిక వెనుకబాటుతనం. వ్యవసాయ కూలీలు అసంఘటితంగా ఉండటంతో వారికి రాజకీయ, ఆర్థిక ప్రాబల్యం లేకపోవడం వల్ల కూడా వారి సమస్యల పట్ల అవగాహనా, సానుభూతి, అధ్యయనం లేనేలేదు. వీరిపట్ల ఆర్థికవేత్తల్లో, అధికారుల్లో, రాజకీయవేత్తల్లో, మీడియాలో నిర్లిప్తత, నిర్లక్ష్యం, అవగాహనా లేమి స్పష్టంగా కనపడుతున్నది. దేశంలో 28 కోట్ల శ్రామికశక్తి మీద రాజ్యాంగం ఏర్పరిచిన వేదికల్లో (పార్లమెంట్ వగైరా), ప్రక్రియలలో (కేంద్ర, రాష్ట్ర బడ్జెట్‌లలో), వివిధ సమావేశాల్లో ప్రస్తావన శూన్యం. నిత్యం వీరి పరిస్థితి పట్ల సమీక్ష చేయాల్సిన పాలనా వ్యవస్థ పట్టించుకోవడం లేదు.

> వ్యవసాయ రంగ విధానాల్లో విధిగా వ్యవసాయ కూలీల గురించి ప్రస్తావన ఉండాల్సిన అవసరం ఉన్నది. అంతర్జాతీయంగా ఆహార ఉత్పత్తి మీద దృష్టి పెరుగుతున్న క్రమంలో వ్యవసాయానికి వెన్నెముక వంటి కూలీల గురించి ఆలోచన చేయడం తప్పనిసరి. వ్యవసాయ రంగంలో మార్పులు సూచిస్తున్న కార్పొరేటు రంగం కాని, ప్రకృతి వ్యవసాయం పట్ల మక్కువ చూపెడుతున్న హితైషులు కాని ఎవరైనా కూడా వ్యవసాయ కూలీలను పరిగణనలోనికి తీసుకోవాల్సిందే. అత్యంత ఆధునిక వ్యవసాయం చేసే అమెరికాలో కూడా మెక్సికో తదితర దేశాల నుంచి వస్తున్న వలస కూలీల అవసరం గుర్తించాల్సి వచ్చింది. వీరు లేనిదే వ్యవసాయం లేదు, మార్పు లేదు, పురోగతి లేదు, పరివర్తన లేదు. అది గుర్తు పెట్టుకుంటే మంచిది.

మొట్టమొదట, వీరి పట్ల పాలనా వ్యవస్థలో, నిర్ణేతల్లో తప్పుడు సమాచారం వేళ్లూనుకుపోయింది. అందులో మొట్టమొదటిది, వీళ్లు నైపుణ్యం లేని వారు, శిక్షణ లేనివారు. వాస్తవంగా వ్యవసాయ క్షేత్రాల్లో వీరు చేసే పని నైపుణ్యంతో, జ్ఞానంతో, అనుభవంతో ఉంటుంది. గడ్డి కోయడం కూడా ఒక నైపుణ్యం. విత్తనాలు ఎంచుకోవడం, నాటడం, కలుపు తీయడం వంటివి పనుల్లో శారీరక శ్రమతో పాటు నైపుణ్యం ఉంటుంది. పంట సంరక్షణ, యాజమాన్యంలో ఏ సమయంలో, ఏమిచేయాలో రైతులతో పాటు వీరికి తెలుసు. పంట కాలంలో వచ్చే వివిధ సమస్యలు, విపత్తులను ఎదుర్కోవడంలో వీరికున్న జ్ఞానం, నైపుణ్యం తరతరాలుగా వస్తున్నది. నైపుణ్యం ఉంది కాబట్టే అప్పట్లో బ్రిటిష్‌వారు మన దేశస్తులను లాటిన్ అమెరికా, ఆఫ్రికా, ఆసియా ఖండాల్లో అనేక దేశాల్లో వ్యవసాయం చేయడానికి తీసుకెళ్లారు. పంటకోత ఎప్పుడు చెప్పట్టాలి, దుక్కి ఎట్లా దున్నాలి, నీరు పారబెట్టడం వగైరా సమాచారం వీరి దగ్గర ఉంటుంది. అసలు భారత వ్యవసాయంలో ఉన్న వివిధ ప్రక్రియల లోతులు తెలియని మూర్ఖుల వలన చిన్న,సన్నకారు రైతులతో, వ్యవసాయ కూలీల జ్ఞానం, నైపుణ్యం మీద దుష్ప్రచారం ఆనవాయితీగా మారింది. మహిళా వ్యవసాయ కూలీలకు పురుషుల కంటే తక్కువ వేతనం. వారి పట్ల తప్పుడు అవగాహన, మిడి మిడి జ్ఞానం కనీస వేతనాల నిర్ధారణలో ప్రతిబింబిస్తుంది. మహిళల పట్ల వివక్ష కనపడుతుంది. తరతరాల నైపుణ్యాన్ని అప్పుడే కాలేజీ నుంచి ఉద్యోగానికి వచ్చిన యువత మాదిరి పరిగణిస్తూ కనీస వేతనాలను కనిష్ట స్థాయిలోనే నిర్ధారిస్తున్నారు.

రెండవది, వీరికి ఉపాధి 200 రోజులు దొరుకుతుంది అని. అధ్యయనమే లేని పరిస్థితుల్లో ఈ లెక్క ఎక్కడ నుంచి వచ్చిందో? ఏండ్ల నుంచి ఇదే చెబుతుంటారు. గ్రామాల్లో పరిస్థితులు మారిపోయాయి. వ్యవసాయం తీరు మారింది. వ్యవసాయంలో యాంత్రీకరణ చొచ్చుకుపోతున్నది. ప్రభుత్వం సబ్సిడీలు ఇచ్చి ప్రోత్సహిస్తున్నది. పంటల సరళి మారిపోయింది. దీంతో వీరికి దొరికే ఉపాధి తగ్గింది. ఈ మధ్య వాతావరణ మార్పుల నేపథ్యంలో కరువొచ్చిన, వరదొచ్చిన, చీడపీడలొచ్చిన, రైతుకు ఏ కష్టమొచ్చిన, దాని ద్వితీయ పరిణామం వీరికి దొరికే పని మీద వేతనాల మీద ఉంటున్నది. రైతుకు వచ్చిన కష్టం రైతు కూలి మీద కచ్చితంగా పడుతున్నది. చిన్న, సన్నకారు రైతులు సంక్షోభంలో ఉన్నారని ఒప్పుకుంటున్నారు. భూమి ఉన్నవారు కష్టాల్లో ఉంటె, భూమి లేని వారి పరిస్థితి ఏ విధంగా బాగుంటుంది? ఇటువంటి స్పృహ పాలకుల్లో లేదు. కాలం మారినప్పుడు, వ్యవసాయ కూలీలకు కాలానుగుణ పని దొరికే అవకాశం తగ్గిపోతున్నది. కేరళ రాష్ట్రంలో మూడు పంటలు పండించే ప్రాంతంలో వరదలు, అకాల వర్షాల భయానికి ఒకే పంట వేస్తున్నారు. ఆ మేరకు వ్యవసాయ కూలీలకు పని తగ్గింది. ఒక రైతు ఆత్మహత్య చేసుకుంటే ఆ రైతు మీద ఆధారపడ్డ వ్యవసాయ కూలీ కుటుంబం పరిస్థితి కూడా దిగజారుతుంది.

సగటు రైతు ఆదాయం నెలకు రూ.6 వేలు ఉంటే, రైతు కూలీ ఆదాయం అంతకంటే ఉండే అవకాశం గ్రామాల్లో లేనే లేదు. అధికారిక గణాంకాల ప్రకారం 2014లో జాతీయ స్థాయిలో సగటు రైతు ఆదాయం రూ.6,426 కాగా 2021లో రూ.10,218. వ్యవసాయ కూలీ సగటు ఆదాయం రూ.15 వేలు అంటున్నారు. ఇదెట్ల సాధ్యం? గ్రామం దాటి పోతేనే కొంత ఆదాయం వస్తుంది. ఈ ఆదాయం మీద అనేక రకాల ఆటుపోట్లు ఉన్నాయి. రైతు ఆదాయం మీద ప్రకృతి వైపరీత్యాలు, ఎరువులు, రసాయనాలు, విత్తనాలు తదితర ధరలతో పాటు మార్కెట్లో మోసాలు దెబ్బ కొడుతుండగా రైతు కూలీల ఆదాయం మీద వైద్య ఖర్చులు, ప్రమాదాలు, తదితర 'అనుకోని' వైపరీత్యాల ప్రభావం ఉంటున్నది.

వంద రోజుల ఉపాధి ఒక చట్టబద్ధ హక్కు. కానీ క్రమేణా ఇది నీరుగారుతోంది. పేరుకు ఉపాధి హామీ కాని ఉపాధి ఇచ్చే రోజులు హామీ ఇచ్చిన వంద రోజుల కంటే



తక్కువగానే ఉన్నాయి. కొన్ని రాష్ట్రాల్లో 13 రోజులే పని దొరుకుతున్నది. ఇచ్చే వేతనాలు కూడా తక్కువే. నోటిఫైడ్ వేతనాలకు, కనీస వేతనాలకు, పథకం కింద ఇస్తున్న వేతనాలకు పొంతన లేదు. సమానంగా లేవు. ఈ పథకం ద్వారా మొత్తం 28 కోట్ల శ్రామిక శక్తికి పని దొరకడం లేదు. దేశ వ్యాప్తంగా 5.9 కోట్ల మందికి పని కల్పించినట్టు సమాచారం ఉన్నది. ఇందులో అర్హులు, అనర్హుల లెక్క తీస్తే అవసరమైన వ్యవసాయ కూలీ కుటుంబాలకు పని దొరకడం లేదు అని కూడా తెలుస్తున్నది. వ్యవసాయ కూలీలు ఈ పథకం వల్ల కూలి రేట్లు పెంచుతున్నారు, పనికి రావడం లేదనేది వాస్తవం కాదు.

తెలంగాణా, ఆంధ్రప్రదేశ్, కర్నాటక రాష్ట్రాల్లో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ వృత్తిదారుల సంఘం 2022లో జరిపిన అధ్యయనంలో వర్షాకాలంలో కొన్ని ప్రాంతాల్లో వ్యవసాయ కూలీలకు వ్యవసాయం పని దొరికిన రోజులు 30కి మించలేదు. సాధారణంగా, వ్యవసాయ కూలీకి ఒక సీజన్‌లో పని దొరికే రోజుల సంఖ్య కర్నాటకలో 67-90 రోజుల మధ్య ఉండగా, ఆంధ్రప్రదేశ్‌లో 82-87 రోజులు, తెలంగాణలో 68-70 రోజుల మధ్య ఉన్నది. అందరికి వ్యవసాయం ద్వారా నిరంతరం పని దొరకడం లేదు. వ్యవసాయంలో ఉండే పని ఆధారంగా బతికే అవకాశాలు నానాటికి తగ్గుతున్నాయి. పూర్వకాలం కూడా దొరకలేదు. పంటలు లేని కాలంలో ఊర్లో పంట వేయడానికి ముందు తరువాత ఉండే వ్యవసాయ పనులు, వ్యవసాయేతర పనులు ఆదుకునేవి. పేద చిన్న, సన్నకారు రైతులు కూడా కూలీ పనికి పోతున్నారు. పని దొరికితేనే కూలీ, కూలి అందితేనే నిత్య ఆహారం ఉండే వ్యవసాయ కూలీ కుటుంబాలు వ్యవసాయేతర కార్యకలాపాలకు మళ్ళుతున్నారు. అత్యధికంగా నిర్మాణం రంగంలో ఉన్నారు. వ్యవసాయేతర వృత్తులు దిగజారిన పరిస్థితుల్లో ప్రభుత్వ పెట్టుబడులు తగ్గినందు వల్ల కూడా ఊర్లో పనులు దొరకడం లేదు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో ఉన్న అనేక లోపాల కారణంగా కూడా వీరికి సమస్యలు పెరిగాయి.

ఒక 2022 అధ్యయనంలో తమిళనాడులో, మానవ శ్రమ (కూలి), పశు శ్రమ ఖర్చు, రసాయన ఎరువులు, సహజ ఎరువులు ఇంక స్థిర ఖర్చులు తగ్గాయి. అన్నింటి కంటే పశు శ్రమ ఖర్చు చాలా తగ్గింది. యంత్ర శ్రమ, విత్తనం, క్రిమిసంహారకాలు, సాగు నీరు, ఇతర ఖర్చులు కలిపి వేరియబుల్ ఖర్చులు కొన్ని సంవత్సరాలుగా పెరిగాయి. వీటిలో ఎక్కువగా పెరిగింది యంత్రాల ఖర్చు. మెషిన్ లేబర్ పెరుగుతున్న ఖర్చు జంతు కూలీల ఖర్చుతో పాటు మానవ శ్రమ ఖర్చు తగ్గడం ద్వారా మద్దతునిస్తుంది. యంత్ర శ్రమ వలన పెరుగుతున్న ఖర్చుకు తగ్గట్టుగా పశువులు, మనుష్యుల శ్రమ ఖర్చు తగ్గుతున్నది. ప్రతి రాష్ట్రంలో, పంటలవారిగా తేడాలున్నాయి. వ్యవసాయ కూలీలు వలసలు పోయిన దగ్గర, ఇతర వృత్తులకు మళ్లిన దగ్గర, కూలి ఖర్చు పెరిగింది. డిమాండ్ ఎక్కువ ఉండి సరఫరా తక్కువ ఉన్న పరిస్థితుల్లో రేటు పెరగడం సహజమే. వ్యవసాయ కూలీలు వ్యవసాయం వదిలితే రైతుల దీర్ఘకాలిక ప్రయోజనాలకు నష్టం. అమెరికా ఆధునిక యంత్రాలతో వ్యవసాయం చేస్తున్నా వారికి మానవులు కావాల్సి వచ్చి వారు దొరక్క లాటిన్ అమెరికా దేశాలవారిని ప్రోత్సహించారు. ఇప్పుడు వాళ్ల సంఖ్య ఎక్కువ అయ్యిందని అక్కడ రాజకీయ గోల. స్పెయిన్ దేశంలో మన దేశస్తులు అమానవీయ పరిస్థితుల్లో పనిచేస్తున్నట్టు సమాచారం వచ్చింది. పని చేస్తూ ఒక వ్యక్తి చనిపోతే తోటి పనివారు తమ పని చేసుకుంటూ పోతున్నారు. వాళ్లకు ఆ పరిస్థితి తప్పలేదు.

వ్యవసాయ రంగ విధానాల్లో విధిగా వ్యవసాయ కూలీల గురించి ప్రస్తావన ఉండాల్సిన అవసరం ఉన్నది. అంతర్జాతీయంగా ఆహార ఉత్పత్తి మీద దృష్టి పెరుగుతున్న క్రమంలో వ్యవసాయానికి వెన్నెముక వంటి కూలీల గురించి ఆలోచన చేయడం తప్పనిసరి. వ్యవ సాయ రంగంలో మార్పులు సూచిస్తున్న కార్పొరేటు రంగం కాని, ప్రకృతి వ్యవసాయం పట్ల మక్కువ చూపెడుతున్న హితైషులు కాని ఎవరైనా కూడా వ్యవసాయ కూలీలను పరిగణనలోనికి తీసుకోవాల్సిందే. అత్యంత ఆధునిక వ్యవసాయం చేసే అమెరికాలో కూడా మెక్సికో తదితర దేశాల నుంచి వస్తున్న వలస కూలీల అవసరం గుర్తించాల్సి వచ్చింది. వీరు లేనిదే వ్యవసాయం లేదు, మార్పు లేదు, పురోగతి లేదు, పరివర్తన లేదు. అది గుర్తు పెట్టుకుంటే మంచిది.



శబ్దాన్ని 'నిశ్శబ్దం' చేయడానికేనా?

జర్నలిస్టులకు, ముఖ్యంగా ఫీల్డ్ రిపోర్టింగ్ చేసేవారికి, ఇన్వెస్టిగేటివ్ జర్నలిజంలో నిమగ్నమైన వారికి రక్షణ కరువైంది. జర్న లిస్టులు, మీడియా సంస్థలపైనా దాడులు పెరుగుతున్నాయి. భావప్రకటనా స్వేచ్ఛా హక్కును వినియోగించుకోవడానికి ఏమాత్రం సాహసోపేతమైన అడుగు ముందుకు పడినా బెదిరింపులు, కేసులు, జైలు శిక్షలు, రాజద్రోహాలు స్వాగతం పలుకుతున్నాయి. రాజ్యమో, రాజ్యం అండతో రాజ్యమేలే గుంపులో ఇలాంటి చర్యలకు పాల్పడటం సర్వసాధారణంగా మారింది. ఒక రకంగా జర్నలిస్టులను నిశ్శబ్దం చేసే ప్రక్రియ చాలా పకడ్బందీ ప్రణాళికతో సాగుతున్నది. భయపెట్టే వ్యూహాలలో అంతిమ వ్యూహంగా జర్నలిస్టులను చంపేసేందుకు వెనుకాడటం లేదు. ఇందుకు ఈ ఏడాది ప్రారంభంలోనే ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలో ఫ్రీలాన్స్ జర్నలిస్టు ముఖేష్ చంద్రకర్ హత్య ఉదంతం యావత్తూ జర్నలిస్టులను ఉలిక్కిపడేలా చేసింది.

33ఏండ్ల వయస్సు కలిగిన జర్నలిస్ట్ ముఖేష్ చంద్రకర్ జనవరి 1న అదృశ్యమై బీజాపూర్ పట్టణంలోని సెప్టిక్ ట్యాంక్‌లో అతని మృతదేహం జనవరి 3న కనుగొనబడింది. ఇంతకీ ఆ జర్నలిస్టు చేసిన నేరమేమిటి..? ఛత్తీస్‌గఢ్‌లోని రోడ్డు నిర్మాణంలో అవకతవకలను ఎత్తిచూపారు. రూ. 120 కోట్ల విలువైన కాంట్రాక్ట్‌లో అవినీతిని బయటపెట్టారని, జర్నలిస్ట్ ముఖేష్‌ను దారుణంగా హత్య చేశారు. అతడిని హంతకులు దారుణంగా హింసించి చంపేసినట్లు రిపోర్ట్‌లు పేర్కొంటున్నాయి. గుండెను చీల్చి బయటకు తీశారని, కాలేయాన్ని నాలుగు ముక్కలు చేశారని, అతడి పక్కటెముకులు ఐదుచోట్ల, తలపై 15 చోట్ల ఎముకలు విరిగిపోయాయని, ఈ విషయాలన్నీ పోస్ట్‌మార్టం నివేదికలో స్పష్టం కావడం, సీనియారిటీ కలిగిన వైద్యులే తమ వైద్య వృత్తిలో ఈ తరహా హత్యను ఇప్పటివరకు చూడలేదంటూ ఈ పోస్ట్ మార్టం నిర్వహించిన వైద్యులు సైతం స్పష్టం చేశారంటే ఈ హత్యను ఎంత పాశవికంగా చేశారో అర్థమవుతోంది.

సత్యాన్ని కనుగొనాలని పట్టుదలతో, ఆ సత్యాన్ని అధికారంతో మాట్లా డటం జర్నలిజం సారాంశంగా ఉంటుందనడంలో సందేహం లేదు. "జర్నలిస్ట్ గా, రాయడం, మాట్లాడటం ఈ సమాజంలో ఉన్న విభిన్న పరిస్థితులను, సంఘటనలను విశ్లేషించడం అర్థం చేసుకోవడం, సమాజానికి సమాచారం అందించడం జర్నలిస్టు పనిగా ఉంటుంది. ఈ తరహా పనినే ముఖేష్ చంద్రకర్ నిర్వర్తించారు. ఆయన ఎన్‌డిటివి న్యూస్ ఛానెల్‌కు ఫ్రీలాన్స్ జర్నలిస్ట్‌గా పనిచేశారు. దాదాపు 1.59 లక్షల మంది సబ్‌స్క్రైబర్లను కలిగి ఉన్న "బస్తర్ జంక్షన్" అనే యూట్యూబ్ ఛానెల్‌ను నిర్వహించారు. ఒకానొక సందర్భంలో 22 మంది భద్రతా సిబ్బంది మరణించిన బీజాపూర్‌లోని తకల్‌గూడ నక్సలైట్ల ఆకస్మిక దాడి తరువాత ఏప్రిల్ 2021లో మావోయిస్టు చెర నుండి కోబ్రా కమాండో రాకేశ్వర్ సింగ్ మన్హాస్‌ను విడుదల చేయడంలో అతను కీలక పాత్ర పోషించాడనేది రికార్డులు పేర్కొన్నాయి. అలాంటి ముఖేష్ చంద్రకర్ దారుణ హత్య ఏం చెప్తోంది..? ఒకరకంగా జర్నలిస్టులను నిశ్శబ్దం చేసే అంతిమ వ్యూహం చంపడమే అనే హెచ్చరిక జారీ చేస్తుందనేది ఇక్కడ గమనించాల్సిన సత్యం.

ప్రజాస్వామ్యానికి ఉత్తమ రక్షణగా ఉండే జర్నలిస్టులు ఒకరకంగా చీకటి నీడల మధ్య అప్రకటిత ఎమర్జెన్సీలో మునుపెన్నడూ లేని విధంగా తమ వృత్తిని కొనసాగించాల్సిన వస్తోంది. సత్యానంతర యుగంలో, సత్యం వైపు నిలబడాలని, నిలకడగా నిక్కచ్చిగా ఉండే జర్నలిస్టులు మార్కెట్ శక్తులకు లొంగిపోవడాన్ని లేదా మీడియా మార్కెట్ నుండి తరిమి వేయబడడాన్ని ఎంచుకోవలసి వస్తోంది. ఇలాంటి పరిణామాలు ప్రజాస్వామ్యానికి ఏమాత్రం మంచిది కాదు. ఈనేపథ్యంలో 'విద్వేష పాలన'లో నిజం చెప్పడం సాహసోపేతమైన చర్య. కానీ, జర్నలిస్టులు సత్యం వైపే నిలుస్తారని, నేర సామ్రాజ్యం ఉలిక్కిపడేలా మరింత పదునుగా అక్షర సమరం చేస్తారని చాటిచెప్పాలి. ముఖేష్ చంద్రకర్ హత్య చేసిన దోషులను చట్టపరంగా శిక్షించాలనే డిమాండ్‌ను విస్తృతపరచాలి. జర్నలిస్టులకు, ముఖ్యంగా ఫీల్డ్ రిపోర్టింగ్ చేసేవారికి, ఇన్వెస్టిగేటివ్ జర్నలిజంలో నిమగ్నమైన వారికి రక్షణ చట్టం కల్పించాలి. దీనికి ప్రజలంతా ఏకోన్ముఖంగా పాలకులపై ఒత్తిడి తీసుకురావాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

- రాజేందర్ దామెర

హీరోలు, డైరెక్టర్లూ...రెమ్యూనరేషన్లు తగ్గించుకోండి!



గీట్ల ముకుందరెడ్డి
9490098857

పుష్ప-2 సినిమా రిలీజ్, సంధ్యా థియేటర్ ఘటనల అనంతరం సినీ, రాజకీయ రంగంలో, సోషల్ మీడియా, ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాలో అనేక చర్చలు జరుగుతున్నాయి. అల్లు అర్జున్ సంధ్యా థియేటర్‌లో అభిమానులతో కలిసి సినిమా వీక్షించడానికి ముందస్తు అనుమతి తీసుకోలేదని పోలీసులు, రెండు రోజుల ముందే అనుమతి కోసం లెటర్ ఇచ్చామని థియేటర్ యాజమాన్యం, లెటర్ ఇస్తేనే అనుమతి పొందినట్టు కాదని పోలీసులు, బౌన్సర్ల అతి ఉత్సాహమే తొక్కిసలాటకు కారణమని ఇంకొందరు, ఇలా ఎవరికివారు మాట్లాడుతున్నారు తప్ప జరిగిన నష్టం గురించి ఆలోచించడం లేదు. 'గతంలోనూ ఇటువంటి ఘటనలు జరిగాయి. అప్పుడెప్పుడు హీరోలను బాధ్యులు చేస్తూ కేసులు నమోదు చేయలేదు. అల్లు అర్జున్ ఒక వేదికపై సీఎం రేవంత్ పేరు మర్చిపోవడమే అతనిపై కేసు నమోదుకు కారణం' అని ప్రధాన ప్రతిపక్షం ఆరోపిస్తున్నది. భారీ బడ్జెట్ సినిమాల ప్రీ రిలీజ్‌కు, బెనిఫిట్ షోలకు, టికెట్ ధరలు పెంచుకోవడానికి అవకాశం ఉండాలంటాడు దిల్ రాజు. సినిమా టికెట్ ధర అనేది డిమాండ్ అండ్ సప్లయ్‌ని బట్టి ఉంటుంది. బడ్జెట్ పెరిగింది. తెలుగు సినిమా ప్రపంచ వ్యాప్తంగా విస్తరిస్తున్నది. సినిమాలు తీసేవాళ్లే సినిమాల గురించి మాట్లాడాలి. టికెట్ల ధరలు పెంచితే ప్రభుత్వానికి 18 శాతం జీఎస్టీ వస్తుందంటారు పవన్ కళ్యాణ్. ఇలా అనేక చర్చలు జరుగుతున్నాయి. కానీ జరగవలసిన చర్చ జరుగుతున్నదా? తెలుగు సినిమా బడ్జెట్ రూ. వందల కోట్లకు ఎందుకు పెరుగుతున్నది? భారీ సెట్టింగ్లు, గ్రాఫిక్స్, సృజనాత్మ కత, ప్రయోగాలతో నిర్మించడం వలన సినిమాకు భారీ బడ్జెట్ అవసరం పడుతున్నదా? కాదు కదా! తెలుగు సినిమా స్టార్ హీరోలకు, డైరెక్టర్లకు చెల్లించే రెమ్యూనరేషన్ సినీ నిర్మాణ బడ్జెట్‌లో 40శాతం నుండి 60 వరకు ఉంటున్నది. అసలు చర్చ జరగవలసింది దీనిపైన కదా.

సుమారు రూ.800 కోట్ల బడ్జెట్‌తో తీసిన పుష్ప-2 సినిమాకు హీరో అల్లు అర్జున్ రెమ్యూనరేషన్ రూ.300 కోట్లు, డైరెక్టర్ సుకుమార్‌కు రూ.150 కోట్లు అంట. తెలుగు సినిమా స్టార్ హీరోల రెమ్యూనరేషన్లు రూ.45 కోట్ల నుండి 150 కోట్లు, స్టార్ డైరెక్టర్ల రెమ్యూనరేషన్లు రూ.25 కోట్ల నుండి 150 కోట్లు. పవన్ కళ్యాణ్ గతంలో ప్రకటించినట్టు తను ఒక సినిమాకు సగటున ఇరవై గంటలు పనిచేస్తానని గంటకు రూ.రెండు కోట్లు తీసుకుంటానని వెల్లడించారు. మూడు గంటల నిడివి గల పుష్ప-2 సినిమాకు హీరో అల్లు అర్జున్ ఎన్ని గంటలు వర్క్ చేశారు? సాధారణంగా రెండు నుండి రెండున్నర గంటల నిడివి ఉండే సినిమాలకు స్టార్‌హీరోలు ఎన్ని గంటలు వర్క్ చేస్తున్నారు, ఎంతెంత రెమ్యూనషన్స్ పొందుతున్నారో తమ సినీ ప్రేక్షకులకు బహిరంగంగా తెలియజేయాలి. సినిమా కలెక్షన్లు రాబట్టడానికి హీరోలు కాదు కథనం, డైరెక్టర్లే ముఖ్యమని 'ఈగ' తో సినిమా తీసిన రాజమౌళి తర్వాత డైరెక్టర్లు తమ రెమినేషన్లు గణనీయంగా పెంచుకుంటూ పోతున్నారు. రెమ్యూనరేషన్ తగ్గించుకుంటే సినిమా టికెట్ల ధరలు పెంచే అవసరం ఏమున్నది? ప్రీషోలు, బెనిఫిట్ షోలు, టికెట్ ధరల పెంపుతో సినీ నిర్మాతకు పెట్టిన పెట్టుబడులకు రిటర్న్స్, లాభాలు వస్తాయి. ప్రభుత్వాలకు జీఎస్టీ వసూలు అవుతుంది. మరి సామాన్యుల వినోద ఖర్చుల సంగతేంటి? ఉన్నంతలో పేద, మధ్యతరగతి ప్రజలకు చౌకగా లభించే సినీ వినోదాన్ని ఖరీదైనదిగా మార్చేస్తున్నారు.

ఒకవైపున నేటి సినిమాల్లో వినోదం, సమాజానికి మంచి మెసేజ్ ఇచ్చే సినిమాలు తగ్గిపోయాయి. హింస, నేర ఘటనలు, శాస్త్ర సాంకేతిక విజ్ఞానాన్ని ఉపయోగించి మూఢనమ్మకాలను పెంపొందించే సినిమాలు తీస్తున్నారు. బెనిఫిట్ షోలకు, టికెట్ ధరల పెంపునకు అనుమతినిచ్చిన ప్రభుత్వానికి సంధ్య థియేటర్ ఘటనలపై బాధ్యత లేదా? రేవతి అనే మహిళ చనిపోతే కానీ, ఆమె కొడుకు శ్రీ తేజ్ చావు బతుకుల మధ్య హాస్పిటల్‌లో ఉంటే గాని ప్రభుత్వానికి సోయి రాలేదు. అప్పటికీ ఆ బాలుడిని, కుటుంబాన్ని పరామర్శించిన వారు కూడా లేరు. ఘటనపై రోజురోజుకూ మీడియాలో తీవ్రమైన చర్చ జరుగుతుంటంతో ఒక్కొక్కరూ స్పందిస్తూ ముందుకొచ్చారు. కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందించే తంతు సాగించారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి కూడా మాట్లాడాల్సిన పరిస్థితి వచ్చింది. 'ఇకనుండి బెనిఫిట్ షోలు, టికెట్ ధరల పెంపునకు అనుమతినివ్వం' అని అసెంబ్లీ సాక్షిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. ఈ నిర్ణయం పట్ల ప్రజల్లో మరీ ముఖ్యంగా సినీ ప్రేక్షకుల్లో సానుకూలత వ్యక్తమైంది. దిల్ రాజు రంగంలోకి దిగడం, సినీ ప్రముఖుల చేత ముఖ్యమంత్రికి శాలువాతో సత్కారాలు చేయడం, తర్వాత 'సీన్' మారిపోయింది. నెల తిరక్కుండానే మళ్లీ భారీ బడ్జెట్ పేరుతో సంక్రాంతి సందర్భంగా రిలీజ్ అయిన రామ్‌చరణ్ 'గేమ్ చేంజర్' సినిమాకు అధిక 'షో'లు వేసుకోవడానికి, టికెట్ ధరలు పెంచుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం అనుమతినిచ్చింది. దీనిపై హైకోర్టు పున:సమీక్షించాలని ప్రభుత్వాన్ని ఆదేశించడంతో టికెట్ ధరలను పెంచుకోవడానికి ఇచ్చిన అనుమతిని రద్దు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం తిరిగి ఉత్తర్వునిచ్చింది.

తెలుగు రాష్ట్రాల్లోని సుమారు 2800 థియేటర్లలో 60 శాతం పైగా సినిమా థియేటర్లను 4 సిండికేటు గ్రూపులు నడిపిస్తున్నాయి. వీరి ప్రొడక్షన్, డిస్ట్రిబ్యూషన్ హక్కులు కలిగిన సినిమాలకే థియేటర్లు దొరుకుతాయి. ఆన్‌లైన్ టికెట్ బుకింగ్ ద్వారా అసలు ధరపై సుమారు 15శాతం చార్జీల ద్వారా లబ్ధి పొందుతున్నది ఈ సిండికేట్ గ్రూపే. ఓ.టీ.టీ (ఓవర్ ది టాప్) ప్లాట్ ఫామ్స్ ద్వారా స్టార్ హీరో - డైరెక్టర్ కాంబినేషన్‌లోని సినిమాలు రూ.100 నుండి 150 కోట్లు పొందగలుగుతున్నాయి. భారీ బడ్జెట్ సినిమాలు రిలీజ్ సందర్భంగా 70, 80శాతం థియేటర్లలో ఒకే ఫిల్మ్‌ను నడిపిస్తున్నారు. ప్రేక్షకులు వారి ఇష్ట ప్రకారం వేరే సినిమాకు వెళ్లే అవకాశమే లేకుండా చేస్తున్నారు. చిన్న సినిమాల నటీనటులు, ప్రొడ్యూసర్స్, ప్రొడక్షన్ యూనిట్స్‌లోని అనేక విభాగాల సిబ్బంది ఉపాధి లేక, ఉపాధికి ఉన్న సరైన జీతాలు లేక ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారు. సిండికేట్ గ్రూప్ వీరి సినిమాలకు ఎక్కువ రెంట్‌ను డిమాండ్ చేస్తున్నది. సినిమా థియేటర్ల అసలు ఓనర్లకు లీజు దారులకు మధ్య ఒప్పందం సాధారణంగా టికెట్ అమ్మకాలపై 25 శాతం 75శాతం షేరింగ్లతో నడుస్తున్నాయి. పార్కింగ్ చార్జీలు, కూల్ డ్రింక్స్, స్నాక్స్‌పై అధిక చార్జీలు వసూలు చేయడం ద్వారా సినిమా హాల్ మెయింటెనెన్స్ రాబడుతున్నారు. ఎమ్మార్పీ పై అధిక చార్జీలు



> 'ఇకనుండి బెనిఫిట్ షోలు, టికెట్ ధరల పెంపునకు అనుమతినివ్వం' అని అసెంబ్లీ సాక్షిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. ఈ నిర్ణయం పట్ల ప్రజల్లో మరీ ముఖ్యంగా సినీ ప్రేక్షకుల్లో సానుకూలత వ్యక్తమైంది. దిల్ రాజు రంగంలోకి దిగడం, సినీ ప్రముఖుల చేత ముఖ్యమంత్రికి శాలువాతో సత్కారాలు చేయడం, తర్వాత 'సీన్' మారిపోయింది. నెల తిరక్కుండానే మళ్లీ భారీ బడ్జెట్ పేరుతో సంక్రాంతి సందర్భంగా రిలీజ్ అయిన రామ్‌చరణ్ 'గేమ్ చేంజర్' సినిమాకు అధిక 'షో'లు వేసుకోవడానికి, టికెట్ ధరలు పెంచుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం అనుమతినిచ్చింది. దీనిపై హైకోర్టు పునఃసమీక్షించాలని ప్రభుత్వాన్ని ఆదేశించడంతో టికెట్ ధరలను పెంచుకోవడానికి ఇచ్చిన అనుమతిని రద్దు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం తిరిగి ఉత్తర్వునిచ్చింది.

వసూలు చేసినా పది రూపాయల విలువ చేసే పాప్కార్న్ 150 రూపాయలు వసూలు చేసిన అడిగే నాథుడే లేడు. సినిమాల్లో పనిచేసే సిబ్బందికి మాత్రం కనీస వేతనాలివ్వడం లేదు. సినిమా అంటే హీరో, డైరెక్టర్, నిర్మాత, హీరోయిన్ అయినా మిగతా నిర్మాణ సిబ్బంది పరిస్థితిఏంటి? వారి శ్రమకు తగిన ఫలితం పొందుతున్నారా? ప్రభుత్వం ఈ వైపు దృష్టి సారించాలి.

మరో ఏడాది పొడిగింపు కుదరదు

- ఫైర్ సేఫ్టీ ఎన్వోసీ సమర్పించాల్సిందే :

జూనియర్ కాలేజీలకు హోంశాఖ ఆదేశం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఫైర్ సేఫ్టీకి సంబంధించి నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ (ఎన్వోసీ) సమర్పించాలనీ, అప్పటివరకు తాత్కాలిక ఏర్పాట్లను చేసుకోవాలని జూనియర్ కాలేజీలను హోంశాఖ ఆదేశించింది. ఈ మేరకు బుధవారం హోంశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రవి గుప్తా ఉత్తర్వులు జారీ చేశారు. జూనియర్ కాలేజీల్లో ఫైర్ సేఫ్టీకి సంబంధించి ఎన్వోసీకి సంబంధించిన ప్రొసీజర్లను 2020లోనే హోంశాఖ ఉత్తర్వులిచ్చిందని గుర్తుచేశారు. అయితే ప్రత్యేక కేసుగా గుర్తించి 2021-22 వరకు, తిరిగి 2022-23, 2023-24లో రెండేండ్ల పాటు పొడిగించిందని గుర్తుచేశారు. 2024లో తెలంగాణ ప్రయివేటు జూనియర్ కాలేజీల యాజమాన్యాల సంఘం ప్రత్యేక కేసుగా మరో రెండేండ్లు పొడిగింపునివ్వాలని కోరిన విషయాన్ని గుర్తుచేశారు.

అన్ని ప్రతిపాదనలను పరిశీలించిన ప్రభుత్వం, తెలంగాణ ఫైర్ డిజాస్టర్ రెస్పాన్స్ ఎమర్జెన్సీ అండ్ సివిల్ డిఫెన్స్ డైరెక్టర్ జనరల్, తెలంగాణ బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ కార్యదర్శిని సంప్రదించి 2024-25 ఒకే ఏడాదికి మాత్రమే మినహాయింపునివ్వాలని నిర్ణయించిందని పేర్కొన్నారు. మరో ఏడాది పొడిగించేది లేదని స్పష్టం చేశారు. ఆయా కళాశాలల యాజమాన్యాలు తరగతి గదుల్లో అగ్నిమాపక పరికరాలను అందుబాటులో ఉంచుకుని తాత్కాలిక ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. సంబంధించి ఫొటోలను ఆన్‌లైన్ పోర్టల్‌లో అప్‌లోడ్ చేయడంతో పాటు సంబంధిత కళాశాలలు అఫిడవిట్‌ను సమర్పించాల్సి ఉంటుంది.

లీగల్ ఒపీనియన్ మేరకు కేసు ఉపసంహరణ

- కేటీఆర్ అడ్వొకేట్ మోహిత్ రావు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

న్యాయ సలహా మేరకు కేసును ఉపసంహరించుకున్నట్టు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ అడ్వొకేట్ మోహిత్ రావు తెలిపారు. సుప్రీంకోర్టులో కేటీఆర్ వేసిన క్వాష్ పిటిషన్ డిస్మిస్ కాలేదని స్పష్టం చేశారు. ఈ కేసుకు సంబంధించి ఏ కోర్టులోనైనా అప్పీల్ చేసుకునేందుకు తమకు అవకాశముందని వివరించారు. అంతకుముందు ఫార్ములా ఈ కార్ కేసులో సుప్రీంకోర్టులో కేటీఆర్ వేసిన పిటిషన్‌పై జస్టిస్ బేలా ఎం.త్రివేది, జస్టిస్ ప్రసన్న వర్లే ధర్మాసనం విచారణ జరిపింది. కేటీఆర్ క్వాష్ పిటిషన్‌పై ఆర్యమా సుందరం, సిద్ధార్థ దవేలు వాదనలు వినిపించారు. ఈ కేసులో సెక్షన్ 13.1ఏ పీసీ యాక్ట్ వర్తించదని వాదనలు వినిపించినట్టు మోహిత్ రావు తెలిపారు. ఏసీబీ ఎఫ్ఐఆర్‌లో పేర్కొన్న అంశాలు ప్రొసీజర్‌లో ఉన్న ఇర్రెగ్యులారిటీకి సంబంధించిన అంశాలని చెప్పారు.

స్పోర్ట్స్ సౌకర్యాల కోసం విదేశాల్లో అధ్యయనం

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

రాష్ట్రంలో స్పోర్ట్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేయాలని ప్రభుత్వం భావిస్తున్న విషయం తెలిసిందే. దానిలో భాగంగా విధివిధానాల ఖరారు, యూనివర్సిటీలో మౌలిక సౌకర్యాల కల్పనపై అధ్యయనం చేసేందుకు ప్రభుత్వ సలహాదారు జితేందర్‌రెడ్డి నేతృత్వంలో బృందం ఆస్ట్రేలియాలోని బ్రిస్‌బేన్ క్వీన్‌ల్యాండ్స్‌లో పర్యటించింది. ఈ బృందంలో ఐఏఎస్ అధికారి జయేష్‌రంజన్, ఐఎఫ్ఎస్ అధికారి సోని బాలాదేవి కూడా ఉన్నారు. ఈ బృందం క్వీన్‌ల్యాండ్‌లోని ట్రేడ్ అండ్ ఇన్వెస్ట్‌మెంట్ సెంటర్‌లో పలువురు పారిశ్రామికవేత్తలతో భేటీ అయ్యింది. అక్కడి ప్రభుత్వ లక్ష్యాలు, క్రీడలకు ఇస్తున్న ప్రధాన్యతలు, క్రీడాకారులకు ఇచ్చే శిక్షణ, పెట్టుబడులు సహా పలు అంశాలపై వారు చర్చించారు. అక్కడి గ్రిఫ్త్ యూనివర్సిటీలోని నాథన్ క్యాంపస్‌ను సందర్శించారు. ఓలింపిక్ మెడల్స్ సాధనకోసం వారు చేసిన కృషిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం సెయింట్ లూసియా క్యాంపస్‌ను సందర్శించారు. అక్కడి యూనివర్సిటీల్లో ప్రధానంగా స్పోర్ట్స్ సైన్స్‌పై దృష్టి పెట్టడాన్ని జితేందర్‌రెడ్డి బృందం పరిశీలించింది. ఈ విభాగంలో వారు చేస్తున్న పరిశోధనా సౌకర్యాలు, లక్ష్యాలు, నిర్వహణ, శిక్షణ తదితర అంశాలన్నింటినీ క్షుణ్ణంగా అధ్యయనం చేశారు.

CORRIGENDUM TO PUBLIC ANNOUNCEMENT ("PA") DATED AUGUST 14, 2024, DETAILED PUBLIC STATEMENT ("DPS") DATED AUGUST 22, 2024, AND DRAFT LETTER OF OFFER ("DLoF") DATED AUGUST 29, 2024, FILED WITH SEBI FOR THE ATTENTION OF THE PUBLIC SHAREHOLDERS OF

SUPRA TRENDS LIMITED

(CIN: L17121TG1987PLC007120)

Registered Office: Flat No. 112, 'A' Block, Paragon Venkatadri Apts, 3-4-812, Barkatpura, Hyderabad, Telangana-500 027.

Contact No.: +91 9666966605 ◆ **Email ID:** supratrends1987@gmail.com ◆ **Website:** www.supratrendsltd.com

Open Offer for acquisition up to 37,83,000 fully paid-up equity shares having face value of ₹10 each ("Offer Shares") representing 27.95% of the Emerging Voting Share Capital (as defined below) of Supra Trends Limited ("Supra"/"Target Company") from the Eligible Equity Shareholders (as defined below) of Target Company, in terms of Securities and Exchange Board of India (Substantial Acquisition of Shares and Takeovers) Regulations, 2011 and subsequent amendments thereto ("SEBI (SAST) Regulations, 2011") ("Open Offer"/"Offer").

This Corrigendum to PA, DPS and DLoF ("**Corrigendum**") is being issued by Mark Corporate Advisors Private Limited("**Manager to the Offer**") on behalf of the Acquirers and the proposed PACs, in terms of Regulations 3(1), 4 and other applicable Regulations of the SEBI (SAST) Regulations, 2011, as amended. This Corrigendum is in continuation of and should be read in conjunction with the PA, DPS and DLoF.

This Corrigendum is being issued in all the newspapers where the DPS was published. The capitalized terms used but not defined in this Corrigendum shall have the same meaning assigned to them in the PA, DPS and DLoF.

THE PUBLIC SHAREHOLDERS OF THE TARGET COMPANY ARE REQUESTED TO NOTE THE FOLLOWING MODIFICATIONS WITH RESPECT TO THE OPEN OFFER:

1. Information about the proposed Persons Acting in Concert ("PACs") for the purpose of this Open Offer:

1.1. Information about Mrs. Jhansi Sanivarapu ("PAC 1"):

1.1.1. Mrs. Jhansi Sanivarapu ("**PAC 1**"), D/o Shri. Gangi Reddy Lingala, aged about 55 years, is presently residing at 8-2-603/23/20 and 21, Flat No. 402, HSR Tulips, Road No. 10, Opp. IAS and IPS Quarters, Banjara Hills, Hyderabad, Telangana-500034. Her Permanent Account Number under Indian Income Tax Act, 1961 is AOQPS7994M. She holds a degree of B.Ed. with English and Social Studies from Annamalai University, Tamil Nadu. She is having more than 2 decades of experience in the field of Teaching. Her Contact No. is +91 9949317017 and Email ID is jhansi1569@gmail.com.

1.1.2. PAC 1 is not part of any group.

1.1.3. PAC 1 does not hold any position in any of the listed company.

1.1.4. The Net worth of PAC 1 as on December 31, 2024 is ₹840.54 Lakhs as certified by G. Murali Reddy, (Membership No.: 234971), Partner, M/s M G S Reddy & Co, Chartered Accountants (FRN: 020794S), vide certificate dated January 11, 2025, having office at Flat No: 507, 5th Floor, Everest Block C, Aditya Enclave, Ameerpet, Hyderabad-500038, Contact No.: +91 8885928406 and Email ID: mgsreddyandcogmail.com and muraligopavarapu@gmail.com.

1.2. Information about Mrs. Vanaja Veeramreddy ("PAC 2"):

1.2.1. Mrs. Vanaja Veeramreddy ("**PAC 2**"), D/o Shri. Sudhakarreddy Veeramreddy, aged about 41 years, is presently residing at 393, 394/3 RT, Flat No. 202, Maruti Heights, Sanjeev Reddy Nagar, Hyderabad, Telangana-500038. Her Permanent Account Number under Indian Income Tax Act, 1961 is ALXPV4371M. She holds a degree of Master of Science (Software Engineering) from Stanford University. She has more than 10 years of experience in the field of Software Engineering. Her Contact No. is +91 7396301459 and Email ID is vanajag12@gmail.com.

1.2.2. PAC 2 is not part of any group.

1.2.3. PAC 2 does not hold any position in any of the listed company.

1.2.4. The Net worth of PAC 2 is ₹1138.01 Lakhs as on December 31, 2024, as certified by Pavan Kumar Reddy B, (Membership No.: 211338), Proprietor, M/s Pavan Reddy & Associates, Chartered Accountants (FRN: 017908S) vide certificate dated January 10, 2025, having office at #310, Block-4, My Home Mangala Apartments, Kondapur, Hyderabad-500084, Contact No.: +91 8790934422 and Email ID: pavanreddyfca@gmail.com.

1.3. Information about Mr. Jwala Chaitanya ("PAC 3"):

1.3.1. Mr. Jwala Chaitanya ("**PAC 3**"), S/o Shri. Kamisetty Narasimhulu Jwala, aged about 54 years, is presently residing at Plot No. 185/A, MLA Colony, Road No. 12, Banjara Hills, Hyderabad, Telangana-500034. His Permanent Account Number under Indian Income Tax Act, 1961 is ACDPJ5626L. He holds a degree in Bachelor of Dental Surgery from Bangalore University. He has more than 2 decades of experience in the field of Dental Surgery. His Contact No. is +91 9866015880 and Email ID is jwalachaitanya@yahoo.com.

1.3.2. PAC 3 is not part of any group.

1.3.3. PAC 3 does not hold any position in any of the listed company.

1.3.4. The Net worth of PAC 3 is ₹1231.81 Lakhs as on November 30, 2024, as certified by M. Sivaiah, (Membership No.: 202148), Partner, M/s Sivaiah & Co., Chartered Accountants (FRN: 007019S) vide certificate dated December 09, 2024, having office at 3-6-561, 411, 4th Floor, AALTO'S A&M, Trade Centre, Himayat Nagar, Hyderabad-500029, Telangana, India. Tel. No.: +91 40 27630518 and Email ID: info@sivaiahandco.com and sivaiahco@gmail.com.

1.4. Information about Ms. Padma Rajender Thodupunur ("PAC 4"):

1.4.1. Ms. Padma Rajender Thodupunur ("**PAC 4**"), D/o Shri. Anjaneyulu Kovuri, aged about 58 years, is presently residing at Plot No. 8&9, Bhagyalaxmi Co-op Society, Opp. Anil Trading Company, Tirumalagiri, Hyderabad, Telangana-500015. Her Permanent Account Number under Indian Income Tax Act, 1961 is AAWPT6929R. She is an Undergraduate. She is a housewife. Her Contact No. is +91 8121008200 and Email ID is padmarajender@yahoo.com.

1.4.2. PAC 4 is not part of any group.

1.4.3. PAC 4 does not hold any position in any of the listed company.

1.4.4. The Net worth of PAC 4 is ₹557.64 Lakhs as on March 31, 2024 as certified by B. Ajay Kumar, (Membership No.: 233958), Proprietor, M/s B. Ajay Kumar, Chartered Accountants vide certificate dated December 11, 2024 having office at H. No. 1-24-200/539, Plot No: 7, Road No. 3, Maruthi Nagar, Lothkunta, Secundarabad-500015, Contact No.: +91 8977061984 and Email ID: psm128@gmail.com.

1.5. Information about Mrs. Yandra Kavitha ("PAC 5"):

1.5.1. Mrs. Yandra Kavitha ("**PAC 5**"), D/o Shri. Sanyasirao Yandra, aged about 51 years, is presently residing at 6-3-347/9A/502, Dwarakapuri Colony, Punjagutta, Hyderabad, Telangana-500082. Her Permanent Account Number under Indian Income Tax Act, 1961 is ABAPY5833C. She holds the degree of MBBS (Diploma in Ophthalmology) from Telangana State Medical Council, Telangana. She has more than 10 years of experience in the field of Medicine. Her Contact No. is +91 9849977889 and Email ID is kavithayandra@gmail.com.

1.5.2. PAC 5 is not part of any group

1.5.3. PAC 5 does not hold any position in any of the listed company.

1.5.4. The Net worth of PAC 5 is ₹718.82 Lakhs as on December 31, 2024 as certified by CA Manoj Kumar Daga, (Membership No.: 203361), Senior Partner, M/s Manoj Daga & Co., Chartered Accountants (FRN: 008106S) vide certificate dated January 11, 2025 having office at 301, Sri Laxmi Towers, Road No. 10, Banjara Hills, Hyderabad-500034, Tel. No.: +91 40 27660101/29566666 and Email ID: info@manojdagaco.com.

1.6. Information about Mrs. Sharada Kovuri ("PAC 6"):

1.6.1. Mrs. Sharada Kovuri ("**PAC 6**"), D/o Shri. Pentaiah Gunda, aged about 60 years, is presently residing at 17-112, Kamala Nagar, P&T Colony, Road No. 3, Dilsukhnagar, Hyderabad, Telangana-500060. Her Permanent Account Number under Indian Income Tax Act, 1961 is AFQPK6600P. She is Undergraduate. She is having experience of 5 years in Trading in Securities. Her Contact No. is +91 9246226004 and Email ID is sharadakovuri@gmail.com.

1.6.2. PAC 6 is not part of any group.

1.6.3. PAC 6 does not hold any position in any of the listed company.

1.6.4. The Net worth of PAC 6 is ₹702.92 Lakhs as on December 23, 2024, as certified by A Vishwanatha Rao, (Membership No.: 029597), Partner, M/s VASG & Associate, Chartered Accountants (FRN: 006070S) vide certificate dated December 23, 2024, having office at #503/A, 5th Floor, Kubera Towers, Narayanaguda, Hyderabad-500029, Tel. No.: +91 40 66849660 and Email ID: info@vasg-ca.com/vasgassociate@gmail.com.

1.7. Information about Mr. Nethala Sainag ("PAC 7"):

1.7.1. Mr. Nethala Sainag ("**PAC 7**"), S/o Shri. Narayana Nethala, aged about 33 years, is presently residing at H. No. 21-112/3C, Sarada Nagar, Road No. 4/A, Dilsukhnagar Colony, Saroornagar, K. V. Ranga Reddy, Hyderabad, Telangana-500060. His Permanent Account Number under Indian Income Tax Act, 1961 is ANSPN7767Q. He holds the Degree of Bachelor of Technology. He has more than 10 years of experience in the field of IT (Software). His Contact No. is +91 9398882186 and Email ID is nag.003@gmail.com.

1.7.2. PAC 7 is not part of any group.

1.7.3. PAC 7 does not hold any position in any of the listed company.

1.7.4. The Net worth of PAC 7 is ₹67.33 Lakhs as on December 10, 2024, as certified by A Vishwanatha Rao, (Membership No.: 029597), Partner, M/s VASG & Associate, Chartered Accountants (FRN: 006070S) vide certificate dated December 10, 2024, having office at #503/A, 5th Floor, Kubera Towers, Narayanaguda, Hyderabad-500029, Contact No.: +91 40 66849660 and Email ID: info@vasg-ca.com/vasgassociate@gmail.com.

1.8. Information about Mrs. Kovuri Manjula ("PAC 8"):

1.8.1. Mrs. Kovuri Manjula ("**PAC 8**"), D/o Shri. Narasimha Peddi, aged about 49 years, is presently residing at 17-112, Kamala Nagar, P&T Colony, Road No. 3, Dilsukhnagar, Hyderabad, Telangana-500060. Her Permanent Account Number under Indian Income Tax Act, 1961 is DKZPK3385J. She is an Undergraduate. She has experience of more than 1 decade in the field of Information Technology. Her Contact No. is +91 9849366557 and Email ID is manjuk75@gmail.com.

1.8.2. PAC 8 is not part of any group.

1.8.3. PAC 8 does not hold any position in any of the listed company.

1.8.4. The Net worth of PAC 8 is ₹239.49 Lakhs as on December 10, 2024, as certified by A Vishwanatha Rao, (Membership No.: 029597), Partner, M/s VASG & Associate, Chartered Accountants (FRN: 006070S) vide certificate dated December 10, 2024, having office at #503/A, 5th Floor, Kubera Towers, Narayanaguda, Hyderabad-500029, Contact No.: +91 40 66849660 and Email ID: info@vasg-ca.com/vasgassociate@gmail.com.

1.9. Information about Mrs. Kovuri Kalpana ("PAC 9"):

1.9.1. Mrs. Kovuri Kalpana ("**PAC 9**"), D/o Shri. Omprakash Kovuri, aged about 36 years, is presently residing at 17-112, Kamala Nagar, P&T Colony, Road No. 3, Dilsukhnagar, Hyderabad, Telangana-500060. Her Permanent Account Number under Indian Income Tax Act, 1961 is BCUPK6131M. She holds a Degree of MBA from ICFAI. She does not have any experience. Her Contact No. is +91 8074188662 and Email ID is kalpnakovuri@gmail.com.

1.9.2. PAC 9 is not part of any group.

1.9.3. PAC 9 does not hold any position in any of the listed company.

1.9.4. The Net worth of PAC 9 is ₹468.08 Lakhs as on December 10, 2024, as certified by A Vishwanatha Rao, (Membership No.: 029597), Partner, M/s VASG & Associate, Chartered Accountants (FRN: 006070S) vide certificate dated December 10, 2024, having office at #503/A, 5th Floor, Kubera Towers, Narayanaguda, Hyderabad-500029, Contact No.: +91 40 66849660 and Email ID: info@vasg-ca.com/vasgassociate@gmail.com.

2. Details of the transaction, which triggered the Open Offer (Revised) are as under:

2.1. On August 14, 2024, the Board of Directors of the Target Company approved an issue and allotment of 2,49,97,241 Securities (Equity Shares and Convertible Warrants), under Preferential Issue, *inter-alia* including: (i) 8,00,000 equity shares having face value of ₹10 each at a price of ₹10 per equity share to be issued and allotted to the PACs against cash; (ii) 43,60,000 equity shares having face value of ₹10 each at a price of ₹10 per equity share to be issued and allotted to the Non-Promoter shareholders of the Target Company against cash. However, 8,00,000 equity shares to the PACs and 33,50,000 equity shares to Non-Promoters Shareholders were only allotted on October 21, 2024 and October 22, 2024.

2.2. The Acquirers and the PACs are making this Open Offer in terms of Regulations 3(1) and 4 of the SEBI (SAST) Regulations, 2011 to acquire up to 37,83,000 equity shares having face value of ₹10 each, representing 27.95% of the Emerging Voting Share Capital of the Target Company at a price of ₹10.00 per equity share ("**Offer Price**"), aggregating to ₹3,78,30,000, payable in cash, subject to the terms and conditions set out in the Public Announcement ("**PA**"), Detailed Public Statement ("**DPS**") and the Letter of Offer ("**LoF**"), which will be sent to the Eligible Equity Shareholders of the Target Company. Upon completion of the Open Offer, the Acquirers and the PACs shall have control over the Target Company and be classified as the Promoters/Promoter Group of the Target Company.

Further, apart from the Acquirers and the PACs, none of the other allottees will exercise the control over the Target Company.

3. There are no regulatory actions/administrative warnings/directions subsisting or proceedings pending against the (i) Acquirers and/or the PACs to the Open Offer; (ii) Promoters/Promoter Group of the Target Company; and (iii) the Target Company; (iv) Venture Capital and Corporate Investments Private Limited, Registrar to the Offer under SEBI Act, 1992 and Regulations made thereunder or by any other Regulator.

4. There are no regulatory actions/administrative warnings/directions subsisting or proceedings pending against the Manager to the Offer under SEBI Act, 1992 and Regulations made thereunder or by any other Regulator, except issuance of an administrative warning by SEBI vide letter no. SEBI/HO/CFD/SEC-3/OW/P/2023/44904/1 dated November 07, 2023 and SEBI/HO/CFD/SEC-5/OW/P/2024/10509/1 dated March 14, 2024 for violations of Regulations/Circulars/ Notification under SEBI Act 1992.

5. There are no penalties levied by Securities and Exchange Board of India ("**SEBI**")/Reserve Bank of India ("**RBI**") against the (i) Acquirers and/or PACs to the Open Offer; (ii) Promoters/ Promoter Group of the Target Company (iii) Target Company; (iv) Manager to the Offer; and (v) Venture Capital and Corporate Investments Private Limited, Registrar to the Offer. Further, there are no penalties paid by either of the entities mentioned herein.

6. The Target Company is fully compliant with the listing requirements/SEBI (LODR) Regulations, 2015, as amended. Further, there has not been any penal/punitive action taken by BSE.

7. There are no depository receipts issued by the Target Company in foreign Countries.

8. There are no reports filed under Regulation 10(7) of SEBI (SAST) Regulations, 2011 by the Promoters/Promoter Group during the financial year in which the Public Announcement has been made and for a period of eight financial years preceding the financial year in which the Public Announcement has been made.

9. There is no direct/indirect relationship/association between the Acquirers/PACs and the Sellers/Promoter/ Promoter Group of the Target Company, Target Company and Public Shareholders of the Target Company.

10. The Preferential Allotment was approved by the Shareholders on September 19, 2024, and the In-principle approval was received from BSE on October 08, 2024. Accordingly, 1,30,37,241 equity shares were allotted on October 21, 2024, and October 22, 2024, and listing permission on December 02, 2024 and trading permission was obtained on December 11, 2024, for trading w.e.f. December 12, 2024.

11. The paid-up capital of the Target Company was reduced from ₹500.00 Lakhs to ₹50.00 Lakhs vide Order dated September 21, 2015 of the Hon'ble High Court at Hyderabad.

12. Neither the non-promoter individuals of Rasvat and/or their relatives are directly/ indirectly related/ associated with Target Company/its KMPs, Directors, Acquirers, PACs or relatives of KMPs, Directors, Acquirers, PACs, Further, neither non-promoter body corporates/ its shareholders/directors/KMPs of Rasvat and/or relatives of such persons are directly/ indirectly related/associated with Target Company/its KMPs, Directors, Acquirers, PACs, or relatives of KMPs, Directors, Acquirers, PACs.

13. The Acquirers and the PACs do not intend to merge Rasvat with the Target Company. After the completion of the Underlying Transaction and the Open Offer formalities, Rasvat will be wholly owned subsidiary (with 100.00% holding) of the Target Company.

14. The equity shares of the Target Company is traded under "GSM: Stage 4" trading restriction on BSE.

15. Risk Factors:

Relating to the Open Offer:

a) In terms of Regulation 23(1) of the SEBI (SAST) Regulations, 2011, in the event that the approvals which become applicable prior to completion of the Open Offer are not received, for reasons outside the reasonable control of the Acquirers/PACs, then the Acquirers/PACs shall have the right to withdraw the Open Offer. The following conditions under which the Acquirers/PACs can withdraw the Open Offer, as provided in Regulation 23(1) of the SEBI (SAST) Regulations, 2011 are:

(i) Statutory Approvals required for the open offer or for effecting the acquisitions attracting the obligation to make an open offer under these regulations having been finally refused, subject to such requirements for approval having been specifically disclosed in the detailed public statement and the letter of offer;

(ii) the Acquirers/PACs, being a natural person, have died;

(iii) any condition stipulated in the agreement for acquisition attracting the obligation to make the open offer is not met for reasons outside the reasonable control of the Acquirers/PACs, and such agreement is rescinded, subject to such conditions having been specifically disclosed in the detailed public statement and the letter of offer, provided that an acquirer shall not withdraw an open offer pursuant to a public announcement made under clause (g) of sub-regulation (2) of regulation 13, even if the proposed acquisition through the preferential issue is not successful.; or

(iv) Such circumstances as in the opinion of the SEBI, merit withdrawal.

In the event of such a withdrawal of the Open Offer, a public announcement will be made within 2 (two) Working Days of such withdrawal, in the same newspapers in which this DPS has been published, and such public announcement will also be sent to BSE, SEBI and the Target Company at its registered office.

b) All Public Shareholders (including resident or non-resident shareholders) must obtain all requisite approvals required, if any, to tender the equity shares held by them in this Offer (including, without limitation, the approval from RBI, since the Equity Shares validly tendered in this Offer will be acquired by residents), and submit such approvals along with the other documents required to accept this Offer. Further, if the Public Shareholders, who are not persons resident in India (including NRIs, OCBs, FIIs and FPIs) had required any approvals (including from RBI or the Foreign Investment Promotion Board/the Foreign Investment Facilitation Portal or any other regulatory body) in respect of the equity shares held by them that they would have obtained for holding the equity shares, they will be required to submit copies of such previous approvals along with the other documents required to be tendered to accept this Offer. In the event such approvals are not submitted, the Acquirers/PACs reserve the right to reject such Equity Shares tendered in this Offer.

c) The Acquirers/PACs, the Manager and the Registrar to the Offer do not accept any responsibility for any loss of documents during transit (including but not limited to Form of Acceptance, delivery instruction slips, original share certificates, share transfer forms, etc.), and Public Shareholders are advised to adequately safeguard their interest in this regard.

d) The marketable lot for the Equity Shares of the Target Company for the purpose of this Offer shall be 1 (one) Equity Share.

e) The information contained in this DLOF is as of the date of this DLOF unless expressly stated otherwise. The Acquirers/PACs and the Manager to the Offer are under no obligation to update the information contained herein at any time after the date of the DLOF.

Relating to the Acquirers/PACs:

a) The Acquirers/PACs and Manager to the Offer make no assurance with respect to the continuation of the past trends in the financial performance or the future performance of the Target Company and disclaim any responsibility with respect to any decision by any of the Public Shareholders on whether or not to participate in the Open Offer. The Public Shareholders should not be guided by the past performance of the Target Company and/or the Acquirers/PACs while arriving at their decision to participate in the Open Offer.

b) The Acquirers/PACs and Manager to the Offer make no assurance with respect to their investment/divestment decisions relating to their proposed shareholding in the Target Company.

c) As per Regulation 38 of SEBI (LODR) Regulations, 2015, as amended read with Rule 19A of the SCRR, the Target Company is required to maintain at least 25.00% public shareholding, as determined in accordance with SCRR ("**MPS Requirement**"), on a continuous basis for listing. Pursuant to completion of this Open Offer, the public shareholding in the Target Company may fall below such MPS requirement. Any failure to comply with the MPS Requirement could have an adverse effect on the price and tradability of Equity Shares. If, as a result of the acquisition of Equity Shares pursuant to the Open Offer, the public shareholding in the Target Company falls below the MPS Requirement, the Acquirers and the PACs will ensure that the Target Company satisfies the MPS Requirement in compliance with applicable laws.

16. Neither the Acquirers/PACs nor any of their nominee/representative have been appointed on the Board of the Target Company pursuant to Regulations 24 of SEBI (SAST) Regulations, 2011.

17. Rasvat Food Specialties Private Limited was incorporated on September 11, 2019, and is engaged in the business of providing Pickles, Spice Powders (PODI), ready-to-eat snacks and healthy readymade mixes and intend to distribute the products within Southern India & Overseas. Its registered office is located at Flat No. 503/A, 5th Floor, Kubera Towers, Narayanaguda, Hyderabad, Telangana-500029. It is the master franchise holder for the Manufacturing and Marketing of products under the MINERVA brand. MINERVA is the trusted brand in the twin States of Andhra Pradesh & Telangana for over 38 years now, serving the best of Telugu Cuisine catering to the people's needs.

18. Shareholding pattern of Rasvat as on September 30, 2024 (Pre-Swap) is as under:

Category	No. of Shares	%
Promoter/Promoter Group	65,67,328	73.90%
Public	23,19,913	26.10%
Total	**88,87,241**	**100.00%**

19. The key financial information of Rasvat Food Specialties based on the Audited Financial Statements for Financial Years ending on March 31, 2024, March 31, 2023, and March 31, 2022, are as follows:

(*Amount in Lakhs, except EPS*)

Particulars	FY 2023-2024	FY 2022-2023	FY 2021-2022
	Audited	Audited	Audited
Total Income (including Other Income)	15.03	56.92	10.19
Profit/(Loss) for the year/period	(39.04)	(304.84)	(105.35)
EPS (₹ per share) (Face Value of ₹10 each)	Negative	Negative	Negative
Net Worth/Shareholders' Fund	414.71	271.03	(129.13)

Other Information:

1. Except as disclosed in this Corrigendum, all other terms and contents of PA, DPS and DLoF remain unchanged.

2. The Acquirers and the PACs accepts full responsibility for the information contained in this Corrigendum.

3. This Corrigendum shall be available on the website of Securities and Exchange Board of India ("**SEBI**").

Issued by Manager to the Offer:

MARK CORPORATE ADVISORS PRIVATE LIMITED
CIN: U67190MH2008PTC181996
404/1, The Summit Business Bay, Sant Janabai Road (Service Lane), Off Western Express Highway, Vile Parle (East), Mumbai-400 057.
Contact Person: Mr. Manish Gaur
Tel. No.: 022 2612 3207/08
Email ID: openoffer@markcorporateadvisors.com
Investor Grievance Email ID: investorgrievance@markcorporateadvisors.com
SEBI Registration No.: INM000012128

On behalf of the Acquirers and the PACs:

Sd/- **Koppuravuri Naga Venkata Shyam Anirudh** ("**Acquirer 1**")	Sd/- **Ajjarapu Bhavani** ("**Acquirer 2**") *Signed by duly constituted Power of Attorney holder, Koppuravuri Naga Venkata Shyam Anirudh*	Sd/- **Vishwa Prasad Nethi** ("**Acquirer 3**") *Signed by duly constituted Power of Attorney holder, Koppuravuri Naga Venkata Shyam Anirudh*
Sd/- **Chelikam Raghuram Reddy** ("**Acquirer 4**") *Signed by duly constituted Power of Attorney holder, Koppuravuri Naga Venkata Shyam Anirudh*	Sd/- **Jhansi Sanivarapu** ("**PAC 1**")	Sd/- **Vanaja Veeramreddy** ("**PAC 2**")
Sd/- **Jwala Chaitanya** ("**PAC 3**")	Sd/- **Padma Rajender Thodupunur** ("**PAC 4**")	Sd/- **Yandra Kavitha** ("**PAC 5**")

Sd/- **Sharada Kovuri** ("**PAC 6**")	Sd/- **Nethala Sainag** ("**PAC 7**")	Sd/- **Kovuri Manjula** ("**PAC 8**")	Sd/- **Kovuri Kalpana** ("**PAC 9**")

Date : January 16, 2025
Place : Hyderabad

రైతాంగ పోరాట ఫలితమే పసుపుబోర్డు

- 2006 నుంచి దశలవారీగా పోరాటాలు
- 65 శాతం పంట నిజామాబాద్ మార్కెట్‌కు
- విదేశాలకు ఎగుమతి

నవతెలంగాణ-ఆర్మూర్



పసుపు బోర్డును ఏర్పాటు చేస్తూ కేంద్రం తెలంగాణ రైతులకు తీపి కబురు అందించిందని ప్రచారం జరుగుతున్నా.. దీని కోసం ఎప్పట్నుంచో రైతుల పోరాటాలు జరిగాయి. ఆ పోరాటాల ఫలితమే పసుపు బోర్డు అని రైతులు, రైతు సంఘాల నేతలు తెలిపారు. పసుపు బోర్డు కోసం ఆర్మూర్ రైతాంగం చేపట్టిన ఉద్యమం దేశ వ్యాప్తంగా చర్చనీయాంశం అయింది. 2006లో పసుపు పంట ధర క్వింటాలకు రూ.1200 లోపే పలుకగా రైతులు ఎకరానికి రూ.25 వేల వరకు నష్టపోయారు. దీంతో నిజామాబాద్, కరీంనగర్ జిల్లాల్లో రైతులంతా ఏకమై ఉద్యమబాట పట్టారు.

2007 ఫిబ్రవరి 6న పసుపు రైతులు జాతీయ రహదారులను దిగ్బంధించారు. 2008లో రైతులు 300 కిలోమీటర్లు పాదయాత్ర నిర్వహించారు. 2010లో శాశ్వత మద్దతు ధర కోసం పసుపు బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ రైతులు ఢిల్లీలో ధర్నా చేపట్టారు. 2011లో రాష్ట్ర ప్రభుత్వం 4 వేల మద్దతు ధర నిర్ణయిస్తూ కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించగా, కేంద్రం అదే ధరను మద్దతు ధరగా నిర్ణయించడంతో పెట్టుబడి కూడా తిరిగి రాక రైతులు తీవ్రంగా నష్టపోయారు. పసుపు బోర్డు కోసం డిమాండ్లు అధికమయ్యాయి. తెలంగాణ రాష్ట్రంలో ఏర్పడిన తర్వాత కూడా గిట్టుబాటు ధర కోసం అన్నదాతలు ఆందోళనలు చేస్తూ వచ్చారు. 2019లో నిజామాబాద్ పార్లమెంటు స్థానానికి నామినేషన్లు దాఖలు చేసిన రైతులు, మరోవైపు ప్రధాని మోడీ ప్రాతినిధ్యం వహిస్తున్న వారణాసి లోక్‌సభ నియోజకవర్గ బరిలోకి దిగేందుకు కూడా జిల్లా రైతులు సిద్ధమయ్యారు. నిజామాబాద్ ఎంపీ స్థానానికి నామినేషన్ల పరిశీలన ఉపసంహరణ తర్వాత 185 మంది అభ్యర్థులు బరిలో ఉండగా.. అందులో 178 మంది రైతులే కావడం విశేషం. ఆ ఎన్నికల్లో జిల్లా ఎంపీ ధర్మపురి అరవింద్ గెలిచినా ఇచ్చిన మాటను నెరవేర్చలేదు. ఇటీవల మళ్లీ ఎన్నికల్లో ప్రధాని మోడీ హామీ ఇచ్చారు. ఈ క్రమంలో దశలవారీగా జరిగిన రైతాంగ పోరాటాలతో కేంద్ర ప్రభుత్వం స్పందించి జాతీయ పసుపు బోర్డును మంజూరు చేసిందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. సంక్రాంతి పండుగ సందర్భంగా కేంద్ర మంత్రి పియూష్ గోయల్, నిజామాబాద్ ఎంపీ అరవింద్ వర్చువల్‌గా పసుపు బోర్డును ప్రారంభించారు.



65 శాతం నిజామాబాద్ జిల్లా మార్కెట్‌కు..

రాష్ట్రంలో పండే పసుపులో 65 శాతం నిజామాబాద్ మార్కెట్‌కు వస్తుండగా, 20 శాతం పసుపు మహారాష్ట్రలోని సాంగ్లి మార్కెట్‌కు వెళ్తోంది. మరో 15 శాతం వరంగల్, కేసముద్రం, వికారాబాద్ మార్కెట్లకు తరలుతోంది. 2022-23 సీజన్లో జిల్లా మార్కెట్‌కు 7.49 లక్షల క్వింటాళ్లు వచ్చింది. నిజామాబాద్ మార్కెట్ నుంచి పసుపు ఇరాన్, బంగ్లాదేశ్, అరబ్ దేశాలకు ఎగుమతి చేస్తున్నారు.

పసుపు బోర్డు ఏర్పాటును స్వాగతిస్తున్నాం



సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి రమేష్ బాబు

పసుపు బోర్డు ఏర్పాటును స్వాగతిస్తున్నాం. జిల్లా రైతుల చిరకాల కోరిక పసుపు బోర్డు. అనేక దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న వారికి పసుపు బోర్డు ఏర్పాటు కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని సీపీఐ(ఎం) స్వాగతిస్తున్నది. అందుకు జిల్లా రైతాంగం తరపున కేంద్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాం. బోర్డును ఏర్పాటు చేయటంతో పాటు దానికి కావాల్సిన సౌకర్యాలను వెంటనే సమకూర్చాలి. జిల్లాలో పసుపు శుద్ధి కర్మాగారాలను ఏర్పాటు చేయటంతో పాటు ఎగుమతులకు, దిగుమతులకు వీలైనంత సౌకర్యాలను మెరుగుపరచాలి.

రైతులకు తగిన గిట్టుబాటు ధర వచ్చే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలి. అప్పుడే రైతాంగానికి సరైన న్యాయం జరుగుతుంది. పసుపు బోర్డు ఏర్పాటు మూలంగా దళారుల చేతిలో మోసపోకుండా గిట్టుబాటు ధర సాధించే విధంగా ఒత్తిడి తేవాల్సిన అవసరం ఉంది.

పుప్పాల్‌గూడలో జంట ఆత్మహత్య కలకలం

- ఘటనా స్థలాన్ని పరిశీలించిన డీసీపీ శ్రీనివాస్

నవతెలంగాణ-గండిపేట్



నార్సింగి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన జంట ఆత్మహత్య కలకలం రేపింది. బుధవారం రంగారెడ్డి జిల్లా నార్సింగి పోలీస్ స్టేషన్ పరిధిలో పుప్పాలగూడ అనంత పద్మనాభ స్వామి ఆలయం దగ్గర ఇద్దరు ఆత్మహత్యకు గురైనట్టు పోలీసులకు సమాచారం అందింది. ఘటన స్థలాన్ని డీసీపీ శ్రీనివాస్ పరిశీలించారు. నార్సింగి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పుప్పాల్‌గూడ అనంత పద్మనాభస్వామి ఆలయ గుట్టల వద్ద సంక్రాంతి సందర్భంగా స్థానిక యువకులు గాలిపటాలు ఎగరేశారు. ఈ క్రమంలో అక్కడ ఓ యువకుడి మృతదేహాన్ని గుర్తించారు. వెంటనే స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని పరిశీలిస్తుండగా కొన్ని మీటర్ల దూరంలో ఓ మహిళ మృతదేహం కూడా కనిపించింది. మృతుల తలలపై బండరాయితో కొట్టి అత్యంత దారుణంగా హత్య చేసినట్టు ఉంది. వీరు మధ్యప్రదేశ్‌కు చెందిన అంకిత్, ఛత్తీస్‌గఢ్‌కు చెందిన బిందుగా గుర్తించారు. వారిద్దరికీ కొద్దికాలంగా పరిచయం ఏర్పడింది.

అంకిత్‌కు తెలియకుండా ఆమె మరో వ్యక్తితో ప్రేమయాణం సాగించినట్టు సమాచారం. ఈ క్రమంలోనే ఇద్దరి హత్య జరిగినట్టు పోలీసులు అనుమానిస్తున్నారు. అయితే, అప్పటికే బింద్‌కు పెండ్లి అయింది. ముగ్గురు పిల్లలు ఉన్నట్టు సమాచారం. ఘటన స్థలాన్ని రాజేంద్రనగర్ ఏసీపీ శ్రీనివాస్, నార్సింగి సీఐ పరిశీలించారు. పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది.

గుడుంబా నిర్మూలనకు స్పెషల్ డ్రైవ్

- 13 జిల్లాల్లోని 25 ఎక్సైజ్ స్టేషన్ల పరిధిలో అమలు : ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ వివి.కమలాసన్‌రెడ్డి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో నాటుసారా తయారీ నిర్మూలనకు స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్టు తెలంగాణ ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ వివి.కమలాసన్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 16 నుంచి ఫిబ్రవరి 15 వరకు 13 జిల్లాల్లోని 25 ఎక్సైజ్ స్టేషన్ల పరిధిలో చేపట్టనున్నట్టు పేర్కొన్నారు. నాటుసారా తయారీ మండలాలుగా గుర్తించిన ప్రాంతాల్లో దాడులు నిర్వహించడానికి ప్రత్యేక కార్యాచరణ ఏర్పాటు చేసుకోవాలని ఎక్సైజ్ ఉన్నతా ధికారులకు సర్క్యులర్లు జారీ చేశామని తెలిపారు.

నాటుసారా తయారీ, రవాణా, అమ్మకాలతో పాటు ముడిసరుకు అక్రమ రవాణా, బెల్లం, అలంను సరఫరా చేసే నిందితుల సమాచారాన్ని సేకరించాలని సంబంధిత జిల్లాల ఆబ్కారీ శాఖ అధికారులకు సూచించినట్టు తెలిపారు. నాటుసారా ప్రభావిత స్టేషన్ల సీఐలు, ఇన్‌చార్జీలతోపాటు డీటీఎస్, ఎస్‌టీఎఫ్ టీమ్‌ల సహకారంతో పూర్తిగా నిర్మూలించేందుకు చర్యలు తీసుకుంటున్నట్టు వివరించారు. దాడుల పర్యవేక్షణ డిప్యూటీ కమిషనర్లు, అసిస్టెంట్ కమిషనర్లు, ఏఈఎస్‌లు, సీఐల పర్యవేక్షణలో జరగనుందని తెలిపారు.

జిల్లావారీగా గుర్తించిన ప్రాంతాలు

మంచిర్యాల జిల్లాలో చెన్నూర్, లక్షెట్టిపేట, బెల్లంపల్లి, వనపర్తి జిల్లాలో వనపర్తి, కొత్తకోట, నాగర్‌కర్నూల్ జిల్లాలో అచ్చంపేట, తెలకపల్లి, కల్వకుర్తి, వరంగల్ రూరల్ జిల్లాలో పరకాల, నర్సంపేట, వర్ధన్నపేట, మహబూబాబాద్ జిల్లాలో తొర్రూర్, మహబూ బాబాద్ జిల్లా గూడేరు, భూపాలపల్లి జిల్లాలో ములుగు, కాటారం, భూపాల్‌పల్లి, నల్లగొండ జిల్లాలో దేవరకొండ, కొత్తగూడెం జిల్లాలో భద్రాచలంను గుర్తించామన్నారు మహబూబ్‌నగర్, పెద్దపల్లిలో సుల్తానాబాద్, జగిత్యాలలో ధర్మపురి, నిర్మల్ ప్రాంతాలను నాటు సారా ప్రభావిత ప్రాంతాలుగా అంచనా వేసినట్టు తెలిపారు. గుర్తించిన ప్రాంతాల్లో, ఈనెల 16 నుంచి ఫిబ్రవరి 15 వరకు నాటుసారా అరికట్టడం దిశగా ప్రత్యేక దాడులు కొనసాగుతాయని వివరించారు.

తుపాకులు విక్రయిస్తున్న అంతర్రాష్ట్ర నిందితుడి అరెస్ట్

- రెండు తుపాకులు, తపంచా,10 బుల్లెట్స్ స్వాధీనం చేసుకున్న రాచకొండ పోలీసులు

నవతెలంగాణ-సిటీబ్యూరో



సులువుగా డబ్బులు సంపాదించాలన్న ఆలోచనతో తుపాకులను విక్రయించేందుకు ప్రయత్నించిన నిందితుడిని భువనగిరి జోన్ ఎస్‌వోటీ పోలీసులు అరెస్టు చేశారు. నిందితుడి నుంచి రెండు తుపాకులు, తపంచా, 10 బుల్లెట్స్ (రౌండ్స్)తోపాటు మొబైల్ ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారు. బుధవారం రాచకొండ పోలీస్ కమిషనరేట్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో రాచకొండ సీపీ సుధీర్‌బాబు ఎస్‌వోటీ డీసీపీ రమణారెడ్డితో కలిసి వివరాలు వెల్లడించారు. ఉత్తర్‌ప్రదేశ్‌కు చెందిన హరికృష్ణ యాదవ్ 2019లో తన తమ్ముడు మురళితో కలిసి ఉపాధి కోసమని బీబీనగర్‌కు వచ్చాడు. ఓ కంపెనీలో పనిచేశాడు. అయితే, వచ్చే వేతనం సరిపోకపోవడంతో తిరిగి 2022లో స్వగ్రామానికి వెళ్లిపోయాడు. ఆర్థిక ఇబ్బందులు తలెత్తడంతో తుపాకులు విక్రయించి సులువుగా డబ్బులు సంపాదించాలని నిర్ణయించుకున్నాడు. ఈ క్రమంలో తుపాకులు విక్రయించే కర్నాటక రాష్ట్రం బీదర్‌కు చెందిన సంపత్ యాదవ్‌ను కలిశాడు. అతని వద్ద తపంచా, కంట్రీమేడ్ తుపాకులు, బుల్లెట్స్‌ను తక్కువ ధరకు కొనుగోలు చేశాడు. వాటిని గుట్టుచప్పుడు కాకుండా హైదరాబాద్‌కు తరలిస్తున్నాడు. సమాచారం అందుకున్న ఎస్‌వోటీ బృందం సభ్యులు జవహర్‌నగర్ పోలీసులతో కలిసి హరికృష్ణను అదుపులోకి తీసుకున్నారు. పరారీలో ఉన్న సంపత్ యాదవ్ కోసం గాలిస్తున్నారు. ఈ సమావేశంలో అదనపు డీసీపీ ఎన్.నర్సింహారెడ్డి, ఏసీపీ వి.శ్రీకాంత్ గౌడ్, ఇన్‌స్పెక్టర్లు రవికుమార్, ఎస్.సైదయ్య, బి.పరమేశ్వర్, ఎస్‌ఐలు తదితరులు పాల్గొన్నారు.

2న హైదరాబాద్‌లో పద్మశ్రీ ప్రొఫెసర్ కాకర్ల జాతీయ సదస్సు



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

నిజాం వైద్య విజ్ఞాన సంస్థ (నిమ్స్) ఫౌండర్ డైరెక్టర్ పద్మశ్రీ ప్రొఫెసర్ కాకర్ల సుబ్బారావు శత జయంతి సందర్భంగా ఫిబ్రవరి 2న హైదరాబాద్‌లో జాతీయ సదస్సు జరగనున్నది. ఈ సదస్సుకు సంబంధించిన బ్రోచర్‌ను బుధవారం నిమ్స్ డైరెక్టర్ డాక్టర్ బీరప్ప నగరి, డీన్ డాక్టర్ లిజా రాజశేఖర్, రేడియో డయాగ్నోసిస్ విభాగపు అధిపతి డాక్టర్ అనుకపూర్‌తో కలిసి ఆవిష్కరించారు. అనంతరం సదస్సుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. నగరంలోని షేక్‌పేటలో గల క్రెస్ట్ ఆడిటోరియం లో ఒక రోజు రేడియాలజీ జాతీయ సదస్సును సొసైటీ ఆఫ్ ఇండియన్ రేడియో గ్రాఫర్స్ తెలంగాణ శాఖ, నిమ్స్ సంయుక్తాధ్వర్యం లో నిర్వహించనున్నారు.ఈ సదస్సులో దేశంలోని రేడియాలజీ విభాగపు వైద్యులు, సాంకేతిక నిపుణులు, విద్యార్థులు పాల్గొననున్నారు. సదస్సులో ప్రముఖ డాక్టర్లు జె. జగన్ మోహన్ రెడ్డి, విజయానంద్ ఎచ్ కేల్కరి, రామకృష్ణ, రావూరి పవర్, పన్నీర్ సెల్వం, గడ్డం గంగాధర్, అర్జున్ మంజే గౌడ, సుజాత పట్నాయక్ వివిధ అంశాలపై ఉపన్యాసాలు ఇవ్వనున్నారు. అంతే కాకుండా వివిధ రాష్ట్రాల నుండి రేడియాలజీ విద్యార్థులు వేర్వేరు అంశాలలో పరిశోధన పత్రాలు సమర్పించను న్నారు. ఉత్తమ పరిశోధన పత్రానికి ప్రొఫెసర్ కాకర్ల ఉత్తమ శాస్త్రీయ పత్రం పేరిట నగదు బహుమతి, మెమెంటోతో సత్కరిస్తారు. ఈ సందర్భంగారేడియాలజీ విభాగంలో ఉత్తమ సేవలు అందించిన రేడియోగ్రాఫర్‌కి డాక్టర్ కాకర్ల జీవన సాఫల్య అవార్డు బహూకరించ నున్నారు. ఈ సదస్సులో దాదాపు నాలుగు వందల మంది సాంకేతిక నిపుణులు, విద్యార్థులు పాల్గొనను న్నారు. ఈ సంవత్సరం ఈ అవార్డును ముంబయి లోని టాటా మెమోరియల్ ఆస్పత్రి టెక్నికల్ ఆఫీసర్, మహారాష్ట్ర వైద్య అనుబంధ వృత్తి మండలి సభ్యులు, సొసైటీ ఆఫ్ ఇండియన్ రేడియోగ్రాఫర్స్ జాతీయ సమన్వయకర్త శంకర్ కె.భగత్‌కు ప్రదానం చేయనున్నారు. ఈ అవార్డులను గత 15 సంవత్సరాలుగా దేశంలో క్రమం తప్పకుండా ప్రదానం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో నిమ్స్ వైద్య అనుబంధ వృత్తి కళాశాల ప్రిన్సిపాల్ శిరందాస్ శ్రీనివాస్, సొసైటీ ఆఫ్ ఇండియన్ రేడియోగ్రాఫర్స్ అకడ మిక్ డైరెక్టర్, కార్యక్రమ చైర్‌పర్సన్ దామోదర నాయుడు పాల్గొన్నారు.

పసుపు బోర్డుతో రైతులకు ఎంతో మేలు

- రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్



నిజామాబాద్‌లో పసుపు బోర్డు ఏర్పాటు చేయడం హర్షణీయమని రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జి. చిన్నారెడ్డి పేర్కొన్నారు. నాణ్యమైన విత్తనాల సరఫరా, ధరల స్థిరీకరణ, మార్కెటింగ్, కొత్త వంగడాల రూపకల్పన, రైతులకు ఉప ఉత్పత్తులకు అవకాశం తదితర అంశాల బాధ్యత బోర్డుకు ఉంటుందని ఒక ప్రకటనలో అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు.

ఏప్రిల్ 29 నుంచి ఎంట్రన్స్ టెస్టులు

- జూన్19 వరకు నిర్వహణ
- మొదటగా అగ్రికల్చర్, ఫార్మసీ
- మే 2 నుంచి 5వరకు ఇంజినీరింగ్ ప్రవేశ పరీక్షలు : షెడ్యూల్ ప్రకటించిన ఉన్నత విద్యామండలి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో ప్రవేశ పరీక్షల షెడ్యూల్ ఖరారైంది. ఏప్రిల్ 29 నుంచి జూన్ 19 వరకు ఎంట్రన్స్ టెస్టులు నిర్వహించనున్నట్టు తెలంగాణ ఉన్నత విద్యామండలి బుధవారం ప్రకటించింది. ఈఏపీ సెట్ ఏప్రిల్ 29 నుంచి మే 5 వరకు, ఏప్రిల్ 29, 30 తేదీల్లో అగ్రికల్చర్, ఫార్మసీ పరీక్ష, మే 2 నుంచి 5 వరకు ఇంజినీరింగ్ ప్రవేశాల కోసం పరీక్షలు జరగనున్నాయి. ఈఏపీ సెట్ పరీక్షలు జేఎన్‌టీయూ నిర్వహించనుంది. డిప్లొమా విద్యార్థులు ఇంజినీరింగ్, ఫార్మా కోర్సుల్లో రెండో సంవత్సరంలో చేరేందుకు నిర్వహించే ఈసెట్ మే 12న జరగనుంది. ఉస్మానియా యూనివర్సిటీ ఈ పరీక్షను నిర్వహిస్తుంది. కాకతీయ యూనివర్సిటీ నిర్వహించే బీఈడీ ఎంట్రెన్స్ టెస్ట్ ఎడ్‌సెట్ జూన్ 1న జరగనుంది. ఎల్‌ఎల్‌బీ ప్రవేశాల కోసం లాసెట్, ఎల్‌ఎల్‌ఎం కోసం పీజీఎల్ సెట్ పరీక్షలు జూన్ 6న నిర్వహిస్తారు. లాసెట్, పీజీఎల్ సెట్ నిర్వహణ బాధ్యతలు ఉస్మానియా విశ్వవిద్యాలయానికి అప్పగించారు.

ఎంబీఏ, ఎంసీఏ ప్రవేశాల కోసం జూన్ 8, 9 తేదీల్లో ఐసెట్ పరీక్ష జరగనుంది. ఐసెట్‌ను మహాత్మాగాంధీ యూనివర్సిటీ చేపట్టనుంది. ఎంటెక్, ఎంఫార్మసీ కోర్సుల కోసం జూన్ 16 నుంచి 19 వరకు పీజీఈసెట్ నిర్వహించనున్నారు. జేఎన్టీయూహెచ్ ఈ పరీక్షను నిర్వహిస్తుంది. వ్యాయామ విద్య కోర్సులు డీపెడ్, బీపెడ్‌ల్లో ప్రవేశాల కోసం జూన్ 11 నుంచి 14 వరకు పీఈసెట్ నిర్వహిస్తారు. పాలమూరు యూనివర్సిటీ పీఈ సెట్ పరీక్ష నిర్వహించనుంది. పీఈసెట్ మినహా మిగతా ఎంట్రన్స్‌లన్నీ ఆన్‌లైన్‌లో ఉంటాయని ఉన్నత విద్యామండలి బుధవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపింది.

మీ వ్యాఖ్యలు అభ్యంతరకరం

- ఎంపీ అరవింద్‌కు మంత్రి తుమ్మల లేఖ

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

నిజామాబాద్ జిల్లాలో పసుపు బోర్డు ఏర్పాటు చేస్తూ కేంద్ర ప్రభుత్వ నిర్ణయం నేపథ్యంలో ఎంపీ అరవింద్ తనపై చేసిన వ్యాఖ్యలను వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఖండించారు. ఆ వ్యాఖ్యల పట్ల అభ్యంతరాన్ని వ్యక్తం చేస్తూ ఆయనకు మంత్రి లేఖ రాశారు. తమ రాజకీయ జీవితం గురించి మీరు చేసిన వ్యాఖ్యలు ఆక్షేపణీయమని తెలిపారు. మీరు ఆ స్థాయికి దిగజారి మాట్లాడతారని తాను ఊహించలేదని పేర్కొన్నారు. తమ రాజకీయ ప్రస్థానం పట్ల అవగాహన రాహిత్యమో, సమాచార లోపమో తెలియదు కానీ ఆ వ్యాఖ్యలు ఎంత మాత్రం ఆమోదయోగ్యం కాదని పేర్కొన్నారు. మొదటి సారి ఎన్నికల్లో మీరు నిలబడినప్పుడు పసుపు బోర్డు ఏర్పాటు చేయిస్తానంటూ మీరు ప్రజలకు రాసిచ్చిన బాండ్ పేపర్ గురించి నేనెక్కడా ప్రస్తావించలేదని పేర్కొన్నారు. ఎందుకంటే అప్పుడు తాను నిర్వహిస్తున్న మంత్రిత్వ శాఖకు తనకు ఎలాంటి సంబంధం లేదని పేర్కొన్నారు. రెండు పర్యాయాలు లోక్‌సభ సభ్యుడిగా ఎన్నికైన మీరు ఇంతటి అధమ భాషను వాడటం సభ్యత అనిపించుకోదని గుర్తు చేశారు. పరిపక్వతలేని మాటలు మాట్లాడకుండా, కొద్దిగా సహనం, రాజకీయ పరిజ్ఞానంతో మాట్లాడితే బాగుంటుందని హితవు పలికారు. ఆ వ్యాఖ్యల పట్ల తీవ్ర అభ్యంతరాన్ని వ్యక్తం చేస్తూ...వాటిని మీ విజ్ఞతకే వదిలేస్తున్నట్టు లేఖలో పేర్కొన్నారు.

పసుపు రైతులకు సబ్సిడీపై పనిముట్లు ఇవ్వండి

- మంత్రి తుమ్మలకు కోదండరెడ్డి లేఖ

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

పసుపు రైతులకు యాంత్రీకరణలో భాగంగా సబ్సిడీపై వ్యవసాయ పనిముట్లను ఇవ్వాలని వ్యవసాయ, రైతు సంక్షేమ కమిషన్ చైర్మెన్ ఎం కోదండరెడ్డి కోరారు. ఈమేరకు బుధవారం వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు ఆయన లేఖ రాశారు. ఇటీవల పసుపు రైతుల సమస్యలు తెలుసుకునేందుకు నిజామాబాద్ వెళ్లినప్పుడు, పలు విషయాలు తమ దృష్టికి తెచ్చారని తెలిపారు. పసుపు రైతులకు యాంత్రీకరణ లేకపోవడం వల్ల పండిన పసుపును భూమిలో నుంచి తీయడం కష్టంగా మారిందని పేర్కొన్నారు. మొక్క నుంచి పసుపు వేరు చేసిన తర్వాత పసుపు ఆరబోయడానికి కల్లాలు లేవని తెలిపారు. పసుపును బెయిల్ చేసేందుకు సరైన యంత్రాలు లేకపోవడంతో పాత పద్ధతుల్లోనే కట్టెలతో మంటపెట్టి పసుపును మరగబెడుతున్నారని గుర్తు చేశారు. అంతేగాక పసుపునకు తగినంత మోతాదుల్లో పాలిష్ వేయలేకపోతున్నారని తెలిపారు. కూలీల కొరత బాగా ఉందని తెలిపారు. అధునాతన యంత్రాలు అందుబాటులో లేక రైతులు ఇబ్బందులు పడుతున్నారని వివరించారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో అప్పటి సీఎం రాజశేఖర్‌రెడ్డి హయాంలో పసుపు విత్తన పరిశోధన కోసం 40 ఎకరాల భూమి కేటాయించిందని గుర్తు చేశారు. ఆ కాలంలోనే నిజామాబాద్ జిల్లాలో పసుపు బోర్డు ఏర్పాటు చేయమని కేంద్రాన్ని కోరిందని తెలిపారు. ఈ నేపథ్యంలో పసుపు పండించే రైతులకు యాంత్రీకరణలో భాగంగా పనిముట్లను రాయితీపై అందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

మాంజా తగిలి కానిస్టేబుల్ మెడకు గాయం

- గొంతు భాగంలో ఐదు కుట్లు

నవతెలంగాణ-హిమాయత్‌నగర్



మాంజా మెడకు తగిలి ట్రాఫిక్ పోలీస్ కానిస్టేబుల్‌కు తీవ్ర గాయాలయ్యాయి. ఈ ఘటన హైదరాబాద్ నారాయణగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. బుధవారం నారాయణగూడ సీఐ యు.చంద్రశేఖర్ తెలిపిన వివరాల ప్రకారం.. తిలక్‌నగర్ అంబర్‌పేట్ ప్రాంతానికి చెందిన ఏర్పుల శివరాజ్ లంగర్‌హౌస్ ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ కానిస్టేబుల్‌గా పని చేస్తున్నాడు. మంగళవారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విధులు నిర్వర్తించాడు. తర్వాత బైక్‌పై ఇంటికి వెళ్తున్న క్రమంలో నారాయణగూడ ఫ్లై ఓవర్‌పై ప్రమాదకర మాంజా(పతంగి దారం) శివరాజ్ మెడకు తగిలింది. దాంతో అతని మెడ మధ్య భాగంలో గొంతు దగ్గర చర్మం తెగి తీవ్ర రక్తస్రావమైంది. అక్కడున్న వారు వెంటనే అతన్ని తిలక్‌నగర్‌లోని అభయ హాస్పిటల్‌కు తరలించారు. వైద్యులు చికిత్స చేసి గొంతు భాగంలో ఐదు కుట్లు వేశారు. ఈ విషయంపై చట్టరీత్యా చర్యలు తీసుకుని, తనకు తగిన న్యాయం చేయాలని బాధితుడు పోలీసులను, ప్రభుత్వాన్ని కోరారు. కేసు దర్యాప్తు చేపట్టినట్టు సీఐ తెలిపారు.

ఆకట్టుకున్న కర్నాటక సంగీత మహోత్సవం



హైదరాబాద్: ప్రతి ఏటా మరింత వైభవంగా అభివృద్ధి చెందుతూ, ప్రకాశిస్తూ, కర్నాటక సంగీత ఉత్సవం అయిన సంకీర్తనోత్సవ్ పదేండ్లు పూర్తిచేసుకున్నది. 2016లో ప్రారంభమైన సంకీర్తనోత్సవ్ ఐదు రోజుల సంగీత కచేరీ సిరీస్ అయినప్పటి నుంచి హైదరాబాద్‌లోని కర్నాటక సంగీత రసికులలో ఉర్రూతలూగించింది. కర్నాటక సంగీతాన్ని , ఈ శైలిపై ఆధారపడిన అన్ని ధోరణులను ప్రచారం చేసే లక్ష్యంతో ప్రారంభమైన ఈ ఉత్సవం గాన కచేరీలు, వాయిద్య కచేరీలు, హిందుస్తానీ సంగీత కచేరీలు, అభంగ్ సంకీర్తనాలు, హరికథలు, నామసంకీర్తనాలను తాకింది. సంప్రదాయ ట్రస్ట్ నిర్వహించిన సంకీర్తనోత్సవ్ 16 రోజుల పాటు జరిగిన సమగ్ర కార్యక్రమం, అనేక మంది యువ సంగీతకారులతో పాటు ఆ కళారూపంలోని అనేక మంది సీనియర్ , పురాణ కళాకారులను కలిగి ఉంది.హెూపీడ్ టీవీ డైరెక్టర్లు కె.ఎస్.రావు , కె.సునీత మొత్తం ఉత్సవ కార్యక్రమాలను సమీక్షించారు. సంకీర్తనోత్సవాన్ని విజయవంతం చేసినందుకు కళాకారులు, ప్రేక్షకులు మరియు ప్రేక్షకులకు కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థులు స్వల్పకాలిక కచేరీలలో ఉత్తమ కచేరీ ప్రదర్శనలకు బహుమతులు అందజేశారు.

నీట్ ఎండీఎస్‌లో పారదర్శకత పాటించాలి

- ఆల్ ఇండియా డెంటల్ స్టూడెంట్స్ అండ్ సర్జన్స్ అసోసియేషన్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

నీట్ ఎండీఎస్ - 2025 పరీక్షలో పారదర్శకత పాటించాలని ఆల్ ఇండియా డెంటల్ స్టూడెంట్స్ అండ్ సర్జన్స్ అసోసియేషన్ డిమాండ్ చేసింది. ఈ మేరకు అసోసియేషన్ జాతీయ అధ్యక్షులు డాక్టర్ మహమ్మద్ మంజూర్ అహ్మద్ బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఆరు నెలల క్రితమే జనవరి 31న పరీక్ష నిర్వహిస్తారని తాత్కాలికంగా ప్రకటించారనీ, ఇంకా 16 రోజులే ఉన్నా...ఇప్పటికీ ఆ పరీక్ష తేదీ, వివరాలపై స్పష్టత రాకపోవడంతో అభ్యర్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. నేషనల్ బోర్డ్ ఆఫ్ ఎగ్జామినేషన్ వ్యవహారం అభ్యర్థులు పాలుపోని పరిస్థితిలోకి నెడుతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. గత మూడేళ్లుగా ఇదే రీతిగా పరీక్షను వాయిదా వేస్తున్నారని తెలిపారు. గతేడాది 43 రోజుల పాటు సిద్ధపడేందుకు అవకాశమిచ్చారని గుర్తుచేశారు. సరైన సమాచారం ఇవ్వకుండా ఈ ఏడాది విద్యార్థులను గందరగోళానికి గురి చేస్తున్నారని తెలిపారు. దీనిపై స్పష్టతనివ్వాలని డిమాండ్ చేశారు.

పొగాకు నియంత్రణకు అవార్డు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

పొగాకు నియంత్రణకు తాను చేస్తున్న కృషిని గుర్తించి టాటా మెమోరియల్ సెంటర్ (టీఎంసీ) అందించే అవార్డుకు ఎంపిక చేసినట్టు మాచన రఘునందన్ తెలిపారు. క్యాన్సర్ పరిశోధనలో ముంబాయికి చెందిన టాటా స్మృతి కేంద్రం పని చేస్తున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో పొగాకు నియంత్రణ, ప్రజారోగ్యం, క్యాన్సర్ పరిశోధన రంగాల్లో చేస్తున్న కృషికి అవార్డులను ప్రకటించింది. 22 ఏండ్లుగా తాను పొగాకు నియంత్రణకు చేస్తున్న కృషి వివరాలను పరిశీలించిన టీఎంసీ అభినందిస్తూ అవార్డుకు ఎంపిక చేసినట్టు తెలిపిందని బుధవారం మాచన ఒక ప్రకటనలో తెలిపారు. ఈ అవార్డుతో మరింత ఉత్సాహంగా పొగాకు నియంత్రణ కోసం కృషి చేయనున్నట్టు చెప్పారు. హైదరాబాద్‌కు చెందిన మాచన రఘునందన్ ప్రస్తుతం పౌరసరఫరాలశాఖలో ఎన్ఫోర్స్‌మెంట్ డిప్యూటీ తహశీల్దార్‌గా ఉద్యోగం చేస్తున్నారు.

ఇష్టం లేని పెండ్లి చేసుకుంటానన్నందుకు...

- పోలీసుల ముందే కూతురిని కాల్చి చంపిన తండ్రి

భోపాల్ : తల్లిదండ్రి చూసిన వ్యక్తిని కాదని తనకు ఇష్టమైన వ్యక్తిని పెళ్ళి చేసుకుంటానన్నందుకు పోలీసుల ముందే ఆ 20ఏండ్ల అమ్మాయిని ఆమె తండ్రి చంపేశాడు. తను గుర్జార్ ఈ శనివారం (18వ తేదీ) వివాహం చేసుకోవాల్సి వుంది. కానీ 14వ తేదీ రాత్రే తండ్రి మహేష్ గుర్జార్, కజిన్ రాహుల్ గుర్జార్‌లు నాటు తుపాకీలు ఉపయోగించి కాల్పులు జరిపి హతమార్చారని పోలీసులు బుధవారం తెలిపారు. బాధితురాలికి కేవలం ఐదునుండి ఏడుఅడుగుల దూరంలోనే పోలీసులు వున్నారు. ఆ యువతితో మాట్లాడుతూ ఇరు పక్షాల వారిని ఒప్పించేందుకు ప్రయత్నిస్తున్నామని ఈలోగా ఒక్క సారిగా కాల్పులు మొదలయ్యాయని, ఈ హత్య జరిగిపోయిందని గ్వాలియర్ నగర ఎస్పీ నాగేంద్ర సింగ్ సికార్‌వర్ తెలిపారు. దాబా నడిపే మహేష్ గుర్జార్‌ను అక్కడికక్కడే అరెస్టు చేశారు. కానీ రాహుల్ అక్కడి వారిని తుపాకీతో బెదిరిస్తూ తప్పించుకు పారిపోయాడు. అతడిని పట్టుకునేందుకు తమ గాలింపు బృందాలు ప్రయత్నిస్తున్నాయన్నారు. ఐదేండ్ల నుంచి ఆ అబ్బాయితో ప్రేమలో వున్న తనూ గుర్జార్ ఆ వ్యక్తినే పెండ్లి చేసుకోవాలనుకుందని ఎస్పీ చెప్పారు. కానీ తల్లిదండ్రులు ఒప్పుకోకుండా వేరే సంబంధం చూశారు. తల్లిదండ్రులు చూసిన సంబంధంలో వరుడు భారత వైమానిక దళంలో పనిచేస్తున్నాడని, ఆమె కావాలనుకున్న అబ్బాయికి సరైన ఉద్యోగం లేదని ఎస్పీ తెలిపారు. వివాహ తేదీలను వాయిదా వేయడానికి కూడా తండ్రి తిరస్కరించాడని చెప్పారు. దీనిపై కేసునమోదు చేసి విచారిస్తున్నామని చెప్పారు.

బంగ్లాదేశ్‌లో మాజీ ఆర్మీ చీఫ్ సహా 19మందికి 12ఏండ్ల జైలు శిక్ష

ఢాకా : మాజీ ఆర్మీ చీఫ్ హర్నూర్ రషీద్, మరో 18మందికి 12 ఏండ్ల పాటు జైలు శిక్ష విధిస్తూ బంగ్లాదేశ్ కోర్టు బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. మనీ లాండరింగ్‌కు, నిధుల స్వాహాకు పాల్పడినందుకు 4500కోట్ల టాకా పైగా జరిమానాలు విధించింది. మాజీ సైనిక చీఫ్, చీఫ్ లెఫ్టినెంట్ జనరల్ (రిటైర్డ్) రషీద్, డెస్టినీ మల్టీపర్పస్ కో ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ రఫికల్ అమీన్‌లకు ఈ కేసులో చెరో 12ఏండ్ల జైలు శిక్ష విధిస్తూ ఢాకా ప్రత్యేక న్యాయమూర్తి కోర్టు-4 ఆదేశాలు జారీ చేశారు. తాము దుర్వినియోగం చేసిన నిధులకు రెట్టింపు మొత్తాన్ని అంటే 4,515.57కోట్ల టాకాలను వారు జరిమానాగా చెల్లించాలని కోర్టు పేర్కొంది. సైన్యం నుంచి రిటైరైన తర్వాత రషీద్‌ను ఈ ఎంఎల్‌ఎం కంపెనీ డైరెక్టర్‌గా సంస్థ నియమించింది. 2016లో ఈ కేసు విచారణ ప్రారంభమైంది. డెస్టినీ గ్రూపు చైర్మన్‌ను, రషీద్‌ను, మరో ఎగ్జిక్యూటివ్‌ను కోర్టు నుండే జైలుకు తీసుకెళ్ళిపోయారు. మిగిలిన దోషులందరూ పరారీలో వున్నారు. కానీ వారి పరోక్షంలోనే కోర్టు వారిపై విచారణ జరిపింది. వెంటనే వారి అరెస్టుకు చర్యలు తీసుకోవాల్సిందిగా ఆదేశాలు జారీ చేసింది.

తిరుగు ప్రయాణం

పంతంగి టోల్ ప్లాజా వద్ద వాహనాల రద్దీ

హైదరాబాద్ : సంక్రాంతి పండుగను పురస్కరించుకొని సొంతూళ్లకు వచ్చిన వారంతా తిరుగు ప్రయాణమవ్వడంతో విజయవాడ బస్టాండ్, రైల్వే స్టేషన్‌లో రద్దీ ఒక్కసారిగా పెరిగింది. రద్దీని దృష్టిలో పెట్టుకొని పలు ప్రాంతాలకు ఎపిఎస్‌ఆర్‌టిసి ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేసింది. విజయవాడ నుంచి హైదరాబాద్, బెంగళూరు, చెన్నై, తదితర ప్రాంతాలకు అదనపు సర్వీసులను అందుబాటులోకి తీసుకొచ్చింది. అదనపు బస్సుల్లో ముందస్తు రిజర్వేషన్ సౌకర్యం కల్పించామని.. సాధారణ ఛార్జీలే వసూల చేస్తున్నట్లు ఆర్‌టిసి తెలిపింది. సొంతూళ్లకు వెళ్లిన హైదరాబాద్ వాసులు తిరుగుపయనమయ్యారు. ఈ క్రమంలో ఎపి నుంచి హైదరాబాద్‌కు వెళ్తున్న వాహనాల సంఖ్య క్రమంగా పెరుగుతోంది. యాదాద్రి జిల్లా పరిధిలోని పంతంగి టోల్‌ప్లాజా వద్దకు భారీగా వాహనాలు చేరుకుంటున్నాయి. పంతంగి టోల్‌ప్లాజాలోని 12 టోల్‌బూత్‌ల ద్వారా ఎపి నుంచి తెలంగాణవైపు వాహనాలను అనుమతిస్తున్నారు. కిలో మీటర్ల మేర వాహనాలు బారులు తీరాయి. ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా పోలీసులు ముందస్తు ఏర్పాట్లు చేశారు.

బీఆర్ఎస్ కాదు... బీ ఆర్ఎస్ఎస్

- ఇన్నాళ్లకు సొంత ఆఫీసు
- దేశ భవిష్యత్తుకు ఇకపై ఇక్కడి నుంచే ప్రణాళికలు : ఏఐసీసీ నూతన భవన ప్రారంభోత్సవం సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి
- పాల్గొన్న మంత్రి ఉత్తమ్, పీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్

కాంగ్రెస్ దేశానికి స్వాతంత్య్రం తెచ్చిన పార్టీ



నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో


భారత రాష్ట్ర సమితి అంటే బీఆర్ఎస్ కాదని, బీ ఆర్ఎస్ఎస్(స్వయం సేవక్ సంఘ్) అని సీఎం రేవంత్ రెడ్డి విమర్శించారు. ఆర్ఎస్ఎస్ ఐడియాలజీతో వెళ్లేందుకు ఆ పార్టీ ప్రయత్నిస్తోందని, అందుకే బీజేపీని ఫాలో అవుతోందని అన్నారు. దేశ వ్యాప్తంగా కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా బీజేపీ చేసే ఆరోపణలనే తెలంగాణలో బీఆర్ఎస్ చేస్తోందని ఫైర్ అయ్యారు. బుధవారం ఢిల్లీలో అట్టహాసంగా జరిగిన ఏఐసీసీ నూతన కార్యాలయం ప్రారంభోత్సవంలో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. అలాగే రాష్ట్రం నుంచి మంత్రి ఉత్తమ్, పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ హాజరయ్యారు. ఈ ప్రారంభోత్సవం తరువాత పార్టీ కార్యాలయం వద్ద సీఎం రేవంత్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ నేతలు త్యాగాలు చేసి స్వాతంత్య్రం తీసుకొచ్చారని, దేశాన్ని ముందుకు నడిపించేందుకు కాంగ్రెస్ ప్రయత్నిస్తోందని రాహుల్ గాంధీ చెప్పారని సీఎం వివరించారు. ప్రధాని మోడీ మోహన్ భగవత్‌తో ఉన్నారా? లేక దేశ స్వాతంత్య్రం కోసం అమరులైన లక్షలాది మంది వెంట ఉన్నారా అనేది చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ విషయంలో ప్రధాని మోడీ మోహన్ భగవత్‌పై చర్యలు తీసుకుంటారా లేదా దేశ ప్రజలకు స్పష్టం చేయాలన్నారు.

మేం నేర్చుకోవాల్సిందేమీలేదు..

బీఆర్ఎస్ నుంచి తాము నేర్చుకోవాల్సింది ఏం లేదని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. తెలంగాణలో చట్టబద్ధంగా నడిచేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నిస్తోందని స్పష్టం చేశారు. ఎక్కడైనా, ఎవరిపైనైనా దాడులు జరిగితే పోలీసులు చర్యలు చేపడతారని, శాంతి భద్రతల సమస్య తలెత్తితే పోలీసులు జోక్యం చేసుకుని క్రిమినల్ కేసులు నమోదు చేశారని క్లారిటీ ఇచ్చారు. గత ప్రభుత్వం హయంలో పోలీసులతో కలిసి బీఆర్ఎస్ వాళ్లు కాంగ్రెస్ కార్యాలయాలపై దాడులు చేశారని, తాము అలా చేయడం లేదన్నారు. ఎక్కడైనా తప్పు జరిగితే దానిని సరిదిద్దేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోందని సీఎం అన్నారు.

దేశ ప్రజల ప్రయోజనాలకు వేదిక...

ఏఐసీసీ నూతన కార్యాలయం దేశ ప్రజల ప్రయోజనాలకు వేదిక కాబోతోందని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. దేశ ప్రగతి కోసం ప్రణాళికలు సిద్ధం చేసే కార్యాలయాన్ని కాంగ్రెస్ నిర్మించుకుందన్నారు. ఈ కార్యాలయం నుంచే దేశాన్ని బలమైన, శక్తిమంతమైన దేశంగా మార్చడానికి ప్రణాళికలు రచిస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ద్వారా దేశానికి రాజ్యాంగాన్ని అందించిందన్నారు. ఆ రాజ్యాంగ స్ఫూర్తితో పేద ప్రజలు.. ముఖ్యంగా ఆదివాసీలు, దళితులు, బలహీన వర్గాలు, మైనారిటీల సంక్షేమానికి, అభివృద్ధికి పాటుపడుతోందని సీఎం తెలిపారు. 140 ఏండ్ల కాంగ్రెస్ పార్టీ ఇన్ని సంవత్సరాల తర్వాత సొంత కార్యాలయాన్ని నిర్మించుకుందన్నారు. ఇన్ని సంవత్సరాలు దేశాన్ని నడిపించిన కాంగ్రెస్ పార్టీ ఎంత నిస్వార్థంగా ఇన్ని రోజులు ప్రజలకు సేవలు అందించిందనేందుకు ఇదే నిదర్శనమన్నారు. 140 ఏండ్లు ఉన్న కాంగ్రెస్ పార్టీ ఆర్థిక స్థితిగతులు, 40 ఏండ్ల బీజేపీ, ఇతర ప్రాంతీయ పార్టీల ఆర్థిక స్థితిగతులు ఏ విధంగా ఉన్నాయో దేశ ప్రజలందరికీ తెలుసన్నారు. ఈ నూతన కార్యాలయం నుంచే దేశాన్ని ఇరవై ఒకటో శతాబ్దంలోకి ఏవిధంగా ముందుకు తీసుకెళ్లాలో ప్రణాళికలు రూపొందుతాయని సీఎం తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నూతన కార్యాలయం ప్రారంభించుకున్న రోజు దేశ ప్రజలకు పండుగ రోజని, దేశానికి స్వాతంత్య్రం తీసుకొచ్చిన పార్టీ ఒక అద్భుతమైన కార్యాలయాన్ని నిర్మించుకొని ప్రారంభించుకున్న రోజని సీఎం అభివర్ణించారు.



ఖమ్మం పత్తి మార్కెట్లో అగ్ని ప్రమాదం



నవతెలంగాణ-ఖమ్మం కార్పొరేషన్

ఖమ్మం పత్తి మార్కెట్‌లో బుధవారం రాత్రి అగ్నిప్రమాదం జరిగింది. మంటలను గమనించిన స్థానికులు ఫైర్ స్టేషన్‌కు సమాచారం అందించారు. వెంటనే అక్కడికి చేరుకున్న ఫైర్ ఇంజన్లు మంటలను అదుపులోకి తీసుకొచ్చాయి. ఈ ప్రమాదంపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. వ్యాపారస్తులు సీజన్లో పత్తి కొని మార్కెట్‌లో నిల్వ చేశారు. వారు కొనుగోలు చేసిన పత్తిని వెంటనే వారి వారి ప్రదేశాలకు తరలించాలి. మార్కెట్‌కు వరుసగా పండుగ సెలవులు రావడంతో పత్తిని తరలించకుండా మార్కెట్ యార్డ్‌లో నిల్వ చేశారు. ఈ క్రమంలో జరిగిన అగ్ని ప్రమాదంతో పత్తి చాలా వరకు దగ్ధమైంది. పాండు, రమా శ్రీను అనే ఇద్దరి ఖరీదుదారులకు చెందిన పత్తిగా స్థానికులు చెబుతున్నారు.

దీనిపై మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆరా తీశారు. పోలీసులు, మార్కెట్ శాఖ అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. అగ్ని ప్రమాదానికి కారణమైన విషయాలు వెంటనే తెలుసుకోవాలని, మంటలను వెంటనే అదుపులోకి తీసుకురావాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఘటనపై విచారణ జరిపించాలని చెప్పారు.

ఫలించిన రెండు దశాబ్దాల పోరాటం

- ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి, సీడ్ కార్పొరేషన్ చైర్మెన్ అన్వేష్‌రెడ్డి

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

పసుపు బోర్డు ఏర్పాటు కోసం రెండు దశాబ్దాల రైతుల పోరాటం ఫలించిందని ఎమ్మెల్సీ టి. జీవన్‌రెడ్డి, తెలంగాణ సీడ్ కార్పొరేషన్ చైర్మెన్ సుంకేట అన్వేష్‌రెడ్డి అన్నారు. నిజామాబాద్‌లో పసుపు బోర్డు ఏర్పాటు చేయాలనే డిమాండ్ చాలా కాలంగా ఉందని గుర్తు చేశారు. బుధవారం హైదరబాద్‌లోని గాంధీభవన్‌లో వారు విలేకర్లతో మాట్లాడారు. 2022లో కేంద్రం పసుపు బోర్డు ఏర్పాటు చేస్తామంటూ బీజేపీ చెప్పిందని గుర్తు చేశారు. ఇప్పటికైనా పసుపు బోర్డు ఏర్పాటు చేయడాన్ని స్వాగతిస్తున్నట్టు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కూడా పసుపు బోర్డు రాష్ట్రానికి ఇవ్వాలని కోరామని తెలిపారు. మార్కెటింగ్ వ్యవస్థ, గోడౌన్, కోల్డ్ స్టోరేజ్, పసుపునకు మద్దతు ధర కల్పించాలని కోరారు. చక్కెర కర్మాగారం కూడా పునఃప్రారంభించాలని డిమాండ్ చేశారు. పసుపు బోర్డుతో సాగు విస్తీర్ణం పెరుగు తుందని చెప్పారు. పసుపు బోర్డు చైర్మెన్‌గా నిజామాబాద్ జిల్లాకు చెందిన వ్యక్తిని నియమించడం మంచి పరిణామమని తెలిపారు. పసుపు బోర్డుకు ప్రత్యేక కార్యాలయాన్ని ఏర్పాటు చేసి, దానికి ప్రత్యేకంగా నిధులను కేటాయించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం కూడా పసుపుబోర్డు ఏర్పాటు కోసం కేంద్రానికి లేఖ రాసినట్టు చెప్పారు.

ద.మ.రైల్వే పీసీఓఎమ్‌గా కే పద్మజ



నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

దక్షిణ మధ్య రైల్వేలో ప్రిన్సిపల్ చీఫ్ ఆపరేషన్స్ మేనేజర్ (పీసీఓఎమ్)గా ఐఆర్‌టీఎస్ అధికారిణి కే పద్మజ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ద.మ.రైల్వేలో ఈ పోస్టులో నియమించబడిన తొలి మహిళా అధికారిణి ఆమే కావడం గమనార్హం. ఇండియన్ రైల్వేస్ ట్రాఫిక్ సర్వీస్ (ఐఆర్‌టీఎస్)లో 1991 బ్యాచ్‌కి చెందిన ఆమె గతంలో దక్షిణ మధ్య రైల్వే ప్రిన్సిపల్ చీఫ్ కమర్షియల్ మేనేజర్ (పీసీసీఎమ్)గా విధులను నిర్వర్తిస్తూ, ప్రిన్సిపల్ చీఫ్ ఆపరేషన్స్ మేనేజర్ (పీసీఓఎమ్)గా అదనపు బాధ్యతలను కూడా నిర్వహించారు. 30 ఏండ్ల ఆమె సర్వీసులో రైల్వేలో వివిధ హోదాల్లో పనిచేశారు.

విధుల్లో నిర్లక్ష్యం వద్దు

- సబ్‌స్టేషన్లల్లో ఆకస్మిక తనిఖీ చేసిన ట్రాన్స్‌కో సీఎమ్‌డీ



నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

విధి నిర్వహణలో ఎలాంటి నిర్లక్ష్యాన్ని ఉపేక్షించేది లేదని టీఎస్ ట్రాన్స్‌కో సీఎమ్‌డీ డీ కృష్ణ భాస్కర్ హెచ్చరించారు. బుధవారం నాడాయన రాయదుర్గంలోని 400 కేవీ సబ్‌స్టేషన్, గచ్చిబౌలిలోని 220 కేవీ సబ్‌స్టేషన్లలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. అక్కడి చీఫ్ ఇంజినీర్లు, సూపరిటెండెంట్ ఇంజినీర్లు, సిబ్బందితో సబ్‌స్టేషన్ల నిర్వహణపై పలు ప్రశ్నలు అడిగి, సమాధానాలు తెలుసుకున్నారు. స్టోర్స్‌లో ఉన్న స్టాక్‌ను పరిశీలించారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో విద్యుత్ డిమాండ్ గణనీయంగా పెరుగుతున్నందున సబ్‌స్టేషన్ల నిర్వహణలో ఎలాంటి లోపాలు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారుల్ని ఆదేశించారు. ఇన్సులేటర్లు, సర్క్యూట్ బ్రేకర్స్ సహా ఇతర రోలింగ్ స్టాక్‌ను ఎప్పుడూ అందుబాటులో ఉంచుకోవాలన్నారు. అనంతరం 33 కేవీ ఫీడర్ల వద్ద పవర్ సప్లయ్ పొజిషన్‌ను సమీక్షించారు. సబ్‌స్టేషన్ల నిర్వహణపై ఇంజినీర్ల నిరంతర పర్యవేక్షణ ఉండాలనీ, అవసరమైన చర్యల గురించి హెడ్‌క్వార్టర్‌తో ఎప్పటికప్పుడు సంప్రదింపులు జరపాలని సూచించారు. సీఎమ్‌డీ వెంట ట్రాన్స్‌మిషన్ డైరెక్టర్ టీ జగత్‌రెడ్డి కూడా ఉన్నారు.

స్వాతంత్య్రంపై భగవత్‌వి దేశద్రోహం వ్యాఖ్యలే

(మొదటిపేజీ తరువాయి)

భారత్‌కు స్వాతంత్య్రం రాలేదనడం ప్రతి భారతీయుడికి అవమానమే అన్నారు. దేశంలో రెండు భావజాలాలు ఉన్నాయని, అందులో ఒకటి రాజ్యాంగబద్ధమైన భావజాలం తమదని, మరొకటి ఆర్ఎస్ఎస్ భావజాలమని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ భావజాలంలో పెద్ద, చిన్న కులాలు, తర తమ బేధాలు ఉండవని, రాజ్యాంగంలో అదే రాసి ఉందని రాహుల్ గాంధీ వ్యాఖ్యానించారు. ఆర్ఎస్ఎస్‌లో పూర్తిగా కేంద్రీకృతమైన విధానాలు, నిర్ణయాలు ఉంటాయన్నారు. మోహన్ భగవత్ రాజ్యాంగం చెల్లుబాటు కాదని చెబుతున్నారని, బ్రిటీష్ మీద జరిగిన పోరాటాన్ని గుర్తించడం లేదని విమర్శించారు. వారికి త్రివర్ణ పతాకంపై గౌరవం లేదని, రాజ్యాంగ విలువలపై నమ్మకం లేదని అన్నారు. రాజ్యాంగాన్ని కాపాడే ఏకైక పార్టీ ఏదైనా ఉందంటే అది కాంగ్రెస్ పార్టీయేనని రాహుల్ అన్నారు. కాంగ్రెస్ భావజాలం ఈ రోజుదో.. నిన్నటిదో కాదని, సంవత్సరాల ఆర్ఎస్ఎస్ ఐడియాలజీని వ్యతిరేకిస్తూ వేల ఏండ్లుగా కొనసాగుతూ వచ్చిందని అన్నారు. గురునానక్, గౌతమ బుద్ధుడు, కృష్ణుడు.. వీళ్లంతా ఆర్ఎస్ఎస్ ఐడియాలజీనా? అని ప్రశ్నించారు. ఈ కొత్త భవనం కాంగ్రెస్ భావజాలానికి ప్రతీకగా నిలుస్తుందన్నారు. ఈ భవనంలో ఉన్న అందరూ ఆ భావజాలాన్ని కాపాడేవారేనని, బీజేపీకి లొంగిపోయేవారు కాదని అన్నారు. ఈ భవంతి బయట మిలియన్ల కొద్దీ ప్రజలు మన భావజాలానికి మద్దతుగా ఉన్నారని, ఈ భావజాలం దేశం నలుమూలలకు మరింతగా విస్తరించాలని రాహుల్ గాంధీ పిలుపిచ్చారు.

సోనియా చేతుల మీదుగా ఏఐసీసీ నూతన కార్యాలయం ప్రారంభం..

న్యూఢిల్లీలోని కోట్లా రోడ్డులో ఆలిండియా కాంగ్రెస్ కమిటీ (ఏఐసీసీ) నూతన కార్యాలయాన్ని బుధవారం ఆ పార్టీ అగ్రనేత సోనియా గాంధీ ప్రారంభించారు. ఆరు అంతస్తుల్లో ఆధునిక సౌకర్యాలతో నిర్మించిన ఈ నూతన భవనంలో ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగురవేశారు. ఈ భవనానికి ఇందిరాభవన్‌గా నామకరణం చేశారు. 2009లో కొత్త భవనం నిర్మాణాన్ని చేపట్టగా.. దాదాపు 15 ఏండ్ల పాటు ఈ నిర్మాణం జరిగింది. నూతన కార్యాలయం ప్రారంభోత్సవ కార్యక్రమంలో ప్రియాంక గాంధీ, కెసి వేణుగోపాల్, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డితో పాటు వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులు, పీసీసీ అధ్యక్షులు, ఎంపీలు పాల్గొన్నారు. తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి, తెలంగాణ మంత్రులు, కాంగ్రెస్ ఎంపీలు పాల్గొన్నారు. ప్రారంభోత్సవానికి 400 మందిని ఆహ్వానించారు.

అయితే దాదాపు ఐదు దశాబ్దాలుగా అక్బర్ రోడ్డు 24 నంబర్ బంగ్లాలో ఏఐసీసీ కార్యకలాపాలు కొనసాగుతున్నాయి. అయితే నూతన భవనంలో ఏఐసీసీ కార్యాలయాన్ని తరలించినప్పటికీ.. పాత బిల్డింగ్‌లో కూడా కార్యకలాపాలు కొనసాగుతాయని పార్టీ నాయకులు చెబుతున్నారు.

నేడు కేటీఆర్‌ను విచారించనున్న ఈడీ

- 'సుప్రీం'లో క్వాష్ పిటిషన్ కొట్టివేతతో మరింత ఆసక్తి



నవతెలంగాణ-ప్రత్యేక ప్రతినిధి

రాష్ట్రంలో సంచలనం రేపిన ఫార్ములా-ఈ కార్ రేసింగ్‌లో భారీ ఎత్తున నిధుల మళ్లింపునకు సంబంధించి ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) అధికారులు గురువారం బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్‌ను విచారించనున్నారు. దీనికి సంబంధించి విచారణకు హాజరు కావాలని కేటీఆర్‌కు ఇప్పటికే ఈడీ నోటీసులు జారీ చేసిన విషయం తెలిసిందే. తాజాగా, ఈ కేసును కొట్టివేయాలంటూ కేటీఆర్ సుప్రీంకోర్టులో దాఖలు చేసిన పిటిషన్‌ను బుధవారం న్యాయమూర్తులు తోసిపుచ్చటంతో ఇది మరో మలుపు తిరిగినట్టయ్యింది. ఇప్పటికే ఏసీబీ అధికారులు కేటీఆర్‌ను విచారించారు. అంతేగాక, సుప్రీంకోర్టులో క్వాష్ పిటిషన్‌ను వ్యతిరేకిస్తూ ఏసీబీ సైతం రాష్ట్ర ప్రభుత్వ న్యాయవాదితో కలిసి చేసిన వాదనకు అక్కడ బలం చేకూరినట్టయ్యింది. అదే సమయంలో, ఏసీబీ సైతం కేటీఆర్‌ను విచారించటానికి మరోమారు రంగం సిద్ధం చేసుకుంటున్నది. ఈ నేపథ్యంలో తాజాగా ఈడీ కేటీఆర్‌ను విచారిస్తున్న సందర్భంలో ఎలాంటి విషయాలు ఫార్ములా-ఈ కార్ రేసింగ్‌కు సంబంధించి వెలుగు చూస్తాయోనన్న ఆసక్తి సర్వత్రా నెలకొంది. ముఖ్యంగా రూ.46 కోట్ల మేరకు హెచ్ఎండీఏ నుంచి ఈ-కార్ రేస్ నిర్వహణకు సంబంధించి లండన్‌కు చెందిన ఎఫ్ఈఓ కంపెనీకి బదిలీ చేసే సమయంలో వాటిని పౌండ్ల రూపంలో మార్చినపుడు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) నుంచి ఎలాంటి అనుమతీ తీసుకోకపోవటంపై ఈడీ ప్రత్యేక దృష్టిని సారించనున్నట్టు తెలిసింది. ఈ కారణం చేత ఆర్బీఐ రాష్ట్ర ప్రభుత్వానికి రూ.8 కోట్ల జరిమానాను విధించటం పైనా కేటీఆర్‌ను ఈడీ ప్రశ్నించనున్నట్టు సమాచారం.

అలాగే, ఇప్పటికే ఈ కేసులో రెండో, మూడో నిందితులైన సీనియర్ ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్, చీఫ్ ఇంజినీర్ బీఎల్ఎన్ రెడ్డిలను ఈడీ ప్రశ్నించింది. వారిచ్చిన సమాచారాన్ని కూడా ఆధారంగా చేసుకొని కేటీఆర్‌పై ప్రశ్నల వర్షం కురిపించే అవకాశమున్నదని తెలిసింది. మొత్తమ్మీద, కేటీఆర్‌కు ఈడీ నుంచి కొన్ని కఠినమైన ప్రశ్నలే ఎదురు కానున్నాయని సమాచారం. కాగా, కేటీఆర్‌ను ఈడీ ప్రశ్నించనున్న నేపథ్యంలో విచారణ సంస్థ కార్యాలయం వద్ద భారీ పోలీసు బందోబస్తును ఏర్పాటు చేస్తున్నారు.

రహదారి భద్రత.. ప్రతి ఒక్కరి బాధ్యత

- మానవ తప్పిదాలతోనే రోడ్డు ప్రమాదాలు : జేటీసీ మామిండ్ల చంద్రశేఖర్‌గౌడ్



నవతెలంగాణ-సిటీబ్యూరో

రహదారి ప్రమాదాలను నివారించాల్సిన బాధ్యత సమాజంలోని ప్రతి ఒక్కరిపైనా ఉందని రవాణా శాఖ జాయింట్ కమిషనర్ మామిండ్ల చంద్రశేఖర్ గౌడ్ అన్నారు. జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో భాగంగా బుధవారం నిజామాబాద్ జిల్లా ఆర్మూర్‌లో రహదారి భద్రతపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జేటీసీ మాట్లాడుతూ.. 75 శాతం రోడ్డు ప్రమాదాలు మానవ తప్పిదాల వల్లే జరుగుతున్నాయని, మిగిలిన 25శాతం వాహన, రోడ్డు కండిషన్ బాగా లేకపోవడం వల్ల జరుగుతున్నాయని తెలిపారు. పరిమితికి మించిన వేగం, మద్యం సేవించి వాహనం నడపడం వల్ల, సెల్‌ఫోన్ డ్రైవింగ్ చేయడం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని వివరించారు. ముఖ్యంగా యువత ఈ రోడ్డు ప్రమాదాల బారిన పడి ప్రాణం కోల్పోతుండటం ఆందోళన కలిగిస్తున్న అంశమన్నారు. జాతీయ రహదారి భద్రత మాసోత్సవాల్లో భాగంగా రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, రవాణా శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్, రవాణా కమిషనర్ సురేంద్ర మోహన్ ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా రోడ్డు భద్రతపై విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. దాంతోపాటు తనిఖీలు చేపడుతున్నామన్నారు. త్రైమాసిక పన్ను చెల్లించని వాహనదారులు జనవరి 30 లోపల చెల్లించాలన్నారు. లేనిపక్షంలో భారీ జరిమానాతోపాటు వాహనాలను సీజ్ చేస్తామని హెచ్చరించారు. రవాణా శాఖ జిల్లా అధికారి ఉమా మహేశ్వరరావు మాట్లాడుతూ.. జిల్లాలో వివిధ శాఖల సమన్వయంతో రోడ్డు ప్రమాదాల నివారణకు కృషి చేస్తున్నామన్నారు. ఆర్మూర్ మోటారు వాహన తనిఖీ అధికారి వివేకానంద రెడ్డి మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నిబంధనలు పాటించాలని, ప్రతి వాహనం ఫిట్‌నెస్ కలిగి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎంవీఐలు రాహుల్ కుమార్, కిరణ్ కుమార్, ఏవో ప్రహ్లాద్, ఏఎంవీఐలు శ్రీనివాస్, సాగర్, పవన్ కళ్యాణ్, వివిధ వాహనాల డ్రైవర్లు, వాహనదారులు పాల్గొన్నారు.

మెటాకు సమన్లు

న్యూఢిల్లీ : భారత్ సహా ప్రపంచంలోని వివిధ దేశాల్లో జరుగుతున్న ఎన్నికల్లో ప్రజలు ప్రభుత్వాలను ఓడిస్తున్నారంటూ గత సంవత్సరం అమెరికా ఐటీ కంపెనీ మేటా సీఈఓ మార్క్ జూకర్‌బర్గ్ చేసిన వ్యాఖ్యల నేపథ్యంలో ఆ సంస్థకు సమన్లు జారీ చేయాలని యోచిస్తున్నట్టు పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ (కమ్యూనికేషన్లు, ఐటీ) తెలిపింది. కమిటీకి నేతృత్వం వహిస్తున్న బీజేపీ ఎంపీ నిషికాంత్ దూబే మంగళవారం ఈ నిర్ణయాన్ని ప్రకటించారు. 2024 జనవరి 10న విడుదలైన 'జో రోగాన్ ఎక్స్‌పీరియన్స్' పోడ్కాస్ట్ ఎపిసోడ్‌లో ఫేస్‌బుక్ సహ వ్యవస్థాపకుడు జూకర్‌బర్గ్ మాట్లాడుతూ '2024 ప్రపంచానికి ఒక పెద్ద ఎన్నికల సంవత్సరం. భారత్ సహా అనేక దేశాల్లో ఎన్నికలు జరుగుతున్నాయి. వీటన్నింటిలోనూ పాలక పక్షాలు పరాజయం పాలవుతున్నాయి' అని వ్యాఖ్యానించారు.

కోవిడ్-19 మహమ్మారిని ఎదుర్కొనే విషయంలో ఆయా దేశాల్లోని పాలక పార్టీలు విఫలమయ్యాయని, ఫలితంగా అవి ప్రజల విశ్వాసాన్ని కోల్పోయాయని జూకర్‌బర్గ్ చెప్పారు. కాగా తప్పుడు సమాచారాన్ని అందించినందుకు మేటాకు సమన్లు జారీ చేస్తామని సోషల్ మీడియా పోస్ట్‌లో దూబే తెలిపారు. 'ఏ ప్రజాస్వామిక దేశం గురించి అయినా తప్పుడు సమాచారాన్ని అందిస్తే అది ఆ దేశ ప్రతిష్టను దెబ్బతీస్తుంది. తన తప్పిదానికి ఆ సంస్థ భారత పార్లమెంటుకు, ప్రజలకు క్షమాపణ చెప్పాల్సి ఉంటుంది' అని ఆయన పేర్కొన్నారు. జూకర్‌బర్గ్ ప్రకటనలో వాస్తవం లేదని కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ చెప్పారు. ప్రధాని మోడీ నేతృత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వంపై ప్రజలు తిరిగి విశ్వాసాన్ని ప్రకటించారని ఆయన గుర్తు చేశారు.

అనుకోని తప్పిదం

జూకర్‌బర్గ్ వ్యాఖ్యలపై మెటా సంస్థ క్షమాపణ చెప్పింది. అనుకోకుండా తప్పు జరిగిందని తెలిపింది. భారత్‌లో మెటా సంస్థ ఉపాధ్యక్షుడు శివనాథ్ తుక్రాల్ సామాజిక మాధ్యమం ఎక్స్‌లో పోస్ట్ పెడుతూ 'గౌరవనీయ మంత్రివర్యులు అశ్వినీ వైష్ణవ్...2024 ఎన్నికల్లో అనేక పాలక పక్షాలు తిరిగి విజయం సాధించబోవని మార్క్ చేసిన వ్యాఖ్యలు పలు దేశాల విషయంలో నిజమయ్యాయి.

నిజామాబాద్‌లో పసుపు బోర్డు

(మొదటిపేజీ తరువాయి)

ఎగుమతి అయ్యేవి కాదని, ప్రధాని మోడీ కృషితో ఆ పరిస్థితి మారిందని అన్నారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో నాణ్యమైన పసుపు పండిస్తారని, అందుకే నిజామాబాద్‌లో పసుపు బోర్డు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.

నిజామాబాద్‌లో జాతీయ పసుపు బోర్డు ఏర్పాటులో ఎంపీ ధర్మపురి అరవింద్ కృషి చాలా ఉందని, పసుపు సాగు నాణ్యత మరింత పెంచాల్సిన అవసరం ఉందన్నారు. పసుపు ప్రాధాన్యం కరోనా సమయంలో అందరికీ తెలిసిందన్నారు. ప్రపంచ వ్యాప్తంగా మార్కెటింగ్ ఎగుమతి రవాణా అన్నింటిపై కేంద్రం ఆధ్వర్యంలో పసుపు బోర్డు దృష్టి సారిస్తుందని, 40 సంవత్సరాల రైతుల పసుపు బోర్డు కల నిజం చేశామని అన్నారు. పసుపు రైతుల అభివృద్ధికి పసుపు బోర్డు పనిచేయడం ప్రారంభిస్తుందని, స్పైస్ బోర్డు నిధులను ప్రస్తుతం దీనికి ఉపయోగిస్తామని తెలిపారు. వచ్చే బడ్జెట్‌లో పసుపు బోర్డుకు తగిన నిధులు ఇస్తామన్నారు. పసుపు బోర్డుకు అధికారులు, సిబ్బందిని కేటాయిస్తామని తెలిపారు. రెండేండ్లలో పసుపు ఉత్పత్తి రెండింతలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పసుపు బోర్డు చైర్మెన్ పల్లె గంగారెడ్డి, నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ గుప్తా, ఆర్మూర్ ఎమ్మెల్యే రాకేష్‌రెడ్డి, స్పైస్ బోర్డు నేషనల్ సెక్రటరీ రమశ్రీ సుబ్రహ్మణ్యం, రైతులు పాల్గొన్నారు.

తెలంగాణ రాష్ట్ర సాకారంలో జైపాల్‌రెడ్డి పాత్ర మరువలేనిది

- సీఎం రేవంత్‌రెడ్డి
- కేంద్ర మాజీమంత్రికి నివాళ్లు

నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

తెలంగాణ యోధుడు, ఉత్తమ పార్లమెంటేరియన్, కేంద్ర మాజీ మంత్రి సూదిని జైపాల్‌రెడ్డి జయంతి నేపథ్యంలో ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి ఘనంగా నివాళులు అర్పించారు. తెలంగాణ రాష్ట్ర సాకారంలో జైపాల్‌రెడ్డి పోషించిన పాత్ర ప్రజలెప్పుడూ మరిచిపోరని గుర్తుచేశారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షలను, ప్రజల మనోభావాలను కేంద్రానికి వివరించి సఫలీకతుడైన నాయకుడు జైపాల్‌రెడ్డి అని అభిప్రాయపడ్డారు. తెలంగాణ సాధన కోసం నిశ్శబ్ద సైనికుడిలా జైపాల్‌రెడ్డి పనిచేశారన్నారు. దేశంలోని అన్ని రాజకీయ పార్టీలతో సమన్వయం చేసి అత్యంత కీలకపాత్ర పోషించిన మట్టిబిడ్డ అని కొనియాడారు. తెలంగాణ పల్లె నుంచి ఢిల్లీ దాకా ఎదిగిన జైపాల్ రెడ్డి దేశంలో అరుదైన రాజకీయవేత్త అని ప్రశంసించారు.

రాజకీయాల్లో నిష్కళంక నేతగా, విలువలకు ప్రతీకగా ఆయన నిలిచారన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసనసభ్యుడిగా లోక్‌సభ సభ్యుడిగా, రాజ్యసభ సభ్యుడిగా, విపక్ష నేతగా, కేంద్ర మంత్రిగా నిర్వహించిన అనేక పదవులకు జైపాల్ రెడ్డి వన్నె తెచ్చారని అన్నారు. యునైటెడ్ ఫ్రంట్ కామన్ మినిమం ప్రోగ్రామ్(సీఎంపీ)ని రూపొందించడం ద్వారా దేశ ప్రాధాన్యాలను గుర్తించిన నాయకుడని శ్లాఘించారు. కల్వకుర్తి ఎత్తిపోతల పథకం ద్వారా ఆ ప్రాంతానికి నీరివ్వాలని మొట్టమొదట తలచిన నాయకుడు జైపాల్‌రెడ్డి అని గుర్తుచేశారు. ఉమ్మడి పాలమూరు జిల్లాను సస్యశ్యామలం చేయడానికి జైపాల్‌రెడ్డి పునాదులు వేశారని చెప్పారు. పాలమూరు - రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి జైపాల్‌రెడ్డి పేరును ఖరారు చేస్తూ ఇటీవల మంత్రిమండలి తీర్మానించిన విషయాన్ని గుర్తుచేశారు.

ఆయన కేంద్ర మంత్రిగా ఉన్నప్పుడే హైదరాబాద్ మెట్రో రైలు మంజూరైందన్నారు. విలువలతో జీవితాంతం ప్రజాసేవకే అంకితమైన జైపాల్‌రెడ్డి జయంతిని గురువారం అధికారికంగా నిర్వహిస్తున్న ఈ తరుణంలో వారి ఆశయాలు, ఆకాంక్షలను ముందుకు తీసుకుపోవడంలో ప్రతిఒక్కరూ పాటుపడాలని సీఎం పిలుపునిచ్చారు.

బస్సుకు అగ్ని ప్రమాదం

- వృద్ధుడి సజీవ దహనం
- ఉత్తరప్రదేశ్ బృందావన్‌లో ఘటన
- మిగతా వారిని తీసుకురావడానికి ఎమ్మెల్యే రామారావ్ పటేల్ ఏర్పాట్లు



నవతెలంగాణ-భైంసా

తీర్థ యాత్రలకు వెళ్లిన బస్సు అగ్నిప్రమాదానికి గురైంది. దాంతో ఓ వృద్ధుడు సజీవ దహనమయ్యాడు. నిర్మల్ జిల్లా కుభీర్ మండలం పల్సి గ్రామానికి చెందిన సిలెం దురుపతి(63) బస్సులోనే సజీవ దహనమయ్యాడు. ఈ ఘటన ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో జరిగింది. ముధోల్ నియోజకవర్గంలోని పలు మండలాలకు చెందిన దాదాపు 50 మంది ఈ నెల 1న తీర్థయాత్రలకు బయలుదేరి వెళ్లారు. బృందావన్ క్షేత్ర సందర్శనకు వెళ్లారు. అనారోగ్య కారణాలతో దురుపతి బస్సులోనే కూర్చోగా.. అతని భార్య మిగతా యాత్రికులతో కలిసి దర్శనానికి వెళ్లింది. దర్శనం చేసుకొని తిరిగి వచ్చే సరికి బస్సు దగ్ధమైంది. ఈ ఘటనలో సిలెం దురుపతి సజీవ దహనమయ్యాడు. ఫైర్ సిబ్బంది మంటలు ఆర్పే ప్రయత్నం చేసినా ఫలితం లేకపోయింది. బస్సుతో పాటు యాత్రికుల సామాగ్రి, దుస్తులు, నగదు ఇతర వస్తువులు పూర్తిగా కాలిపోయాయి. వారంతా కట్టుబట్టలతో మిగిలారు. అక్కడి పోలీసులు, స్థానికులు వారికి వసతులు కల్పించి యాత్రికులను సురక్షితంగా భైంసాకు తరలించే చర్యలు చేపట్టారు. బస్సు ప్రమాద ఘటనపై ఎమ్మెల్యే రామారావ్ పటేల్ బృందావన్ క్షేత్ర కలెక్టర్, ఎస్పీతో ఫోన్‌లో మాట్లాడి యాత్రికుల యోగక్షేమాలు తెలుసుకున్నారు. వారిని సురక్షితంగా తీసుకొచ్చేందుకు చర్యలు తీసుంటున్నారు. ఈ విషయాన్ని కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్ దృష్టికి సైతం తీసుకెళ్లినట్టు తెలిసింది. కేంద్ర మంత్రి బండి సంజయ్ అక్కడి అధికారులతో మాట్లాడి యాత్రికుల తరలింపుకు చర్యలు తీసుకోవాలని సూచించినట్టుగా తెలిసింది. ఉత్తరప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం రెండు మినీ బస్సులు ఏర్పాటు చేసి యాత్రికులను సొంతూరు తరలించడానికి ఏర్పాటు చేసింది. అక్కడి వ్యాపార సముదాయాల యజమానులు బట్టలు, దుప్పట్లు అందించారని, ట్రస్టు, ప్రభుత్వం తరపున ఆహారం అందించారని యాత్రికులు తెలిపారు. వారంతా బుధవారం ఉదయం 11 గంటలకు బృందావన్ క్షేత్రం నుంచి భైంసాకు తిరుగు పయనమయ్యారు. ఎమ్మెల్యే రామారావు పటేల్ యాత్రికుల స్థితిగతులపై ఎప్పటికప్పుడూ ఆరా తీస్తున్నారు.

మతిస్థిమితం లేని మహిళపై సామూహిక లైంగికదాడి

- నిందితుల అరెస్ట్
- రిమాండ్‌కు తరలించిన పోలీసులు



నవతెలంగాణ-చేగుంట

మతిస్థిమితం లేని మహిళపై ముగ్గురు దుండగులు సామూహిక లైంగికదాడి చేశారు. నిందితులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్టు రామాయంపేట సీఐ వెంకట్ రాజాగౌడ్ తెలిపారు. చేగుంట మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నిందితుల వివరాలు తెలియజేశారు. జనవరి 8వ తేదీన మెదక్ జిల్లా మాసాయిపేట మండలం రామంతాపూర్ హంస ఫ్యామిలీ రెస్టారెంట్ పక్కనగల అంబేద్కర్ విగ్రహం వెనకాల మతిస్థిమితం లేని ఒక మహిళపై ముగ్గురు వ్యక్తులు సామూహిక లైంగిక దాడికి పాల్పడ్డారు. చేగుంట మండల కేంద్రం నుంచి కోళ్లను సరఫరా చేసే వాహనం మీద పనిచేసే డ్రైవర్, హెల్పర్లు ఈ దారుణానికి ఒడిగట్టినట్టు పోలీసులు గుర్తించారు. నిందితులు తూప్రాన్ పట్టణానికి చెందిన సయ్యద్ అఫ్రోజ్(24), చేగుంట పట్టణానికి చెందిన గౌర బసవరాజ్(21), బీహార్ రాష్ట్రానికి చెందిన మహమ్మద్ సాహిల్(21)ను ఈనెల 13న అరెస్టు చేసి మెదక్ కోర్టులో ప్రవేశపెట్టి.. అనంతరం రిమాండ్‌కు తరలించారు. రామంతాపూర్ గ్రామానికి చెందిన ఓ వ్యక్తికి సంబంధించి గేదెలు కనబడటం లేదని పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దాంతో 44వ జాతీయ రహదారిపై హంస ఫ్యామిలీ రెస్టారెంట్‌లోని సీసీ పుటేజ్‌ను పరిశీలించగా, మతిస్థిమితం లేని మహిళపై లైంగికదాడి ఘటన బయటపడింది. ఈ విలేకరుల సమావేశంలో ఎస్ఐ చైతన్య కుమార్ రెడ్డి, హెడ్ కానిస్టేబుల్ సత్యనారాయణ, ఇతర పోలీసులు పాల్గొన్నారు.

కుటుంబ సభ్యులతో ఎమ్మెల్యే సంక్రాంతి వేడుకలు



నవతెలంగాణ-నేరేడ్‌మెట్

మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి సంక్రాంతి పండుగ వేడుకలను కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులతో కలిసి ఉత్సాహంగా జరుపుకున్నారు. బోయినపల్లి లోని తన నివాసంలో కుటుంబ సభ్యులతో కలిసి ఉత్సాహంగా పతంగులను ఎగరవేశా రు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రజలందరూ ముఖ్యంగా మల్కాజిగిరి నియోజక వర్గ ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకుంటూ సంక్రాంతి, కనుమ శుభాకాంక్షలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, మిత్రులు, శ్రేయోభిలాషులు తదితరులు పాల్గొన్నారు.

అన్ని వర్గాల ప్రజలు సుఖశాంతులతో ఉండాలి

- కార్పొరేటర్ మేకల సునీత



నవతెలంగాణ-నేరేడ్‌మెట్

అన్ని వర్గాల ప్రజలు సుఖశాంతులతో ఉండాలని గౌతమ్‌నగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ అన్నారు. సంక్రాంతి పర్వతాన్ని పురస్కరించుకొని కార్పొరేటర్ తమ నివాసంలో కుటుంబ సభ్యులతో కలిసి పతంగులను ఎగరవేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. సంక్రాంతి పర్వదిన వేడుకలు అందరి జీవితాల్లో వెలుగులు నింపాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మేకల రామయాదవ్, కుటుంబ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నాచారంలో అగ్ని ప్రమాదం



నవతెలంగాణ-చర్లపల్లి

నాచారం పారిశ్రామిక ప్రాంతంలో అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. నాచారంలోని జాన్సన్ గ్రామర్ స్కూల్ పక్కన ఉన్న త్రిశాల లామినేట్స్ ప్రయివేట్ లిమిటెడ్ (ప్లాస్టిక్ పెప్పర్స్ తయారీ సంస్థ)లో బుధవారం ఉదయం మంటలు చెలరేగాయి. స్థానికులు ఇచ్చిన సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది రెండు అగ్నిమాపక వాహనాలతో సంఘటన స్థలం చేరుకొని, మంటలను అదుపు చేశారు. ఈ సంఘటనలో ఎటువంటి ప్రాణనష్టం కాలేదు. ఎంత మేరకు ఆస్తి నష్టం అయ్యిందనే పూర్తి సమాచారం తెలియాల్సివుంది.

రోడ్డు నిబంధనలు పాటించాలి



- ఎంవీఐ రవీందర్ రెడ్డి, ఉమా

నవతెలంగాణ-ఉప్పల్

రోడ్డు ప్రమాదాలు జరగకుండా, రోడ్డు నియమ నిబంధనలు పాటించి కుటుంబనికి, అండగా నిలువాలని ఉప్పల్ మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్స్ రవీందర్ రెడ్డి, ఉమా అన్నారు. ఉప్పల్‌లో జాతీయ రహదారి మహోత్సవాలలో భాగంగా బుధవారం డీసీఎం డ్రైవర్స్‌కి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా రవీందర్ రెడ్డి, ఉమాలు మాట్లాడుతూ.. ప్రతి వాహనదారుడు, ట్రాఫిక్ రూల్స్, అతిక్రమిచకూడదు, ప్రతి వాహనదారుడు, వాహన పత్రాలను, సరిగ్గా భద్రపరుచుకోవాలన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారమే లోడులను తరలించాలని, ఓవర్ లోడ్ తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఎంవీఐ శ్రీనివాస్, ఆర్టీవో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



అఖిల భారత యాదవ మహాసభ తెలంగాణ అధ్యక్షునిగా చింతల రవీంద్రనాథ్ యాదవ ఎన్నికయ్యారు. ఆయనని బుధవారం అఖిల భారత యాదవ మహాసభ మహిళా అధ్యక్షురాలు, చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేసి, శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. నవతెలంగాణ-చర్లపల్లి

గుర్తు తెలియని మృతదేహం లభ్యం



నవతెలంగాణ-చర్లపల్లి

చర్లపల్లిలోని పుకాట్ నగర్ లైన్ లింక్ గ్రౌండ్‌లో ఒక గుర్తు తెలియని వ్యక్తిని బండరాయితో గుర్తుతెలియని వ్యక్తులు తల మీద మోది చంపేసినట్టు చర్లపల్లి పోలీస్ స్టేషన్ ఎస్సై శేఖర్ బుధవారం ఒక్క ప్రకటనలో తెలిపారు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని చూడగా అక్కడ ఒక వ్యక్తి తలకు రక్త గాయంతో కిందపడి చనిపోయి ఉన్నాడు. ఎవరో గుర్తుతెలియని వ్యక్తులు బండరాయితో వ్యక్తిని చంపినట్టు పోలీసుల అనుమానం వ్యక్తం చేశారు. ఈ వ్యక్తి ఆచూకీ తెలిసిన వారు 8712662722, 8712662788 ఫోన్ నంబర్స్‌కి తెలుపగలరన్నారు.

బాలరాజు యాదవ్‌కు శుభాకాంక్షలు తెలిపిన గ్యార ప్రవీణ్ కుమార్



నవతెలంగాణ-నేరేడ్‌మెట్

గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని శ్రీ జయగిరి లక్ష్మీనరసింహస్వామి దేవాలయ ట్రస్ట్ నూతన చైర్మెన్‌గా పదవి బాధ్యతలు చేపట్టిన బాలరాజు యాదవ్‌ను గౌతమ్ నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు గ్యార ప్రవీణ్ కుమార్ కలిసి శాలువాతో సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రవీణ్ మాట్లాడుతూ.. జీవితంలో మరిన్ని పదవులు అధిరోహించాలని ఆకాంక్షిస్తున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మల్కాజిగిరి బి బ్లాక్ అధ్యక్షులు వెంకటేష్ యాదవ్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

లక్ష్మి నరసింహ స్వామి టెంపుల్ ట్రస్ట్ బోర్డ్ చైర్మెన్ ప్రమాణ స్వీకారం



నవతెలంగాణ-నేరేడ్‌మెట్

మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు ఆదేశాల మేరకు గౌతమ్‌నగర్ డివిజన్ జయగిరి లక్ష్మీనరసింహస్వామి టెంపుల్ ట్రస్ట్ బోర్డు చైర్మెన్‌గా బాలరాజు యాదవ్, బోర్డ్ మెంబర్స్‌గా కొమురయ్య, మేకల రాము, పంతులు రఘు కిరణ్ చార్యులులను ఈవోలు రమాదేవి మోహన్ రెడ్డిలు ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ బీ బ్లాక్ అధ్యక్షులు వెంకటేష్ యాదవ్, కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షులు వైనలా ప్రవీణ్ రామచందర్, సీనియర్ నాయకులు కన్నె మల్ల నాగరాజు, ఫరీద్, గుండా నిరంజన్, సత్యనారాయణ, పరమేశ్, పాండు, సానాది శంకర్, కుట్టి శ్రీనివాస్ యాదవ్, శంకర్, గ్యార ప్రవీణ్, లక్ష్మణ్, యాదగిరి, సుమలత యాదవ్, విజయలక్ష్మి, కనక లక్ష్మి, ఆశ, జన్నయ్య దశరథ్ ప్రభాకర్, ఎండి యూసి బాయ్, సాయి తదితరులు పాల్గొన్నారు.

రావల్ కోల్‌లో స్లో బైక్ రేసింగ్, ముగ్గుల పోటీలు

- ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ, ఐద్వా, జీఎంపీఎస్, సీఐటీయూ ఆధ్వర్యంలో నిర్వహణ
- ముఖ్య అతిథిగా సినీనటుడు కోటేశ్వరావు




నవతెలంగాణ-మేడ్చల్

మేడ్చల్ మండలంలోని రావల్ కోల్ గ్రామంలో మంగళవారం సంక్రాంతి పండుగ సందర్భంగా ఏస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ, ఐద్వా, జీఎంపీఎస్, సీఐటీయూ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు, స్లో బైక్ రేసింగ్ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అతిథిలుగా సీనియర్ సినీనటులు కోటేశ్వరావు హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ.. సంక్రాంతి పండుగ సందర్భంగా ముగ్గుల పోటీలు, స్లో బైక్ రేసింగ్‌లు నిర్వహించడం వల్ల పండుగ వాతావరణం నెలకొన్నదన్నారు. ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు కార్తీక్ మాట్లాడుతూ.. గత పదమూడేండ్లగా నిర్విఘ్నంగా ఈ కార్యక్రమం నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. గ్రామంలో నిర్వహించే కార్యక్రమానికి తను రావడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. గ్రామంలోని పిల్లలు, పెద్దలందరూ పాల్గొని సంక్రాంతి పండుగ విశిష్టతను తెలిపే విధంగా ముగ్గులు వేయడం బాగుందని పేర్కొన్నారు. స్లో బైక్ రేసింగ్ పోటీల్లో యువత పాల్గొనడం గొప్ప విషయమని ఈ కాలంలో చాలామంది స్పీడ్‌గా వెళ్లి ప్రమాదాల బారిన పడుతున్నారని గుర్తుచేశారు. స్పీడును వ్యతిరేకిస్తూ స్లోగా బైక్‌లు నడపాలి అనేటువంటి ఉద్దేశంతో ఈ కార్యక్రమం నిర్వహించడం గొప్ప విషయమన్నారు.

ముగ్గుల పోటీలో విజేతలు

ముగ్గుల పోటీల్లో సుక్క భాగ్య మొదటి స్థానంలో, ఎక్కాలదేవి కీర్తన రెండవ స్థానంలో నిలచారు. వారికి పట్టుచీర బహుమతిగా ఇచ్చారు. మూడూ, నాలుగు స్థానాల్లో నిలిచిన బంటు మౌనిక, మంచ మౌనికకు ఫ్యాన్సీ చీరలు అందజేశారు. ముగ్గుల పోటీలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి పార్టిసిపేషన్ బహుమతులు ఇచ్చారు.

స్లో బైక్ రెసింగ్‌లో విజేతలు

స్లో బైక్ రెసింగ్ పోటీలో మొదటి స్థానంలో నిలిచిన సాయి ప్రసాద్ రూ.3 వేలు, హెల్మెట్, రెండవ స్థానంలో నిలిచిన మల్లేష్ రూ.2 వేలు హెల్మెట్, మూడవ స్థానంలో నిలిచిన గున్నాల శ్రీకాంత్ రూ.1000,హెల్మెట్, నాలుగవ స్థానంలో నిలిచిన ఆనంద్ హెల్మెట్ బహుమతిగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏస్ఎఫ్ఐ జిల్లా మాజీ కార్యదర్శి నరేష్, సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఐలపురం రాజశేఖర్, జీఎంపీఎస్ జిల్లా కార్యదర్శి ఎక్కాలదేవి కొమురయ్య, మాజీ వైస్ ఎంపీపీ గోపని వెంకటేష్, ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షుడు రాహుల్ యాదవ్, మత్స్య కార్మిక సంఘం మండల నాయకులు యాదగిరి, మహిళా సంఘం నాయకులు రాజకుమారి, భాషమ్మ, బాలమణి, గ్రామస్తులు పాల్గొన్నారు.

తండ్రిని హతమార్చిన కొడుకు.. తల్లిపై దాడి



నవతెలంగాణ-శామీర్ పేట

కుటుంబ కలహాల కారణంగా కన్న కొడుకే తండ్రిని హత్య చేసి, తల్లిపై దాడి చేశాడు. ఈ ఘటన శామీర్ పేట పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. శామీర్ పేట పోలీస్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ శ్రీనాథ్ బుధవారం విలేకరుల సమావేశం నిర్వహించి వివరాలు వెల్లడించారు. శామీర్ పేటలోని పెద్దమ్మ కాలనిలో నివాసముంటున్న అలకుంట నరసింహ ట్రాక్టర్ డ్రైవర్‌గా పనిచేస్తూ జీవనం సాగిస్తున్నాడు. వివాహితుడు అయినప్పటికీ, భార్యతో తగాదాల కారణంగా విడిపోయి, తల్లిదండ్రులతో కలిసి అద్దె గదిలో నివసిస్తున్నాడు. నరసింహకు మద్యం అలవాటు పెరిగింది, దీని కారణంగా అతను తరచుగా తల్లిదండ్రులపై దాడి చేయడం ప్రారంభించాడు. అయితే మంగళవారం మధ్యాహ్నం 3 గంటల సమయంలో అతని తల్లి యాదమ్మ, చెల్లి రాదమ్మ మధ్య చీరపై వివాదమయ్యింది. ఈ వివాదంలో తల్లి అనుకోకుండా చేపల అక్వేరియంను తాకడంతో అది పడి పగిలిపోయింది. దీంతో మద్యం మత్తులో ఉన్న నరసింహ, తల్లిపై ఆగ్రహంతో ఆమెపై దాడి చేయడం ప్రారంభించాడు. రోకలి కర్రతో తన తల్లి పొట్ట కాళ్లపై బలంగా కొట్టాడు. ఆమె కింద పడిపోవడంతో, తండ్రి హన్మంతు (50) ఈ ఘటనను ఆపేందుకు రాగా హన్మంతుని తల, నుదుటిపై రోకలి కర్రతో కొట్టాడు. హన్మంతు పారిపోవడానికి ప్రయత్నించగా నరసింహ ఇటుకను తీసుకుని అతని తలపై కొట్టాడు. దింతో హన్మంతుకు తీవ్ర గాయాలై నోరు, చెవుల నుండి రక్తస్రావం కారింది. యాదమ్మ 108 అంబులెన్స్‌కు కాల్ చేసింది ఘటన స్థలానికి చేరుకున్న వైద్య సిబ్బంది హనుమంతును పరిశీలించి మరణించినట్టు ధృవీకరించారు. ఈ ఘటనపై యాదమ్మ పోలీసులకు పిర్యాదు చేసిందని ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు స్టేషన్ హౌస్ ఆఫీసర్ శ్రీనాథ్ తెలిపారు.

చెత్తను స్వచ్ఛ ఆటో వారికే ఇవ్వాలి

- కార్పొరేటర్ శ్రీదేవి యాదవ్
- కుషాయిగూడలో ప్రచార హోర్డింగ్ ఫ్లెక్సీలు ఏర్పాటు



నవతెలంగాణ-చర్లపల్లి

పరిసరాల పరిశుభ్రత మనందరి బాధ్యత అని కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ అన్నారు. బుధవారం చర్లపల్లి డివిజన్ పరిదిలోని కుషాయిగూడ డీమార్ట్ రోడ్ పోచమ్మ గుడి చౌరస్తా వద్ద ఇంటి యజమానులు, వ్యాపారస్తులు, చిరు వ్యాపారస్తులు చెత్తను ఎక్కడపడితే అక్కడ రోడ్ల పైన ఖాళీ స్థలాల్లో, ఓపెన్ ప్లాట్ల వద్ద, ట్రాన్స్‌ఫార్మర్ల వద్ద, నాళా ల్లో చెత్త వేయ కూడదని, ఇలా చేయడం వల్లన దోమలు ఈగలు అభివృద్ధి చెంది, ప్రాణాంతకమైన అంటువ్యాధులు ప్రబలే అవకాశంపైన కార్పొరేటర్ అవగాహన కల్పించారు. చెత్తను వారి వీధికి వచ్చే మున్సిపల్ స్వచ్ఛ వారికే అందజేయాలని, నెలవారి డబ్బులు చెల్లించాలని తెలియజేసే ప్రచార ఫ్లెక్సీలను ప్రధాన కుషాయిగూడ ప్రాంతంలో పెద్ద హోర్డింగ్‌ను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. ఆరోగ్యమే మహాభాగ్యం అని పరిసరాల పరిశుభ్రత మనందరి బాధ్యత అని, మన నగరాన్ని స్వచ్ఛ నగరంగా తీర్చిదించడానికి దేశంలోనే నెంబర్ వన్‌గా చేయడానికి ప్రజలందరూ సహకరించాలన్నారు. డివిజన్‌లో ఆర్ఆర్ఆర్ సెంటర్లు ఏర్పాటు చేయనున్నట్టు ఈ సెంటర్లో మన ఇంట్లో వాడుకున్న తర్వాత నిరుపయోగంగా ఉన్న వస్తువులు ఎలక్ట్రానిక్ వస్తువులు, ప్లాస్టిక్ వస్తువులు, బట్టలు, పుస్తకాలు, న్యూస్ పేపర్లు, పాత పుస్తకాలు లాంటివి ఏవైనా కూడా ఈ సెంటర్లో ఇవ్వడం, ఉపయోగం ఉన్నవారు తీసుకుని వాటిని మరల వినియోగించుకోనే విధంగా కొన్ని వస్తువులను రీసైకిల్ సెంటర్‌లకి పంపవచ్చని, తద్వారా మనకు డంపింగ్ సెంటర్‌కు పంపించే చెత్త క్వాంటిటీ తగ్గడం వలన, జీహెచ్ఎంసీకి ట్రాన్‌పోర్ట్ డబ్బులు ఆదాచేయొచ్చాన్నారు. కావున అందరూ సహకరించి త్రిబుల్ ఆర్ సెంటర్ లను వినియోగించుకోవాలని కార్పొరేటర్ శ్రీదేవి యాదవ్ ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో కాప్రా సర్కిల్ సానిటరీ సూపర్వైజర్ సుదర్శన్, ఎస్ఎఫ్ఏలు లక్ష్మి, వరలక్ష్మి పారిశుద్ధ్య సిబ్బంది పాల్గొన్నారు.


తాపీ మేస్త్రీ అదృశ్యం



నవతెలంగాణ-జవహర్‌నగర్

తాపీ మేస్త్రి అదృశ్యమైన సంఘటన జవహర్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఎస్‌హెచ్ఓ సైదయ్య తెలిపిన వివరాల ప్రకారం జవహర్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని జమ్మిగడ్డలో కోనాడ రామకృష్ణ భార్య పిల్లలతో కలిసి నివాసం ఉంటున్నాడు. రామకృష్ణ దగ్గర తన బంధువైన వన్నాల శివశంకర్ ఐదేండ్లుగా మేస్త్రీ పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. దసరా పండుగ సందర్భంగా గత అక్టోబర్‌లో తన కుటుంబంతో సహా తన స్వగ్రామమైన ఆంధ్రప్రదేశ్‌లోని పాలకొండకు వెళ్లి ఈనెల 10న ఒంటరిగా తిరిగి వచ్చి రెగ్యులర్‌గా పనికి వెళ్తాన్నాడు. శివశంకర్ సోమవారం రాత్రి 11 గంటలకు తాను సికింద్రాబాద్‌కు వెళ్తున్నాను అని చెప్పి బయటికి వెళ్లి ఇంతవరకు తిరిగి రాలేదు. దీంతో అతని గురించి చుట్టుపక్కల వెతికినా బంధువుల వద్ద వెతికినా ఆచూకీ లభించలేదు. ఈ మేరకు బంధువు కోనాడ రామకృష్ణ జవహర్ నగర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

సైన్స్ టాలెంట్ సెర్చ్ పరీక్షా ఫలితాలు విడుదల



నవతెలంగాణ-కాప్రా

డాక్టర్ ఏఎస్ రావు అవార్డ్స్ కౌన్సిల్ ఆధ్వర్యంలో రెండు తెలుగు రాష్ట్రాలలో 9, 10 తరగతి విద్యార్థులకు డిసెంబర్ 29న సైన్స్ టాలెంట్ సెర్చ్ పరీక్ష నిర్వహించారు. ఈ పరీక్ష ఫలితాలను సంస్థ కార్యాలయంలో కౌన్సిల్ కన్వీనర్ డాక్టర్ జీఎస్‌వీఆర్ కే చౌదరి, కార్యదర్శి కే రామరాజు, ఉపాధ్యక్షులు కే లక్ష్మణరాజు, సంయుక్త కార్యదర్శులు సి చంద్ర శేఖరం, వైవి సుబ్బారావు, ఇతర కార్యవర్గ సభ్యులు ఎంటీకే హరినాథ్‌లతో కలిసి విడుదల చేశారు. ఈ పరీక్షలకు రెండు తెలుగు రాష్ట్రాలకు చెందిన 214 విద్యార్థులు అర్హత సాధించారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన ప్రథమ ద్వితీయ తృతీయ ర్యాంకర్ల వివరాలను ఆయన వెల్లడించారు. తొమ్మిదవ తరగతిలో ప్రథమ ర్యాంకు సూర్యాపేటకు చెందిన కొమ్ము కార్తికేయ, ద్వితీయ ర్యాంకు సూర్యాపేటకు చెందిన వలువుల వైష్ణవి, తృతీయ ర్యాంక్ సూర్యాపేటకు చెందిన రామరాజు వెంకట్ సాయి ప్రణవ సాధించారు. పదవ తరగతిలో ప్రథమ ర్యాంకు రాజమండ్రికు చెందిన కశ్యప వంశీ ఇళ్ల, ద్వితీయ ర్యాంకు రాజమండ్రికు చెందిన పూజేంద్ర వడ్లమూడి, తృతీయ ర్యాంకు సూర్యాపేటకు చెందిన యాతం ప్రజ్ఞ రెడ్డి. ఇవి కాకుండా తొమ్మిదో తరగతిలో19 ర్యాంకర్లను, పదో తరగతిలో 18 ర్యాంకర్లను ప్రకటించారు. ఈ విద్యార్థులకు ఫిబ్రవరి 9న పురస్కారం అందజేయనున్నట్టు సంస్థ కార్యదర్శి కే.రామరాజు తెలిపారు. ప్రథమ బహుమతికి రూ.25 వేలు ద్వితీయ బహుమతికి రూ.15 వేలు, తృతీయ బహుమతికి రూ.10 వేలు అందజేయనున్నారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఫిబ్రవరి 9వ తేదీన నగదు పురస్కారం, సర్టిఫికెట్లు డాక్టర్ హోమీ జే బాబా కమ్యూనిటీ హాల్, డాక్టర్ ఎస్‌రావు నగర్‌లో అందజేస్తున్నారు.

డివిజన్ అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తున్నా..



- కార్పొరేటర్ శారదా మనోధర్ రెడ్డి

నవతెలంగాణ-జవహర్‌నగర్

డివిజన్ అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తున్నామని కార్పొరేటర్ శారదా మనోధర్ రెడ్డి అన్నారు. బుధవారం కాలనీవాసులు డ్రయినేజ్ సమస్యను కార్పొరేటర్ శారదా మనోధర్ రెడ్డి దృష్టికి తీసుకొచ్చారు. సమస్యపై ఆమె వెంటనే స్పందించి జెట్టింగ్ మిషన్ సహాయంతో మున్సిపల్ సిబ్బందితో డ్రయినేజ్ సమస్యను పరిష్కరించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లా డుతూ.. ప్రజల ప్రాథమిక అవసరాలకు పెద్ద పీఠ వేస్తున్నామని, కాలనీ లో అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని భవిష్యత్తులో మరిన్ని అభివృద్ధి పనులకు శ్రీకారం చుడుతామన్నారు. దింతో కాలనీవాసులు హర్షం వ్యక్తం చేశారు.



మకర సంక్రాంతి శుభ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని వారి స్వగృహంలో హైదరాబాద్ నగర మాజీ మేయర్ బొంతు రామ్మోహన్ బుధవారం కలిసి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.
నవతెలంగాణ-కాప్రా

గామీణ క్రీడా యువత జాతీయ స్థాయిలో ఎదగాలి



- సీఐ లిక్కి కృష్ణంరాజు

నవతెలంగాణ-యాచారం

గ్రామీణ క్రీడా యువత జాతీయస్థాయిలో ఎదిగి దేశానికి కీర్తి ప్రతిష్టలు తేవాలని హైదరాబాద్ గ్రీన్ ఫార్మా సిటీ పోలీస్ స్టేషన్ సీఐ లిక్కి కృష్ణంరాజు అన్నారు. బుధవారం యాచారం మండల పరిధిలోని మేడిపల్లి నక్కర్తలో సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని దాతల సాయంతో నిర్వహిస్తున్న ఎంఎన్ఎల్ పి సీజన్-4 క్రికెట్ టోర్నమెంట్ ముగిసింది. మేడిపల్లి నక్కర్త ప్రీమియం లీగ్‌లో గెలుపొందిన క్రీడాకారులను అభినందించారు. ఈ టోర్నమెంటులో దాత మాజీ సర్పంచ్ పాశ్చ భాష క్రికెట్ టీం గెలుపొందగా, మాజీ సర్పంచ్ ఎరుకలి బాలరాజ్ క్రికెట్ టీం రన్నరఫ్‌గా నిలిచింది. అనంతరం గెలుపొందిన టీంకు సీఐ బహుమతులను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడాకారులు గెలుపు, ఓటమిని సమానంగా స్వీకరించాలని కోరారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న యువత డ్రగ్స్, గంజాయి వంటి మత్తు పదార్థాలకు బానిస కావద్దని సూచించారు. క్రీడలతో మనసు దృఢత్వం పెరిగి గెలుపునకు నాందిగా నిలుస్తుందని తెలిపారు. ఊరు ఊరంతా గ్రామీణ క్రీడలను వీక్షించడం అభినందించాల్సిన విషయమని చెప్పారు. సన్మార్గంలో నడిచే యువతకు తన సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని హామీ ఇచ్చారు. క్రీడా ఉత్సవాలకు ఆర్థిక సాయం అందించిన దాతలను సీఐ అభినందించినట్టు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో క్రీడలకు సహకరించిన వారిలో మాజీ సర్పంచులు ఎరుకలి బాలరాజ్, పాశ్చ భాష, చిగురంతా శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ మోటే శ్రీశైలం, ఆడాల గణేష్, బుస్సు జంగారెడ్డి, జాల నాగరాజు, ముచ్చర్ల సురేష్ ఉన్నారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు కలకొండ బీరప్ప, ఆలంపల్లి నరసింనరహ, ముంత జంగయ్య, కనమోని గణేష్, కృష్ణ, టోర్నమెంట్ నిర్వాహకులు దెంది మధుకర్ రెడ్డి, వడ్డేమోని నరేష్ తోపాటు క్రీడాకారులు, యువత తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ బోడుప్పల్ కార్పొరేషన్ ఈస్ట్ జోన్ అధ్యక్షుడిగా ఏర్పుల మహేష్



నవతెలంగాణ-బోడుప్పల్

బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ ఈస్ట్ జోన్ బీజేపీ అధ్యక్షులుగా చెంగిచర్లకు చెందిన ఏర్పుల మహేశ్ నియమితులైయ్యారు. ఈ మేరకు పార్టీ జిల్లా ఆధీష్టానవర్గం నిర్ణయం తీసుకుంది. ఈ సందర్భంగా ఈస్ట్ జోవ్ అధ్యక్షులు ఏర్పుల మహేశ్ విలేకర్లతో మాట్లాడుతూ.. ఈస్ట్ జోన్ పరిధిలో బీజేపీని మరింత బలోపేతం చేసేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాను ఎప్పటికప్పుడు ప్రజలలోకి తీసు కెళ్లేందుకు తనవంతు బాధ్యతలను నిర్వర్తిస్తానన్నారు. ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు పార్టీ తరపున కార్యక్రమాలను నిర్వహిస్తానన్నారు. పార్టీని కింది స్థాయినుంచి బలోపేతం చేయడమే ధ్యేయంగా తనకిచ్చిన బాధ్యతలను నిర్వర్తిస్తానని వెల్లడించారు. తన వంతు పార్టీలోని సీనియర్ల సహకారంతో పార్టీ కార్యక్రమాలను ముందుకు తీసు కెళ్లడానికి అహర్నిశలు శ్రమిస్తానన్నారు. తనపై విశ్వాసముంచి బోడుప్పల్ ఈస్ట్ జోన్ అధ్యక్షులుగా నియమించడంతో సహకరించిన పార్టీ పెద్దలందరికి ఏర్పుల అతను కృతజ్ఞతలు తెలిపారు. ఈస్ట్ జోన్ అధ్యక్షులుగా నియమితులైన అతనికి పార్టీ శ్రేణులు పెద్దఎత్తున శుభాకాంక్షలు తెలిపారు.

బీజేపీ ఘట్ కేసర్ మున్సిపల్ అధ్యక్షులుగా మహిపాల్ రెడ్డి



నవతెలంగాణ-ఘట్కేసర్

బీజేపీ ఘట్ కేసర్ మున్సిపల్ అధ్యక్షులుగా కొమ్మిడి మహిపాల్ రెడ్డి ఎన్నిక అయ్యారు. ఘట్ కేసర్ మున్సిపాలిటీ చందుపట్ల గూడకు చెందిన మహిపాల్ రెడ్డి బీజేపీకి అందిస్తున్న సేవలను గుర్తించి పార్టీ అధిష్టానం ఆయనకు మున్సిపాలిటీ బాధ్యతలు అప్పగించింది. ఈమేరకు మేడ్చల్ జిల్లా పార్టీ ఎన్నికల రిటర్నింగ్ అధికారి వి.మురళీధర్ గౌడ్ ఆయన ఎన్నిక పత్రాన్ని జారీ చేశారు. 1994 నుంచి ఆర్ఎస్ఎస్ కార్యకర్తగా, ఏబీవీపీ నాయకునిగా పనిచేస్తూ వివిధ హోదాలలో, మండల, జిల్లా స్థాయిలలో పలు పదవులను చేపట్టి పార్టీ అభివృద్ధికి కృషి చేశారు. ఇప్పటి వరకు ఆయర కేంద్ర ప్రభుత్వ సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిలిమ్ సర్టిఫికేషన్ (సీబీఎఫ్‌సీ) సభ్యులుగా పనిచేశారు. గతంలో ఆయన ఉమ్మడి ఘట్ కేసర్ మండల బీజేవైఎం ఉపాధ్యక్షులుగా, అధ్యక్షులుగా, రంగారెడ్డి జిల్లా బీజేవైఎం ప్రధాన కార్యదర్శిగా, మండల బీజేపీ ప్రధాన కార్యదర్శిగా, కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శిగా పార్టీకి సేవలందిస్తూ వస్తున్నారు. 2008 నుంచి 2013 ఎన్ఎఫ్‌సీ నగర్ ఉపసర్పంచిగా ప్రజలకు సేవలందించారు. పార్టీ రాష్ట్ర, జిల్లా అధిష్టానాలు చర్చించి మహిపాల్ రెడ్డిని మున్సిపల్ అధ్యక్షులుగా నియమించారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
కూకట్‌పల్లి - కుత్బుల్లాపూర్
గురువారం | జనవరి 16, 2025 | www.navatelangana.com

బాలానగర్‌లో బాలిక అదృశ్యం

నవతెలంగాణ - బాలానగర్

అనుమానస్పద స్థితిలో ఓ బాలిక అదృశ్యమైన ఘటన బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. బాలానగర్ సీఐ నరసింహారాజు తెలిపిన వివరాల ప్రకారం.. ఫతేనగర్ డివిజన్ పరిధిలోని గౌతమ్ నగర్ కు చెందిన కొడవత్ లక్ష్మణ్ 15 ఏండ్ల చిన్న కుమార్తె 9వ తరగతి విద్యార్థిని. గత కొంత కాలంగా బ్యూటీషన్ ట్రైనింగ్ చేస్తున్నది. ఈ నేపథ్యంలో ఈ నెల 14న ఉదయం బాలిక కుటుంబ సభ్యులతో కాలకత్యాల కోసమని చెప్పి వెళ్లి ఎంతకీ తిరిగి రాలేదు. దీంతో కంగారు పడ్డ కుటుంబ సభ్యులు ఆమె ఆచూకీ కోసం పరిసర ప్రాంతాలలో వెతికినప్పటికీ దొరకలేదు. దాంతో కుటుంబ సభ్యులు బాలానగర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. గతంలో కూడా సతీష్ అనే వ్యక్తితో ఆమె వెళ్లినట్టు సమాచారం. కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసును నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలను శ్రీనివాస్ రెడ్డిని నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని వారి నివాసంలో బుధవారం సంక్రాంతి పండుగ సందర్భంగా ప్రజలు మర్యాదపూర్వకంగా కలిసి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మౌలేశ్వర రావు,ప్రేమ్ కుమార్, ఇస్మాయిల్, బి శ్రీనివాస్, నరసింహ యాదవ్, ఎం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. నవతెలంగాణ-దుండిగల్

మురుగు నీరు, గుంతలతో
మల్లంపేట్ రోడ్డు అధ్వానం





- నిత్యం ప్రమాదాల బారినపడుతున్న వాహనాదారులు.
- పట్టించుకోని దుండిగల్ పాలకవర్గం

నవతెలంగాణ-దుండిగల్

దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోని మల్లంపేట్ వార్డ్ ఆఫీసు రోడ్డు మొదలుకొని మల్లంపేట్ బస్టాండ్ ప్రధాన రోడ్డు మురుగు నీరుతో, అనేక గుంతలు ఏర్పడ్డాయి. దాంతో నిత్యం వాహనదారులు, ఆ రహదారిలో నడిచే ప్రజలు ప్రమాదాలకు గురవుతున్నారు. అయితే పాలక వర్గం, మున్సిపల్ కమిషనర్ మాత్రం నెలలు కావస్తున్నా పట్టించుకోవడంలేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. బాచుపల్లి నుంచి మల్లంపేట రత్నదీప్ వరకు రోడ్డు వెడల్పుతో బీటీ రోడ్డు వేసిన అధికారులు ఆ పైన వార్డు ఆఫీస్ రోడ్డు పట్టించుకోవడంలేదని, ఈ రోడ్డు విషయంపై గతంలో ధర్నా చేపట్టినట్టు స్థానిక ప్రజలు తెలిపారు.

ఔటర్ రింగ్ రోడ్డు దారి వెంట కొత్త కాలనీలో బస్తీలు ఏర్పడడంతో వార్డు ఆఫీస్ రోడ్డు నిత్యం రద్దీగా ఉంటోంది. ఇరుకు రోడ్లకు తోడు ప్రధానంగా డ్రయినేజీ వ్యవస్థ అధ్వాన స్థితిలో ఉండడం, రోడ్డు మొత్తంగా గుంతలమయంతో అనేక మంది ప్రమాదాలకు గురయ్యా రని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పట్టించుకోవాల్సిన పాలకవర్గం కౌన్సిలర్ల పదవీకాలం ముగుస్తుండడంతో పట్టించు కోవడంలేదని, కమిషనర్‌కు ఈ రోడ్డు దుస్థితి తెలిసి కూడా తాత్కాలిక మరమ్మ తులు గురించి సైతం పట్టించుకో లేకపోవడం లేదని వారు మండిపడుతున్నారు. స్థానిక ప్రజా ప్రతినిధులైనా వచ్చి ప్రజలు పడుతున్న సమస్యలు గుర్తించి, ఈ రోడ్డు జాప్యం గురించి విచారణ చేపట్టి పరిష్కారానికి కృషి చేయాలని, ఈ సమస్యకు శాశ్వత పరిష్కారానికి చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు. ఇప్పటికే అనేకమంది ప్రజాప్రతినిధులకు, రాజకీయ నాయకులకు అధికారులకు, రోడ్డు సమస్యలపై స్థానిక నాయకుడు ఎంబరి ఆంజనేయులు నేతత్వంలో వినతి పత్రాల అందజేశారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, ఆర్ అండ్ బీ అధికారులు కలిసి దృష్టి సారించి సమస్య పరిష్కరించాలని మల్లంపేట్ ప్రజలు కోరుతున్నారు.

రోడ్ల ఇరుకు గురించి ఆర్ అండ్ బీ చూసుకోవాలి



మల్లంపేట ప్రధాన రోడ్డు సమస్య మున్సిపాలిటీ పరిధిలోకి రాదు. రోడ్డు రహదారుల శాఖ పరిధిలోకి వస్తుంది. రోడ్డు సమస్య వాళ్లే పరిష్కరించాలి. కేవలం డ్రయినేజీ వ్యవస్థ మున్సిపాలిటీ పరిధిలోకి వస్తుంది. గతంలో డ్రయినేజీ పైప్ లైన్ నుంచి మురుగు నీరు వస్తే పరిష్కరించాం.. ఇటీవల సమస్య ఏర్పడింది.. చర్యలు తీసుకోనున్నాము. ముందుగా రోడ్ల ఇరుకు గురించి ఆర్ అండ్ బీ చూసుకోవాలి .. ఆ తర్వాత డ్రయినేజీ గురించి చర్యలు తీసుకుంటాం.

- దుండిగల్ మున్సిపల్ కమిషనర్ కల్వకుంట్ల సత్యనారాయణను

మహిళా ఆత్మహత్యాయత్నం..
అడ్డుకుని కాపాడిన పోలీసులు..



నవతెలంగాణ - బాలానగర్

ఓ మహిళ ఆత్మహత్యాయత్నానికి పాల్పడగా సమాచారం అందుకున్న పోలీసులు అడ్డుకుని ఆమెను కాపాడారు. ఈ ఘటన బాలానగర్ పోలీస్ స్టేషన్ పరధిలో చోటుచేసుకుంది. బాలానగర్ సీఐ నరసింహారాజు తెలిపిన వివరాల ప్రకారం రాజు కాలనీకి చెందిన మంగమ్మ కుటుంబ కలహాలతో మనస్తాపం చెందింది. మంగళవారం ఆమె బాలానగర్‌లోని ఫిరోజ్ గూడ ఎంఎంటీఎస్ రైల్వేస్టేషన్‌కు వచ్చి రైలు పట్టాలపై ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించింది. అక్కడే విధులు నిర్వహిస్తున్న రైల్వే కార్మికుడు బాలానగర్ పోలీసులకు సమాచారం అందించాడు. స్పందించిన పోలీస్ కానిస్టేబుళ్లు రవీందర్, సుధాకర్ రెడ్డి అక్కడకు చేరుకుని సమయస్ఫూర్తితో వ్యవహరించి మహిళకు కౌన్సిలింగ్ ఇచ్చారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పిలిపించి వారికి అప్పగించారు. తక్షణమే పెట్రోలింగ్ మొబైల్ సిబ్బంది స్పందించి మహిళ ప్రాణాలను కాపాడటం పట్ల వారిని బాలానగర్ సీఐ నర్సింహా రాజు అభినందించారు.

ఘనంగా కరుణాకర్ రాజు జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట.

భట్రాజు సంఘం మేడ్చల్ జిల్లా అధ్యక్షులు,ప్రముఖ సంఘ సేవకులు,ఉమాదేవినగర్ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి కూరపాటి కరుణాకర్ రాజు జన్మదిన వేడుకలు బుధవారం ఉమాదేవినగర్‌లోని ఆయన నివాసంలో కుటుంబసభ్యులు, స్థానిక సంక్షేమ సంఘం సభ్యులు, భట్రాజు సంఘం సభ్యులు,మిత్రులు,శ్రేయోభిలాషుల మధ్య ఘనంగా జరిగాయి.హాజరైన పలువురు కేకును కట్ చేయిస్తూ శాలువాతో సన్మానిస్తూ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన జన్మ దిన వేడుకలు ఇంతటి పండుగ వాతావరణంలో జరుపుకో వడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. సామాజిక సేవ కార్యక్రమాల్లో నిరంతరం తన వంతు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో సతీమణి కూరపాటి శైలజారాణి, సోదరులు కూరపాటి శ్రీరామరాజు,సరస్వతి నరేందర్ రాజు,కమిటీ సభ్యులు కాముని శ్రీనివాస్, షేర్విరాల కృష్ణమూర్తి గుప్తా, పి.సమ్మయ్య యాదవ్,దండు భీమయ్య ముదిరాజ్, మహంకాళి అశోక్ చారి, మారబోయిన రమేష్ యాదవ్, నవీన్ ముదిరాజ్, మనుమళ్లు అనిరుద్,అనురాగ్ లు తదిత రులు పాల్గొని ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.



రెండు నెమళ్ళు మృత్యువాత

నవతెలంగాణ-శంషాబాద్

రైతుల పొలం వద్ద ఎలుకల మందు తిన్న 2 నెమళ్లు మృత్యువాత పడగా మరొకటి ప్రాణాపాయ స్థితిలో కొట్టుమిట్టాడుతు న్నది. ఈ ఘటన శంషాబాద్ మండల పరిధిలోని నర్కుడ గ్రామంలో బుధవారం జరిగింది. స్థానిక రైతులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామ రెవెన్యూ పరిధిలో ఉన్న ఒక వ్యవసాయ పొలం వద్ద రైతు పంట వేశాడు. పంటను ఎలుకలు నాశనం చేస్తున్నాయని వాటిని చంపడం కోసం వరాల (గట్లు) మీద ఎలుకల మందు పెట్టాడు. అయితే ఆ చుట్టుపక్కలో ఉన్న నెమళ్లు ఆ మందు తిన్నాయి. ఇందులో రెండు నెమ ళ్లు మందు కారణంగా అక్కడికక్కడే మృత్యువాత పడ్డాయి . మరొకటి ప్రాణా పాయ స్థితిలో ఉండడంతో చలించిన స్థానిక రైతులు ఫారెస్ట్ అధికారులకు సమాచారం అందించారు. వెంటనే అక్కడికి చేరుకున్న ఫారెస్ట్ అధికారులు నెమళ్ల మృత్యు వాత గురించి అక్కడి రైతులను అడిగి తెలుసుకున్నారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న నెమలిని అధికారులు తీసుకెళ్లారు. ఈ సందర్భంగా స్థానిక రైతు పాశం శ్రీనివాస్ మాట్లాడుతూ ఇక్కడ జరిగిన ఘటనపై ఫారెస్ట్ అధికారులకు సమాచారం ఇచ్చామన్నా రు. ప్రాణపాయ స్థితిలో ఉన్న నెమలికి మెరుగైన వైద్యం అందించి కాపాడుతామని చెప్పినట్టు తెలిపారు.



సంక్రాంతి పండుగ సందర్భంగా కాంగ్రెస్ కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి కోలన్ హన్మంత్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన 130 డివిజన్ సుభాష్ నగర్ మాజీ కౌన్సిలర్ రంగారావు, సీనియర్ కాంగ్రెస్ యువనాయకులు మహేందర్ రెడ్డి , రాజారెడ్డి.
నవతెలంగాణ - కుత్బుల్లాపూర్

సీఐటీయూ , డీవైఎఫ్ఐ. మహిళా సంఘం ఆధ్వర్యంలో
సంక్రాంతి ముగ్గుల పోటీలు



నవతెలంగాణ - కుత్బుల్లాపూర్

సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని సీఐటీయూ , డీవైఎఫ్ఐ మహిళా సంఘం ఆధ్వర్యంలో కుత్బుల్లాపూర్ మండల్ సుభాష్ నగర్ డివిజన్‌లో ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఎక్కువ మంది మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేశారు. ముఖ్యఅతిథిగా మేడ్చల్ జిల్లా మాజీ ఉపాధ్యక్షులు పసుల అంజయ్య హాజరై గెలుపొందిన మహిళలకు ప్రథమ, ద్వతీయ , తతీయబహుమతులు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని సీఐటీయూ, డీవైఎఫ్ఐ మహిళా సంఘం ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. దేశంలో మహిళల హక్కులను ప్రభుత్వాలు కాలరాస్తున్నాయన్నారు. అందరం ఐక్యంగా ఉండి హక్కులను కాపాడుకోవాలని సూచించారు. దేశంలో బాలికలపై లైంగికదాడులు, హత్యలు విపరీతంగా పెరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. యువత ఉద్యోగాలు లేకపోవడంతో చెడు మార్గంలో ప్రయాణిస్తూ నేరాలకు పాల్పడి వారి భవిష్యత్తు నాశనం చేసుకుంటున్నారన్నారు. కాబట్టి కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చాలన్నారు. కేంద్ర ప్రభుత్వం సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం కార్మికుల చట్టాలను నాలుగు కోడ్ కింద తిసుకొచ్చి 12 గంటల డ్యూటీ పెట్టడం జరిగిందని.. కనీస వేతనం అమలు చేయడం లేదని.. కావున కార్మికులందరూ ఏకమైన హక్కులను కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. అఖిలభారత మహిళా సంఘాలు ఐక్యమత్యంగా ఉండి వారి హక్కులను వారే కాపాడుకోవాలని, వారి సమస్యలను వారే పరిష్కరించుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ఐ కుత్బుల్లాపూర్ మండల అధ్యక్షులు ఏ నాగరాజు ,కుత్బుల్లాపూర్ మహిళా సంఘం అధ్యక్షురాలు ఆర్ స్వాతి, డీవైఎఫ్ఐ మండల కార్యదర్శి ఎండీ పాషా, డీవైఎఫ్ఐ ఆఫీస్ బ్యానర్స్ కమిటీ సుభాష్ నగర్ డివిజన్ కమిటీ సభ్యులు రవి తదితరులు పాల్గొన్నారు.

క్రమశిక్షణ, అంకితభావం, దీక్షతో నటునిగా రాణించవచ్చు



- ప్రముఖ దర్శకుడు రేలంగి నరసింహారావు

నవతెలంగాణ-కల్చరల్

క్రమ శిక్షణ అంకిత భావం దీక్షతో నటునిగా నే కాక ఏ రంగం లో నైనా రాణించ వచ్చని ప్రముఖ దర్శకుడు రేలంగి నరసింహారావు అన్నారు. అట్టి వ్యక్తిత్వంతో ఉన్నత స్థాయి గతం లో శోభన్‌బాబు అందుకున్నారని ఆయన మార్గం. లో కౌశిక్ ఎదుగుతున్నారని చెప్పారు. శ్రీ త్యాగరాయ గానసభ ప్రధాన వేదిక పై వంశీ ఇంటర్నేషనల్ (ఇండియా) నిర్వహణలో అలనాటి ప్రముఖ నటుడు శోభన్ బాబు 89 వ జయంతి సందర్భంలో బుల్లి తెర ప్రముఖ నటుడు కౌశిక్‌కు శోభన్ బాబు స్మారక పురస్కారం ప్రదానం చేశారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న రేలంగి నరసింహారావు శోభన్ బాబు వంశీ గ్లోబల్ అవార్డ్ పురస్కారం బహుకరించి మాట్లాడారు. బుల్లి తెర మెగా స్టార్ కౌశిక్ తాను తీసిన సినిమాలలో నటించారని గుర్తుచేశారు. తండ్రి నటుడు శంకర్, సోదరుడు నటుడు బాలాదిత్య ఇతర కుటుంబ సభ్యులు కౌశిక్ సన్మాన కార్యక్రమంలో పాల్గొనటం సమిష్టి కుటుంబ సౌందర్యానికి ప్రతీక అన్నారు. శోభన్ బాబు మరణించి 15 ఏండ్లు దాటినా ఇంకా ఆయనకు ఎంతో మంది అభిమానులు ఉన్నారని, రెండు తెలుగు రాష్ట్రాలలో ఆయన జయంతి నీ ఘనంగా జరుపుకోవడం విశేషం అన్నారు. అధ్యక్షత వహించిన వంశీ రామరాజు మాట్లాడుతూ వంశీ సంస్థను శోభన్ బాబు 50 ఏండ్ల పూర్వం ప్రారంభించారని గుర్తు చేసుకున్నారు. పురస్కార గ్రహీత కౌశిక్ మాట్లాడుతూ రెండు సార్లు రాష్ట్ర ప్రభుత్వం నుంచి నంది అవార్డు అందుకున్న తనకు శోభన్ బాబు వంశీ అవార్డు ను అందుకున్నందుకు ఆనందం గా ఉందన్నారు. నటులు శంకర్, బాలా దిత్య తదితరులు పాల్గొన్నారు తొలుత వై ఎస్ రామ కృష్ణ అమెరికా నివాసి వెంకట్ , వీణ , లలిత,అఖిల, అనిత స్వర కల్యాణి, తదితరులతో కలిసి పాడిన పాటలు ఆకట్టుకున్నాయి సుధా మయి వ్యాఖ్యానం చేయగా సుంకర పల్లి శైలజ కార్యక్రమ నిర్వహణ చేశారు.



తెలంగాణ ప్రభుత్వం సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో మూడు రోజుల(13-15వ తేదీల్లో) పాటు అంతర్జాతీయ కైట్ అండ్ స్వీట్స్ ఫెస్టివల్ నిర్వహించిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగా బుధవారం ఎల్అండ్‌టీ మెట్రో అధ్వర్యంలో ఇట్స్ మీ టైమ్ ఆన్ మై మెట్రో థీమ్డ్ పేరుతో ఏర్పాటు చేసిన మెట్రో ఆకారపు గాలిపటాన్ని ఆ సంస్థ సీఎండీ కేవీబీ రెడ్డి, సీవోవో సుధీర్ చిప్లుంకర్, ఇతర సీనియర్ అధికారులతో కలిసి ఆయన ఎగురవేశారు. నవతెలంగాణ-సిటీబ్యూరో

18న నటుడు నరేష్‌కు
సీల్ వెల్ శోభన్ బాబు సిల్వర్ క్రౌన్ సత్కారం

నవతెలంగాణ-కల్చరల్

ఈ నెల 18 న రవీంద్ర భారతి ప్రధాన వేదిక పై సీల్ వెల్ కార్పొరేషన్ తెలంగాణ శోభన్ బాబు సేవా సమితి శ్రుతి లయ ఆర్ట్స్ నిర్వహణ లో భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యం తో అలనాటి విఖ్యాత నటుడు శోభన్ బాబు జయంతి పురస్కరించుకొని ప్రముఖ నటుడు నరేష్‌కు రజిత కిరీట ధారణ తో సత్కారం నిర్వహిస్తున్నట్టు సంస్థల అధినేత లు బండారు సుబ్బారావు టి రామ కృష్ణ, భీం రెడ్డిలు ఒక ప్రకటనలో తెలిపారు. ముఖ్య అతిథిగా పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు పాల్గొంటారని, అతిథులు గా నటీనటులు జయ సుధ, పవిత్ర, అలీ, శివ బాలాజీ లతో పాటు శోభన్ బాబు సేవా సమితి సభ్యులు పద్మా రావు, లాల్ బహదూర్ శాస్త్రి, సాయి కామరాజ్ కళాభిమానులు జితేందర్ రావు, గణేష్, శ్రీనివాస్ రావు తదితరులు హాజరు కానున్నారన్నారు. ఈ సందర్భం గా రాజువయ్య మహా రాజు వయ్యా శీర్షికన ప్రముఖ గాయకులు చంద్ర తేజ ఆమని రాజన్ సుభాష్. రాగ రేఖ అనంది శ్రీ లక్ష్మి పలు పాటలు శోభన్ బాబు నటించిన సినిమాలలోనివి గానం చేస్తారని చెప్పారు.



రాష్ట్ర ప్రింట్ మీడియా డిస్ట్రిబ్యూషన్స్ అసోసియేషన్ 2వ మహాసభ హైదరాబాద్‌లోని మౌలాలి హౌసింగ్ బోర్డ్ లోని కలర్ ఫంక్షన్ హాల్ లో విజయవంతంగా నిర్వహించారు. మీడియా అకాడమీ చైర్మెన్ శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు వనమల సత్యం, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కూడలి రాంప్రసాద్ రావు, రాష్ట్ర కోశాధికారి ఉప్పు రాజేందర్, కర్ణాటక రాష్ట్రం నుంచి ప్రశాంత్, బూపేష్ కరీంనగర్ అధ్యక్షులు పెద్ది లక్ష్మీనారాయణ సెక్రటరీ పచ్చునూరి రాజేందర్ క్యాషియర్ సాయికృష్ణ ఈసీఐఎల్ నుంచి వెంకట్రమణ, శ్రీను, దశరథ్, వీఆర్ఎస్‌డీఎస్సీ గంగాధర్ 33 జిల్లాల అధ్యక్షులు ప్రధాన కార్యదర్శిలు గ్రేటర్ హైదరాబాద్ సిటీ అధ్యక్షులు పేపర్ బాయ్స్ న్యూస్ పేపర్ వండర్స్ డిస్టిబూటర్స్ అధిక మొత్తం 800 మంది పాల్గొన్నారు
నవతెలంగాణ-సిటీబ్యూరో

ఊరూరా సంక్రాంతి సంబురాలు
ముగ్గుల హరివిల్లులు, క్రీడ పోటీలు



నవతెలంగాణ-సిటీబ్యూరో

సంక్రాంతి సంబురాలు గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. ముగ్గుల పోటీలు, క్రీడా పోటీలతో గ్రామీణ ప్రాంతాలు శోభయమానంగా మారాయి. ఎస్ఎఫ్ఐ డివైఎఫ్ఐ ఐద్వా ఆధ్వర్యంలో పలు గ్రామాల్లో నిర్వహించిన ముగ్గుల పోటీల్లో క్రికెట్, కబడ్డీ, వాలీబాల్ పోటీల్లో యువత ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ పోటీల నిర్వహణలో డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి వెంకటేష్, రాష్ట్ర కార్యదర్శి మల్లు లక్ష్మి పాల్గొని క్రీడలను ప్రారంభించారు. పలు గ్రామాల్లో బహువ ఎతులు ప్రధానం చేశారు. ఇబ్రహీంపట్నం మండలంలోని కప్పపహాడ్, తులేకలాన్, పోల్కంపల్లి, ఎలిమినేడు గ్రామాల్లో ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ, ఐద్వా ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగ రోజు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ముగ్గుల పోటీ విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమానికి అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం రాష్ట్ర కార్యదర్శి మల్లు లక్ష్మి, కప్పాడు మాజీ సర్పంచ్ సామల హంసమ్మ, మంగమ్మ, మహిళా సంఘం మండల కార్యదర్శి ఇందిరా, సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు, ఎంపీటీసీ మాజీ జంగయ్య, మండల కార్యదర్శి బుగ్గరాములు, సీనియర్ నాయకులు ఆశీర్వాదం, గ్రామ కార్యదర్శి ప్రభుదాస్, శాఖ కార్యదర్శి రాజశేఖర్, బిక్షపతి, దాసు, రవి, దేశపాక జంగయ్య తదితరులు పాల్గొన్నారు.



ఎస్పీ నగర్ కాలనీ అధ్యక్షుడిగా గీడిగంటి కార్తీక్ గెలుపు

- సన్మానించిన కార్పొరేటర్

నవతెలంగాణ - బాలానగర్

మూసాపేట సర్కిల్ ఫతే నగర్ డివిజన్ పరిధిలోని భరత్ నగర్ కాలనీ ఎస్పీ నగర్ సంక్షేమ సంఘం ఎన్నికలు సంక్రాంతి పర్వదినాన నిర్వహించారు. ఈ నేపథ్యంలో అధ్యక్ష పదవికి గీడి కంటి కార్తీక్, హరినాథ్ బాబ్జిలు పోటీ చేయగా ఎన్నికలు పోటా పోటీగా జరిగియి. ఎన్నికల్లో మొత్తం 136 ఓట్లు పోలవగా అందులు గీడిగంటి కార్తీక్‌కు 75 ఓట్లు పోలవగా సమీప ప్రత్యర్థి హరినాథ్ బాబ్జీకి 59 ఓట్లు పోల్ అయ్యాయి. దాంతో 16 ఓట్ల మెజారిటితో గీడిగంటి కార్తీక్ గెలుపొందారు. అందుకు గాను గీడిగంటి కార్తీక్ వెల్ఫేర్ అసోసియేషన్ మాజీ అధ్యక్షురాలు జ్యోతి గౌడ్‌తో కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్‌ను వారి కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మర్యాద పూర్వకంగా శాలువాతో సన్మానించి ఎస్పీ నగర్ కాలనీ అభివద్ధికి తన వంతు సహకారం అందించి సంక్షేమ సభ్యులకు అందుబాటులో ఉంటూ అన్ని విధాలుగా సహకరిస్తామని తెలిపారు.



కార్పొరేటర్ నివాసంలో ఘనంగా సంక్రాంతి వేడుకలు

నవతెలంగాణ - కూకట్ పల్లి

సంక్రాంతి పండుగ సందర్భంగా వివేకానందనగర్ డివిజన్ కార్పొరేటర్ మాధవరం రోజాదేవి రంగారావు, తన స్వగృహంలో పాలు పొంగించి సంక్రాంతి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు.

ఉప్పల నివాసంలో సంక్రాంతి సంబరాలు



నవతెలంగాణ- నాగోల్

నాగోల్‌లోని టీపీసీసీ ప్రచార కమిటీ రాష్ట్ర కో కన్వీనర్, అంతర్జాతీయ ఆర్య వైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్త నివాసంలో సంక్రాంతి సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సంక్రాంతి పండుగ అందరీ జీవితాలలో సరికొత్త కాంతి నింపాలని, అన్ని వర్గాల ప్రజలు పాడి పంటలతో, సుఖ సంతోషాలతో జీవించాలని అన్నారు.

స్టూడెంట్ ఫెడరేషన్ ఎల్బీనగర్ నియోజకవర్గం వైస్ ప్రెసిడెంట్‌గా అర్జిత్ కుమార్

నవతెలంగాణ-హయత్‌నగర్



తెలంగాణ బహుజన స్టూడెంట్ ఫెడరేషన్ ఎల్బీనగర్ నియోజకవర్గం వైస్ ప్రెసిడెంట్‌గా అర్జిత్ కుమార్ నియమితులయ్యారు. ఈ మేరకు తెలంగాణ బహుజన స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు గంట శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయాలని సూచించారు. నూతనంగా ఎన్నికైన అర్జిత్ కుమార్ మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలో ఉన్న ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థల్లో చదువుకుంటున్న విద్యార్థుల సమస్యలు తెలుసుకుని, వాటిని పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.

ఐద్వా, కేవీపీఎస్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు



నవతెలంగాణ - హస్తినాపురం

హస్తినాపురం డివిజన్ పరిధిలోని నందనవనంలో అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలను ఘనంగా నిర్వహించారు. ఐద్వా ఎల్బీనగర్ సర్కిల్ కార్యదర్శి ఎండి కమర్ అధ్యక్షతన నిర్వహించిన ముగ్గుల పోటీలలో స్థానిక మహిళలు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఐద్వా రంగారెడ్డి జిల్లా కమిటీ సభ్యులు సంధ్య మహిళలను ఉద్దేశించి ప్రసంగించిన అనంతరం విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) పార్టీ ఎల్బీనగర్ సర్కిల్ కార్యదర్శి ఆలేటి ఎల్లయ్య, నందనవనం శాఖ కార్యదర్శి మంతని యాదయ్య, ఎల్బీనగర్ సర్కిల్ సీఐటీయూ నాయకులు పి.రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ- నాగోల్

కుల వివక్షత పోరాట సమితి (కేవీపీఎస్) మహిళా సంఘం ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లా సరూర్‌నగర్ మున్సిపల్ కాలనీ చైతన్యపురి డివిజన్‌లో, కొత్తపేట డివిజన్‌లోని భరత్ నగర్‌లో సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కుల వివక్షత పోరాట సమితి



రాష్ట్ర కమిటీ సభ్యులు గంధం మనోహర్, మహిళా సంఘం నాయకురాలు పద్మ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. తర్వాత ముగ్గుల పోటీలలో ప్రతిభను కనబరిచిన మహిళలకు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ముగ్గుల పోటీలు మహిళల్లో ఉన్న ప్రతిభను వెలికి తీయడానికి ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. ఈ ముగ్గుల పోటీలు తెలుగువారి సాంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబిస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ సర్కిల్ కార్యదర్శి ఎం. కృష్ణ, కార్యదర్శి సిహెచ్ వెంకన్న, సీఐటీయూ నాయకులు మల్లెపాక. వీరయ్య, కే రాములు, మహిళా నాయకురాళ్లు యాదమ్మ, స్వాతి, మాధవి, పారిశుధ్య మహిళా కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



పండగయినా.. విధుల్లో నిమగ్నం

ప్రత్యేకంగా అభినందించిన ఎండీ అశోక్ రెడ్డి, ఈడీ మయాంక్ మిట్టల్




నవతెలంగాణ-సిటీబ్యూరో

పండగ సమయాల్లోనూ జలమండలి ఉద్యోగులు విధులు నిర్వర్తించారు. సంక్రాంతి సమయంలో అందరూ సంతోషంలో మునిగిపోతే వీరు మాత్రం పనిలో నిమగ్నమయ్యారు. నగరంలోని రోడ్లు ఖాళీగా ఉండటంతో వాటిపై ఉన్న సమస్యలను పరిష్కరించడానికి ఇదే మంచి సరైన సమయమని భావించి మరమ్మతులు చేపట్టారు. సాధారణ సమయంలో పనులు నిర్వహిస్తే ప్రజలకు ఇబ్బంది కలిగే అవకాశముండడంతో నగరంలో తలెత్తిన పలు సమస్యలను పరిష్కరించారు. కేపీహెచ్బీ, అమీర్‌పేట్, పంజాగుట్ట, మూసాపేట్, బంజారా హిల్స్, జగద్గిరిగుట్ట, ప్రగతినగర్ తదితర ప్రాంతాల్లో రోడ్లపై ఏర్పడ్డ లీకేజీలు, సీవరేజ్, ఇతర సమస్యలను పరిష్కరించడానికి రాత్రి పగలు తేడా లేకుండా పని చేశారు. అవసరమైన చోట్ల పోలీసు, ట్రాఫిక్, జీహెచ్ఎంసీ, ట్రాన్స్‌కో, టీజీఎస్పీడీసీఎల్ శాఖల అధికారులతో సమన్వయం చేసుకున్నారు. విషయం తెలుసుకున్న ఎండీ అశోక్ రెడ్డి, ఈడీ మయాంక్ మిట్టల్ అధికారులను, సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు.



చేపట్టిన పనులు:

- మూసాపేట్‌లో రెండు రోజుల పాటు రాత్రి సమయాల్లోనూ రోడ్ క్రాసింగ్ పనులు చేశారు.
- కేపీహెచ్బీ పరిధిలోని ఫోరమ్ మాల్ సర్కిల్ దగ్గర సీవరేజ్ పైపులైన్ నిర్మాణ పనులు చేపట్టారు.
- మూసాపేట్‌లోని ఆంజనేయనగర్‌లో సీవరేజ్ పైపులైన నిర్మాణ పనులు చేశారు.
- బంజారాహిల్స్ రోడ్ నంబర్.10 లో ఏర్పడ్డ లీకేజీని అరికట్టారు.
- జగద్గిరిగుట్టలోని ఇందిరాగాంధీ విగ్రహం వద్ద ఏర్పడ్డ లీకేజీని అరికట్టారు.
- ప్రగతి నగర్‌లో నీటి సరఫరా పెంచడానికి గ్యాప్ క్లోజర్ పనులు నిర్వహించారు.
- పంజాగుట్ట క్రాస్ రోడ్స్‌లో సీవరేజ్ పైపులైన్ డ్యామేజ్ కావడంతో దానికి మరమ్మతులు నిర్వహించారు. ఈ పనులన్నింటిని సంబంధిత సర్కిళ్ల జీఎంలు, సెక్షన్ల మేనేజర్లు పరిశీలించారు.



మాయావతి 69వ జన్మదిన వేడుకలు



నవతెలంగాణ - బంజారాహిల్స్

బహుజన్ సమాజ్ పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యాలయంలో బహుజన సమాజ్ వాదీ పార్టీ జాతీయ అధ్యక్షురాలు మాయావతి 69వ జన్మదిన వేడుకలను విద్యార్థులతో కలిసి సికింద్రాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర సామన్వయకర్త బి.ఈశ్వర్, విశిష్ట అతిథిగా ఉపాధ్యక్షులు శ్రీరామ కృష్ణ హాజరయ్యారు. వారి వెంట జిల్లా ఇంచార్జ్ దోరపల్లి రమేష్, నర్సింగ్ రావ్, అధ్యక్షులు బండారి శ్రీనివాస్, కోశాధికారి కుమార్, ఉపాధ్యక్షులు విశ్వాప్రియుడు , బీఎస్పీ సీనియర్ నాయకులు ఎల్లన్న, వెంకటేశ్వర్ రావ్, సంపత్ ప్రవీణ్ కుమార్, ఈశ్వర్ విష్ణుమూర్తి, అలీ భాయ్, మహేందర్, చెంద్ర హాసన్, నియోజకవర్గ కమిటీ నాయకులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-హయత్‌నగర్

బహుజన సమాజ్ వాదీ పార్టీ జాతీయ అధ్యక్షురాలు మాయావతి 69వ జన్మదిన వేడుకలను బుధవారం ఎల్బీనగర్ నియోజకవర్గంలో మహనీయుల విగ్రహాల వద్ద ఎల్బీనగర్ నియోజకవర్గం అధ్యక్షులు సంపత్ వేముగంటి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే ఎలక్షన్స్‌లలో కచ్చితంగా బీసీలకు పెద్దపీట వేసి వాళ్లను గెలిపించుకొని సమన్యాయం చేసే ఏకైక పార్టీ బహుజన్ సమాజ్ పార్టీ అని కొనియాడారు. ఈ వేడుకలలో రాష్ట్ర కోఆర్డినేటర్ ఇబ్రహీం శేఖర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుండెల ధర్మేందర్, రాష్ట్ర కార్యదర్శి గ్యార జగన్, జిల్లా ఇంచార్జ్ దొడ్డి శ్రీనివాస్, జిల్లా అధ్యక్షులు పల్నాటి రాములు, వివిధ నియోజకవర్గాల నుండి అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



ఎల్బీనగర్‌లో ఇంట్లో చోరీ

3 తులాల బంగారం, 20వేల నగదు, 2సెల్ ఫోన్లు, ల్యాప్ టాప్ అపహరణ

నవతెలంగాణ-హయత్ నగర్

జాగ్రత్త...జాగ్రత్త అని పోలీసులు ఎన్ని సూచనలు ఇస్తున్నా ప్రజలు మాత్రం ఆ సూచనలను పాటించకుండా ఊరికి వెళ్తున్నారు. ఎల్బీనగర్ పరిధిలోని ఓ ఇంట్లో దొంగతనం జరిగింది. ఇన్‌స్పెక్టర్ వినోద్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. శ్రీనివాస్ నగర్ కాలనీకి చెందిన కొర్ర రమేష్..ఇతని స్వస్థలం మోతె మండలం, సూర్యాపేట జిల్లా. ఈ నెల 13న మెదక్‌లోని ఏడుపాయలకు అతను తన స్నేహితులతో కలిసి వెళ్లాడు. తిరిగి ఇంటికి వచ్చి చూడగా అల్మారా తలుపులు పగుల గొట్టి లాకర్‌లో ఉన్న 3తులాల బంగారం, 20వేల నగదు, 2సెల్ ఫోన్‌లు అపహరణకు గుర్తైందని గుర్తించాడు. వెంటనే అతను పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు. సీసీ కెమెరాల నిఘా ఆధారంగా ద్వీ చక్ర వాహనంపై 4గురు యువకులు వచ్చి దొంగతనం చేశారని నిర్ధారణకు వచ్చిన పోలీసులు.. ముగ్గురిని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నట్లు సమాచారం.



ఎల్బీనగర్‌లో సంక్రాంతి పండుగ సందర్భంగా చిన్నారులు ఏర్పాటు చేసిన వేడుకలలో పాల్గొన్న తల్లీదండ్రులు..
నవతెలంగాణ -ఎల్బీనగర్



చిన్నారి పతంగి ఎగుర వేస్తుంటే సహాయ పడుతున్న తండ్రి..

గతేడాది రూ. 793 కోట్ల ఆదాయం...



నవతెలంగాణ-హయత్‌నగర్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి ఎక్కువ ఆదాయ వనరులు రాబట్టే శాఖ ఏదైనా ఉందంటే అది ఎక్సైజ్ శాఖ అని ప్రతి ఒక్కరూ కూడా ఠక్కున సమాధానం చెబుతారు. దానికి అనుగుణంగానే ఆ శాఖ లో పనిచేసే అధికారులు సైతం అలాగే పనిచేయాలి, లేకపోతే లూప్ లైన్‌కు వెళ్ళిపోతారు. రంగారెడ్డి జిల్లాలో ఉన్న అబ్దుల్లాపూర్ మెట్, హయత్‌నగర్ మండలాల పరిధిలో మొత్తం 28వైన్స్ దుకాణాలు, 30బార్ దుకాణాలు ఉన్నాయి. గత ఏడాది(2024)లో బెల్ట్ దుకాణాలకు సంబంధించి 154కేసులు నమోదయ్యాయి. అందులో 100మందిని అరెస్ట్ చేశారు. 30లీటర్ల నాటు సారా, 133లీటర్ల లిక్కర్, 148లీటర్ల బీరు స్వాధీనం చేసుకున్నారు.

2023 కంటే 2024లో 9శాతం అదనపు ఆదాయం..

ఇతర రాష్ట్రాల మద్యం 57లీటర్లు, గంజాయి 257 కజీలు, 5వేల లీటర్ల కల్తీ కల్లు, 10వేల 600 బెల్లం పానకాలు ధ్వంసం చేసినట్లు హయత్ నగర్ ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ ధన్వంత్ రెడ్డి వెల్లడించారు. గత ఏడాది ఎక్సైజ్ శాఖ నుండి ప్రభుత్వానికి 793కోట్ల రూపాయలు వసూలు అయ్యాయన్నారు. 2023 కంటే 2024లో 9శాతం అదనపు ఆదాయం పెరిగిందన్నారు. ప్రతి ఏటా ప్రభుత్వానికి ఆదాయాన్ని పెంచాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంటుంది. ఇన్ని సంవత్సరాలు అద్దె భవనంలో ఉన్న ఎక్సైజ్ శాఖ గత ఏడాది ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో సొంత భవనంలోకి వెళ్లేందుకు నిర్మాణ పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. వచ్చే నెలలో ఆ భవనం ప్రారంభోత్సవం జరుగుతుందని ఎక్సైజ్ హయత్‌నగర్ ఇన్‌స్పెక్టర్ ధన్వంత్ రెడ్డి వెల్లడించారు.

ప్రతి ఏటా అదనపు ఆదాయం కోసం పనిచేయాలి : ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్

ప్రతి ఏటా ఆదాయంతో పాటు కేసులు పెట్టడంలో కూడా పెరుగుదల చూపుతామని హయత్ నగర్ ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ ధన్వంత్ రెడ్డి తెలిపారు. ఇతర రాష్ట్రాల నుంచి వచ్చే మద్యం నిషేధం, యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు.

సితాఫల్‌మండీ సెట్విన్ విస్తరణకు ఏర్పాట్లు



నవతెలంగాణ-ఓయూ

సితాఫలమండీలోని సెట్విన్ కేంద్రం కార్యకలాపాలు విస్తరించి, రాష్ట్రంలో మోడల్‌గా తీర్చిదిద్దుతామని సికింద్రాబాద్ శాసన సభ్యులు తీగుల్ల పద్మారావు గౌడ్ అన్నారు. సితాఫలమండీ సెట్విన్ కేంద్రం విస్తరణలో భాగంగా అదనపు స్లాబ్ నిర్మాణం పనులను పద్మారావు గౌడ్ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిర్మాణంలో నాణ్యతను పాటించడంతో పాటు అన్ని ట్రేడ్‌లకు అవసరమైన శిక్షణ కల్పించేలా ఏర్పాట్లు జరపాలని అధికారులకు ఆదేశించారు. సుమారుగా పదేళ్లుగా తాము సితాఫలమండీలో నెలకొల్పిన సెట్విన్ కేంద్రం ద్వారా స్కిల్ డెవలప్మెంట్‌కు సంబంధించి వేల మంది యువత ప్రయోజనం పొందారని తెలిపారు. ఈ కేంద్రం కార్యకలాపాలు విస్తరించేలా ఏర్పాట్లు జరుపుతున్నామని పద్మారావు గౌడ్ పేర్కొన్నారు.

మన సంస్కృతిని కాపాడుకోవాలి



ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్

నవతెలంగాణ-బేగంపేట

మన సంస్కృతి, పండుగలు ఎంతో గొప్పవని, వాటిని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరీపై ఉందని మాజీ మంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా తలసాని శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగ వేడుకలు ఘనంగా జరిగాయి. నెక్లెస్ రోడ్ (PV మార్గ్)లోని పీపుల్స్ ప్లాజాలో సంక్రాంతి వేడుకలలో చిన్నారులకు ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ కైట్స్‌ను పంపిణీ చేశారు. పొలిటికల్ చైర్మెన్ వరల్డ్ ఆర్యవైశ్య మహాసభ తెలంగాణ నార్ల దీపక్ అందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు.

క్రీడలతోనే మానసిక ఉల్లాసం, మనోధైర్యం

- ప్రభుత్వం క్రీడాకారులను ప్రోత్సహించాలి
- కార్పొరేటర్ గడ్డం లక్ష్మారెడ్డి

నవతెలంగాణ-బడంగ్‌పేట్

క్రీడలతోనే యువతకు మానసిక ఉల్లాసం తోపాటు మనోధైర్యం కలుగుతుందని కార్పొరేటర్ గడ్డం లక్ష్మారెడ్డి అన్నారు. మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఆదిత్య నగర్ కాలనీలో సంక్రాంతి పండుగ సందర్భంగా ముగ్గుల పోటీలు, కబడ్డీ, క్రికెట్ పోటీలను నిర్వహించారు. గుర్రంగూడలో ఉన్న కాలనీల మధ్య స్నేహ పూర్వకమైన క్రికెట్ పోటీలు నిర్వహించారు. ఆధిత్యనగర్ ఫేజ్- 2, ఫేజ్ -3 మధ్య జరిగిన క్రికెట్ పోటీలో ఆధిత్య నగర్-3 యువత విజయం సాధించారు. ఫేస్-III, ఫేస్-II మధ్య ఫైనల్ మ్యాచ్ జరిగింది. మ్యాచ్ అనంతరం విజయం సాధించిన జట్టుకు బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ గుర్రంగూడ 7వ డివిజన్ కార్పొరేటర్ గడ్డం లక్ష్మారెడ్డి అవార్డులను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వాలు యువతను క్రీడల పట్ల ప్రోత్సహించాలని కోరారు. క్రీడలలో యువత జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మంచి పేరు ప్రఖ్యాతులు సంపాదించుకోవాలని సూచించారు. కాలనీ అసోసియేషన్ కమిటీ అధ్యక్షులు ప్రవీణ్‌తో పాటు కమిటి సభ్యులు, కాలనీవాసులు అభినందనలు తెలిపారు. అదే విధంగా కాలనీకి ప్రధాన సలహాదారునిగా ఉన్న నరేష్ మాట్లాడుతూ యువత మధ్యన స్నేహ పూర్వకమైన పోటీ ఉండాలని సూచించారు. యువతకు క్రీడ స్ఫూర్తి అవసరమని అభిప్రాయం వ్యక్తం చేశారు. క్రీడాకారులకు త్వరలో మంచి అభినందన వేడుకలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో క్రీడాకారులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.





ఓయూలో ఘనంగా జార్జిరెడ్డి జయంతి

నవతెలంగాణ- ఓయూ

ఓయూ విద్యార్థి నేత, ప్రగతిశీల ఉద్యమ నిర్మాత, యువ మేధావి జార్జి రెడ్డి జయంతి సందర్భంగా ఆయన అమరత్వాన్ని స్మరిస్తూ జార్జిరెడ్డి పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో ఓయూ సింథటిక్ ట్రాక్ గ్రౌండ్ లో బుధవారం నివాళులర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్.ఎస్. నాగేశ్వరరావు (రాష్ట్ర అధ్యక్షులు), రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్. సుమంత్‌లు మాట్లాడుతూ... జార్జి రెడ్డి స్ఫూర్తితో జనవరి 05 నుండి 15 వరకు రాష్ట్ర వ్యాప్తంగా ఫిట్నెస్ అండ్ కల్చరల్ వీక్ పేరుతో వినూత్న కార్యక్రమాలు నిర్వహించి విద్యార్థులలో, యువ తరంలో జార్జిరెడ్డి త్యాగాన్ని, ఆలోచన విధానాన్ని ఎత్తిపట్టామని తెలిపారు. జార్జిరెడ్డి జీవించిన కాలంలో చెలామణిలో ఉన్న సామాజిక వివక్షతలకు, ఆధిపత్య భావాలకి వ్యతిరేకంగా అనేక సమరశీల పోరాటాలను నిర్వహించారని తెలిపారు. దేశంలో పెరిగిపోతున్న ఆర్థిక అసమానతల సమసి పోవాలని, అందరికీ సమాన అవకాశాలు రావాలని కాంక్షించి ఆయన అనేక పోరాటాలను నిర్వహించారని తెలిపారు. జనవరి 05 నుండి 15 వరకు పది రోజుల పాటు జార్జిరెడ్డి పీడీఎస్‌యూ అవిరామంగా కార్యక్రమాలు నిర్వహించిందని తెలిపారు. జార్జి స్ఫూర్తితో విద్యారంగ పరిరక్షణకు భవిష్యత్ లో దశల వారి పోరాటాలు నిర్మిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జార్జిరెడ్డి పీడీఎస్‌యూ ఓయూ ప్రధాన కార్యదర్శి రుక్మత్ పాషా, నాయకులు తిరుపతి, శ్రీనివాస్, మహేష్, మధు, హరీష్, గౌతమ్, వినయ్ పాల్గొన్నారు.





బహుజన్ సమాజ్ పార్టీ మహేశ్వరం నియోజకవర్గం అధ్యక్షులు కేతావత్ బహుగుణ నాయక్ ఆధ్వర్యంలో బేహెంజి కుమారి మాయావతి 69 జన్మదినం సందర్భంగా బుధవారం కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో నితిన్ కిషోర్, కిరణ్, శ్రీకాంత్, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-బడంగ్‌పేట్

ప్రముఖ సమాజ సేవకుడు మూల కృష్ణకు సేవారత్న అవార్డు

నవతెలంగాణ-రంగారెడ్డి ప్రతినిధి

భారత్ వికాస్ పరిషత్ తెలంగాణ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద 162వ జయంతి ఉత్సవాల సందర్భంగా వివిధ రంగాల్లో విశేష సేవలు అందించిన పలువురు ప్రముఖులకు సేవారత్న అవార్డులను ప్రదానం చేశారు. భారత్ వికాస పరిషత్తు ప్రసిడెంట్ సతిష్ గౌడ్ చేతుల మీదుగా అందించారు. ఈ సందర్భంగా ప్రముఖ స్వచ్ఛంద సేవకులు సేవ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు మూల కృష్ణ గౌడ్ రైతులకు వ్యవసాయ రంగంలో చేస్తున్న వినూత్న సేవలకు గుర్తింపుగా సేవారత్న అవార్డును, ప్రశంసా పత్రాన్ని, జ్ఞాపికను అందజేస్తూ శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన సేవలకు గుర్తింపుగా స్వామి వివేకానంద 162వ జయంతి ఉత్సవాల్లో తనకు సేవారత్న అవార్డును ప్రధానం చేసిన భారత్ వికాస్ కార్యవర్గానికి అధ్యక్ష, కార్యదర్శులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ అవార్డు తనపై మరింత బాధ్యతను పెంచిందన్నారు. జనరల్ సెక్రటరీ నాగరాజు, ఫైనాన్స్ సెక్రటరీ మాధవి లత, కన్వీనర్లు నరసింహ చారి, నరసింహారావు, మహిళా ప్రముఖ్ అంబికా సురేంద్ర, రీజనల్ చైర్మెన్లు బాబురావు, హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు. సేవరత్న అవార్డును అందుకున్న సందర్భంగా మూల కృష్ణ గౌడ్‌కు పలువురు శుభాకాంక్షలు తెలిపారు.

పోస్టర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే శ్రీ గణేష్



నవతెలంగాణ కంటోన్మెంట్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రభుత్వ గురుకుల పాఠశాలలో 2025-26 విద్యా సంవత్సరానికి గాను ప్రవేశాల కోసం నిర్వహిస్తున్న కామన్ ఎంట్రెన్స్ టెస్ట్-2025 పోస్టర్‌ను ఎమ్మెల్యే శ్రీగణేష్ ఆవిష్కరించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని ప్రభుత్వ గురుకుల పాఠశాలల్లో 5వ తరగతిలో ప్రవేశం కోసం, ఎస్సీ, ఎస్టీ గురుకులాల్లో ఆరు నుంచి తొమ్మిదవ తరగతిలో ఉన్న ఖాళీలలో ప్రవేశాల కోసం, గౌలిదొడ్డి, అలుగునూర్‌లలోని కాలేజ్ ఫర్ ఎక్సలెన్స్‌లో 9వ తరగతి ప్రవేశాల కోసం, ఖమ్మం, పరిగిలలోని స్కూలు ఆఫ్ ఎక్సలెన్సులో 8వ తరగతి ప్రవేశాల కోసం, రుక్మాపూర్ సైనిక్ స్కూల్, మల్కాజిగిరి ఫైనార్ట్స్ స్కూళ్లలో 6 తరగతి ప్రవేశాల కోసం ప్రభుత్వం కామన్ ఎంట్రన్స్ టెస్ట్ - 2025 నిర్వహిస్తోంది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ కామన్ ఎంట్రన్స్ టెస్ట్-2025 రాయడానికి విద్యార్థులు ఫిబ్రవరి ఒకటవ తేదీలోగా అప్లికేషన్లను కేవలం ఆన్ లైన్ లోనే https://tgcet.cgg.gov.in ద్వారా సబ్మిట్ చేయాలని సూచించారు. పరీక్షను ఫిబ్రవరి 23వ తేదీన నిర్వహిస్తారని వెల్లడించారు. అప్లై చేసుకోవడానికి కులము, ఆదాయము, బర్త్ సర్టిఫికెట్ల తోపాటు ఆధార్ నెంబరు మరియు ఒక ఫోటో అవసరం అని వివరించారు. ఈ అవకాశాన్ని వినియోగించుకొని విద్యార్థులు ఈ ఎంట్రన్స్ టెస్ట్ రాసి ప్రభుత్వ గురుకులాల్లో చేరి విద్యావంతులై విజేతలుగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మహేంద్ర హిల్స్ సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ సునీత, తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు నరసింహులు గౌడ్, దివ్య రంజిత్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

గాయపడిన పార్థసారథిని పరామర్శించిన తలసాని



నవతెలంగాణ- జూబ్లీహిల్స్

సీనియర్ సిటిజన్స్ కౌన్సిల్ మాజీ అధ్యక్షుడు పార్థసారథిని మాజీ మంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ బుధవారం పరామర్శించారు. ఎస్ఆర్‌నగర్ సీనియర్ సిటిజన్స్ కౌన్సిల్ మాజీ అధ్యక్షుడు పార్థసారథి ఇటీవల ఇంట్లో కిందపడి గాయపడ్డారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్.. సనత్ నగర్‌లోని బి కే గూడలోని ఆయన నివాసానికి వెళ్లి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. వయసు రీత్యా తగు జాగ్రత్తలు తీసుకోవాలని, వైద్యుల సూచనలను పాటించాలని సూచించారు. త్వరగా కోలుకోవాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. ఎమ్మెల్యే వెంట సీనియర్ సిటిజన్స్ కౌన్సిల్ అధ్యక్షుడు భరత్ ప్రసాద్ దూబే, ప్రధాన కార్యదర్శి కృష్ణ దేవ్ గౌడ్, ఉపాధ్యక్షుడు ఆనంతరెడ్డి, సలహాదారులు మాణిక్ రావు పాటిల్, రాములు, జయప్రసాద్, బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు హన్మంతరావు, నాయకులు అశోక్ యాదవ్, సంతోష్, ఖలీల్, రాజేష్ ముదిరాజ్, కూతురు నర్సింహ, హరిసింగ్ తదితరులు ఉన్నారు.

ఆలయ షెడ్ శంకుస్థాపనలో పరమేశ్వర్ రెడ్డి

నవతెలంగాణ-ఓయూ

శ్రీ మహంకాళి రామ మందిర్ హబ్సిగూడ కాకతీయనగర్ స్ట్రీట్ నెంబర్1లోని దేవాలయంలో నూతనంగా ఎన్నికయిన దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్మిస్తున్న షెడ్‌కు ఉప్పల్ నియోజకవర్గ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి బుధవారం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ మహంకాళి శ్రీ రామ మందిర్ చైర్మెన్ బాబు రావు, దేవాలయ ధర్మకర్తలు విపిన్ అగర్వాల్, రమాకాంత్ రెడ్డి, రఘు, అమరవాణి, ధర్మ రాజు, రాఘవేంద్ర ప్రసాద్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కంది ఆగి రెడ్డి, బొపన్నపల్లి సుధాకర్ రెడ్డి, పేట మురళి ముదిరాజ్, కంది శ్రవణ్ రెడ్డి, ధర్మ నాయక్, శ్రీధర్ రెడ్డి, కృష్ణ రెడ్డి, జావేద్, నర్సింగ్ రావు, శంకర్, సాయి, శ్రవణ్ వెంకటేష్, రాఘవేందర్, కుమార్, రామకృష్ణ, విజయ్ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



నుమాయిష్‌కు భారీగా సందర్శకులు

హైదరాబాద్ నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో జరుగుతున్న నుమాయిష్‌కు విశేష స్పందన లభిస్తోంది. వరుస సెలవులు రావడంతో భారీగా సందర్శకులు వస్తున్నారు. నచ్చిన వస్తువులు కొనుగోలు చేస్తూ ఉత్సాహంగా గడుపుతున్నారు. నుమాయిష్‌కు వచ్చే సందర్శకుల భద్రత కోసం పోలీసులు పకడ్బందీ చర్యలు చేపట్టారు. ఈనెల 3న ప్రారంభమైన 84వ ఎగ్జిబిషన్‌లో దాదాపు 2వేల స్టాళ్లు ఏర్పాటు చేశారు.













IN THE COURT OF THE HONBLE II ADDITIONAL DISTRICT JUDGE AT SANGA REDDY
I.A.No.415 of 2024
In
O.S.No. 127 OF 2024

Between:
Sunkari Vinod Kumar and others ...Petitioners/Plaintiffs
And
M/s. Nadella Estates Ltd.,& others ...Respondents/Defendants

To
M/s. Nadella Estates Ltd., Hyderabad rep. by its Managing Director M.Vijaya Bhaskar Chowdary, S/o Peddappa Naidu, Aged about 60 years, Occ: Business, R/o.Flat No. 102, Uday Tulsi Nikathan, Anand Nagar Colony, Khairtabad, Hyderabad - 500 004

NOTICE

Take Notice that the above Petitioners Plaintiffs filed the above petition for ad-interim injunction in respect of the suit schedule properties vide I.A.No. 415 of 2024 In O.S.No.127 of 2024 against you i.e. Respondent Defendant No-1 and others on the file of the Hon'ble II Additional District Judge at Sangareddy. That the above case is posted on 23-01-2025 for your appearance

Therefore you are hereby directed to appear in person or through counsel on 23-01-2025 at 10: 30 a.m. before the Hon'ble II Additional District Judge at Sangareddy, or else the case shall be decided as per merits.

// By Order of the Court //
M. ANJAIAH
Advocate-Sangareddy

IN THE COURT OF THE HON'BLE VII JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURT, AT HYDERABAD
O.S.No.591 of 2022

Between:
Nvayanadi Purnachander & Ors ....Plaintiffs
And
Singireddy Veera Hanuman Reddy & Ors ....Defendants

Notice is hereby issued pursuant to the order of the Hon'ble VII Junior Civil Judge, City Civil Court, at Hyderabad in suit bearing O.S No. 591 of 2022 filed by Nvayanadi Purnachander & Ors against Singireddy Veera Hanuman Reddy and 9 others. Therefore, Defendant No.6, Mrs. Khadeer Begum alias Quadeerunissa Begum is hereby called upon to appear in person or through his duly instructed counsel on 05.02.2025 before the Hon'ble Court failing which the suit shall be decided ex-parte.

PRANAV MUNIGELA
(Counsel for Plaintiffs)
#301, South Block, Mythri Villa, Rd. No.13, Banjara Hills, Hyderabad-500034.

IN THE COURT OF THE VTH ADDL. JUNIOR CIVIL JUDGE - CUM- VTH ADDL. JUDICIAL MAGISTRATE OF FIRST CLASS, RANGA REDDY DISTRICT AT L.B.NAGAR.
O.S.No.848 of 2024

Between:-
1. Kommineni Bharathi, and 4 others .....Plaintiffs
AND
1. The Mandal Revenue Officer(Tahsildar), Saroornagar Mandal, Ranga Reddy and others .....Defendants.

NOTICE

To
To whom so ever it may concern.

The general public is hereby informed that the above named plaintiffs filed the above suit for declaration of legal heirs of Late Kommineni Anantharamulu, S/o K. Venkatappaiah, expired on 21-06-2012 at his residence H.No.15-70, Vivekananda Nagar, Gaddianna ram, Saroornagar Mandal, Raga Reddy Dist, and the suit is posted to 21-01-2025 for appearance of objectors. If anybody any objection in the above case make it convenient to appear before the above Hon'ble court at 10.30AM on 21-01-2025, either in person or through an Advocate duly instructed by you. If you fail to appear before the Hon'ble court on 21-01-2025, the matter will be decided on merits in your absence.

//BY ORDER OF THE COURT//
G. NAGABHUSHANA REDDY
Advocate
'Sree Nilayam',
H.No.16-2-738/7A, Fern Hills, Asmangadh, Behind TV Tower, Malakpet, Hyderabad-500036.
Cell No.9948993499.

IN THE COURT OF THE XXII JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURT AT: HYDERABAD
O.S.NO: 898 OF 2024

BETWEEN:
CANARA BANK at Mehdipatnam, Hyderabad. ...PLAINTIFF
AND
BIJJAM KSHETRA PALANI REDDY D/O B. Surendranath Reddy; Aged: About 28 years; Occ: Medical Profession; R/o H. No. 12-2-416/15, 3 rd Floor, Ushodayanagar Colony, Gudimalkapur, Hyd - 500028 ...DEFENDANT

Please take notice that the Plaintiff herein has filed the above said case against you for Recovery of money. The said case is posted for 24-01-2025 for your appearance, hence you shall appear either in person or through an advocate before the said court on 24-01-2025 at 10:30 am or else the matter will be settled as per law.

//BY ORDER OF THE COURT//
THIRUMAL RAO MAMIDALA
THIRU LEGAL ASSOCIATES
ADVOCATE
CHAMBERS: SRI ROI VILLA APARTMENT 101 & 102, 8-2-293/K, SAGAR SOCIETY SRINAGAR COLONY, HYDERABAD – 500073
MOBILE NO: 8790806999

IN THE COURT OF THE ADDL.JUDGE-CUM-VI SENIOR CIVIL JUDGE SMALL CAUSES COURT COMPLEX, CITY CIVIL COURT AT:: HYDERABAD
I.A.Nos. 46 & 47 of 2023
in
I.P. No.11 of 2017

Between:
Vasireddy Ramesh ....Petitioner/Petitioner
AND
Thakkalapally Manohar Rao & 19 Others ....Respondents/Respondents

To,
R3- C.v. Jaypal Reddy S/o Cherukupally Buchi Reddy R/o Flat No. 402, Subhanjali Apartments Vijayapuri Colony, Kothapet, Hyderabad, Telangana R-11 D.Sudhakar Reddy S/o Kista Reddy Dhangari R/o Kardhanoor Village, Patancheru Mandal Sanga Reddy Revenue Division, Medak District, T.S

Please take notice that the above named petitioner had filed the above suit to declare him as Insolvency Petitioner. Take notice that the above said case is posted on 30-01-2025 at 10.30 A.M. for any objections, the respondents No. 3 & 11 shall be directed to appear before this court either in persons or through advocate on the above said date. In case, failure to appear on the said date, the case will be heard and made the respondents No. 3 & 11 are an ex-parte as per law.

(BY ORDER OF THE COURT)
PAVAN KUMAR ANNABATTUNI
Y. SRINIVASA RAO
Advocates
Hyderabad
Counsel for Petitioners
Cell:9848996069

IN THE COURT OF THE HON'BLE Prl. JUNIOR CIVIL JUDGE, MEDCHAL-MALKAJGIRI DISTRICT, AT: MEDCHAL
O.S.No.978 OF 2024

BETWEEN:
Pulelavari Anjaneyulu and others ....Plaintiffs
AND
The Tahsildar of Quthbullapur Mandal and another ...Defendants
All Concerned ...Defendant No.2

NOTICE

Please take notice that the above said Hon'ble Court has directed to issue notice to you to appear before the said Hon'ble Court vide in O.S.No. 978 of 2024 on the file of Prl.Junior Civil Judge court at Medchal, the plaintiffs are filed the suit for the relief to declaration to declare the plaintiffs are legal heirs of Late Pulelavari Megamala and above said case is posted to 12-02-2025 for your appearance, make it convenient to appear on the said dated at 10:30 am either in person or through your counsel failing which the matter will be decided in your absence and you will become exparte from the court proceedings. Hence, be present before the said Hon'ble Court on 12-02-2025 in person or through your Counsel by 10:30 A.M without fail.

M/s.
BANTU ANIL
L.PARAMESHWAR GOUD
ADVOCATES
OFFICE: H.NO. 4-5/20, Kallakal village, Manoharabad Mandal, MEDAK District, PH. 9010664070.

IN THE COURT OF THE HON'BLE VII JUNIOR CIVIL JUDGE CITY CIVIL COURTS AT: HYDERABAD
O.S.No.2317 of 2019

Between:
Canara Bank, Pathergatty Branch, Hyderabad ...Petitioner/Plaintiff
And
M/s Mittal Agencies and others ...Respondents/Defendants

To
1.M/s Mittal Agencies, a partnership firm registered under the provisions of the Indian Partner ship Act, 1932, with office at 5-3-862, Malakunta Road, Opp. Imax International Hotel, Charminar, Hyderabad, represented by its partners GirverPershad Gupta and Sitabai.
2.Sri Girver Pershad Gupta S/o Late Dhanna Ram Gupta, aged about 79 years, Occ: Business, R/o 5-3-862, Malakunta Road, Opp. Imax International Hotel, Charminar, Hyderabad.
PH NO: 9391374742.
3.Smt Sitabai W/o GirverPershad Gupta, aged about 71 years, Occ: Business, R/o 5-3-862, Malakunta Road, Opp. Imax International Hotel, Charminar, Hyderabad.
PH NO: 9391374742.

Take notice that the above named Plaintiffs have instituted the above suit against you for recovery of Rs.2,58,807/- together with costs and future interest. You are hereby summoned to appear before the Hon'ble Court in person on the 13th February, 2024, at 10.30 am. In default of your appearance on the day aforementioned, the suit will be heard and determined in your absence.

//By Order of the Court//
N.VENUGOPALARAO
ADVOCATE
1-2-234/2/1,PLOT NO.2/P,ROAD NO.4,SRI COLONY,KOTHAPET, HYDERABAD,CELL:98492 64568

IN THE COURT OF THE XXII JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURT AT:HYDERABAD
O.S. NO: 2169 OF 2023

BETWEEN:
CANARA BANK at Mehdipatnam, Hyderabad. ...PLAINTIFF
AND
MASRATH RUKSANA, W/O SYED MOHD DURES MOHIUDDIN, AGED ABOUT 42 YEARS, OCC: BUSINESS, H.NO 13-1-56/C SABJIMANDI, ASIF NAGAR, HYDERABAD ...DEFENDANT

Please take notice that the Plaintiff herein has filed the above said case against you for Recovery of money. The said case is posted for 24-01-2025 for your appearance, hence you shall appear either in person or through an advocate before the said court on 24-01-2025 at 10:30 am or else the matter will be settled as per law.

//BY ORDER OF THE COURT//
THIRUMAL RAO MAMIDALA
THIRU LEGAL ASSOCIATES
ADVOCATE
CHAMBERS: SRI ROI VILLA APARTMENT 101 & 102, 8-2-293/K, SAGAR SOCIETY SRINAGAR COLONY, HYDERABAD – 500073
MOBILE NO: 8790806999

IN THE COURT OF THE AGENT TO THE GOVERNMENT (DISTRICT COLLECTOR) AT KOTHAGUDEM HMOP NO. 66 OF 2024

BETWEEN:
Battula Vinay Kumar ... Petitioner
And
Battula Tapaswi @ Paladugu Tapaswi .....Respondent

To
NOTICE OF APPEARENCE
Battula Tapaswi @ Paladugu Tapaswi, W/o. Battula Vinay Kumar, D/o. paladugu Suryanarayana C/o Seshirekha, 303-Dream Infra, Siri Nilayam Kranthi Nagar, Bachupally, Hyderabad.

Take notice that the above named PETITION which is filed for dissolution of marriage dated 14-06-2017, and it is posted for your appearance on 24-01-2025 at 3.30 P.m. If you fail to appear you will be set exparte and the Hon'ble court will proceed as per law on the material available on record.

(By order of the Hon'ble court)
P. GANESH BABU
N.V. SIVA KUMAR
SRI RAMULA RAVI
ADVOCATES
Kothagudem-507101.
Place: Kothagudem
Dt: 06-01-2025

SUMMONS TO THE DEFENDANTS 17 TO 20 IN THE COURT OF THE PRINCIPAL DISTRICT JUDGE AT JANGAON
O.S.NO.179 OF 2019

Between:-
Yella Santhosh Reddy ...Plaintiff
AND
Yella Damoder Reddy & others ...Defendants

To
Defendant No.17: G. Rajini Reddy, w/o Ramesh Reddy, aged 53 years; Occupation: Household, R/o H.No.1-7-34/1, Hubsiguda, Street NO.8 Near Swathi Tiffin center, Rama layam Road, Laxmi Nagar, Opp: Kodandarana Temple, Hyderabad (Daughter).
Defendant No.18: A. Ravikanth Reddy, s/o Vittal Reddy, aged 51 years; Occupation: Advocate, R/o H.No.11-13-782/4, Green Hills, Road No.3 Advocate residency apartment, Haripuri colony, L.B Nagar, Hyderabad, (son).
Defendant No.19: P. Ragini Reddy, w/o Srinivas Reddy, aged 48 years; Occupation: Household, R/o H.No.1-7-34/1, Hubsiguda, Street No.8 Near Swathi Tiffin center, Ramalayam Road, Laxmi Nagar, Opp: Kodandarana Temple, Hyderabad (Daughter)..
Defendant No.20: C. Radhika Reddy, W/o Srinivas Reddy, aged 46 years; Occupation: Housewife, R/o Door No.3 H.No.3-12- 126/6, P.S. Residency, P.S. Colony, Near Hanuman temple, Ramanthapur, Hyderabad.

Please take notice that the above named plaintiff filed a suit for partition. Since A. Sujatha died, you were brought on record as her legal heirs. The summons issued to you through court, and Regd. post were returned un-served as you are not residing in the given address.

Thus you are hereby summoned to attend the above said court either in person or through an advocate on 24-01-2025 at 10:30 AM to answer the said suit, failing which, the matter will be decided in your absence.

Jangaon
Date: 12-01-2025

// BY ORDER OF COURT//
M. JAN REDDY,
ADVOCATE
Jangaon,
Cell: 98495885196

IN THE COURT OF THE HON'BLE JUDGE FAMILY COURT, R.R. DISTRICT AT: L.B.NAGAR
F.C. O.P. NO.629 OF 2024

Between:
Katta Nirmala Mary ...Petitioner
And
Katta Sunil Kumar, ...Respondent

To
Katta Sunil Kumar, S/o.K.Somaiah, Aged about 55 years, Occ: Pvt. Employee, C/o. E.Yadaiah, R/o. H.No.6-44, Indira Nagar, Chaitanyapuri Colony, Dilsukhnagar, Hyd – 500060 (Respondent)

Sir,
Kindly take notice that Smt. Katta Nirmala Mary filed O.P.No. 629 of 2024, on the file of Hon'ble principal Family Court, R.R. District, for granting divorce U/s. 10 (1) (x) ofIndian Divorce Act. The said matter stands posted on 31/01/2025 for your appearance before the above referred court. Hence you are required to be present at 10-30 am on 31/01/2025 in the above referred matter before the Hon'ble principal Family Court, R.R. District personally or through your advocate, failing which the matter shall be decided ex-parte.

//By order of the Court//.
M/S.T.SHIVA PARVATHI,
CH.SHOBHA RANI
Advocates,
Flat No.H-72
Srinivasa Heights
Adarshnagar, Uppal
Hyderabad-500039
Cell: 9010503555

IN THE COURT OF THE HONBLE II ADDITIONAL DISTRICT JUDGE AT SANGA REDDY
O.S.No. 127 OF 2024

Between:
Sunkari Vinod Kumar and others ....Plaintiffs
And
M/s. Nadella Estates Ltd & Others ....Defendants

To
M/s. Nadella Estates Ltd., Hyderabad rep. by its Managing Director M.Vijaya Bhaskar Chowdary, S/o Peddappa Naidu, Aged about 60 years, Occ: Business, R/o.Flat No. 102, Uday Tulsi Nikathan, Anand Nagar Colony, Khairtabad, Hyderabad - 500 004.

NOTICE

Take Notice that the above Plaintiffs filed the above civil suit for perpetual injunction in respect of the suit schedule properties vide O.S.No.127 of 2024 against you i.e. Defendant No-1 and others on the file of the Hon'ble II Additional District Judge at Sangareddy. That the above case is posted on 23-01-2025 for your appearance

Therefore you are hereby directed to appear in person or through counsel on 23-01-2025 at 10: 30 a.m. before the Hon'ble II Additional District Judge at Sangareddy, or else the case shall be decided as per merits.

// By Order of the Court //
M.ANJAIAH
Advocate-Sangareddy

IN THE COURT OF THE V JUNIOR CIVIL JUDGE ,CITY CIVIL COURT, AT. HYDERABAD.
O.S.NO.5799 OF 2005

BETWEEN:
M/S VIPANCHI CHIT FUND.LTD. ...PLAINTIFF
AND
CH.RAVI KUMAR & OTHERS ..... DEFENDNTS

NOTICE

1.CH.RAVIKUMAR S/O.YADAGIRI R/o.Plot no.11, Eshwara nilayam, P& T clony Thirumalgherry, Secundra bad. ...Defendant no.1
2.V.Umamaheshwar goud s/o. late Shivraj R/o.H.no.16-2-742/2/8/A/2, malakpet, Hyderabad. ...Defendant no.2
3. A.Venkateshwarlu S/o. Satyam 16-102, Roadno.3/4,P&T colony Dilsukh nagar,Hyderabad. ...Defendant no.3
4. V.VijayalaxmiW/o. V.Umamaheshwar goud R/o.H.no.16-2-742/2/8/A/2, malakpet, Hyderabad. ...Defendant no.4

If is noticed that the above O.S.no.5799 of 2005 is filed for recovery with future interest @ 12% per annum against all of you. The above O.S. is stands posted to 18-02-2009 for your appearance at 10-30 A.M. before the above mentioned court. If you fail to appear on that day the matter will be decided in ex-parte.

(By Order of the court)
M/S.V.S.GOPALA RAO
Advocate,
Flatno.105,vijethaparadise Apts, Chaitanyapuri, Dilsukhnagar, Hyderabad.60



సంక్రాంతి పండుగ సందర్భంగా భోలకపూర్ డివిజన్ ముషీరాబాద్ నియోజకవర్గంలోని శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి వారి బ్రహ్మోత్సవాల కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఎం.నాగేష్ ముదిరాజ్ ఈ సందర్భంగా మాట్లాడుతూ ముషీరాబాద్ నియోజకవర్గ ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మెన్ అంజి రెడ్డి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-ముషీరాబాద్

ఘనంగా మల్లన్న తెప్పోత్సవం

నవతెలంగాణ-ముషీరాబాద్




శ్రీ భ్రమరాంబికా మల్లికార్జున స్వామి (మల్లన్న) దేవాలయం బాకారం ఆధ్వర్యంలో నిర్వహించిన గంగతెప్ప ఊరేగింపునకు శ్రీ స్వామి వివేకానంద నగర్, శ్రీ నల్ల పోచమ్మ తల్లి దేవాలయం కమిటీ సభ్యులు ఎం.బి కృష్ణ, జ్ఞానేశ్వర్, ఆనంద్ రావు ఘనంగా స్వాగతం పలి కారు. ముఖ్య అతిథిగా బీజేవైఎం మహంకాళి జిల్లా అధ్యక్షులు మద్దూరి శివాజీ, మల్లన్న దేవాలయం కమిటీ చైర్మెన్ నల్లవెల్లి అంజి రెడ్డి ఊరేగింపులో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బస్తీ వాసులు నర్సింగ్ రావు చౌదరి, తిలక్, పద్మావతి, పూజా రేఖ నేతలు శ్రీనివాస్ గుప్త, మదన్మోహన్, వీరేశ్ తదితరులు పాల్గొన్నారు.

మాంజాల తయారీపై ప్రత్యేక నిఘా

- ఈ కామర్స్ స్టోరేజీలపై దాడులు చేస్తాం
- హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్

నవతెలంగాణ-సిటీబ్యూరో



మన వద్దకూడ ప్రమాదకరమైన మాంజాలు తయార వుతున్నాయని హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్ తెలిపారు. ప్రమాదకరమై మాంజాతో గతేడాది ఓ జవాన్ మృతి చెందగా, తాజాగా లంగర్‌హౌజ్ ట్రాఫిక్ పోలీసు స్టేషన్‌లో విధులు నిర్వర్తిస్తున్న ఓ కానిస్టేబుల్ మెడకు చైనా మాంజా తగిలి తీవ్ర గాయమైన విషయం తెలిసిందే. ఈ క్రమంలో సీపీ సీవీ ఆనంద్ స్పందించారు. రాష్ట్ర రాజధాని హైదరా బాద్ నగరంలో సైతం ప్రమాదకరమైన మాంజాలు విచ్చల విడిగా లభ్యమవుతున్నాయని, ఇప్పటికే ప్రత్యేక నిఘా వేసినట్టు తెలిపారు. ప్రమాదకరమైన సింథిటిక్ నైలాన్ మాంజాను స్థానికంగా తయారు చేయడం వల్లే పెద్ద మొత్తంలో లభ్యమవుతుందని తెలిపారు. ఈ -కామర్స్ వెబ్ సైట్‌లో ఆర్డర్ చేసుకుంటే ఇంటికే వస్తుందన్నారు. త్వరలో నే ఈ-కామర్స్ గోదాములపై కూడా సోదాలు చేస్తామని సీపీ తెలిపారు. గోదాముల నిర్వాహకులతో త్వరలోనే సమావేశం ఏర్పాటు చేసి, కీలక సూచలే జారీ చేస్తామ న్నారు. ప్రమాద కరమైన మాంజా వినియోగాన్ని అరికట్ట డంలో ప్రజలంతా స్వచ్ఛందంగా ముందుకు వస్తేనే సాధ్యమవుతుందని సీవీ ఆనంద్ స్పష్టం చేశారు.

వివిధ పోటీ పరీక్షల కోసం మైనార్టీ విద్యార్థులకు ఉచిత కోచింగ్

- వచ్చేనెల 15వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవాలి
- జిల్లా మైనార్టీ సంక్షేమాధికారి ఇలియాస్ అహ్మద్

నవతెలంగాణ-సిటీబ్యూరో



తెలంగాణ మైనార్టీస్ స్టడీ సర్కిల్ ఆధ్వర్యం లో మైనార్టీ విద్యార్థులకు బేసిక్ ఫౌండేషన్ కోర్సు ఉచిత కోచింగ్ దరఖాస్తుకు ఫిబ్రవరి 15 వరకు పొడిగించినట్టు జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి మహమ్మద్ ఇలియాస్ అహ్మద్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. గ్రూప్-1, 2, 3, 4, ఆర్ఆర్‌బీ, బ్యాంకింగ్ మొదలైన వివిధ పోటీ పరీక్షల కోసం తెలంగాణ మైనార్టీస్ స్టడీ సర్కిల్ మైనార్టీ(ముస్లిం, క్రిస్టి యన్, సిక్కు, జైన్, పార్సి) అభ్యర్థులకు నిర్వహించు 4 నెలల బేసిక్ ఫౌండేషన్ కోర్సుకు దరఖాస్తు చేసుకోవడానికి వచ్చేనెల వరకు పొడిగించారనీ, అర్హులైన మైనార్టీ అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు.

ఫుట్‌పాత్ ఆక్రమిస్తే కఠిన చర్యలు..

- ఈస్ట్ జోన్ ట్రాఫిక్ ఏసీపీ సంపత్ కుమార్

నవతెలంగాణ-సుల్తాన్‌బజార్



ప్రజలు నడిచే రోడ్ ఫుట్‌పాత్‌ను ఆక్రమించి వ్యాపారాలు నిర్వహిస్తే కఠిన చర్యలు ఉంటాయని ట్రాఫిక్ ఈస్ట్ జోన్ ఏసీపీ సంపత్ కుమార్ అన్నారు. బుధవారం సుల్తాన్ బజార్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఇన్‌స్పెక్టర్ రాంబాబు ఆధ్వర్యంలో రోడ్డు భద్రత వారోత్సవాల సంద ర్భంగా ఫుట్‌పాత్ వ్యాపారులకు అవగాహన ర్యాలీ నిర్వ హించారు. ఈ కార్యక్రమానికి ఈస్ట్ జోన్ ఏసీపీ సంపత్ కుమార్ పాల్గొని ప్రారంభించారు. అనంతరం మాట్లాడు తూ.. పాదాచారుల కోసం ఏర్పాటు చేసిన ఫుట్ పాత్ ను ఆక్రమించవద్దని సూచించారు. ఫుట్‌పాత్ ఆక్రమించి వ్యాపారాలు, వాహనాలను పార్కింగ్ చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో ట్రాఫిక్ పోలీసులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పండుగలు భిన్నత్వంలో ఏకత్వానికి నిదర్శనం..



- ఐద్వా నేత శశికళ
- గోషామహల్‌లో ఐద్వా ఆధ్వర్యంలో సంక్రాంతి ముగ్గుల పోటీలు..

నవతెలంగాణ-ధూల్‌పేట్

విభిన్న ఆచారాలు సంస్కృతి కలిగిన వారిని ఐక్యం చేసేవి పండుగలేనని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) హైదరబాద్ సౌత్ జిల్లా కార్యదర్శి పి. శశికళ పేర్కొన్నారు. గోషామహల్ డివిజన్ దేవీ నగర్ బస్తీలో మహిళలు పిల్లలకు సంక్రాంతి ముగ్గులు, స్కిప్పింగ్ పోటీలు ఐద్వా ఆధ్వర్యంలో నిర్వహించారు. ఉత్సాహంగా రంగు రంగుల ముగ్గులు వేసిన మహిళలను, స్కిప్పింగ్ (త్రాడాట) ఆడిన వారినుద్దేశించి ఆమె మాట్లాడుతూ.. ఏ దేశంలో లేని విభిన్న సంస్కృతి సాంప్రదాయాలు మన దేశంలో ఉండటం ప్రత్యేకమైనవన్నారు. పండుగలప్పుడు అందరూ కలసిమెలసి ఉండటం ప్రజలమధ్య భిన్నత్వం లో ఏకత్వానికి, స్నేహానికి ప్రతీక అన్నారు. ఇదే ఐక్యత సమస్యలు వచ్చినప్పుడు పరిష్కరించుకునేందుకు ఐక్యంగా కదిలేందుకు దోహదపడాలని ఆమె సూచించారు. మహిళ ల రోజువారీ సమస్యలు పరిష్కారానికి ఐద్వా చేస్తున్న కృషిని అన్నిరంగాలలో మహిళల పక్షాన ముందు నిలు స్తుందన్నారు. మహిళలకు కుటుంబ సభ్యులనుండి తగిన ప్రోత్సాహం కల్పించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. మహిళలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఇతర వాగ్దానాలు అమలు చేయాలని కోరారు. ఈ బహుముఖ పోటీల నిర్వ హణలో ఐద్వా జిల్లా అధ్యక్షురాలు ఎం.లక్ష్మమ్మ, ఉపాధ్యక్షు లు ఎల్.కవిత, ఎం.జ్యోతి స్థానిక బస్తీ నాయకులు కదిరే రాజేశ్వర్, ఎం.చంద్రశేఖర్, జి.అనిల్ కుమార్, కవుల గోపి, పి.జి.సాయి తదితరులు పాల్గొని విజేతలకు బహుమతు ల ప్రధానం చేశారు. విజేతలలో ప్రథమ బహుమతి రాజ శ్రీకి, ద్వితీయ బహుమతి సరళ, తృతీయ బహుమతి ఎస్ .రేఖలు గెలుచుకున్నారు. ఆటల్లో పాల్గొన్న వారందరికీ ప్రో త్సాహక బహుమతులివ్వడంతో ఆనందం వ్యక్తం చేశారు.

రివ్వున ఎగిసిన పతంగులు

- ఆహ్లాదకరంగా సంక్రాంతి సంబరాలు
- చిన్నారులతో కలిసి గాలిపటాలు ఎగరవేసిన నాయకులు

నవతెలంగాణ-ముషీరాబాద్



సంక్రాంతి సంబరాలను అత్యంత ఘనంగా జరుపుకు న్నారు. ముషీరాబాద్ నియోజకవర్గం ప్రజలు చిన్న పెద్ద తేడా లేకుండా ప్రతి ఒక్కరూ గాలిపటాలు ఎగురవేస్తూ కేరింతలు కొడుతూ సంబరాలు జరుపుకున్నారు. ప్రజా సమస్యలపై ఎల్లప్పుడూ పోరాటం చేస్తున్న నాయకులు పండగ సమయాన్ని పూర్తిగా చిన్నారులై గాలిపటాలు ఎగురవేస్తూ తాము నాయకులైన సంగతి మరిచారు. డీజే చప్పుడులకు కేరింతలు కొట్టారు. యువకులకు పోటీగా డాన్సులు వేస్తూ తమ చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు.

చేనేతకు ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలి

చేనేత వర్గాల చైతన్య వేదిక జాతీయ అధ్యక్షులు డాక్టర్ చిక్కా దేవదాసు

నవతెలంగాణ-ముషీరాబాద్



సీఎం రేవంత్ రెడ్డికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి చేనేత, చేనేత కార్మికులపై చిత్తశు ద్ధి ఉంటే చేనేతను జౌళి శాఖను విడదీసి చేనేతకు ప్రత్యేక మంత్రిత్వ శాఖను వెంటనే ఏర్పాటు చేసి రెండు వేలకోట్లు బడ్జెట్‌లో ప్రవేశపెట్టి విడు దల చేయాలని చేనేత వర్గాలు చైతన్య వేదిక జాతీయ అధ్యక్షుడు డాక్టర్ చిక్కా దేవదాసు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కొత్త పథకాలు ప్రవేశపెట్టకపోగా గతంలో ఉన్న పథకాల పేర్లు మార్చి కోతలు విధిస్తూ సంవత్సర కాలం గడుస్తున్న నేతన్న లకు ఉపాధి కల్పన కోసం మహిళల స్వయం సహాయక గ్రూపుల్లో ఉన్న మహిళలకు సంవ త్సరానికి రెండు చీరల చొప్పున ఇస్తామని వాటిని తెలం గాణ రాష్ట్రంలోనే ఉత్పత్తి చేయించి కార్మికులకు ఉపాధి కల్పిస్తామని హామీ ఇచ్చిన సీఎం ఈ పథకాన్ని ప్రారంభించ కపోవడం చేనేత కార్మికులను మోసం చేయడమేన్నారు. 2024 ఏడాదిలోనే ఆర్థిక ఇబ్బందులకు తోడు ఉపాధి లభించక 27 మంది చేనేత కార్మికులు బల వన్మరణాలకు పాల్పడ్డారని బాధిత కుటుం బాలకు ఇప్పటి వరకు ప్రభుత్వ సాయం అందలేదని ఆవేదన వ్యక్తం చేశారు. చేనేత సహకార సంఘాలకు గత 11 సంవత్సరాలుగా ఎన్నికలు నిర్వహించకుండా టెస్కోకి పాలకవర్గాన్ని నియమించకుండా కాలయాపన చేయడం వల్ల సహకార సంఘాలు దెబ్బతిన్నా యన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే సహ కార సంఘాలకు ఎన్నికలు నిర్వహిస్తామని హామీ ఇచ్చి సం వత్సరం గడుస్తున్నా నిర్వ హించకపోవడం విడ్డూరంగా ఉందని చేనేత కార్మికులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయకపోతే రాష్ట్రవ్యాప్త ఉద్యమాలు చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

ముగిసిన కైట్ ఫెస్టివల్..







సంక్రాంతి సందర్భంగా సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్ వేదికగా మూడురోజుల పాటు జరిగిన అంతర్జాతీయ కైట్ ఫెస్టివల్ అండ్ స్వీట్ ఫెస్టివల్ నేటితో ముగిసింది. ఈఫెస్టివల్‌కు సందర్శకులు పొటెత్తారు. విచిత్రమైన గాలిపటాలు ఎగురవేసి సందర్శకులను అబ్బురపరిచారు.



పద్మ భారతీస్ పుస్తకావిష్కరణ..

నవతెలంగాణ-సుల్తాన్‌బజార్



జయ్ జినా క్యూరేటెడ్ రాసిన 'పద్మ భారతీ స్' - ఇండికా పబ్లి షర్స్ రాసిన పద్మ భారతీస్ పుస్తకాన్ని బుధవారం అబిడ్స్‌లోని ఐకాని క్ గ్రాండ్ హెూటల్‌లో ఇండికా పబ్లిషర్స్ వ్యవ స్థాపకుడు హరి కిరణ్ వడ్లమాని, గ్రాండ్ హెూటల్ మేనేజింగ్ డైరెక్టర్ జలీల్ అఫ్రోజ్ తో కలిసి 'పద్మ భారతీస్' పుస్తకాన్ని ఆవిష్కరిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... పుస్తకంలో భారతదేశ చారిత్రాత్మక ఘట్టాలు ఉన్నాయని తెలిపారు.

తెలుగుదేశం సభ్యత్వానికి విశేష ఆదరణ

నవతెలంగాణ-అంబర్‌పేట



తెలుగుదేశం పార్టీ సభ్యత్వానికి విశేషా ఆదరణ లభిస్తుందని అంబర్‌పేట నియోజకవర్గం హడు హాక్ కమిటీ మెంబరు బాగ్ అంబర్‌పేట డివిజన్ అధ్యక్షు లు ఎడెల్లి భాను ప్రకాష్ అన్నారు. బుధవారం టీడీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ ంలో కూడా సభ్యత్వానికి మంచి ఆదరణ లభిస్తుందన్నారు. త్వరలోనే మరిన్ని సభ్యత్వాలు నమోదు చేయిస్తామని నగరంలోని అత్యధిక సభ్యత్వాలు అంబర్‌పేట నియోజకవర్గంలో ఉండే విధంగా పార్టీ నాయకులు అందరం కలిసికట్టు పనిచేస్తున్నామని తెలిపారు.

పాత కక్షలతో వ్యక్తిపై దాడి..

నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

పాత కక్షలతో వ్యక్తిపై కొంత మంది దాడి చేసిన ఘటన సుల్తాన్ బజార్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఇన్‌స్పెక్టర్ శ్రీని వాస చారి, ఎస్ఐ నరేష్ తెలిపిన వివరాల ప్రకారం రామారావు నగర్ కాచిగూడ ఎక్స్ రోడ్డు నివాసి అయిన అనిల్ (41) ప్రయివేట్ ఉద్యోగి. కాగా ఈ నెల 14న తన ఇంట్లో నిద్రిస్తున్న సమయంలో అదే కాలనీకి చెందిన అర్జున్, కనకాల యాదమ్మ, జ్యోతి, కల్లు శివ తలుపును బద్దలు కొట్టి ఇంట్లోకి చొరబడి దాడి చేశారు. వారి వెంట తెచ్చిన స్టీల్ చైన్, కొబ్బరి కత్తితో కొట్టడంతో అనిల్‌కు తల, కండ్లు, శరీరంపై గాయాలైనట్లు పోలీసులు తెలిపారు. బాధితుడు సుల్తాన్ బజార్ పోలీసులను ఆశ్రయించి చర్యలు తీసుకోవాలని కోరారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.



సంక్రాంతి ఉత్సవాలలో భాగంగా జవహర్‌నగర్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షులు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్, కాంగ్రెస్ శ్రేణులు చిన్నపిల్లతో కలిసి గాలిపటాలను ఎగురేశారు.
నవతెలంగాణ-జవహర్‌నగర్

తెలుగు సాంప్రదాయాలకు ప్రతిరూపం సంక్రాంతి

కార్పొరేటర్ విజయ్ కుమార్ గౌడ్

నవతెలంగాణ-అంబర్‌పేట



తెలుగు సాంప్రదాయలకు ప్రతిరూపం సంక్రాంతి వేడుకలని అంబర్‌పేట కార్పొరేటర్ ఇ. విజయ్ కుమార్ గౌడ్ అన్నారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకొని డివిజన్ నాయకులు కార్పొరేటర్ విజయకుమార్ గౌడ్‌ను మర్యాద పూర్వకంగా కలిసి సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు సిద్ధార్థ ముదిరాజ్, సీని యర్ నాయకులు లవంగు ఆంజనేయులు, మహేష్ ముది రాజ్, తదితర నాయకులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్‌కు సంక్రాంతి శుభాకాంక్షలు

నవతెలంగాణ-అంబర్‌పేట

అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్‌కు పలువురు బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ధాత్రిక్ నాగేందర్ బాబ్జి, బబ్లు సింగ్, అంటో, మున్నా తదితర నాయకులున్నారు.



సంతోషాల సంక్రాంతి



సంక్రాంతి పండుగను పురస్కరించని పతంగులను ఎగుర వేసిన అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, సీనియర్ నాయకులు ధాత్రిక్ నాగేందర్ బాబ్జి, బబ్లు సింగ్,అంటో తదితర నాయకులు తదితరులున్నారు.
నవతెలంగాణ-అంబర్‌పేట



నెక్లెస్ రోడ్డులో నిర్వహించిన సంక్రాత్రి,కనుమ పండుగ ఉత్స వాల్లో పాల్గొన్న గోషామహల్ నియోజకవర్గం బీఆర్ఎస్ బీసీ వైస్ ప్రెసిడెంట్ తెలంగాణ శేఖర్ చారి, నాయకులు తదితరులు
నవతెలంగాణ-సుల్తాన్‌బజార్



సంక్రాంతి పండుగను పురస్కరించుకొని పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్‌కు పతంగిని అందజేసిన కాంగ్రెస్ ఖైరతాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి తోలుపునూరి కృష్ణ గౌడ్, లేబర్ బోర్డ్ మాజీ వైస్ చైర్మెన్ నాగభూషణం, నాయకులు ధాత్రిక్ చందులాల్ పటేల్ తదితరులు
నవతెలంగాణ-అంబర్‌పేట

చలికాలంలో ఉష్ణోగ్రతలు రోజురోజుకీ పడిపోతున్నాయి. దీంతో చాలా మంది జలుబు, దగ్గు, ఒళ్లు నొప్పులు వంటి సీజనల్ సమస్యలతో ఇబ్బంది పడుతున్నారు. ఇలాంటప్పుడు ఒంటికి వెచ్చదనాన్ని అందించే సూపులు తాగడానికి ఎక్కువ మంది ఆసక్తి చూపిస్తారు. అందులో చిన్నా, పెద్దా అందరూ నచ్చే చిక్కనైన, చక్కనైన సూప్‌లు తాగుతుంటే భలే ఉంటుంది. అందుకే సాధారణంగా ఎక్కువ మంది చలికాలం వెచ్చదనం కోసం టమాటా, కార్న్, చికెన్ సూప్ వంటి రకరకాల సూప్‌లను తయారు చేసుకొని ఆస్వాదిస్తుంటారు. అలాంటి వారికోసం కొన్ని అదిరిపోయే సూప్ రెసిపీలు...

చలిలో వేడి వేడి సూప్



ఈ లక్షణాలు కనిపిస్తే..

శరీరంలో అన్ని వ్యవస్థలు సరిగ్గా పనిచేస్తేనే మనం ఆరోగ్యంగా ఉంటాం. ఏ చిన్న సమస్య వచ్చినా ఏదో ఒక వ్యాధి రూపంలో వెంటనే బయటపడుతుంది. శరీరానికి అందాల్సినవి సరిగ్గా అందకపోతే అనారోగ్య సమస్యలు వస్తాయని తెలిసిందే. అయితే ఈ సమస్యలను ముందుగానే గుర్తిస్తే నివారణ చర్యలు కూడా అంతే సులభంగా ఉంటాయని నిపుణులు చెబుతున్నారు.

అలాంటిదే శరీంలో ప్రోటీన్ లోపం ఒకటి. మనలో చాలా మంది ఏదో తినాలి కాబట్టి తింటున్నాం అన్న కోణంలోనే ఆలోచిస్తారు. అందుకే శరీరంలో రకరకాల సమస్యలు వస్తుంటాయి. ప్రోటీన్ లోపాన్ని గుర్తించి ఆహారంలో మార్పులు చేసుకునే వారు చాలా తక్కువ మందే ఉంటారు. అయితే దీర్ఘకాలంలో ఇది పెద్ద అనారోగ్య సమస్యలకు దారి తీస్తాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఇంతకీ శరీరంలో ప్రోటీన్ లోపం ఉంటే కనిపించే లక్షణాలు ఏంటో ఇప్పుడు తెలుసుకుందాం..

ఒకవేళ శరీరంలో ప్రోటీన్ లోపం తలెత్తితే ముందుగానే పలు రకాల హెచ్చరికలు జారీ చేస్తుంది. అందులో ఒకటి జుట్టు సమస్యలు. ఉన్నట్లుండి జుట్టు భారీగా రాలుతున్నా, జుట్టు బలహీనంగా మారి విరిగిన లక్షణాలు కనిపించినా ప్రోటీన్ లోపం ఉన్నట్లే అర్థం చేసుకోవాలి. అలాగే గోర్లు కూడా బలహీనంగా మారి, విరిగిపోతున్నా మీకు ప్రోటీన్ లోపం ఉన్నట్లే అర్థం. శరీరంలో ప్రోటీన్ లోపం ఉందడానికి మరో లక్షణం.. జీవక్రియ మందగించడం. దీంతో ఆహారం సరిగ్గా జీర్ణమవదు. ఉన్నట్లుండి బరువు పెరిగినా దాని అర్థం ప్రోటీన్ లోపం ఉన్నట్లే.

అలాగే శరీరంలో ప్రోటీన్ స్థాయి తగ్గితే.. జలుబు, దగ్గు సమస్య వెంటాడుతుంది. దీర్ఘకాలంగా ఈ సమస్యతో బాధపడుతుంటే ప్రోటీన్ లోపం ఉన్నట్లు అర్థం చేసుకోవాలి. పైన తెలిపిన లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించి సంబంధిత పరీక్షలు చేయించుకోవాలి. అయితే ప్రోటీన్ లోపం ఉన్నట్లు మీకు అనుమానం వస్తే మీ డైట్‌లో గుడ్లను చేర్చుకోవాలని నిపుణులు చెబుతున్నారు. ఉదయం బ్రేక్ ఫాస్ట్‌లో సాయంత్రం స్నాక్స్ రూపంలో కోడి గుడ్డు తీసుకుంటే ప్రోటీన్ లోపానికి చెక్ పెట్టొచ్చని నిపుణులు సూచిస్తున్నారు. గుడ్లు ప్రోటీన్‌కు పెట్టింది పేరు.

క్యారెట్ కొబ్బరి సూప్

కావాల్సిన పదార్థాలు: క్యారెట్ తురుము - మూడు కప్పులు, చిక్కటి కొబ్బరి పాలు - అర కప్పు, అల్లం తరుగు - టేబుల్ స్పూన్, నెయ్యి - టేబుల్ స్పూన్, ఉల్లి తరుగు - అర కప్పు, ఉప్పు - రుచికి సరిపడా, కొత్తిమీర - గుప్పెడు, ఉల్లికాడల తరుగు - గుప్పెడు, మిరియాల పొడి



- చెంచా, ఒకటి - బిర్యానీ ఆకు.

తయారీ విధానం: ముందుగా మూడు కప్పుల క్యారెట్ తురుముని సిద్ధం చేసుకొని పెట్టుకోవాలి. అలాగే సన్నని ఉల్లి, అల్లం తరుగుని రెడీగా ఉంచుకోవాలి. కొత్తిమీర, ఉల్లికాడలను సన్నగా తరుక్కొని పెట్టుకోవాలి. ఇప్పుడు స్టౌపై కడాయి పెట్టుకొని నెయ్యి వేసుకోవాలి. అది కరిగి కాస్త వేడెక్కాక బిర్యానీ ఆకు, ముందుగా తరిగి పెట్టుకున్న సన్నని అల్లం, ఉల్లి తరుగు వేసుకొని వేయించుకోవాలి. అవి వేగాయనుకున్నాక క్యారెట్ తురుము, తగినంత ఉప్పు, మిరియాల పొడి, నాలుగు కప్పుల వరకు నీరు పోసుకొని కలిపి మరిగించుకోవాలి. అన్నీ మంచిగా ఉడికిన తర్వాత గరిటెతో మెత్తగా మాష్ చేసుకోవాలి. ఆరేడు నిమిషాల తర్వాత అందులో కొబ్బరి పాలు యాడ్ చేసుకొని ఒకసారి మొత్తం కలిసేలా బాగా కలుపుకోవాలి. ఆ తర్వాత సన్నని మంటపై మరో రెండు నిమిషాల పాటు ఉడికించుకోవాలి. స్టౌ ఆఫ్ చేసుకొని ముందుగా తరిగి పెట్టుకున్న కొత్తిమీర, ఉల్లికాడల తరుగు వేసి సర్వ్ చేసుకుంటే చాలు. ఎంతో రుచికరమైన ఘుమఘుమలాడే క్యారెట్ కొబ్బరి సూప్ రెడీ!

ఉపయోగాలు: నోటికి ఏమి రుచించనప్పుడు ఈ సూప్‌ని తాగితే మంచి రిలీఫ్ కలుగుతుంది. క్యారెట్, కొబ్బరిలో ఆరోగ్యానికి మేలు చేసే ఎన్నో పోషకాలు పుష్కలంగా లభిస్తాయి.

మునగ సూప్

కావాల్సిన పదార్థాలు: మునక్కాడ ముక్కలు- కప్పు, మునగ పువ్వులు -పావుకప్పు, ఉల్లిగడ్డ- ఒకటి, చెంచా వెన్న, చిన్న అల్లం ముక్క, జీలకర్ర- అర టీస్పూను, ఉప్పు - రుచికి సరిపడా.

తయారీ విధానం: ముందుగా మునక్కాయల్ని ముక్కల్లా కోసి పక్కన పెట్టుకోవాలి. అలాగే ఉల్లిగడ్డ సన్నగా కట్ చేసుకోవాలి.

ఇప్పుడు స్టౌపై ఒక పాత్ర పెట్టండి. ఇందులో వెన్న వేసి కరిగించండి. ఆపై మునక్కాడ ముక్కలు వేసి ఫ్రై చేయండి. ఒక ఐదు నిమిషాల తర్వాత ఉల్లి ముక్కలు, జీలకర్ర, అల్లం ముక్క, శుభ్రంగా కడిగిన మునగ పువ్వులు వేసి రెండు నిమిషాలు వేపండి. ఇప్పుడు పాత్రలో సగానికిపైగా నీరు పోసి బాగా మరగనివ్వాలి. సూప్ సగమయ్యాక ఓ పాత్రలోకి వడకట్టుకోవాలి. దీనిని సర్వ్ చేసుకునే ముందు పైన కాస్త కొత్తిమీర తరుగు, ఉప్పు, పెప్పర్ చల్లుకుని వేడివేడిగా తాగితే సరి. అలాగే ఈ సూప్‌లోకి కొద్దిగా నిమ్మరసాన్ని పిండుకున్నా రుచి ఎంతో బాగుంటుంది.

మునగ సూపుతో ప్రయోజనాలు: మునక్కాడలో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది. దీనిని తరచూ తాగడం వల్ల రోగనిరోధకశక్తి పెరుగుతుంది. ముఖ్యంగా శీతాకాలంలో వైరస్, బ్యాక్టీరియాల బారిన పడకుండా ఈ సూప్ తోడ్పడుతుంది.

సాధారణంగా చలికాలంలో జీర్ణప్రక్రియ నెమ్మదిగా సాగుతుంది. ఈ ఇబ్బంది ఎక్కువగా ఉన్నవారు డైలీ మార్నింగ్ కప్పు మునగ సూప్



తాగాలని నిపుణులు సూచిస్తున్నారు. దీనివల్ల మంచి ఫలితం ఉంటుందని అంటున్నారు. అలాగే ఇందులోని ఫైబర్ ఆహారం సాఫీగా జీర్ణమయ్యేలా చేస్తుంది. ఇంకా మలబద్ధకం సమస్యని నివారిస్తుంది. మునగలో కాల్షియం, మెగ్నీషియం వంటి ఖనిజాలు అధికంగా ఉంటాయి. ఇవి ఎముకల్ని దృఢంగా మారుస్తాయి. అలాగే మునగలోని పొటాషియం నాడీవ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. రక్తపోటు అదుపులో ఉంచి గుండెపోటు రాకుండా కాపాడుతుంది.

ఈ సూప్‌తో పోషకలేమిని అధిగమించొచ్చని నిపుణులు చెబుతున్నారు.

చికెన్ నీంబూ ధనియా షోర్బా

కావాల్సిన పదార్థాలు : చికెన్ ముక్కలు- యాభై గ్రాములు, అల్లం వెల్లుల్లి పేస్ట్- పావు చెంచా, ధనియాలు- ఒక చెంచా, నిమ్మకాయ- ఒకటి, క్రీమ్- రెండు చెంచాలు, బటర్ - అర చెంచా, పసుపు- పావు చెంచా, పచ్చి మిర్చి- రెండు, కార్న్‌ఫ్లోర్- ఒక చెంచా, ఉప్పు- రుచికి సరిపడా, కొత్తిమీర తరుగు-కాస్త.

షోర్బా తయారీ విధానం: ముందుగా చికెన్ ముక్కలు శుభ్రంగా కడిగి పక్కన పెట్టుకోవాలి. మిక్సీ జార్లోకి పచ్చిమిర్చిలు తీసుకుని పేస్ట్ లాగా గ్రైండ్ చేసుకోవాలి. కొత్తిమీర సన్నగా కట్ చేసుకోండి. ఇప్పుడు స్టౌపై పాన్ పెట్టండి. ఇందులో బటర్ వేసి కరిగించండి. ఆపై చికెన్ ముక్కలు వేసి ఫ్రై చేయండి. ఐదు నిమిషాల తర్వాత అల్లం వెల్లుల్లి పేస్ట్, పసుపు, ధనియాలు, పచ్చిమిర్చి పేస్ట్ వేసి ఫ్రై చేయండి. ఆ తర్వాత మూడు పెద్ద కప్పుల నీరు పోయండి. స్టౌ మీడియం ఫ్లేమ్‌లో ఉంచి చికెన్ షోర్బా మరిగించుకోండి. చికెన్ ముక్కలు ఉడికిన తర్వాత.. రుచికి సరిపడా ఉప్పు, కార్న్‌ఫ్లోర్, క్రీమ్ వేసి మిక్స్ చేయాలి. ఐదు నిమిషాల తర్వాత నిమ్మరసం, కాస్త కొత్తిమీర



తరుగు చల్లండి. ఒక రెండు నిమిషాల తర్వాత స్టౌ ఆఫ్ చేస్తే సరిపోతుంది. ఇలా చేస్తే ఎంతో రుచికరమైన చికెన్ నీంబూ ధనియా షోర్బా మీ ముందుంటుంది.

జింజర్ గార్లిక్ సూప్

కావాల్సిన పదార్థాలు: వెల్లుల్లి రెబ్బలు - పది, అల్లం - అంగుళం ముక్క, నెయ్యి - అర టీ స్పూను, క్యారెట్ - కొద్దిగా, నీరు - ఒకటిన్నర గ్లాసు, మిరియాలు - అర టీ స్పూన్, కార్న్‌ఫ్లోర్ - టేబుల్ స్పూను, ఉప్పు - రుచికి సరిపడా, కొత్తిమీర తరుగు - కొద్దిగా.

తయారీ విధానం: ముందుగా వెల్లుల్లి, అల్లం పొట్టు తీసి పక్కన పెట్టాలి. అనంతరం వీటిని రోట్లో వేసి మెత్తగా దంచుకుని ప్లేట్‌లోకి



తీసుకోవాలి. ఇప్పుడు అదే రోట్లో మిరియాలు వేసి కచ్చాపచ్చాగా దంచి మరో గిన్నెలోకి తీసుకోవాలి. అలాగే క్యారెట్‌ను శుభ్రంగా కడిగా సన్నగా కట్ చేసి పక్కన పెట్టాలి. మరో గిన్నెలో కార్న్‌ఫ్లోర్, నీళ్లు పోసి బాగా కలిపి పక్కన ఉంచాలి. ఇప్పుడు స్టవ్ ఆన్ చేసి గిన్నె పెట్టి నెయ్యి వేసి కరిగించుకోవాలి. నెయ్యి కరిగిన తర్వాత స్టవ్‌ను సిమ్‌లో పెట్టి దంచిన అల్లం, వెల్లుల్లి పేస్ట్ వేసి ఓ రెండు నిమిషాలు ఫ్రై చేసుకోవాలి. ఆ తర్వాత సన్నగా కట్ చేసిన క్యారెట్ ముక్కలు వేసి మరో రెండు నిమిషాలు వేయించుకోవాలి. అల్లం వెల్లుల్లి తురుము, క్యారెట్ ముక్కలు వేగిన తర్వాత నీళ్లు పోసి కలిపి ఓ 5 నిమిషాలు మరిగించాలి. నీరు మరుగుతున్నప్పుడు దంచిన మిరియాల పొడి, రుచికి సరిపడా ఉప్పు వేసి కలపాలి. ఆ తర్వాత ముందే కలిపి పెట్టుకున్న కార్న్‌ఫ్లోర్ మిశ్రమాన్ని వేసి మరో ఐదు నిమిషాలు మరిగించుకుని కొత్తిమీర తరుగు చల్లి స్టవ్ ఆఫ్ చేసి సర్వ్ చేసుకుంటే చాలు. అంతే ఎంతో టేస్టీగా ఉండి, ఆరోగ్యానికి మేలు చేసే జింజర్ గార్లిక్ సూప్ రెడీ. దీన్ని తీసుకుంటే జలుబు, దగ్గు నుంచి వెంటనే ఉపశమనం లభిస్తుంది.

దల్లేవాల్ నిరాహార దీక్షకు 50 రోజులు

(మొదటిపేజీ తరువాయి)

వెనక్కి తగ్గుతున్నదని రైతు సంఘాలు ఆందోళనను వ్యక్తం చేస్తున్నాయి. 2020-21లో రైతు నిరసనలకు భయపడి మోడీ సర్కారు వారితో చర్చల కోసం మెట్టు దిగింది. రైతు సంఘాల నాయకులతో చర్చలకు సీనియర్ మంత్రులను పంపింది. అయితే, ప్రస్తుతం కేంద్రం ఇందుకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నది. దల్లేవాల్ నిరసనలో ఉదాసీన వైఖరిని ప్రదర్శిస్తున్నది. అయితే, రాజకీయ పరిశీలకులు కొందరు మాత్రం ఈ విషయంలో పలు అంశాలను ఉటంకిస్తున్నారు.

హర్యానా విజయంతో..

గతేడాది హర్యానా అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ అసలు విజయమే సాధించదని అంతా అనుకున్నారు. పలు సంస్థలు నిర్వహించిన ఎన్నికల సర్వేలు సైతం ఇవే విషయాన్ని స్పష్టం చేశాయి. ముఖ్యంగా, రైతుల నిరసనలు, జాట్ రిజర్వేషన్ ఆందోళన, యువత నిరుద్యోగం, రెజ్లర్ల నిరసనలు.. వంటివి రాష్ట్రంలో అధికారంలో ఉన్న బీజేపీని రాజకీయంగా దెబ్బ తీసి ఎన్నికల్లో ఓటమికి దారి తీస్తాయని అంతా భావించారు. అయినప్పటికీ, బీజేపీ అనూహ్యంగా హ్యాట్రిక్ విజయాన్ని సాధించింది. 2022లో రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా పశ్చిమ యూపీలో సైతం బీజేపీకి మంచి ఫలితాలే వచ్చాయి. పంజాబ్ రైతు నిరసనలకు మద్దతుగా నిలిచింది. ఇక్కడ 2024 లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీకి ఉన్న రెండు సిట్టింగ్ స్థానాలను ఆ పార్టీ కోల్పోవాల్సి వచ్చింది. కానీ, పెత్తందారీ కులాల్లోని హిందూ ఓట్లతో ఆ పార్టీకి ఓటింగ్ శాతం గణనీయంగా పెరిగింది. సిక్కు ఓటర్లలో మాత్రం ప్రభావం చూపలేకపోయింది. దానితో పాటు, ఇటీవల పంజాబ్‌లోని బర్నాలాలో జరిగిన ఉప ఎన్నికల్లో ఆ పార్టీ ఓడిపోయినా.. 18 శాతం ఓట్లను దక్కించుకున్నది. అయితే, బీజేపీ నుంచి పోటీ చేసిన కాంగ్రెస్ మాజీ ఎమ్మెల్యే కేవల్ ధిల్లాన్ వ్యక్తిగత ఇమేజ్ కారణంగానే ఇది సాధ్యమైందనీ, బీజేపీకి అంత స్థాయి లేదని రాజకీయ విశ్లేషకులతో పాటు ఆ పార్టీకే చెందిన కొందరు నాయకులు చెప్తున్నారు. హర్యానా విజయం, పంజాబ్‌లో ఓట్ల శాతం పెంచుకోవటం వంటివి బీజేపీకి రాజకీయం గా ధైర్యాన్ని కలిగించాయి. ఈ అంశాలే.. బీజేపీని హామీల అమలు నుంచి దూరం ఉండేలా చేశాయని రాజకీయ పరిశీలకులు అంటున్నారు. రైతుల నిరసన రాజకీయంగా తనకు నష్టం కలిగించదనే భావన ఆ పార్టీలో కలిగించిందని చెప్తున్నారు. ఇక చట్టబద్ధమైన ఎంఎస్పీ హామీ ఆర్థికంగా లాభదాయకం కాదనీ, అది ప్రభుత్వం అమలు చేసేది కాదని మోడీ సర్కారు గట్టిగా విశ్వసిస్తున్నదని అంటున్నారు.ప్రస్తుతం, దల్లేవాల్ ఆరోగ్య పరిస్థితి క్షీణించటం పంజాబ్, హర్యానాలలోని రైతులలో ఆందోళన వ్యక్తమవుతున్నది. 2020-21లో ఉధృతంగా సాగిన ఉద్యమాన్ని మోడీ సర్కారు చర్చలు జరిపి ఆపేసింది. రైతులకు ఇచ్చిన హామీల అమలులో మాత్రం నిర్లక్ష్యాన్ని ప్రదర్శించింది. దీంతో దల్లేవాల్ దీక్షకు ప్రజలతో పాటు ఇప్పటి వరకు నిరసనల్లో క్రియాశీలకంగా లేని రైతులు, రైతు సంఘాల నాయకుల నుంచి కూడా సానుభూతి పెరిగింది. మరోసారి భారీ ఉద్యమానికి దిగాలన్న ఆలోచన వారిలో మెదులుతున్నదని రాజకీయ పరిశీలకులు చెప్తున్నారు.

111 మంది రైతుల ఆమరణ దీక్ష

(మొదటిపేజీ తరువాయి)

చేరుకుంది. ఆయన కేవలం నీళ్లు సేవిస్తూ ఇన్నాళ్లు గడిపారు. ఇప్పుడు నీళ్లు తాగడం కూడా ఇబ్బందిగా మారినట్టు రైతులు పేర్కొన్నారు. అవయవాలు దెబ్బతినే అవకాశం ఉన్నట్టు ఆందోళన వ్యక్తం చేశారు. దల్లేవాల్ ఏమీ తినడం లేదని ఇటీవల రైతులు తెలిపారు. రైతు నేత దల్లేవాల్ ఆరోగ్యం క్షీణిస్తున్నట్టు డాక్టర్లు చెప్పారు. ఆయనకి కీటోన్ స్థాయి ఎక్కువగా ఉన్నట్లు తెలిపారు. మజిల్ మాస్ కూడా పడిపోయినట్లు వెల్లడించారు. బుధవారం మధ్యాహ్నం రెండు గంటల నుంచి 111 మంది రైతులు కొత్తగా ఆమరణ దీక్షకు దిగినట్టు రైతు నేత అభిమన్యు కోహర్ తెలిపారు. దల్లేవాల్ కన్నా ముందే తమ ప్రాణాలు బలి ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నట్టు ఆ రైతులు చెప్పారు.

రైతు నేత దల్లేవాల్ ఆరోగ్యంపై నివేదికివ్వండి : సుప్రీం కోర్టు

రైతుల పంటలకు కనీస మద్దతు ధర చట్టం చేయాలని నిరవధిక నిరాహార దీక్ష చేస్తున్న రైతు నేత దల్లేవాల్ ఆరోగ్యం 'స్థిరంగా' ఉందని పంజాబ్ రాష్ట్ర ప్రభుత్వం చెప్పడంతో సుప్రీంకోర్టు ఆయన రక్త పరీక్షల ఫలితాలను అందజేయాలని ఆదేశించింది. ఖనౌరీ సరిహద్దులో జగ్జిత్ సింగ్ దల్లేవాల్ ఆమరణ నిరాహార దీక్ష 50వ రోజు పూర్తి చేసుకుంది. జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం పంజాబ్ ప్రధాన కార్యదర్శిని డిసెంబర్ 19, డిసెంబర్ 24, డిసెంబర్ 30, జనవరి 3, జనవరి 9, జనవరి 14 తేదీల్లో రైతు నేత దల్లేవాల్ పై జరిగిన రక్త మూల్యాంకన ఫలితాలను సంకలనం చేయాలని ఆదేశించింది.

సంకలనం చేసిన ఫలితాలను ఢిల్లీలోని ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (ఎయిమ్స్) డైరెక్టర్ ఏర్పాటు ప్రతిపాదించిన వైద్య బోర్డు నుంచి నిపుణుల అభిప్రాయాన్ని తీసుకోవాలని అత్యున్నత న్యాయస్థానం తెలిపింది.

పంజాబ్ ప్రభుత్వం తరపున సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్ వాదనలు వినిపించారు. దల్లేవాల్‌ను ఆస్పత్రికి తరలించడంపై ఉన్న ప్రతిష్టంభనను పరిష్కరించడానికి "సమర్థవంతమైన చర్యలు" జరుగుతున్నా యని పేర్కొన్నారు. హర్యానా రాష్ట్రం తరపున హాజరైన సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా కేంద్ర ప్రభుత్వానికి అనేక అంశాలు భారంగా ఉన్నాయని, ఈ సమస్యను మరింత తీవ్రతరం చేయకూడదని కేంద్రం తరపున వాదించారు.

రాష్ట్ర సమగ్రాభివృద్ధికి ప్రజా పోరాటాలు

(మొదటిపేజీ తరువాయి)



పోరాటాల సారధి, కష్టజీవుల గొంతుక సీపీఐ(ఎం) అని చెప్పారు. 25న ప్రజాప్రదర్శన, బహిరంగ సభ సంగారెడ్డిలోని పీఎస్ఆర్ గ్రౌండ్స్‌లో ఉంటుందని, పార్టీ కార్యకర్తలు, అభిమానులు, శ్రేయోభిలాషులు తరలివచ్చి జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఎక్కడ ప్రజలు సమస్యలతో ఇబ్బంది పడితే అక్కడ పోరు కెరటం ఎగరేసేది సీపీఐ(ఎం) అని చెప్పారు. తెలంగాణ ఏర్పడి దశాబ్ద కాలం గడిచినా ప్రజల సమస్యలు మాత్రం తీరలేదన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రాజెక్టుల విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించిందని, జిల్లాలో డిండి ఎత్తిపోతలు, నక్కలపల్లి గండి, బ్రాహ్మణ వెల్లంల ప్రాజెక్టులను పూర్తి చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. బీఆర్ఎస్‌ను తిరస్కరించి కాంగ్రెస్‌ను గెలిపిస్తే.. ప్రభుత్వం మారింది తప్ప ప్రజా సమస్యలు పరిష్కారం కావడం లేదని అన్నారు. పేదలు తలదాచుకోవడానికి జానెడు జాగా లేక అల్లాడిపోతున్నారని, వారికి ఇండ్ల స్థలాల కోసం సీపీఐ(ఎం) నిరంతరం పోరాటాలు చేస్తోందని చెప్పారు. ప్రభుత్వ భూములను పేదలకు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లగచర్లలో సీపీఐ(ఎం) ప్రజల పక్షాన నిలిచి విజయం సాధించినట్టు చెప్పారు. డిండి ప్రాజెక్టుకు పూర్తి స్థాయిలో నిధులు కేటాయించి యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని డిమాండ్ చేశారు.

మూసీ ఆయకట్టు సుమారు 70 వేల నుంచి లక్ష ఎకరాలు ఉంటుందని, మూసీలో మురికిని తలించి మంచినీరులా మారుస్తామన్న ప్రభుత్వ ప్రకటనను స్వాగతిస్తున్నట్టు చెప్పారు. గోదావరి, కృష్ణా జలాలతో మూసీ నదిని అనుసంధానం చేయాలని కోరారు. అలాగే, అర్హులైన పేదలకు వెంటనే డబుల్ బెడ్ రూమ్స్ కేటాయించాలని డిమాండ్ చేశారు. కేంద్రంలో మోడీ సర్కార్ నూతన ఆర్థిక విధానాలను, నయా ఉదారవాద విధానాలను చాలా వేగవంతంగా అమలు చేస్తూ కార్పొరేట్లకు దేశ సంపదను దోచిపెడుతోందన్నారు. ప్రభుత్వరంగ సంస్థలను కారుచౌకగా కార్పొరేట్లకు దోచి పెడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యులు ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు సయ్యద్ హాషం, పాలడుగు నాగార్జున, వి.వెంకటేశ్వర్లు, నాయకులు గంజి మురళి, దండంపల్లి సత్తయ్య పాల్గొన్నారు.

కేజ్రీవాల్ నామినేషన్ వేళ
ఈడీ విచారణకు గ్రీన్ సిగ్నల్

న్యూఢిల్లీ: అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి, ఆమ్‌ఆద్మీ పార్టీ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్‌కు మళ్లీ చిక్కులు ఎదురయ్యాయి. బుధవారం నాడు ఇటు కేజ్రీవాల్ నామినేషన్ పత్రాలు సమర్పించగా..అటు నగదు అక్రమ చలామణితో ముడిపడిన మద్యం కుంభకోణం కేసులో ఆయన ను విచారించేందుకు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్‌కు కేంద్రం అనుమతులిచ్చింది. ప్రజాప్రతినిధుల్ని విచారించాలంటే ఈడీ ముందస్తు అనుమతి పొందాలని సుప్రీంకోర్టు గత నవంబర్‌లో ఆదేశించింది.

ఈ క్రమంలోనే కేజ్రీవాల్ విచారణకు అనుమతి కోరుతూ గత నెల లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనాకు ఈడీ లేఖ రాసింది. దీనికి ఆయన ఆమోదం తెలిపారు. ఈవిషయాన్ని దర్యాప్తు సంస్థ కేంద్ర హెూంశాఖ ద ృష్టికి తీసుకెళ్లింది. అనంతరం కేజ్రీవాల్‌ను విచారించేందుకు ఈడీకి కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. దీంతో త్వరలోనే మాజీ సీఎంను దర్యాప్తు అధికారులు విచారించే అవకాశాలు కన్పిస్తున్నాయి. ఢిల్లీలో మరికొన్ని రోజుల్లో శాసనసభ ఎన్నికలు జరగనున్న వేళ ఈ పరిణామాలు చర్చనీయాంశంగా మారాయి.

నూతన మద్యం విధానంలో అవకతవకలకు పాల్పడ్డారన్న ఆరోపణలపై 2024 మార్చి 21న అప్పటి ఢిల్లీ సీఎం కేజ్రీవాల్‌ను ఈడీ అరెస్టు చేసింది. అనంతరం సీబీఐ కూడా కేసు నమోదు చేసి గతేడాది జూన్‌లో కస్టడీలోకి తీసుకుంది. దీనిపై ఆయన సుప్రీంకోర్టును ఆశ్రయించగా.. గత సెప్టెంబరులో బెయిల్ మంజూరైంది. జైలు నుంచి బయటకు వచ్చిన కొన్ని రోజులకు కేజ్రీవాల్ ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. 70 శాసనసభ స్థానాలు ఉన్న ఢిల్లీకి ఫిబ్రవరి 5న ఒకేవిడతలో అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ జరగనుంది. ఫిబ్రవరి 8న ఓట్ల లెక్కింపు చేపట్టి ఫలితాలను ప్రకటించనున్నారు.

ఇదేం పింఛన్... ?

(మొదటిపేజీ తరువాయి)

నవ్వాలో ఏడవాలో కూడా అర్థం కావడం లేదు.

ఇదీ సర్కారీ పింఛను

60-79 సంవత్సరాల మధ్య వయసున్న బీపీఎల్ (దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న) వృద్ధుడికి ఇందిరాగాంధీ పెన్షన్ పథకం కింద కేంద్రం నెలకు రూ.200 ఇస్తోంది. 80 సంవత్సరాలు, ఆ పైన వయసున్న వారికి రూ.500 లభిస్తోంది. 40-79 సంవత్సరాల మధ్య వయసున్న వితంతువులకు ఇందిరాగాంధీ నేషనల్ విడో పెన్షన్ పథకం కింద రూ.300, ఆ పైన వయసున్న వారికి రూ.500 ఇస్తున్నారు. 18-79 సంవత్సరాల మధ్య వయసుండి, 80 శాతం అంగవైకల్యంతో బాధపడుతున్న వారికి ఇందిరాగాంధీ నేషనల్ డిజబిలిటీ పెన్షన్ పథకం కింద రూ.300, 80 సంవత్సరాలు, ఆ పైన వయసుండి 80 శాతం అంగవైకల్యంతో బాధపడుతున్న వారికి రూ.500 పెన్షన్ లభిస్తోంది. కుటుంబాన్ని పోషించే వ్యక్తి 18-59 సంవత్సరాల మధ్య వయసులో మరణిస్తే ఆ కుటుంబానికి నేషనల్ ఫ్యామిలీ బెనిఫిట్ పథకం కింద రూ.20,000 ఇస్తారు. వృద్ధాప్య పెన్షన్ పొందని, బీపీఎల్ వృద్ధులకు అన్నపూర్ణ పథకం కింద నెలకు 10 కిలోల ఆహారధాన్యాలు అందజేస్తారు.

చేయూత ఇవ్వని శ్రమ్-యోగి మాన్‌ధన్

అసంఘటిత రంగంలోని వారి కోసం 2019లో ప్రధానమంత్రి శ్రమ్-యోగి మాన్‌ధన్ అనే పెన్షన్ పథకాన్ని ప్రవేశపెట్టారు. నెలకు రూ.15,000 వరకూ ఆదాయం పొందే కార్మికుడు 60 సంవత్సరాల వయసు నుండి రూ.3,000 నెలవారీ పెన్షన్ పొందుతాడని కేంద్రం గొప్పగా చెప్పింది. ఉద్యోగం చేస్తున్నప్పుడు కొద్ది మొత్తం జమ చేస్తే చాలునని తెలిపింది. ఈ పథకం 2023-24 నాటికి 10 కోట్ల మంది కార్మికులకు ప్రయోజనం చేకూరుస్తుందని ప్రభుత్వం అంచనా వేయగా ఇప్పటి వరకూ దానిలో చేరింది యాభై లక్షల మంది మాత్రమే. మొత్తం కార్మికుల్లో వీరి వాటా కేవలం 1.2 శాతమే. పథకంలో చేరిన వారిలో కూడా ప్రతి ముగ్గురిలో ఇద్దరు తమ వాటాను జమ చేయడం ఆపేశారు. ఈ పథకానికి 2018-19 నుండి 2022-23 వరకూ...అంటే ఐదు సంవత్సరాల కాలంలో రూ.30,651 కోట్లు ఖర్చవుతాయని అంచనా. అయితే గత ఆరు సంవత్సరాలలో ఖర్చు చేసింది రూ.1,550 కోట్లు మాత్రమే. అసంఘటిత రంగంలో పనిచేసే వారికి కంట్రిబ్యూటరీ పెన్షన్ పథకాన్ని అమలు చేయడం ఆచరణ సాధ్యం కాదని సీఐటీయూ ప్రధాన కార్యదర్శి తపన్ సేన్ తెలిపారు.

ఊరట కల్పించని పీఎం కిసాన్ మాన్‌ధన్

రైతుల కోసం కూడా ఓ పెన్షన్ పథకం ఉంది. 2019 సెప్టెంబరులో ప్రధానమంత్రి కిసాన్ మాన్‌ధన్ యోజన పథకం ప్రారంభమైంది. ఇది స్వచ్ఛంద పథకం. 18-40 సంవత్సరాల మధ్య వయసున్న రైతులు 29వ సంవత్సరం నుండి నెలకు 100 రూపాయలు జమ చేస్తే 60 ఏండ్ల వయసు దాటిన తర్వాత రూ.3,000 పెన్షన్ వస్తుంది.

దేశంలోని ఐదు కోట్ల మంది చిన్న, మధ్య తరహా రైతులకు ఇది ప్రయోజనం కలిగిస్తుందని ప్రధాని కార్యాలయం ట్వీట్ చేసింది. 2021 నాటికి ఐదు కోట్ల మంది రైతులు పథకంలో చేరతారని ప్రభుత్వం అంచనా వేస్తే ఇప్పటికి చేరింది కేవలం 19 లక్షల మంది మాత్రమే.

పథకం అమలుకు మూడేండ్లలో రూ.10,774 కోట్లు అవసరమవుతాయని అంచనా వేయగా గత సెప్టెంబర్ నాటికి కేంద్రం ఖర్చు చేసింది రూ.495 కోట్లే. వ్యావసాయిక రాష్ట్రమైన పంజాబ్‌లో 14,615, ఉత్తరాఖండ్‌లో 2,513 మంది రైతులు మాత్రమే ఈ పథకంలో చేరారు. గోవాలో చేరింది 265 మంది అన్నదాతలే.


తెలంగాణ హైకోర్టు సీజేగా జస్టిస్ సుజయ్‌పాల్

(మొదటిపేజీ తరువాయి)

సుజయ్‌పాల్‌కు అప్పగిస్తూ రాష్ట్రపతి కార్యాలయం ఉత్తర్వులు జారీ చేసింది. మధ్యప్రదేశ్‌కు చెందిన జస్టిస్ సుజయ్‌పాల్ 1964 జూన్ 21న పుట్టారు. 1990లో న్యాయవాద వృత్తిని చేపట్టారు. 2011లో మధ్యప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తిగా నియమితులయ్యారు. గత ఏడాది మార్చిలో బదిలీపై ఇక్కడికి వచ్చారు. సీజే బదిలీతో ఆయనను తాత్కాలిక చీఫ్ జస్టిస్‌గా నియమించారు.

హైకోర్టు జడ్జిలుగా తెలుగు రాష్ట్రాల నుంచి ఆరుగురు

- పేర్లను సిఫారసు చేసిన సుప్రీం కొలీజియం



తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ హైకోర్టులకు జడ్జిలుగా పలువురి పేర్లను సుప్రీంకోర్టు కొలీజియం సిఫారసు చేసింది. తెలంగాణ హైకోర్టుకు వై.రేణుక, నందికొండ నర్సింగరావు, తిరుమలా దేవి, మధుసూదన్ రావు , ఏపీ హైకోర్టుకు హరిహరనాథ శర్మ, యడవల్లి లక్ష్మణరావు పేర్లు సిఫారసు చేసింది. జ్యుడీషియల్ ఆఫీసర్ల కోటాలో ఈ ఆరుగురు పేర్లను కొలీజియం సిఫారసు చేసినట్టు తెలుస్తోంది.

ప్రతీక, స్మృతి మంధాన సెంచరీలు

ఐర్లాండ్‌పై 304 పరుగుల తేడాతో గెలుపు రికార్డు
వన్డే సిరీస్‌ 3-0తో భారత్‌ క్లీన్‌స్వీప్‌



రాజ్‌కోట్‌ : భారత మహిళల జట్టు వన్డేల్లో సరికొత్త రికార్డుల నమోదు చేసింది. రాజ్‌కోట్‌ వేదికగా ఐర్లాండ్‌తో బుధవారం జరిగిన మూడో, చివరి వన్డేలో అత్యధిక స్కోర్‌ నమోదు చేయడంతోపాటు, అత్యధిక పరుగుల తేడాతో గెలిచిన జట్టుగా రికార్డు నెలకొల్పింది. తొలుత బ్యాటింగ్‌కు దిగిన 50 ఓవర్లలో 5వికెట్ల నష్టానికి 435పరుగులు చేసింది. వన్డే క్రికెట్‌ చరిత్రలో టీమిండియా మహిళల జట్టుకు ఇదే అత్యధిక స్కోర్‌. అలాగే ఐర్లాండ్‌పై 304పరుగుల భారీ తేడాతో భారత మహిళల జట్టు విజయం సాధించడం కూడా ఇదే తొలిసారి. ఈ గెలుపుతో మూడు వన్డేల సిరీస్‌ను స్మృతి మంధాన సేన 3-0తో చేజిక్కించుకొని క్లీన్‌స్వీప్‌ చేసింది. 2017లో ఐర్లాండ్‌పైనే భారత మహిళల జట్టు 249 తేడాతో నెగ్గింది. తాజాగా ఆ రికార్డును బ్రేక్‌ చేసింది. టాస్‌ గెలిచి బ్యాటింగ్‌కు దిగిన టీమిండియాను ఓపెనర్లు మంధాన, ప్రతీకా రావల్‌ సెంచరీలతో చెలరేగారు. వీరిద్దరూ తొలి వికెట్‌కు 233 పరుగులు జోడించారు. మంధాన వన్డేల్లో ఫాస్టెస్ట్‌ సెంచరీ నమోదు చేసింది. 70 బంతుల్లో సెంచరీ కొట్టింది. ఓవరాల్‌గా 80 బంతుల్లో 12ఫోర్లు, 7సిక్సర్ల సాయంతో 135 పరుగులు చేసింది. మరో ఓపెనర్‌ ప్రతీకా రావల్‌.. వన్డేల్లో తొలి సెంచరీ. ఆమె 129 బంతుల్లో 20ఫోర్లు, ఒక సిక్సర్‌ సాయంతో 154పరుగులు చేసింది. ఆ తర్వాత ధాటిగా ఆడే క్రమంలో రీచా ఘోష్‌(59) అర్ధసెంచరీతో మెరిసినా.. తేజల్‌(28), హర్లీన్‌(15) త్వరగా పెవీలియన్‌కు చేరారు. దీంతో టీమిండియా 50 ఓవర్లలో 5వికెట్ల నష్టానికి 435పరుగుల రికార్డు స్కోర్‌ను నమోదు చేసింది. ఐర్లాండ్‌ బౌలర్లు ప్రెండెర్‌గ్వెస్ట్‌ రెండు, కెల్లె, సర్జెంట్‌, డెంసే ఒక్కో వికెట్‌ పడగొట్టారు.

పదో సెంచరీ.. అత్యంత వేగంగా.. :

తొలి బంతి నుంచే దూకుడుగా ఆడిన స్మృతి మంధాన కెరీర్‌లో పదో సెంచరీని పూర్తి చేసుకుంది. ఈ క్రమంలో భారత్‌ తరఫున అత్యంత వేగవంతమైన శతకం బాదిన బ్యాటర్‌గా నిలిచింది. కేవలం 70 బంతుల్లోనే ఈ మార్క్‌ను అందుకొంది. మరోవైపు ప్రతీకా రావల్‌ తొలి సెంచరీని 100 బంతుల్లో సాధించింది. తొలి వికెట్‌కు మంధాన-ప్రతీకా రావల్‌ జోడీ 233 పరుగులు రాబట్టారు. మహిళల వన్డే చరిత్రలో ఆరో అత్యధిక ఓపెనింగ్‌ భాగస్వామ్యంగా నిలిచింది.

భారీ లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో ఐర్లాండ్‌ను



భారత బౌలర్లు కట్టడి చేశారు. దీప్తి శర్మ(3/27), తనూజ(2/31)కి తోడు టిటాస్‌ సద్ధు, సయాలి, మిన్ను మణి ఒక్కో వికెట్‌తో రాణించారు. ఐర్లాండ్‌ ఓపెనర్‌ ఫ్రోబెస్‌(43), ప్రెండెర్‌గ్వెస్ట్‌(36) టాప్‌స్కోరర్స్‌. ప్లేయర్‌ ఆఫ్‌ ది మ్యాచ్‌, సిరీస్‌ ప్రతికా రావల్‌కు దక్కాయి.

స్కోర్‌బోర్డు :

ఇండియా మహిళల ఇన్నింగ్స్‌ : ప్రతిక రావల్‌ (సి)డెంసే (బి)ఫ్రేయా సర్జెంట్‌ 154, స్మృతి మంధాన (సి)కానింగ్‌ (బి)ప్రెండెర్‌గ్వెస్ట్‌ 135, రీచా ఘోష్‌ (బి)అరియానే కెల్లె 59, తేజల్‌ హసబ్నీస్‌ (సి)లారా (బి)ప్రెండెర్‌గ్వెస్ట్‌ 28, హర్లీన్‌ డియోల్‌ (సి)ప్రెండెర్‌గ్వెస్ట్‌ (బి)జార్జియానా 15, జెమీమా రోడ్రిగ్స్‌ (నాటౌట్‌) 4, దీప్తి శర్మ (నాటౌట్‌) 11, అదనం 29. (50 ఓవర్లలో 5వికెట్ల నష్టానికి) 435పరుగులు.

వికెట్ల పతనం : 1/233, 2/337, 3/387, 4/415, 5/410

బౌలింగ్‌ : ప్రెండెర్‌గ్వెస్ట్‌ 8-0-71-2, కానింగ్‌ 8-0-64-0, కెల్లె 7-0-66-1, ఫ్రెయా సర్జెంట్‌ 8-0-68-1, జార్జియానా డెంసే 10-0-65-1, డైజెల్‌ 3-0-28-0, లారా డెలానే 6-0-59-0

ఐర్లాండ్‌ మహిళల ఇన్నింగ్స్‌ : ఫోర్బెస్‌ (రనౌట్‌) దీప్తి 41, లెవీస్‌ (ఎల్బీ)టిటాస్‌ సద్ధు 1, కర్టీ రెలె (బి)సయాలీ 0, ఓర్లా ప్రెండెర్‌గ్వెస్ట్‌ (బి)తేజల్‌ కన్వార్‌ 36, లారా డెలానీ (బి)దీప్తి 10, లెహ్‌ పాల్‌ (సి అండ్‌ బి)దీప్తి 15, ఆరియానే కెల్లె (సి)సర్వేట్‌ (బి)తేజల్‌ కన్వార్‌ 2, కానింగ్‌ (బి)మిన్ను మణి 2, డెంసే (రనౌట్‌)తనూజ/రీచా 0, డాల్జెల్‌ (నాటౌట్‌) 5, సర్జెంట్‌ (సి)మిన్ను మణి (బి)దీప్తి 1, అదనం 18. (31.4ఓవర్లలో ఆలౌట్‌) 131పరుగులు.

వికెట్ల పతనం : 1/18, 2/24, 3/80, 4/100, 5/115, 6/122, 7/122, 8/122, 9/128, 10/131

బౌలింగ్‌: టిటాస్‌ సద్ధు 4-1-22-1, సయాలి సత్ఘారే 4-0-24-1, తనూజ కన్వార్‌ 9-2-31-2, దీప్తి శర్మ 8.4-2-27-3, మిన్ను మణి 6-0-22-1.

మహిళల వన్డే క్రికెట్‌లో అత్యధిక స్కోర్లు...

1. న్యూజిలాండ్‌ 494/1 : ఐర్లాండ్‌పై,డంబ్లిన్‌(2018)
2. న్యూజిలాండ్‌ 455/5 : పాకిస్తాన్‌పై, క్రైస్ట్‌చర్చ్‌(1997)
3. న్యూజిలాండ్‌ 440/3 : ఐర్లాండ్‌పై,డంబ్లిన్‌(2018)
4. ఇండియా 435/5 : ఐర్లాండ్‌పై, రాజ్‌కోట్‌(2025)
5. న్యూజిలాండ్‌ 418 : ఐర్లాండ్‌పై, డంబ్లిన్‌(2018)

ఫైనల్‌కు కర్నాటక

- సెమీస్‌లో హర్యానాపై ఐదు వికెట్ల తేడాతో గెలుపు
- విజయ్‌ హజారే వన్డే టోర్నీ



వదోధర : విజయ్‌ హజారే వన్డే టోర్నమెంట్‌ ఫైనల్లోకి కర్నాటక జట్టు దూసుకెళ్లింది. బుధవారం జరిగిన తొలి సెమీఫైనల్లో కర్నాటక జట్టు ఐదు వికెట్ల తేడాతో హర్యానాపై ఘన విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్‌కు దిగిన హర్యానా జట్టును కర్నాటక బౌలర్లు కట్టడి చేశారు. దీంతో ఆ జట్టు నిర్ణీత 50 ఓవర్లలో 9వికెట్ల నష్టానికి 237పరుగులే చేసింది. కర్నాటక బౌలర్లు అభిలాష్‌ శెట్టి(4/34), శ్రేయస్‌ గోపాల్‌(2/36), ప్రసిధ్‌ కృష్ణ(2/40) రాణించారు. దీంతో ఆ జట్టు 50ఓవర్లలో 9వికెట్ల నష్టానికి 237పరుగులే చేసింది. హర్యానా బ్యాటర్లలో హిమాన్షు రాణా(44), కెప్టెన్‌ అంకిత్‌(48), రాహుల్‌ తెవాటియా(22), సుమిత్‌ కుమార్‌(21) మాత్రమే బ్యాటింగ్‌లో రాణించారు. ఛేదనలో కర్నాటక ఓపెనర్‌, కెప్టెన్‌ మయాంక్‌ అగర్వాల్‌(0) డకౌటైనా.. దేవదత్‌ పడిక్కల్‌(86), స్మరణ్‌ రవిచంద్రన్‌(76) అర్ధసెంచరీలకి తోడు చివర్లో శ్రేయస్‌ గోపాల్‌(23; 20బంతుల్లో 3ఫోర్లు) మ్యాచ్‌ను ముగించాడు. దీంతో కర్నాటక జట్టు 47.2ఓవర్లలో 5వికెట్ల నష్టానికి 238పరుగులు చేసి లక్ష్యాన్ని ఛేదించింది. రెండో సెమీస్‌ విదర్భ-మహారాష్ట్రల మధ్య గురువారం జరగనుంది.

రంజీల్లో ఆడనున్న శుభ్‌మన్‌

పంజాబ్‌ తరఫున ఆడేందుకు అంగీకారం

ముంబయి : ప్రతిష్టాత్మక రంజీట్రోఫీ సీజన్‌-2025లో శుభ్‌మన్‌ గిల్‌ తన అదృష్టాన్ని పరీక్షించుకోనున్నాడు. ఈ ఏడాది జరిగే రంజీట్రోఫీలో పంజాబ్‌ తరఫున ఆడేందుకు ఒప్పందం చేసుకున్నాడు. ఈ క్రమంలో పంజాబ్‌-కర్నాటక మధ్య జరిగే రంజీట్రోఫీ మ్యాచ్‌కు అతడు అందుబాటులో ఉండనున్నాడు. శుభ్‌మన్‌ గిల్‌ చివరిసారిగా 2022లో మధ్యప్రదేశ్‌ తరఫున రంజీట్రోఫీ ట్రోఫీ క్వార్టర్‌ఫైనల్‌ ఆడి ఆ తర్వాత దేశవాళీ సీజన్‌ ఆడిన దాఖలాలు లేవు. పంజాబ్‌ జట్టు రంజీట్రోఫీకి ప్రకటించిన 15మంది ఆటగాళ్ల జాబితాలో శుభ్‌మన్‌ గిల్‌ పేరు ఉండడమే ఇందుకు ప్రధాన కారణం. జనవరి 23నుంచి ఇరుజట్ల మధ్య రంజీట్రోఫీ మ్యాచ్‌ జరగనుంది.



పంజాబ్‌ జట్టు: శుభ్‌ మన్‌ గిల్‌, విశ్వనాథ్‌, అన్మోల్‌ప్రీత్‌, పక్‌రాజ్‌ మన్‌, అన్మోల్‌ మల్హోత్రా, సన్వీర్‌ సింగ్‌, మయాంక్‌ మార్కండే, ఇందెర్‌ సింగ్‌, సుఖ్‌దీప్‌ బజ్వా, గుర్‌నూర్‌ బ్రార్‌, రమణ్‌దీప్‌ సింగ్‌, సహజ్‌ ధావన్‌, కున్వార్‌ కుక్రేజా, ప్రభ్‌సిమ్రన్‌ సింగ్‌, సాహిల్‌.

మూడోరౌండ్‌కు జ్వెరేవ్‌, జకోవిచ్‌

ఆస్ట్రేలియన్‌ ఓపెన్‌ గ్రాండ్‌స్లామ్‌

మెల్‌బోర్న్‌ : ఆస్ట్రేలియన్‌ ఓపెన్‌ గ్రాండ్‌స్లామ్‌ టోర్నీ పురుషుల సింగిల్స్‌ మూడోరౌండ్‌లోకి 2వ సీడ్‌ జ్వెరేవ్‌(జర్మనీ), 7వ సీడ్‌, నొవాక్‌ జకోవిచ్‌(సెర్బియా) ప్రవేశించారు. బుధవారం జరిగిన రెండోరౌండ్‌ పోటీల్లో జ్వెరేవ్‌ 6-1, 6-4, 6-1తో స్పెయిన్‌కు చెందిన అన్‌సీడెడ్‌ మార్టినేజ్‌ను చిత్తుచేయగా.. జకోవిచ్‌ 6-1, 6-7(4-7), 6-3, 6-2తో ఫర్రియా(పోర్చుగల్‌)ను చిత్తుచేశాడు. మరో పోటీలో 12వ సీడ్‌ టామీ పాల్‌(అమెరికా) 6-7(3-7), 6-0, 6-3, 6-1తో నిషికోరి(జపాన్‌)ను, 14వ సీడ్‌ హంబర్ట్‌(ఫ్రాన్స్‌) 6-3, 6-4, 6-4తో హబీబ్‌(లెబనాన్‌)ను ఓడించి మూడోరౌండ్‌కు చేరారు. ఇక 6వ సీడ్‌ రూథ్‌(బ్రిటన్‌), 22వ సీడ్‌ కొర్డా(అమెరికా), 29వ సీడ్‌ అగర్‌(కెనడా) అనూహ్యంగా రెండోరౌండ్‌లోనే ఓటమిపాలయ్యారు. రూథ్‌ 2-6, 6-3, 1-6, 4-6తో జెన్సిక్‌(చెక్‌) చేతిలో, కొర్డా 4-6, 6-3, 6-2, 3-6, 5-7తో యూవిక్‌(ఆస్ట్రేలియా) చేతిలో పరాజయాన్ని చవిచూశారు. ఇక అగర్‌ 7-6(9-7), 7-6(7-5), 4-6, 1-6, 3-6



తేడాతో డావిడోవిచ్‌(స్పెయిన్‌) అన్‌సీడెడ్‌ చేతిలో ఓటమిపాలయ్యాడు.

ఫెదరర్‌ రికార్డును బ్రేక్‌ చేసిన జకోవిచ్‌ :

టెన్నిస్‌ స్టార్‌ నోవాక్‌ జోకోవిచ్‌ కొత్త రికార్డు క్రియేట్‌ చేశాడు. ఓపెన్‌ ఎరాలో అత్యధిక గ్రాండ్‌స్లామ్‌ సింగిల్స్‌ మ్యాచ్‌లు ఆడిన ఘనతను జకోవిచ్‌ దక్కించుకున్నాడు. ఇప్పటి వరకు రోజర్‌ ఫెదరర్‌ పేరిట ఉన్న రికార్డును అతను బ్రేక్‌ చేశాడు. ఆస్ట్రేలియా ఓపెన్‌లో మూడవ రౌండ్‌లోకి ప్రవేశించిన జోకోవిచ్‌ ఈ కొత్త మైలురాయి చేరుకున్నాడు. గ్రాండ్‌స్లామ్‌ టెన్నిస్‌ టోర్నీల్లో ఇప్పటి వరకు జకోవిచ్‌ 430మ్యాచ్‌లను గెలుచుకున్నాడు. ఆ జాబితాలో రోజర్‌ ఫెదరర్‌ 429 మ్యాచ్‌లతో రెండో స్థానంలో ఉన్నాడు. ఆల్‌టైం రికార్డును బ్రేక్‌ చేయడం అదృష్టంగా భావిస్తున్నట్లు జకోవిచ్‌ చెప్పాడు. 25వ గ్రాండ్‌స్లామ్‌ టైటిల్‌పై కన్నేసిన జకోవిచ్‌.. ప్రస్తుతం ఆస్ట్రేలియన్‌ ఓపెన్‌లో దూసుకెళ్తున్నాడు. టెన్నిస్‌ను ప్రేమిస్తాను, పోటీలను ప్రేమిస్తాను, ప్రతిసారి బెస్ట్‌ ఇవ్వడానికి ప్రయత్నిస్తాను, 20 ఏళ్లుగా గ్రాండ్‌స్లామ్‌ పోటీల్లో ఆడుతున్నానని, ఓడినా..గెలిచినా.. పూర్తిగా ఆటను ఆస్వాదిస్తానన్నాడు.

గాఫ్‌, ఒసాకా జోరు... :

మహిళల సింగిల్స్‌లో అమెరికా సంచలనం కోకా గాఫ్‌, జపాన్‌ భామ నవోమీ ఒసాకా మూడోరౌండ్‌కు చేరారు. గాఫ్‌ 6-3, 7-5తో బెర్రాజి(బ్రిటన్‌)ను చిత్తుచేయగా.. ఒసాకా 1-6, 6-1, 6-3తో 20వ సీడ్‌ ముఛోవా(చెక్‌)ను చిత్తుచేసింది. మరో పోటీలో 11వ సీడ్‌ బడోసా(స్పెయిన్‌) 6-1, 6-0తో గిబ్సన్‌(ఆస్ట్రేలియా)ను ఓడించగా.. 30వ సీడ్‌ ఫెర్నాండెజ్‌(కెనడా) మూడోసెట్ల హోరాహోరీ పోరులో బుస్కా(స్పెయిన్‌)పై చెమటోడ్చి నెగ్గింది. ఫెర్నాండెస్‌ 3-6తో తొలిసెట్‌ను కోల్పోయినా.. ఆ తర్వాత 6-4, 6-4తో మిగిలిన రెండు సెట్లను కైవసం చేసుకొని మ్యాచ్‌ను ముగించింది.

ఎదురులేని భారత్‌

- బ్రెజిల్‌పై 64-34తో గెలుపు
- ఖోఖో ప్రపంచకప్‌



న్యూఢిల్లీ : ఖోఖో ప్రపంచకప్‌లో భారత పురుషుల జట్టు వరుసగా రెండో విజయాన్ని సొంతం చేసుకుంది. మంగళవారం జరిగిన గ్రూప్‌-ఎ రెండో లీగ్‌ మ్యాచ్‌లో భారతజట్టు 64-34పాయింట్ల తేడాతో బ్రెజిల్‌ను చిత్తుచేసింది. ఈ గెలుపుతో భారత జట్టు 4పాయింట్లతో టాప్‌లో నిలిచింది. ఇక మహిళల జట్టు తన గ్రూప్‌-ఎలో తొలి లీగ్‌ మ్యాచ్‌లో 175-18పాయింట్ల తేడాతో కొరియాను చిత్తుచేసింది. దీంతో 157పాయింట్ల వ్యత్యాసంతో టాప్‌లో నిలిచింది. బుధవారం జరిగే మూడో లీగ్‌ మ్యాచ్‌లో భారత జట్టు పెరూతో తలపడనుంది.

నవచిత్రం

'నారి నారి నడుమ మురారి'



సాక్షి వైద్య, శర్వానంద్‌, సంయుక్త

శర్వానంద్‌ నటిస్తున్న తన 37వ చిత్రం 'సామజ వరగమన' ఫేమ్‌ రామ్‌ అబ్బరాజు దర్శకత్వంలో చిత్రీకరణ జరుగుతోంది. అనిల్‌ సుంకర ఎకె ఎంటర్టైన్మెంట్స్‌ పై రామబ్రహ్మం సుంకర, అడ్వెంచర్స్‌ ఇంటర్నేషనల్‌ ప్రైవేట్‌ లిమిటెడ్‌తో కలిసి నిర్మిస్తున్న ఈ చిత్రం జాయ్‌ ఫుల్‌ హిలేరియస్‌ రైడ్‌గా ఉండబోతోంది. సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేస్తూ ఈ చిత్రానికి 'నారీ నారీ నడుమ మురారి' అనే టైటిల్‌ రివీల్‌ చేశారు. బాలకృష్ణ, రామ్‌ చరణ్‌ ఈ సినిమా ఫస్ట్‌ లుక్‌ను లాంచ్‌ చేశారు. ఫస్ట్‌ లుక్‌ పోస్టర్‌ హీరో డైలామాని చూపిస్తుంది. సాక్షి వైద్య, సంయుక్త మధ్య శర్వా గందరగోళ పరిస్థితిలో చిక్కుకున్నట్లు కనిపిస్తుంది.

సంతానం కోసం..



చాందినీ చౌదరి, విక్రాంత్‌

విక్రాంత్‌, చాందినీ చౌదరి జంటగా నటిస్తున్న సినిమా 'సంతాన ప్రాప్తిరస్తు'. మధుర ఎంటర్‌టైన్‌మెంట్‌, నిర్వి ఆర్ట్స్‌ బ్యానర్స్‌ పై మధుర శ్రీధర్‌ రెడ్డి, నిర్వి హరిప్రసాద్‌ రెడ్డి నిర్మిస్తు న్నారు. సంజీవ్‌ రెడ్డి దర్శకుడు. షేక్‌ దావూద్‌జి ఈ సినిమాకు స్క్రీన్‌ ప్లే రాస్తున్నారు. మ్యూజికల్‌ ఫ్యామిలీ ఎంటర్‌ టైనర్‌గా ఈ సినిమా తెరకెక్కుతోంది. మకర సంక్రాంతి సందర్భంగా ప్రేక్షకులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ ఓ స్పెషల్‌ పోస్టర్‌ని రిలీజ్‌ చేశారు. ఓ కాంటెంపరరీ ఇష్యూని కథలో చూపిస్తూ వినోదాత్మకంగా రూపొంది స్తున్నారు. త్వరలోనే ఈ సినిమా విడుదల కానుంది.




విశ్వక్‌సేన్‌

బ్యూటీఫుల్‌ 'లైలా'..


విశ్వక్‌సేన్‌ అప్‌ కమింగ్‌ యూత్‌ఫుల్‌ ఎంటర్‌టైనర్‌ 'లైలా'. ఇందులో ఆయన అమ్మాయి- అబ్బాయిగా కనిపించనున్నారు. రామ్‌ నారాయణ్‌ దర్శకుడు. షైన్‌ స్క్రీన్స్‌ బ్యానర్‌పై సాహు గారపాటి నిర్మిస్తున్నారు. సంక్రాంతి సందర్భంగా మేకర్స్‌ ఫీమేల్‌ లుక్‌ని రిలీజ్‌ చేశారు. లైలా పాత్రలో విశ్వక్‌ సేన్‌ అద్భుతంగా ట్రాన్స్‌ ఫర్మేషన్‌ కావడం ఈ పోస్టర్‌లో చూడొచ్చు. ఈ చిత్ర టీజర్‌ను ఈనెల17న విడుదల చేయనున్నట్లు మేకర్స్‌ ప్రకటించారు. ఆకాంక్ష శర్మ హీరోయిన్‌గా విశ్వక్‌సేన్‌ సరసన మెరవనుంది.

సర్‌ప్రైజ్‌ చేసే 'రాజా సాబ్‌'

ప్రభాస్‌, దర్శకుడు మారుతి కాంబోలో రూపొందుతున్న చిత్రం 'రాజా సాబ్‌'. పీపుల్‌ మీడియా ఫ్యాక్టరీ పతాకంపై టీజీ విశ్వప్రసాద్‌ నిర్మిస్తున్నారు. ప్రభాస్‌ ఇప్పటివరకు చేయని రొమాంటిక్‌ హర్రర్‌ జోనర్‌తో సర్‌ప్రైజ్‌ చేయబోతున్నారు. మకర సంక్రాంతి పర్వదినం సందర్భంగా ఈ సినిమా నుంచి శుభాకాంక్షలు చెబుతూ కొత్త పోస్టర్‌ రిలీజ్‌ చేశారు మేకర్స్‌. పీపుల్‌ మీడియా ఫ్యాక్టరీ ఈ సినిమాను భారీ ప్రొడక్షన్‌ వ్యాల్యూస్‌తో ఎక్కడా రాజీపడకుండా గ్రాండ్‌గా ప్రొడ్యూస్‌ చేస్తోంది. ఈ సినిమాను అందరికీ గుర్తుండిపోయేలా రూపొందిస్తున్నారు దర్శకుడు మారుతి. ఈ సినిమా త్వరలోనే పాన్‌ ఇండియా స్థాయిలో తెలుగుతో పాటు తమిళ, మలయాళ, కన్నడ, హిందీలో గ్రాండ్‌గా ప్రేక్షకుల ముందుకు రానుంది. ప్రస్తుతం చిత్రీకరణ తుది దశలో ఉంది.



ప్రభాస్‌



కిరణ్‌ అబ్బవరం

ప్రేమికుల రోజు కానుకగా..

హీరో కిరణ్‌ అబ్బవరం నటిస్తున్న కొత్త సినిమా 'దిల్‌ రూబా'. రుక్సర్‌ ధిల్లాన్‌ హీరోయిన్‌. శివమ్‌ సెల్యులాయిడ్స్‌, ప్రముఖ మ్యూజిక్‌ లేబుల్‌ సారెగమ నిర్మాణ సంస్థ ఏ యూడ్లీ ఫిలిం సంయుక్తంగా దీన్ని నిర్మిస్తున్నాయి. రవి, జోజో జోస్‌, రాకేష్‌ రెడ్డి, సారెగమ నిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు. విశ్వ కరుణ్‌ దర్శకుడు. ఈ సినిమా ఫిబ్రవరి 14న వాలెంటైన్స్‌ డే సందర్భంగా గ్రాండ్‌ థియేట్రికల్‌ రిలీజ్‌కు రెడీ అవుతోంది. మకర సంక్రాంతి సందర్భంగా ఈ సినిమా నుంచి శుభాకాంక్షలు చెబుతూ మేకర్స్‌ కొత్త పోస్టర్‌ విడుదల చేశారు. లవ్‌, యాక్షన్‌ ఎంటర్‌టైనర్‌గా ప్రేక్షకులను ఆకట్టుకోనుంది. ప్రేమికుల రోజు కానుకగా ఈ సినిమా రిలీజ్‌ కానుంది.

ఓ అందమైన ప్రేమకథ..

'బేబీ' చిత్రంతో ఆనంద్‌ దేవరకొండ, వైష్ణవి చైతన్య జంట, '90s' వెబ్‌ సిరీస్‌తో దర్శకుడు ఆదిత్య హాసన్‌ మంచి విజయాల్ని సొంతం చేసుకున్నారు. తాజాగా ఈ ముగ్గురితో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్‌ తమ ప్రొడక్షన్‌ నెం.32ని ప్రకటించింది. '90s' సిరీస్‌లో చిన్న పిల్లవాడు ఆదిత్య పాత్ర ఎంతలా ప్రేక్షకుల మనసులను గెలుచుకుందో తెలిసిందే. ఆ పిల్లవాడు పెద్దవాడైతే, ఆ పాత్రను ఆనంద్‌ దేవరకొండ పోషిస్తే, అతనికి ఓ అందమైన ప్రేమ కథ ఉంటే ఎలా ఉంటుంది? అనే ఆలోచన నుంచి ఈ చిత్ర కథ పుట్టినట్లుగా అనౌన్స్‌ మెంట్‌ వీడియోలో చూపించారు. శ్రీకర స్టూడియోస్‌ సమర్పణలో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్‌, ఫార్చ్యూన్‌ ఫోర్‌ సినిమాస్‌ పతాకాలపై ఎస్‌.నాగవంశీ, సాయి సౌజన్య నిర్మిస్తున్నారు.



ఆనంద్‌ దేవరకొండ, వైష్ణవి చైతన్య

రూ.10 వేలు మీ సొంతం..

పి.ఎన్‌.బి సినిమాస్‌ బ్యానర్‌ పై రూపొందిన యూత్‌ఫుల్‌ ఎంటర్‌టైనర్‌ 'డియర్‌ కృష్ణ'. ఈ చిత్ర ట్రైలర్‌ను తాజాగా రైటర్‌, డైరెక్టర్‌ విజయేంద్ర ప్రసాద్‌, హీరో శ్రీకాంత్‌ చేతుల మీదుగా విడుదల చేశారు. పీఎన్‌ బలరామ్‌ రచయిత, నిర్మాతగా, దినేష్‌ బాబు డైలాగ్స్‌, స్క్రీన్‌ ప్లే, దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రం ఈనెల 24న ప్రేక్షకుల ముందుకు రానుంది.

అక్షయ్‌ హీరోగా నటించిన ఈ చిత్రంలో 'ప్రేమలు' చిత్రంతో తెలుగు ప్రేక్షకుల హృదయాల్ని దోచుకున్న మమిత బైజు కీలక పాత్రలో నటిస్తుండగా, ఐశ్వర్య మరో హీరోయిన్‌గా నటిస్తున్నారు.

ఈ సందర్భంగా రచయిత విజయేంద్ర ప్రసాద్‌ మాట్లాడుతూ,'ట్రైలర్‌ చాలా బాగుంది. ఇందులోని ప్రతి షాట్‌ సినిమాపై ఆసక్తిని రేకెత్తిస్తోంది. 'ప్రేమలు' హీరోయిన్‌ మమతా బైజు నటించడంతో ఈ సినిమాపై మంచి అంచనాలు ఏర్పడ్డాయి. ఈ సినిమా కచ్చితంగా ఘన విజయం సాధించాలి' అని తెలిపారు. 'వినూత్నమైన కథతో, వినూత్నమైన రీతిలో ప్రమోషన్స్‌ చేయడం నచ్చింది. రియల్‌ ఇన్సిడెన్స్‌ ఆధారంగా ఈ చిత్రాన్ని తెరకెక్కించడం మెచ్చుకోదగ్గ విషయం. మలయాళంతో పాటు తెలుగులో ఒకేసారి ఈసినిమా విడుదల కానుంది' అని నటుడు శ్రీకాంత్‌ అన్నారు. మొదటి 100 టికెట్ల బుకింగ్‌లో ఒక టికెట్‌ను ఎంపిక చేసి, ఆ టికెట్‌ కొనవారికి రూ.10,000 క్యాష్‌ బ్యాక్‌ కింద బహుమతిగా అందించనున్నట్లు మేకర్స్‌ ప్రకటించారు.



మమతా బైజు

Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangna Printers Private Limited, Printed At M.H Bhavan, 1st Floor, Plot No. 21/1, Azamabad Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020,Telangana State, Published at Navatelangana Printers Private Limited, M.H Bhavan,1st Floor No.21/1, Azamabad, Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020, Telangana State, Editor : R.Sudha Bhaskar TELTEL/2014/59462.